భావాయ రుద్ర రూపిణే ఉత్తరదిగ్భాగే సర్వమృత్యూప శమనార్థం మాంరక్షతు ॥
ఓం అగ్నితేజోజ్వలజ్వాలామాలినే మణికుంభాయ హూంఫట్ స్వాహా ।
తిమిరి తేజసే సర్వరోగ నివారణాయ ఊర్ధ్వదిగ్భాగే మాంరక్షతు ॥
ఓం సర్వతేజోజ్వలజ్వాలామాలినే మణి కుంభాయ హూంఫట్ స్వాహా ।
ఓం నమస్కారప్రియాయ శ్రీ సూర్యనారాయణాయ అధోదిగ్భాగే సర్వాభీష్టసిద్ధ్యర్థం మాం రక్షతు ॥
మార్తాండాయ, భానవే హంసాయ, సూర్యాయ, దివాకరాయ,
తపనాయ, భాస్కరాయ నమః మాంరక్షతు ॥
మిత్ర రవి సూర్యభాను ఖగపూషహిరణ్యగ్భమరీచ్యాదిత్య సవిత్రర్క భాస్కరేభ్యో నమః శిరస్థానే రక్షతు॥
సూర్యాది నవగ్రహేభ్యో నమః లలాట స్థానే మాం రంక్షతు ।
ధరాయ నమః । ధృవాయ నమః ధృవాయ నమః, అనిలాయ నమః అనలాయ నమః
ప్రత్యూషాయ నమః ప్రతాపనాయనాయాయ మూర్ధస్థానే మాం రక్షతు ॥
వీరభద్రాయ నమః గిరీశాయ నమః శంభవే నమః అజైక పదే నమః
అహిర్భుధ్నే నమః పినాకినే నమః భువనాధీశ్వరాయ నమః దిశాంపతయే నమః
పశుపతయే నమః స్థాణవే నమః భవాయ నమః లలాటస్తానే మాం రక్షతు ॥

ధాత్రిణే నమః అంశుమతే నమః పూష్ణే నమః పర్జన్యాయ నమః
విష్ణవే నమః నేత్రస్థానే మాం రక్షతు ॥
అరుణాయ నమః సూర్యాయ నమః ఇంద్రాయ నమః రవయే నమః
సువర్ణరేతసే నమః యమాయ నమః దివాకరాయ నమః కర్ణస్థానే మాంరక్షతు ॥
అసితాంగభైరవాయ నమః రుంధి భైరవాయ నమఃః చండ భైరవాయ నమః
క్రోధ భైరవాయ నమః ఉన్మత్త భైరవాయ నమః భీషణ భైరవాయ నమః
కాలభైరవాయ నమః సుందర భైరవాయ నమః ముఖస్థానే మాం రక్షతు ॥
బ్రాహ్మ్యై నమః మాహేశ్వర్యై నమః కౌమార్యై నమః వైష్ణవ్యై నమః
ఇంద్రాణ్యై నమః చాముండాయ నమః కంఠస్థానే మాం రక్షతు ॥
ఇంద్రాయ నమః అగ్నయే నమః యమాయ నమః నిఋతయే నమః
వరుణాయ నమః వాయవే నమః కుబేరాయ నమః ఈశానాయ నమః
బాహుస్థానేమాం రక్షతు ॥
మేషాది ద్వాదశరాశిభ్యో నమః హృదయస్థానే మాం రక్షతు ॥
వజ్రాయుధాయ నమః శక్తాయుధాయ నమః పాశాయుధాయ నమః
ముసలాయుధాయ నమః చంద్రాయుధాయ నమః పద్మాయుధాయ నమః
కటిస్థానే మాం రక్షతు ॥
మిత్రాయ నమః దక్షిణహస్తే మాం రక్షతు ॥
రవయే నమః వామహస్తే మాం రక్షతు ॥
సూర్యాయ నమః హృదయే మాం రక్షతు ॥
భానవే నమః మూర్ధ్నిస్థానే మాం రక్షతు ॥
ఖగాయ నమః దక్షిణపాదే మాం రక్షతు ॥
పూష్ణే నమః వామపాదే మాం రక్షతు ॥
హిరణ్య గర్భాయ నమః నాభిస్థానే మాం రక్షతు ॥
మరీచయే నమః కంఠస్థానే మాం రక్షతు ॥
ఆదిత్యాయ నమః దక్షణచక్షుషి మాం రక్షతు ॥
సవిత్రేనమః వాయుచక్షుషి మాం రక్షతు ॥
అర్కాయ నమః కవచే మాం రక్షతు ॥
భాస్కరాయ నమః హస్తే మాం రక్షతు ॥

భాస్కర గాయత్రీ

ఓం భాస్కరాయ విద్మహే మహద్యుతి కరాయ ధీమహి ।
తన్నో ఆదిత్యః ప్రచోదయాత్ ॥

॥ ఓం తత్సత్ ॥

ఈ స్తోత్రము మహత్తరమైనది. దీనిని ఆదివారం ఏడు పర్యాయములు పఠించిన వారలకు ఆరోగ్యము, భాగ్యము కలుగును. స్వీయ వృత్తులలో అద్భుతమైన పురోభివృద్ధి, మేధోవృద్ధి, సంతానవృద్ధి కలుగును. పాడిపంటలు సమృద్ధిగా లభించును. సర్వగ్రహ దోషములు నశించును.

సూర్యాష్టకమ్

ఆదిదేవ । నమస్తుభ్యం ప్రసీద మమ భాస్కర,
దివాకర । నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే. 1

సప్తాశ్వ రథ మారూఢం ప్రచండం కశ్యపాత్మజమ్,
శ్వేతపద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 2
లోహితం రథ మారూఢం సర్వలోకపితామహమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 3
త్రైగుణ్యం చ మహాశూరం బ్రహ్మ విష్ణు మహేశ్వరమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 4
బృంహితం తేజసాం పుంజం వాయుమాకాశమేవ చ,
ప్రభుం చ సర్వలోకానాం తం సూర్యం ప్రణమామ్యహమ్, 5
బంధూక పుష్పసంకాశం హారకుండల భూషితమ్,
ఏకచక్రధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్, 6
తం సూర్యం లోకకర్తారం మహాతేజః ప్రదీపనమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్, 7
తం సూర్యం జగతాం నాథం జ్ఞానవిజ్ఞాన మోక్షదమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్, 8
సూర్యాష్టకం పఠేన్నిత్యం గ్రహపీడా ప్రణాశనమ్,
అపుత్రో లభతే పుత్రం దరిద్రో ధనవాన్ భవేత్.

ఋణ విమోచన అంగారక స్తోత్రము

స్కంద ఉవాచ : ఋణ గ్రస్త నరాణాంతు ఋణ ముక్తిః కథం భవేత్
బ్రహ్మ ఉవాచ : వక్ష్యేహం సర్వలోకానాం హితార్థం హిత కామదమ్
శ్రీ అంగారక స్తోత్ర మహామంత్రస్య, గౌతమ ఋషిః అనుష్టుప్ ఛందః
అంగారకో దేవతా మమ ఋణ విమోచనార్థే జపే వినియోగః
ధ్యానం : రక్తమాల్యాంబరధరః శూల శక్తి గదాధరః
చతుర్భుజో మేషగతో వరదశ్చ ధరాసుతః
మంగళో భూమి పుత్రశ్చ ఋణధహర్తా ధనప్రదః
స్థిరాసనో మహాకాయో సర్వకామ ఫలప్రదః
లోహితో లోహితాక్షశ్చ సామగానాం కృపాకరః
ధరాత్మజః కుజోభౌమో భూమిజో భూమినందనః
అంగారకో యమశ్చైవ సర్వరోగాపహారకః సృష్టేః
కర్తాచ హర్తాచ సర్వదేవైశ్చ పూజితః ఏతాని కుజ నామాని నిత్యం యః
ప్రయతః పఠేత్, ఋణం నజాయతే తస్య ధనం ప్రాప్నోతస్యంశయమ్
అంగారక మహీపుత్ర భగవాన్ భక్తవత్సలః, నమోస్తుతే మమాశేషఋణమాశు వినాశయః
రక్తంగంధైశ్చ, పుష్పైశ్చ ధూప దీపైర్గుడౌదకైః మంగళం పూజ యిత్వాతు మంగళాహని సర్వదా
ఏకవింశతి నామాని పఠిత్వాతు తదంతికే,
ఋణరేఖాః ప్రకర్తవ్యా అంగారేణ తదగ్రతః తాశ్చప్రమార్జయే త్పశ్చాత్ వామ పాదేన సంస్పృశన్
మూలమంత్రం : అంగారక మహీపుత్ర భగవాన్ భక్తవత్సల,
ఏవం కృతేవ సందేహో ఋణం హిత్వాధనం లభేత్
మహితీం శ్రీయః మాప్నోతి హ్యపరో ధనదో యధా
అర్ఘ్యము : అంగారక మహీపుత్ర భగవన్ భక్తవత్సల, నమోస్తుతే మమా శేషఋణ మాశు విమోచయ
భూమిపుత్ర మహాతేజ స్సోదోద్భవ పినాకినః ఋణార్తస్త్వాం ప్రసన్నో స్మి గృహాణార్ఘ్యం నమోస్తుతే.

ఇతి సర్వం అంగారకార్పణమస్తు.

దారిద్ర్య దహన స్తోత్రము

1. విశ్వేశ్వరాయ నరకాంతక తారణాయ కర్ణామృతాయ శశిశేఖర ధారణాయ
   కర్పూరకాంతి ధవళాయ జటాధరాయ దారిద్ర్య దుఃఖ దహనాయ నమశ్శివాయ
2. గౌరి ప్రియాయ రజనీశ కళాధరాయ కాలాంతకాయ భుజగాధిప కంకణాయ
   గంగాధరాయ గజరాజ విమర్ధనాయ దారిద్ర్య దుఃఖ దహనాయ నమశ్శివాయ
3. భక్తిప్రియాయ భవరోగ భయాపహాయ ఉగ్రాయ దుఃఖ భవసాగర తారణాయ
   జ్యోతిర్మయాయ గుణనామ సునృత్యకాయ దారిద్ర్య దుఃఖ దహనాయ నమశ్శివాయ
4. చర్మాంబరాయ శవభస్మ విలేపనాయ ఫాలేక్షణాయ మణికుండల మండితాయ
   మంజీర పాద యుగళాయ జటాధరాయ దారిద్ర్య దుఃఖ దహనాయ నమశ్శివాయ
5. పంచాననాయ ఫణిరాజ విభూషణాయ హేమాంశుకాయ భువనత్రయ మండితాయ
   ఆనందభూమి వరదాయ తమోమయాయ దారిద్ర్య దుఃఖ దహనాయ నమశ్శివాయ
6. భానుప్రాయాయ భవసాగరతారణాయ కాలాంతకాయ కమలాసన పూజితాయ
   నేత్రత్రయాయ శుభలక్షణ లక్షితాయ దారిద్ర్య దుఃఖ దహనాయ నమశ్శివాయ
7. రామప్రియాయ రఘునాధ వరప్రదాయ నాగప్రియాయ నరకార్ణవతారణాయ
   పుణ్యేషు పుణ్య భరితాయ సురార్చితాయ దారిద్ర్య దుఃఖ దహనాయ నమశ్శివాయ
8. ముక్తేశ్వరాయ ఫలదాయ గణేశ్వరాయ గీతప్రియాయ వృషభేశ్వర వాహనాయ
   మాతంగ చర్మవసనాయ మహేశ్వరాయ దారిద్ర్య దుఃఖ దహనాయ నమశ్శివాయ

వశిష్ఠేనకృతం స్తోత్రం సర్వరోగ నివారణం సర్వసంపత్కరం శ్రీఘ్రుం పుత్ర పౌత్రాది వర్ధనం
దారిద్ర్య దుఃఖశమనం సర్వమృత్యునివారణం
త్రిసంధ్యం యః పఠేన్నిత్యం సహిస్వర్గమవాప్నుయేత్
ఇతి శ్రీ వశిష్ఠ విరచితం దారిద్ర్య దహన స్తోత్రమ్.

కనకధారా స్తోత్రమ్

వన్దే వన్దారు మన్దార మిన్దిరానన్దకందలమ్ అమన్దానంద నేవసన్తోహ బన్దురం సిన్ధురాననమ్
అఙ్గం హరేః పులకభూషణ మాశ్రయన్తీ భృంగాఙ్గ నేవ ముకుళాభరణం, తమాలమ్
అంజీకృతాఖిల విభూతి రపాఙ్గలీలా మాంగళ్యదా స్తు మమ మఙ్గళ దేవతాయాఃం
ముగ్దా ముహుర్విదధతీ వదనే మురారేః ప్రేమత్రపాఃం ప్రణిహితాని గతాగతాని
మాలా దృశో ర్మధుక రీవ మహోత్పలే యా సా మే శ్రియ దిశతు సాగర సమ్భవాయాఃం
విశ్వామరే న్ద్రపద విభ్రమదానదక్ష మానన్దహేతు రధికం మురవిద్విషోపి
ఈషన్నిషీదతు మయి క్షణ మీక్షణార్ద మన్దీవరోదర సహోదర మిన్దిరాయాఃం
ఆమీలితాక్ష మధిగమ్య ముదా వకున్ద మానన్దకన్ద మనిమేష మనఙ్గతన్త్రమ్
ఆకేకరస్థిత కనీనిక పద్మనేత్రం భూత్యై భవేన్మమ భుజఙ్గశయాఙ్గనాయాఃం
కాలామ్బుదాళి లలితోరసి కైటభారే ర్ధారాధరే స్ఫురతి యా తటిదఙ్గ నేవ
మాతుఃస్సమస్త జగతాం మహనీయమూర్తి ర్భద్రాణి మే దిశతు భార్గవ నద్దనాయాఃం
బహ్వన్తరే మురజితఃం శ్రితకౌస్తుభే యా హారావళీవ హరినీలమయీాం విభాతి
కామప్రదా భగవతో పి కటాక్షమాలా కళ్యాణ మావహతు మే కమలాలయాయాఃం
ప్రాప్తం పదం ప్రథమతఃం ఖలు యత్ప్రభావాత్ మాఙ్గళ్యభాజి మధుమాథిని మన్మథేన
మయ్యాపతేత్తదిహ మన్దర మీక్షణార్ధం మన్దాలసం చ మకరాలయ కన్యకాయాఃం
దద్యా ద్ధయానుపవనో ద్రవిణాంబుధారా మస్మిన్నకిఞ్చన విహఙ్గశిశౌ విషణ్ణే
దుష్కర్మఘర్మ మపనీయ చిరాయ దూరం నారాయణ ప్రణయినీ నయనామ్బువాహాఃం
ఇష్టా విశిష్టమతయో పియయా దయార్ద్ర దృష్ట్యా స్త్రి విష్టప పదం సులభం లభన్తే
దృష్టిఃం ప్రహృష్ట కమలోదర దీప్తి రిష్టాం పుష్టిం కృషీష్ట మమ పుష్కర విష్టరాయాఃం

గీర్దేవతేతి గరుడధ్వజ సుందర రీతి శాకంభరీతి శశిశేఖర వల్లభేతి
సృష్టి స్థితి ప్రళయ కేళిషు సంస్థితాయై తస్మై నమ స్త్రి భువనైక గరో స్తరుణ్యై
శ్రుత్యై నమోస్తు శుభకర్మఫల ప్రసూత్యై
రత్యై నమో స్తు రమణీయ గుణార్ణ వాయై శక్యై నమోస్తు శత పత్ర నికేతనాయై
పుష్టై నమోస్తు పురుషోత్తమ వల్లభాయై నమోస్తు నాళీక నిభాననాయై
నమోస్తు దుగ్ధోదధిజన్మ భూమ్యై నమోస్తు సోమామృత సోదరాయై
నమోస్తు నారాయణ వల్లభాయై నమోస్తు హేమాంబుజ పీఠికాయై
నమోస్తు భూమండల నాయికాయై నమోస్తు దేవాది దయాపరాయై
నమోస్తు శార్ఙ్గ ఆయుధ వల్లభాయై నమోస్తు దేవ్యై భృగు నన్దనాయై
నమోస్తు విష్ణో రురసి స్థితాయై నమోస్తు లక్ష్మికమలా లయాయై
నమోస్తు దామోదర వల్లభాయై నమోస్తు కాన్యై కమలేక్షణాయై
నమోస్తు భూత్యై భువనప్రసూత్యై నమోస్తు దేవాదిభిరర్చితాయై
నమోస్తు నందాత్మజ వల్లభాయై సమ్పత్కరాణి సకలేన్ద్రియ నన్దనాని
సామ్రాజ్యదాన విభవాని సరోరుహక్షి త్వద్వన్దనాని దురితా హరణోద్యతాని
మా మేవ మాత రనిశం కలయన్తు మాన్యే
యత్కటాక్ష సముపాసనా విధిః సేవకస్య సకలార్థ సంపదః
సన్తనోతి వచనాఙ్గమానసై స్త్వాం మురారి హృదయేశ్వరీం భజే
సరసిజ నయనే సరోజ హస్తే ధవళతరాంశుక గంధమాల్య శోభే
భగవతి హరి వల్లభే మనోజ్ఞే త్రిభువన భూతికరీ ప్రసీద మహ్యమ్
దిగ్ఘస్తిభిః కనక కుమ్భ ముఖావసృష్ట స్వర్వాహినీ విమల చారుజల ప్లుతాఙ్గిమ్
ప్రాతర్నమామి జగతాం జననీ మశేష లోకాధినాథ గృహిణీ మమృతాబ్ధిపుత్రీమ్
కమలే కమలాక్షవల్లభే త్వం కరుణాపూర తరఙ్గితై రపాంగైః
అవలోకయ మామకించ నానాం ప్రథమం పాత్ర మ కృత్రిమం దయాయాః
బిల్వాటవీ మధ్య ల సత్సరోజే సహస్ర పత్రే సుఖ సన్నివిష్టామ్
అష్టాపదామ్భోరుహ పాణిపద్మాం, సువర్ణ వర్ణాం ప్రణమామి లక్ష్మీమ్
కమలాసన పాణినా లలాటే లిఖితా మక్షర పఙ్కి, మస్య జంతోః
పరిమార్జయ మాతరంఘ్రిణా తే ధనిక ద్వార నివాస దుఃఖదోద్గీమ్
అంభోరుహం జన్మగృహం భవత్యాః వక్షస్థలం భర్తృగృహం మురారేః
కారుణ్యతః కల్పయ పద్మవాసే లీలాగృహం మే హృదయార విన్దమే.
స్తువన్తియే స్తుతిభి రమూభి రన్వహం త్రయీమయీం త్రిభువన మాతరం రమామ్
గుణాధికా గురుతర భాగ్యభాజినో, భవన్తి తే భువి బుధ భావితాశయాః
సువర్ణ ధారాస్తోత్రం య చ్ఛంకరాచార్య నిర్మితం
త్రి సంధ్యం యః పఠేన్నిత్యం స కుబేర సమోభవతే.

ఇతి శ్రీ మచ్ఛంకర భగవత్కృతమ్ కనక ధారా స్తోత్రమ్

స్వస్తి

॥ స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం లోకా స్సమస్తా స్సుఖినో భవంతు ॥
॥ కాలే వర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ దేశోయం క్షోభరహితా బ్రాహ్మణా స్సంతు నిర్భయాః
అపుత్రాః పుత్రణస్సంతు పుత్రణస్సంతు పౌత్రిణః అధనాస్సధనాస్సంతు జీవంతు శరదాం శతమ్ ॥
॥ యస్మంగళం సహస్రాక్షే సర్వదేవ నమస్కృతే, వృతనాశే సమభవత్ తత్తె నాశే మంగళం ॥
॥ ఋతవస్సాగరా ద్వీపావేదాలోకా దిశశ్చతే మంగళాని రుహోరాహో దిశంతు తవసర్వదా ॥
॥ కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాత్మనా వా ప్రకృతే స్స్వభావాత్
కరోమి యద్యత్సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి ॥
ఓం తత్ సత్

సాంఖ్యా శాస్త్రము

మానవుని దైనందిన జీవితంలో సంఖ్యలకు ప్రతి విషయంలోనూ, సందర్భంలోనూ ప్రాధాన్యత ఉంటుంది. ఈ ప్రాతిపదికన ఏర్పడినదే సాంఖ్యాశాస్త్రము. ప్రధానంగా ఈ శాస్త్రాన్ని మన పూర్వీకులు యంత్రం, మంత్ర, తంత్ర రహస్యాలను ఛేదించటానికి సంస్కృతభాషలో వినియోగించేవారు. పైథాగరస్ వంటి పండితులు ఇంగ్లీషు వర్ణమాలలోకి ఈ శాస్త్రాన్ని వర్తింపచేసి వ్యక్తిగత విషయాలకూ, పుట్టిన తేదీకి సంబంధాలనూ, ఫలితాలనూ ప్రాచుర్యంలోకి తెచ్చారు. ఎంతటి పెద్ద సంఖ్య అయినా కూడి చివరికి ఒకే అంకెగా మార్చటం ఇందులోని మౌలిక అంశము. ఇలా 1 నుండి 9 అంకెలను గ్రహాల ఆధిపత్యం ఇవ్వడం జరిగినది.

అంకెలు, గ్రహాలు

1. రవి 2. చంద్ర 3. గురు 4. నెప్ట్యూన్ 5. బుధ 6. శుక్ర 7. యురేనస్ 8. శని 9. కుజ

సంస్కృత సాంఖ్యా శాస్త్రాన్ని అనుసరించి సంఖ్యా మాతృక

1	2	3	4	5	6	7	8	9	0
అ	ఇ	ఉ	ఋ	ఌ	ఏ	ఒ	ఐ	ఔ	
క	ఖ	గ	ఘ	ఙ	చ	ఛ	జ	ఝ	ఞ
ట	ఠ	డ	ఢ	ణ	త	థ	ద	ధ	న
ప	ఫ	బ	భ	మ					
య	ర	ల	వ	శ	ష	స	హ		క్ష

దీనిని వర్తింపచేసే విధానం

ఉదా : ఓం – అ+ఉ+మ్ = 1+3+5 = 9

శ్రీం – శ+ర+ఈ+మ్ = 5+2+4+5 = 7

శ్రీనివాస్ – శ+ర+ఈ+న+ఇ+వ+అ+స = 5+2+4+0+2+4+1+7

(పై ఉదాహరణలో 'ఓం' శబ్దం ప్రణవనాదం. దీనికి ఉత్పత్తులు అ, ఉ, మ, కాబట్టి విడిగా వాటిని తీసుకోవాలి. ఆ=అ+అ=1+1=2, ఈ=ఇ+ఇ=2+2=4, ఊ=ఉ+ఉ=3+3=6)

పుట్టిన తేదీకి వర్తించే విధానం

ఉదా : పుట్టిన తేదీ 07-04-2008 = 7+4+2+8 = 21 = 3

ఈ తేదీలో భవిష్యత్తును ప్రభావితం చేసే అంకె 3 అయితే, పుట్టిన తేదీ 7 అంకె వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేయునది. శ్రీనివాస్ పుట్టినతేదీ ఇదే అనుకుంటే పేరు సంబంధించిన అంకె, వ్యక్తిత్వానికి సంబంధించిన అంకె 7 కావటం మంచిది. భవిష్యత్తు అంకె 3 పేరు అంకె 7 లకి మధ్య వ్యతిరేకత లేకపోవటం వలన పేరు మార్పు అవసరం లేదు.

వివిధ అంకెలను అనుకూల ప్రతికూల అంకెలు

అంకె	అనుకూలం	ప్రతికూలం
1	4 – 8	6 – 7
2	7 – 9	5
3	6 -9- 5	4 – 6
4	1 – 8	3 – 5
5	3 – 9	2 – 4

అంకె	అనుకూలం	ప్రతికూలం
6	3 – 9	1 – 8
7	2 – 6	1 – 9
8	1 – 4	3 – 6
9	3 -6- 2	7

పుట్టుమచ్చలు - వాటి ఫలితాలు

కుడి కణతపై, ఎడమ కణతపై, కనుబొమ్మ మీద, కుడికంటిలో నల్ల గ్రుడ్డుకు ఎడమ భాగమున, కుడి కనురెప్ప లోపలిభాగమున, నుదురు కుడిభాగమున, ముక్కుకు కుడివైపున, గడ్డమునకు మధ్యభాగమున, పెదవి క్రింద, గడ్డమునకు కుడి భాగమున, కంఠమునకు యిరువైపులను, రొమ్మునకు కుడిభాగమున, కుడి అరచెయ్యి, చిటికెనవ్రేలు క్రింద, మణికట్టునకు ఇరువైపుల ఏ భాగమునైనా, కుడితొడ మీద ఉన్న యెడల స్త్రీ ధనమును తన తెలివితేటలతో అభివృద్ధిపరచును. కుడి వృషణముల మీద, కుడి మోకాలు మీద పుట్టుమచ్చ ఉన్న భోగభాగ్యములు, సకలైశ్వర్యములు తప్పక కలుగును.

ఆకస్మిక ధనలాభం కలిగించు పుట్టుమచ్చలు : నుదురు భాగం విశాలముగా ఉండి కుడివైపున పుట్టుమచ్చ ఉన్నచో అనుకోకుండా ధనప్రాప్తి, కుడికణత మీద ఉన్న లాటరీల వలన లేదా వారసత్వము వలన కానీ, ఆకస్మిక ధనలాభములు కలుగును. ఈ మచ్చ స్పష్టముగాను, ఉబ్బెత్తుగాను ఉండవలెను. కుడి కంటిలో నల్లగ్రుడ్డుకు కుడిభాగమున ఉన్నచో అనుకోకుండా ఆస్తి కలిసి భోగభాగ్యములు అనుభవించెదరు. కంఠమునకు పైభాగమందు ఉన్నను, వారసత్వము వలన కానీ, బంధుమూలకము గానీ ధనప్రాప్తి కలుగును. కుడి అరచేతి ఎడమ భాగమున ఉన్నచో ఏ విధమైన ప్రయత్నములు చేయకనే గుర్రప్పందెముల యందు లేదా లాటరీలలో విజయం కలిగి ధనలాభములు కలుగును. కుడితొడ మీద పుట్టుమచ్చ ఉన్న యెడల భార్య వలన ఆస్తి వచ్చును.

హోరా చక్రము

	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
	ప-రా	ప-రా	ప-రా	ప-రా	ప-రా	ప-రా	ప-రా
6-7	ర-గు	చం-శు	కు-శ	బు-ర	గు-చం	శు-కు	శ-బు
7-8	శు-కు	శ-బు	ర-గు	చం-శు	కు-శ	బు-ర	గు-చం
8-9	బు-ర	గు-చం	శు-కు	శ-బు	ర-గు	చం-శు	కు-శ
9-10	చం-శు	కు-శ	బు-ర	గు-చం	శు-కు	శ-బు	ర-గు
10-11	శ-బు	ర-గు	చం-శు	కు-శ	బు-ర	గు-చం	శు-కు
11-12	గు-చం	శు-కు	శ-బు	ర-గు	చం-శు	కు-శ	గు-ర
12-1	కు-శ	బు-ర	గు-చం	శు-కు	శ-బు	ర-గు	చం-శు
1-2	ర-గు	చం-శు	కు-శ	బు-ర	గు-చం	శు-కు	శ-బు
2-3	శు-కు	శ-బు	ర-గు	చం-శు	కు-శ	బు-ర	గు-చం
3-4	బు-ర	గు-చం	శు-కు	శ-బు	ర-గు	చం-శు	కు-శ
4-5	చం-శు	కు-శ	బు-ర	గు-చం	శు-కు	శ-బు	ర-గు
5-6	శ-బు	ర-గు	చం-శు	కు-శ	బు-ర	గు-చం	శు-కు

సూర్యోదయ సమయం నుండి ఒక గంట కలుపగా హోరాకాలము ఏర్పడును. పైన చూపిన పట్టికలో సూర్యోదయం ఉదయం 6 గంటలుగా చూపబడినది.

హోరా కాలములో చేయు పనులు :

1. రవి : అధికారుల దర్శనమునకు, ఉద్యోగ ప్రయత్నం, రాజకీయ వ్యవహారములకు, ఆరోగ్య విషయం, నూతనంగా డాక్టర్‌ను సంప్రదించుట, సన్మానములకు, దావాలు, అప్పీళ్ళు చేయుటకు, సాహస కార్యములకు శుభప్రదం.

2. చంద్ర : స్త్రీ పరిచయములకు, నీటి ప్రయాణము, ఆభరణములు ధరించుట, క్రొత్త పాత్రలు వాడుటకు, వ్యవసాయ ప్రారంభం, నూతన ఉద్యోగ ప్రవేశమునకు ప్రియమైన వారికి ఉత్తరములు వ్రాయుటకు, తెలుపు వస్తు వ్యాపారములకు, శృంగార కార్యములకు, గృహోపలంకరణలకు, కళలకు శుభము.

3. కుజ : భూమి, గృహసంబంధ క్రయ విక్రయములకు, అగ్ని సంబంధ పనులకు, సోదర సంబంధ విషయములకు, సాహస కృత్యములకు, యుద్ధ విద్యలకు, ఒక విధమైన నృత్య కళలకు శుభప్రదము.

4. బుధ : శుభ ప్రయత్నములకు, వ్యాపార సంబంధ పనులకు, కోర్టు వ్యవహారములకు సమస్త వ్రాత పనులకు, జ్యోతిష శిల్పగణిత శాస్త్రములకు, వస్త్రములు, బంగారం వ్యాపారములకు, రాయబారము పంపుటకు, సంగీతవిద్యకు శుభప్రదము.

5. గురు : నూతన వస్తువస్త్రాదులను ధరించుటకు, ఉద్యోగములో చేరుటకు, మంచి సలహా సంప్రదింపులకు, దేవతలను, పెద్దలను దర్శించుటకు, పిల్లలను ఉయ్యాలలో వేయుటకు, ధనం నిలువ చేయుటకు, వివాహ ప్రసంగములకు, నూతన పుస్తక పఠనమునకు, ఔషధ సేవకు, బాకీలు వసూలు చేయుటకు శుభప్రదము.

6. శుక్ర : స్త్రీ పురుషులు కలియుటకు, వివాహ ప్రయత్నములకు, నూతన వస్త్రధారణకు, ప్రయాణమునకు, నిశ్చయ తాంబూలమునకు, పథ్యం పెట్టుటకు, ఆభరణములు చేయించుటకు, నూతన వాహనములు ఉపయోగించుటకు, తీర్థయాత్రలు చేయుటకు, స్త్రీలతో చర్చలకు, సమస్త కార్యములకు శుభప్రదము.

7. శని : ఇనుము, మినుములు, నువ్వులు, నూనె వంటి వ్యాపారములు ప్రారంభించుటకు, సేవకా వృత్తి యందు ప్రవేశించుటకు, నల్లని వస్తువులు అమ్ముటకు, శని శాంతి దానమునకు శుభము. మిగిలిన ఏ కార్యము శని హోర యందు చేయుట మంచిది కాదు.

మాసాధిపతుల ఫలములు

రవిఫలము : అనవసర ప్రయాణములు, శిరో బాధ, జ్వరపీడలు, అధికారుల వలన ఒత్తిడులు, అనారోగ్యము, శరీర శ్రమ, మనశ్శాంతి లేకపోవుట, యత్నకార్యములకు ఆటంకములు, బంధుమిత్రాదులతో విరోధములు, ప్రయాణముల యందు శ్రమ, కష్టము కలుగును.

చంద్రఫలము : నూతన స్త్రీ సాంగత్యం, మృష్టాన్న భోజన సౌఖ్యము ఆప్తబంధు మిత్రాదులతో విందులు, వినోదములు, మాతృసౌఖ్యము, మనస్సుకు ఆహ్లాదకరము, సంతోష వార్తలు వినుట, మాతృ వర్గీయుల గృహమందు శుభకార్యములలో పాల్గొనుట జరుగును.

కుజఫలము : యత్న కార్యములకు ఆటంకములు, ప్రయాణముల యందు ప్రమాదములు, వాహన ప్రయాణములు తగ్గించుట మంచిది. లేనిచో రక్తము కళ్ళ చూడగలరు. భూగృహ సంబంధించి పనులందు ధన నష్టములు, కోర్టు వ్యవహారములు ప్రతికూలతలు, సోదరులతో కలహములు కలుగును.

బుధఫలము : ఉన్నతాధికారులతో కలయిక, వృత్తి వ్యాపారాదులందు అభివృద్ధి, సుఖసౌఖ్యములు, దూరబంధువుల రాక, తీర్థయాత్రాదులు దర్శించుట జ్యోతిష్య విమర్శలు జరుగును.

గురుఫలము : దైవకార్యములందాసక్తి, వృత్తి, ఉద్యోగాదులందభివృద్ధి యత్నకార్య జయం, సంఘమునందు గౌరవాధిక్యతలు, విద్యద్గోష్టి, పండితుల కలయిక కలుగును.

శుక్రఫలము : మంచివార్తలు వినుట, దూర బంధు ఆగమనం, వివాహాది శుభకార్యములయందు పాల్గొనుట, నూతన స్త్రీ స్నేహము, నూతన వస్తు, వస్త్ర, అలంకార ప్రాప్తి నృత్యగాన కళాదులందు పాల్గొనుట.

శనిఫలము : ఉదర వ్యాధులు, మనశ్శాంతి లేమి, అకాలభోజనము, అనారోగ్యములు, యత్నించిన పనులకు ఆటంకములు, ఇబ్బందులు, మనశ్శాంతి లేకపోవుట, నీచజన సాంగత్యము, అశాంతి.

రాహుఫలము : ధన నష్టములు, అకారణ శతృత్వము, అకాల భోజనం తద్రీత్యా అనారోగ్యము, అధిక కోపతాపాదులు తగ్గించుట మంచిది. అపమానము అగౌరవములు అధికం. మితభాషణ మంచిది.

కేతుఫలము : వృత్తి వ్యాపారముల యందు నష్టములు, బంధుమిత్రులతో కలహము, అధికార విరోధము, ప్రస్తుత పదవులకు భంగం, నీచ జనుల కలయిక, స్త్రీ సాంగత్యం, విరోధ భయములు కలుగును.

దినాధిపతుల ఫలములు

రవిఫలము : శిరోబాధ, శారీరక ఉష్ణతాపము, అనవసర కోపము, వ్యవహారముల యందు చికాకులు, ప్రయత్న కార్యముల యందు విఘ్నములు, భయాందోళనలు.

చంద్రఫలము : విందు విలాస భోజనములు, వినోద ప్రదర్శనలు తిలకించుట, స్త్రీ సరస సల్లాపములు, సంతోష వార్తలు, సుగంధ పరిమళములు పొందుట, ప్రశాంతత, సుఖ సంతోష ప్రసంగములు.

కుజఫలము : చేయు వ్యవహారముల యందు కలహాములు, చురుకుగా వ్యవహరించుట, కోపతాపములు, అవమానములు, కార్య విఘ్నములు, శారీరక ఇబ్బందులు, తొందరతనము, దూరప్రాంత వార్తలు, అప్పుడప్పుడు స్వల్ప ప్రమాదములు.

బుధఫలము : ప్రయత్న కార్య జయము, రంగురంగుల దుస్తులు ధరించుట, ప్రయాణములు, వ్యాపార విజయము, ధనరాబడి, బంధుమిత్రుల సందర్శనము, సంతోషవార్తలు వినుట.

గురుఫలము : దేవతల యందు గురువులందును ఉత్సాహము చూపుట, ధనరాబడి, భక్తి కార్య ప్రసంగములు, ప్రఖ్యాత వ్యక్తుల చేరిక, కార్య విజయము, పెద్దలను కలుసుకొనుట, సుఖ సంతోషములు.

శుక్రఫలము : నూతన వస్తు వస్త్రాదులను పొందుటయు, విలాస కార్యక్రమములకు హాజరగుటయు, స్త్రీ శయ్యాభోగము, సమయమునకు నెరవేరుట, ఆత్మీయులతో చర్చలు, మంచి ధనాదాయం.

శనిఫలము : చేయు పనుల యందు ఆంటకములు, అన్యకుల, మతస్తులతో కలియుట, అనవసర కలహాములు, అధికశ్రమ, ధనవ్యయము, అనారోగ్యత, బద్ధకము, ఆలోచన చేయలేకపోవుట.

రాహుఫలము : దుష్టులతో చర్చలు, ఊహించని కలహాములు, చిక్కులు, అధిక అనవసర ఖర్చులు, శారీరక చికాకులు, ఉదరవ్యాధులు, దుష్ట స్వప్న భయము, కార్యములందు తొందర, మానసిక ఆందోళన, ప్రయాణమందు భీతి చెందుట.

కేతుఫలము : తమకన్న తక్కువవారితో చిక్కులు, అవమానములు, దేవతా దర్శనము, వేదాంత విషయముల గూర్చి వినుట, అన్యులరీత్యా చికాకులు, ఆందోళన, పై అధికారులతో అనవసర వాదోపవాదములు, ధనవ్యయం.

అంగ సాముద్రికము

శరీరంలో ఉన్న అంగముల అమరికను బట్టి చెప్పే ఫలితమునకు అంగసాముద్రికమని పేరు. అంగ సాముద్రిక లక్షణాల గురించి అనేక గ్రంథాలు ఉన్నవి. వాటి నుంచి సంగ్రహించి సూత్రప్రాయంగా ఇక్కడ ఫలితాలను తెలియజేస్తున్నాం.

పాదము : పాదాలు ఎర్రగాను, మెత్తగాను, అందంగాను ఉంటే భాగ్యవంతులు, బుద్ధిమంతులుగా ఉంటారు. మోటుగా, మిట్టపల్లంగా ఉన్న పాదాలు కలవారు చాలా దరిద్రులు.

తొడలు : తొడలు ఏనుగు తొండం లాగా ఉంటే బుద్ధిమంతులుగా, భాగ్యవంతులుగా ఉంటారు. చిన్న తొడలు, పొట్టి తొడలు వంకరగా ఉన్న తొడలు కలవారు మందబుద్ధులౌతారు.

కాళ్ళు : కాళ్ళు పొడవుగా ఉండి త్వరగా నడిచేవాడైతే రాజపూజ్యుడగును. కాళ్ళు పొట్టిగా ఉండటం దరిద్ర లక్షణం.

కడుపు : కొంచెం ఉబ్బినట్లు కడుపు ఉంటే రాజయోగం. హెచ్చుతగ్గులుండినా సుఖజీవితం పాము కడుపులా ఉంటే దరిద్రలక్షణం.

నాభి : నాభిలో ఒకే మడత ఉంటే రాజయోగం. రెండు మడతలు ఉంటే సంపదలు. మూడు మడతలు ఉంటే ఉపాధ్యాయులు, పత్రికా విలేకరులు.

రొమ్ము : స్తనముల మధ్య భాగం విశాలంగా ఉంటే రాజయోగం. కురచగా ఉంటే అల్పాయుర్దాయం. రొమ్ములో వెంట్రుకలు లేకుండా ఉండిన కపటిగా ఉంటాడు.

మెడ : మెడ శంఖము లాగ ఉంటే రాజయోగం. పొడవుగా ఉండి, ఎక్కువ లోపలికి అణిగినట్టు ఉంటే దరిద్రుడు.

నాలుక : నాలుక ఎర్రగా పొట్టిగా మెత్తగా ఉంటే భాగ్యవంతులు. నల్లగా గాని, తెల్లగా గాని ఉంటే దరిద్ర యోగము.

పండ్లు : పండ్లు వెడల్పుగా ఉంటే బుద్ధిమంతులు. ఒకదానిపై మరొకటి ఎక్కినట్లు ఉంటే దరిద్రయోగం.

చెవులు : చిన్న చెవులు కలవారు తాము గ్రహించిన విషయాలను నిదానంగా ఆలోచించి తెలుసుకుంటారు. పెద్ద చెవులు కలవారు ధనవంతులు. చెవులు వెడల్పుగా ఉంటే మందబుద్ధి.

ముక్కు : ముక్కు పొడవుగా ఉంటే బుద్ధిమంతులు. చిలుక ముక్కు కలవారు యుగపురుషులు. గరుడముక్కు కలవారు ధనవంతులు. వంకరగా ముక్కు ఉంటే దొంగ.

కండ్లు : కండ్లు తామరరేకులాగా ఉంటే భాగ్యవంతుడు. పిల్లికండ్ల వాడు పాపిష్టుడు. వంకరచూపు గలవాడు దొంగ. చురుచురుమనే చూపు ఉంటే దుష్టుడు.

నొసలు : నొసటలో ఒక రేఖ ఉంటే అల్పాయుష్కు. రెండు రేఖలుంటే డెబ్భై ఏండ్లు. మూడు రేఖలుంటే నూరేండ్లు. నాలుగు రేఖలుంటే రాజయోగం. ఐదు రేఖలుంటే యాభై ఏండ్లు జీవిస్తారు.

దినాధిపతులు - తారాబలము

జన్మ లేక నామ నక్షత్రముల రీత్యా ప్రతిదినము పంచాంగములో వచ్చు నిత్య నక్షత్రములను బట్టి ఈ దిగువ నక్షత్రాధిపతిని చూచుకొనవలెను. దినచర్యతో పాటు తారాబలమును చూచుకొను విధము.

జన్మనక్షత్రము లేక నామ నక్షత్రము			అశ్వి మఖ మూల	భర పుబ్బ పూ.షా.	కృతి ఉత్త ఉ.షా.	రోహి హస్త శ్రవ	మృగ చిత్ర ధని	ఆర్ద్ర స్వాతి శతభిషం	పున విశా పూర్వాభాద్ర	పుష్య అనూ ఉత్తరాభాద్ర	ఆశ్రే జ్యేష్ట రేవతి
అశ్వి	మఖ	మూల	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రా 5	శుక్ర 6	బుధ 7	చం 8	కేతు 9
భర	పుబ్బ	పూషా	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రా 5	శుక్ర 6	బుధ 7	చం 8
కృతి	ఉత్త	ఉషా	చం 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రా 5	శుక్ర 6	బుధ 7
రోహి	హస్త	శ్రవ	బుధ 7	చం 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రా 5	శుక్ర 6
మృగ	చిత్ర	ధని	శుక్ర 6	బుధ 7	చం 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4	రా 5
ఆర్ద్ర	స్వాతి	శత	రా 5	శుక్ర 6	బుధ 7	చం 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3	రవి 4
పున	విశా	పూ.భా.	రవి 4	రా 5	శుక్ర 6	బుధ 7	చం 8	కేతు 9	శని 1	గురు 2	కుజ 3
పుష్య	అనూ	ఉభా	కుజ 3	రవి 4	రా 5	శుక్ర 6	బుశ 7	చం 8	కేతు 9	శని 1	గురు 2
ఆశ్రేష	జ్యేష్ట	రేవ	గురు 2	కుజ 3	రవి 4	రా 5	శుక్ర 6	బుధ 7	చం 8	కేతు 9	శని 1

ప్రతిదినము వచ్చు నక్షత్రము క్రిందనూ, జన్మ లేక నామ నక్షత్రమునకు ఎదుటనున్న గడిలో దినాధిపతిని చూచేది.

ఇందు 1 జన్మతార 2 సంపత్తు 3 విపత్తు 4 క్షేమం 5 ప్రత్యక్ 6 సాధన 7 నైధన 8 మిత్ర 9 పరమమిత్ర తారలు వచ్చుచుండును. కానీ జన్మ విపత్తు ప్రత్యక్ నైధన తారలు దోషప్రదములు మిగిలిన తారలు శుభదాయకములు, ముఖ్యముగా జన్మరాశికి 1,3,6,7,10,11 రాశులు ఉభయ పక్షముల యందు శుక్లపక్షమున 2,5,9 కృష్ణపక్షమున 4, 8,12 రాశులలో ఉన్న చంద్రుడు శుభము.

ఓం గం గణపతయే నమ:

శ్రీ వికారి నామ సంవత్సర పంచాంగ విశ్లేషణ - సామాజిక అంశాల పరిశీలన

ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజానీకానికి "శ్రీ పరాశర జ్యోతిష్యాలయము" వారి శ్రీ వికారి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. సర్వగణాలకు అధిపతి అయిన శ్రీ విఘ్నేశ్వరునికి ప్రణామములు.

ముందుగా సంవత్సరంలోని గ్రహస్థితిగతుల ప్రభావాన్ని పరిశీలిద్దాము.

IX 23°.00' రవి 21°.10' చంద్ర 21°.10'	X 22°.57' యురేనస్ 7°.25'	XI 23°.00' కుజ 9°.15'	XII 23°.02' రాహు 28°.27'
VIII 23°.02' బుధ 24°.35' శుక్ర 17°.23' నెప్ట్యూన్ 23°.05'	వర్ష లగ్నం 05.04.2019, 14.21 ఐయస్‌టి హైదరాబాద్ శుక్రవారం (రేవతి - 2)		లగ్నం 23°.04'
VII 23°.04'			II 23°.02'
VI 23°.02' గురు 0°.13' శని 25°.54' కేతు 28°.27'	V 23°.00'	IV 22°.57'	III 23°.00'

కుజ శుక్ర	గురు నెప్ట్యూన్	బుధ	రాహు యురేనస్
	నవాంశ		
లగ్నం రవి చంద్ర			
కేతు	శని		

వర్షలగ్న విచారణ : తేదీ 05.04.2019, శుక్రవారం మధ్యాహ్నం గం॥2-21 ని॥లకు శ్రీ వికారి నామ సంవత్సరం ప్రారంభం అవుతుంది. కానీ చైత్ర శుక్ల పక్ష పాడ్యమి 06.04.2019 మధ్యాహ్నం గం॥3-24 ని॥లకు వరకూ ఉండటం వలన, తేదీ 06.04.2019 శనివారం సూర్యోదయ సమయానికి శుక్ల పక్ష పాడ్యమి ఉన్నందువలన, ఉగాది 06.04.2019 శనివారం అవుతుంది. ఉగాది వారాధిపతి శని అయినందువలన రాజు శని అవుతాడు. సంవత్సర ప్రారంభ సమయానికి ఉన్న గ్రహస్థితిగతులను పరిశీలించినపుడు న్యూఢిల్లీలో కర్కాటక లగ్నం 25°-12' ని॥లతో, నవాంశ లగ్నం కుంభంతో ప్రారంభం అవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించి పరిశీలించినప్పుడు కర్కాటక లగ్నం 24°-32'.ని॥లతో నవాంశ లగ్నం కుంభంతో ప్రారంభమవుతుంది. తెలంగాణ రాజధానికి సంబంధించి పరిశీలించి నపుడు కర్కాట లగ్నం 23°-04' ని॥లతో నవాంశ లగ్నం మకరంతో ప్రారంభం అవుతుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అయినప్పటికీ, రాజ్యంగపరంగా రెండు రాష్ట్రాలకూ ఒకరే గవర్నర్ ఉండటం, ప్రస్తుతం, హైదరాబాద్ ఇంకా రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగానే ఉండటం కారణంగా, రాజకీయ, సామాజిక విశ్లేషణలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్‌నే కేంద్రంగా తీసుకోవడం జరిగింది. వర్ష లగ్న పరిశీలన చేసినపుడు కర్కాటక లగ్నం 23°-04' (ఆశ్లేష-1)తో లగ్నం ప్రారంభం అవుతుంది. లగ్నాధిపతి అయిన చంద్రుడు మీన రాశిలో 21°.10 (రేవతి-2) ద్వితీయ స్థానాధిపతి అయిన రవి (21°-10', రేవతి-2)తో కలసి ఉండటం, తృతీయ వ్యయాధిపతి అయిన బుధుడు కుంభరాశిలో 24°-35' (పూర్వాభాద్ర-2), చతుర్థ లాభాధిపతి అయిన శుక్రుడు (17°-23, శతభిషం-4)తో, నెప్ట్యూన్ 25°-05' (పూర్వభాద్ర-1)లతో కలసి ఉండటం, పంచమ, దశమాధిపతి అయిన కుజుడు వృషభ రాశిలో 9°-15' (కృత్తిక-4) ఉండటం, 6వ, 9వ స్థానాధిపతి అయిన గురుడు ధనస్సుతో స్వక్షేత్రంలో 0°-13' (మూల-1), సప్తమి అష్టమాధిపతి అయిన శనితో (25°-54', పూర్వాషాఢ-4), కేతువు (28°-27, ఉత్తరాభాద్ర-1)తో కలసి ఉండటం, యురేనస్ మీన రాశిలో 7°-15' (అశ్వణి-3), రాహువు 28°-27 (పునర్వసు-3) మిధున రాశిలో ఉండటం ఈ సంవత్సరపు ఫలితాలు ప్రభావితం చేసే అంశాలు.

రాజకీయ విశ్లేషణ : న్యూఢిల్లీలో కర్కాటకలగ్నం 25°-12' నవాంశ లగ్నం కుంభంతో సంవత్సరం ప్రారంభం అవుతుంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న యన్.డి.ఎ ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడి ప్రజాదరణ తగ్గుతున్నప్పటికీ, మే 2019లో జరిగే ఎన్నికలలో ఎక్కువ పార్లమెంట్ స్థానాలను సంపాదించుకొంటుంది. 2019లో యన్.డి.ఎ మరళా మైనారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చు. కేవలం నరేంద్ర మోడి జాతకం మాత్రం అందుబాటులో ఉన్న కారణంగా, భారత స్వాతంత్ర్య దిన జాతకం, బి.జె.పి. పార్టీ, నరేంద్ర మోడి జాతకాలను పరిశీలించినపుడు మరళా నరేంద్రమోడి ప్రధాని అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ, భారత స్వాతంత్ర్య దిన జాతకాలను పరిశీలించినపుడు. కాంగ్రెస్‌కు ప్రజాదరణ పెరుగుతుంది. గతంలోకన్నా ఎక్కువ పార్లమెంటు సీట్లు లభించవచ్చు. క్రొత్త కూటములు ఆశించిన ఫలితాలను ఇవ్వలేవు. సెప్టెంబరు 2021 తరువాత నుండి రాహుల్ గాంధీ మంచి ప్రజాదరణను, గుర్తింపును పొందుతారు. తృతీయ కూటమి కొంత ప్రభావాన్ని చూపినప్పటికీ అంతర్గత విభేదాల కారణంగా యన్.డి.ఎ. కు అనుకూల పరిస్థితులు ఉంటాయి. కమ్యూనిస్టుల ప్రభావం నామమాత్రంగానే ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను పరిశీలించినపుడు, హైదరాబాద్ కేంద్రంగా జాతక విశ్లేషణ చేసినపుడు ప్రస్తుత అధికార తెలుగుదేశం పార్టీకి 2019 అనుకూలం కాదు. ముఖ్యమంత్రి తీసుకునే రాజకీయ నిర్ణయాల వలన తెలుగుదేశం పార్టీకి జాతీయస్థాయిలో కూటములకూ అనుకూలంగా ఉండదు. ముఖ్యమంత్రికి గానీ, వారి కుమారునికి గానీ తీవ్ర అనారోగ్య సూచనలు సంవత్సరాంతములో కలవు. ఎన్నికల తర్వాత స్వంత పార్టీలోనే అసమ్మతి పెరుగుతుంది. న్యాయచట్టపరమైన

సమస్యల ఉత్పన్నం అవుతాయి. ప్రస్తుతం ఎంతో ప్రజాదరణ పొందుతున్నట్లు జాతీయ వార్తా సంస్థలు వివరించినట్లుగా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి, అంచనాలు వేసిన స్థాయిలో ప్రజాదరణ ఉండదు. కానీ 2014 ఎన్నికల సమయంలో ఉన్న ప్రజాదరణ కంటే ఎక్కువగా ఆ పార్టీ అధినేత పొందగలగుతారు. స్వల్ప ఆధిక్యతతో అసెంబ్లీ పార్లమెంటు సీట్లను సంపాదించుకోగలగుతారు. పార్టీకి గుర్తింపు, ప్రాభవం పెరుగుతాయి. భారీ అంచనాలతో ఎన్నికలలో ప్రవేశిస్తున్న జనసేన పార్టీకి మంచి గుర్తింపు లభిస్తుంది. ఓట్ల శాతంలో స్వల్ప తగ్గుదల కారణంగా తక్కువ అసెంబ్లీ సీట్లను సంపాదించుకోగలగుతుంది. 2019 జూలై తర్వాత పార్టీలో అసంతృప్తులు మొదలవుతాయి.

తెలంగాణ రాజకీయాలను పరిశీలించినపుడు ప్రస్తుత అధికార టి.ఆర్.యస్. పార్టీకి 2018లో ఏర్పడిన ప్రజాదరణ తగ్గుతుంది. కాంగ్రెస్ పార్టీ క్రమంగా పుంజుకుంటుంది. ముందస్తు అసెంబ్లీ ఎన్నికలవలన అధికారాన్ని నిలిపెట్టుకోగలిగారు. కానీ మే 2019లో ప్రజాదరణ తగ్గుతుంది. వారు ఆశించిన పూర్తి పార్లమెంటు స్థానాలను పొందలేరు. కానీ జాతీయ రాజకీయాలలో కె.సి.ఆర్. ముఖ్య భూమికను పోషిస్తారు. ముఖ్యమంత్రికి గానీ, ఇతర కుటుంభ సభ్యులకు గానీ తీవ్ర అనారోగ్య స్థితులు సూచనీయం. తెలంగాణలో జనసేన ప్రభావం పార్లమెంటు సీట్లను పొందే స్థాయిలో ఉండదు. టి.డి.పి.కొంత ప్రభావం చూపించవచ్చు. టి.ఆర్.యస్ అధినేత కె.టి.ఆర్. ప్రాభవం పెరుగుతుంది. ఉన్నతస్థాయి గుర్తింపు లభిస్తుంది. వారి కుటుంబ సభ్యుడు హరీష్ రావుకి కూడా ఈ సంవత్సరం అనుకూలం. ఉన్నత బాధ్యతలను స్వీకరిస్తారు. నల్గొండ, ఖమ్మం జిల్లాలో టి.ఆర్.యస్.కి వ్యతిరేకత ఏర్పడుతుంది. తమిళనాడులో క్రమంగా ద్రావిడ ఉద్యమ పార్టీల ప్రజాదరణ తగ్గుతుంది. కానీ 2019 పార్లమెంటు ఎన్నికలలో డి.యం.కె.కు ప్రజాదరణ లభిస్తుంది. కానీ ఎన్నికల అనంతరం డి.యం.కె. క్రమంగా ప్రస్తుత కూటమి నుండి బయటకు వస్తుంది. పార్లమెంటు ఎన్నికలలో కమల్‌హాసన్, రజనీకాంత్‌ల ప్రభావం నామమాత్రంగానే ఉంటుంది. 'కర్ణాటక'లో జెడి (యస్), కాంగ్రెస్ కూటముల మధ్య ఎన్నికల అనంతరం విభేదాలు ఏర్పడతాయి. బి.జె.పి. పట్టు నిలుపుకోగలగుతుంది. అసెంబ్లీ ఓట్ల సరళితో పోలిస్తే బి.జె.పి.కి ఆధిక్యత పెరుగుతుంది. కేరళలో కమ్యూనిస్ట్, కాంగ్రెస్‌ల ప్రభావం తగ్గుతుంది. బి.జె.పి.కి కొంత అనుకూల ఫలితాలు ఉండవచ్చు. ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్-మాయవతి కూటమి ప్రభావం పెరిగినప్పటికీ, బి.జె.పి. కొంత సానుకూలతను పొందగలుగుతుంది. బెంగాల్‌లో మమతాబెనర్జీ ప్రభావం కొంత తగ్గినప్పటికీ, మెజార్టీ పార్లమెంటు స్థానాలు పొందగలుగుతుంది. బి.జె.పి., కాంగ్రెస్, కమ్యూనిస్ట్‌లకు కూడా అనుకూలం. బీహార్‌లో బి.జె.పి.కి అనుకూలం. చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో బి.జె.పి. గతంలో కన్నా తక్కువ స్థానాలను పొందుతుంది. ఒరిస్సాలో బి.జె.పి.కి వ్యతిరేకం.

భావరీత్యా : కర్కాటక లగ్నం లగ్నాధిపతి భాగ్యస్థానంలో ఉండటం, ద్వితీయాధిపతితో కలసి ఉండటం కారణంగా, ప్రభుత్వ, న్యాయ వ్యవస్థల మధ్య చక్కటి సమన్వయం ఏర్పడతాయి. చాలా ముఖ్యమయిన విషయాలలో న్యాయస్థానాలు తమంతట తాముగా (సూమోటో) ముఖ్యమయిన కేసుల విషయంలో నిర్ణయాలు తీసుకుంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు ఎక్కువమంది మారవచ్చు. రాజకీయ అంశాలను ప్రభావితం చేసే విధంగా ఉభయ రాష్ట్రాలలో తీర్పులు ఉంటాయి. ఉభయ రాష్ట్రాలలో ముఖ్యమైన నాయకుల మీద న్యాయవిచారణ జరగవచ్చు. దక్షిణ భారతదేశంలో సుప్రీంకోర్టు బెంచ్ ప్రారంభించే విషయం పరిశీలనలోకి వస్తుంది. **ద్వితీయాధిపతి** రవి 9వ స్థానంలో ఉండటం వలన ఆర్థిక పరిస్థితి బావుంటుంది. కేంద్ర ఖజానాకు భారీ విదేశీ మారక నిల్వలు పెరుగుతాయి. తెలుగు రాష్ట్రాలలో ప్రజా ఉపయోగకర పథకాలకు, సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వ సహాయం లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో సెంటిమెంట్‌గా మారిన ప్రత్యేక హోదా విషయంలో మార్పులతో కేంద్ర ప్రభుత్వం ఆమోదం లభిస్తుంది. రెండు రాష్ట్రాలలోనూ పారిశ్రామీకరణ పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో అధికార వికేంద్రీకరణ ప్రారంభం అవుతుంది. **తృతీయ భావ** విశ్లేషణ ద్వారా కమ్యూనికేషన్స్ రంగంలో వేగవంతమైన మార్పులు వస్తాయి. సెల్‌ఫోన్ ఆధారిత సేవల ధరల తగ్గుతాయి. దేశమంతటా రైల్వే, రవాణా రంగాలకు సంబంధించి అనుకూల మార్పులు చోటుచేసుకుంటాయి. విమాన చార్జీలు అందుబాటులోకి రావచ్చు. రైల్వే రంగంలో ప్రయివేటీకరణ పెరుగుతుంది. తెలుగు రాష్ట్రాలలో రవాణా రంగాలలో విశేష అభివృద్ధి ఉంటుంది. ప్రయివేట్ భాగస్వామ్యంతో కొత్త మెట్రో ప్రాజెక్టులు ప్రారంభం కావచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పోర్టులు ప్రారంభించబడతాయి. **తృతీయస్థానం** ద్వారా శత్రుదేశాల సంబంధాలను విశ్లేషించుకున్నపుడు అంతర్జాతీయంగా పాకిస్తాన్ మీద ఆధిపత్యాన్ని సాధించగలుగుతాము. సంవత్సర ప్రారంభంలో రెండు దేశాల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. ఈ సంవత్సరం అంతా భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఉంటాయి. దేశంలో భారీ రోడ్డు ప్రమాదములు జరిగే అవకాశం కలదు. **చతుర్థస్థానం** వ్యవసాయ, పర్యావరణ సమస్యలు, ప్రజా సంబంధిత విషయాలను సూచిస్తుంది. సంవత్సర ఆరంభంలో ఉండే వేడి వాతావరణం, సరయిన వర్షపాతంలేని కారణంగా వ్యవసాయ రంగానికి కొంత ఇబ్బంది ఉంటుంది. కానీ, ప్రభుత్వపరమైన ప్రోత్సాహకాలు, సహాయముల ద్వారా రైతులకు ఊరటలభిస్తుంది. ఖరీఫ్ పంటలు కొంత అనుకూలంగా ఉండవచ్చు. సామాజికపరమైన విషయాలను చూసినపుడు సమాజంలో అణగారిన వర్గాల నుండి ప్రభుత్వాలపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుంది. కేంద్ర రాష్ట్ర రాజకీయాలలో అధికార పార్టీలకు దళితులు, బి.సి.లూ, మైనార్టీలు దూరం అవడంవలన మే 2019 ఎన్నికలలో వాటి ప్రభావం ఉంటుంది. అమరావతీ, హైదరాబాద్ ప్రాంతాలలో రియల్ ఎస్టేటు రంగం తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కుంటుంది. ఈ సంవత్సరం రియల్ ఎస్టేటు రంగంలో పెట్టుబడులు పెట్టడానికి అనుకూలం కాదు. **పంచమ స్థానాన్ని** అనుసరించి విద్యా (కళాశాలలు), స్టాక్ మార్కెట్ విషయాలను అంచనా వేయవచ్చు. తెలుగు రాష్ట్రాలలో ప్రతిష్టాత్మకమైన ఉన్నత విద్యాశాలలు ప్రారంభించబడతాయి. తెలుగు విద్యార్థులకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. ఐ.టీ. రంగంలో ఆంధ్రప్రదేశ్‌లోని తీరప్రాంత పట్టణాలలో నూతన సంస్థలు ప్రారంభించబడుతాయి. హైదరాబాద్‌లో కనీసం రెండు ఉన్నత ఐ.టీ. సంస్థలు

ప్రారంభం అయ్యే అవకాశం కలదు. స్టాక్ మార్కెట్ రంగంలో సంవత్సర ప్రారంభంలో ఒత్తిడులు ఉన్నప్పటికీ, క్రమంగా పుంజుకుంటుంది. మార్కెట్ లాభదాయకంగా ఉంటుంది. మదుపరులు కొంత ముందు చూపుతో వ్యవహరించినట్లయితే, కమ్యూనికేషన్ రంగాలకు సంబంధించిన షేర్లు లాభసాటిగా ఉంటాయి. **6వ స్థానమును** అనుసరించి, ప్రజారోగ్యం, అంతర్గత శత్రువులు తదితరములను అంచనా వేయవచ్చు. ప్రజారోగ్యం విషయంలో క్యాన్సర్, కిడ్నీ సంబంధిత వ్యాధులు, మధుమేహం విశేషంగా ప్రబలే పరిస్థితులు ఉంటాయి. ఆహార పదార్థాల నాణ్యత లోపాల కారణంగా జీవనశైలి వ్యాధులు ఏర్పడే అవకాశం కలదు. దీర్ఘకాలిక వ్యాధుల విషయంలో ఆయుర్వేదం వంటి సాంప్రదాయ ఔషధాల విషయంలో నూతన ఆవిష్కరణలు చోటుచేసుకుంటాయి. వైద్యుల శస్త్ర చికిత్సా విధానాలలో లోపాలు బహిర్గతమవుతాయి. తెలుగు రాష్ట్రాలలో మావోయిస్టుల కదలికలు పెరిగినప్పటికీ, సరయిన పోలీసు పహారా ఉండటం కారణంగా తీవ్రవాదం అదుపులో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ రాజకీయ నాయకుని మీద ఉన్న క్రిమినల్ అభియోగాలు బహిర్గతమవుతాయి. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు తీవ్ర అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం కలదు. **సప్తమభావం** ద్వారా విదేశీ వ్యవహారాలను, అంతరాష్ట్ర వ్యవహారాలను అంచనా వేయవచ్చు. తెలుగు రాష్ట్రాల మధ్యలోనే కాకుండా, పొరుగున ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో జలవివాదములు కొనసాగుతాయి. రాజకీయ కారణాలతో తమిళనాడు-కర్ణాటకల మధ్య, కావేరీ వివాదం మరళా మొదలు కావచ్చు. కృష్ణా నదీ జలాలను వినియోగించుకుంటున్న మద్రాసు నగరానికి ఇబ్బందులు ఏర్పడతాయి. ఐక్యరాజ్య సమితిలో చైనా, భారత వ్యతిరేకతను కొనసాగిస్తుంది. భారత - అమెరికాల మధ్య ఆశించినంత స్నేహపూర్వక వాతావరణం ఉండదు. భారత-రష్యాల మైత్రి బలపడుతుంది. పాకిస్తాన్‌తో సరిహద్దు ఉద్రిక్తలు కొనసాగుతాయి. ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలతో భారత్ మైత్రి బలబడుతుంది. **అష్టమ భావం** ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పదవి కాలాలనీ, రాష్ట్ర, కేంద్రాల అధినేతల ఆరోగ్య విషయాలను అంచనా వేయవచ్చు. మే 2019లో జరిగే పార్లమెంటు ఎన్నికలలో, కేంద్రస్థాయిలో (ఢిల్లీ 25^0-12 కర్ణాటకలగ్నం) పూర్తిస్థాయి మెజారిటీతో ప్రభుత్వం ఏర్పడే అవకాశంలేదు. క్రొత్త పార్టీలతో, కూటములతో యన్.డి.ఎ తిరిగి అధికారంలోకి రాగలుగుతుంది. (భారత స్వాంతత్ర్యదిన కుండలి ఆధారంగా) 2021 మే వరకూ స్థిర ప్రభుత్వం ఉంటుంది అని చెప్పవచ్చు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విషయంలో (హైదరాబాద్ 23^0-04' కర్కాటకలగ్నం, మకర నవాంశ లగ్నం), ఉగాది నాటికి అధికారంలో ఉన్న ప్రభుత్వం మరళ అధికారంలోకి వచ్చే అవకాశములు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతిపక్ష పార్టీకి ప్రజాదరణ పెరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో 2018లోనే ఎన్నికలు జరిగాయి. కాబట్టి స్థిర ప్రభుత్వం ఉంటుంది. కానీ అధినాయకత్వం మారే అవకాశములు కలవు. కేంద్ర స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోని ముఖ్యనేతల ఆకస్మిక అనారోగ్యం సూచనీయం. పాకిస్తాన్, చైనాలతో సత్సంబంధాలు ఉండవు. రెండు దేశాల నుండీ సరిహద్దు ఉద్రిక్తలు 2019లో కొనసాగుతాయి. **నమమ స్థానంను** అనుసరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అంతర్గత శాంతిభద్రతలు. రాజ్యాధికారంలను అంచనా వేయవచ్చు. న్యాయస్థానాల కోర్టు తీర్పులలో గతంలో ఏర్పడిన క్లిష్టతర సమస్యలు పరిష్కారమవుతాయి. న్యాయస్థానాలలో సమాజిక దిగువస్థాయి వ్యక్తులు, స్త్రీల ప్రభావం పెరుగుతుంది. **దశమస్థానం** నుండి పరిపాలనా వ్యవహారములు అంచనా వేయవచ్చు. కేంద్రంలోనూ, రాష్ట్రాల స్థాయిలోనూ పార్లమెంటు, శాసనసభలోను భావోద్వేగపూరిత సంభాషణలు జరిగే అవకాశం కలదు. గత ప్రభుత్వాలు చేసిన తప్పుల గురించి సభలలో ఆశక్తికర ఉద్రేకపూరిత చర్చలు జరుగుతాయి. క్రీడల సంబంధిత విషయాలలో భారతీయ క్రికెట్‌లో మరళా రాజకీయాలు ప్రారంభం అవుతాయి. ఐ.పి.యల్.లో జరిగే రాజకీయాలు బహిర్గతమవుతాయి. ప్రపంచ కప్పు ఆడే సందర్భాలలో క్రీడాకారులు అందరూ రాణిస్తారు. మిగతా క్రీడలలోనూ క్రీడాకారులకు మంచి గుర్తింపు లభిస్తుంది. **11వ స్థానంను** అనుసరించి ఆర్థిక విషయాలను అంచనా వేయవచ్చును. వ్యవసాయ రంగాలకు, రైతులకూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో దిగుబడులు పెరుగుతాయి. జి.డి.పి. వృద్ధిరేటు 7.6% దాటే అవకాశం కలదు. నిత్యావసర వస్తువులు, చమురు ధరలు స్థిరపడే అవకాశం కలదు. **12వ స్థానం** ద్వారా ఖర్చులను, సామాజికపరమైన అంశాలనూ అంచనా వేయవచ్చు. కేంద్రస్థాయిలో పరిశీలించినపుడు రక్షణ వ్యయం భారీగా పెరుగుతుంది. కాశ్మీర్ సమస్య ప్రధాన విషయం అవుతుంది. కాశ్మీర్ కు సంబంధించి ఆర్టికల్ 370కు సంబంధించి పార్లమెంటులో ముఖ్య చర్చ జరుగుతుంది. పర్యవసానంగా పాకిస్తాన్ నుండి యుద్ధపూరిత వాతావరణం ఈ సంవత్సరం అంతా కొనసాగుతుంది. ఇ.బి.సి. రిజర్వేషన్ల విషయంలో కూడా చర్యల జరిగే అవకాశం కలదు. వివిధ రాష్ట్రాలలో బి.సి. రిజర్వేషన్ల గురించిన ప్రతిపాదనలు ఉద్రేకపూరిత వాతావరణానికి దారితీస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో కుల విద్వేషపూరిత రాజకీయాలు పెరుగుతాయి. ఒక ప్రధాన కుల ఆధిపత్య విషయంలో ఉద్రేకపూరిత పరిస్థితులు ఏర్పడతాయి. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యనాయకుల మీద దాడులు జరగవచ్చు. కుల,మతపరమైన ఉద్రిక్తతలు చోటు చేసుకుంటాయి. రెండు రాష్ట్రాలలోనూ పోలీస్ సంస్కరణలు ప్రారంభం అవుతాయి.

గ్రహణ ప్రభావాలు : 02.07.2019న ఏర్పడే భారతదేశంలో కనపించని సంపూర్ణ సూర్యగ్రహణ ప్రభావం అర్జెంటినా, బ్రెజిల్, చిలీ దేశాల మీద అధికంగా ఉంటుంది. ఆయా దేశాలలో అసాంఘిక కార్యకలాపాలు వెలుగులోకి వస్తాయి. 16.07.2019న ఏర్పడే పాక్షిక చంద్రగ్రహణ ప్రభావం భారతదేశం మీద ఉంటుంది. దేశంలో రాజకీయ విషయాల మీద ఆశక్తికర చర్చ జరుగుతుంది. ఎన్నికయిన సభ్యులు పార్టీలుమారటం, స్వపక్షాల మీద తీవ్ర విమర్శలు చేయడం చర్చనీయాంశం అవుతుంది. న్యాయస్థానాల జోక్యం కూడా ఉండవచ్చు. లండన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా దేశాలలో కూడా రాజకీయ సమస్యలు అధికం అవుతాయి. జర్మనీ ఆర్థిక పరిస్థితి దిగజారుతుంది. క్యాథలిక్ క్రిష్టియన్లకు సంబంధించి వివాదపూరిత విషయాలు బహిర్గతం అవుతాయి. 26.12.2019న ఏర్పడే వలయాకార సూర్యగ్రహణ ప్రభావం, భారతదేశం, శ్రీలంకల మీద ఉంటుంది. న్యాయస్థానాల తీర్పులతో రాజకీయం వాతావరణం వేడెక్కుతుంది. తూర్పు యూరప్, ఆస్ట్రేలియా దేశాలలో రాజకీయ

పరిస్థితులు ఉద్రిక్తలకు దారితీస్తాయి. 10.02.2020న ఏర్పడే ప్రచ్ఛాయా చంద్రగ్రహణ ప్రభావం భారతదేశ సముద్రతీర ప్రాంత వాతావరణ పరిస్థితుల మీద ఉంటుంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు కోస్తా ప్రాంతాలలో ఇబ్బందికర వాతావరణం నెలకొంటుంది.

వింశోత్తరీ దశ పద్ధతిని ప్రాపోషనల్‌గా 354 రోజులకు కుదించినపుడు, ఈ సంవత్సరం బుధ దశా శేషం 1నెల 5 రోజులు ఉంటుంది. వింశోత్తరీ దశలనూ, గోచార గ్రహ కోణ స్థితులను పరిశీలించినపుడు.....

బుధ దశ (05.04.2019 నుండి 10.05.2019 వరకూ) : తృతీయ, వ్యయాధిపతి అయిన బుధుడు, అష్టమ స్థానంలో పూర్వాభాద్ర(2) నక్షత్రంలో ఉండటం, చతుర్థ లాభాధిపతి అయిన శుక్రుడు (శతభిషం-4), మిస్టిక్ ప్లానెట్ నెప్ట్యూన్ (పూర్వాభాద్ర-1) కలసి ఉండటం అనుకూల పరిణామం కాదు. 09.05.2019న బుధుడు అస్తంగతుడు అవుతున్నాడు. 10.04.2019న మూల-1 నక్షత్రంలో గురు వక్రగతి ప్రారంభం అవుతుంది. 30.04.2019న శని పూర్వాషాఢ-4లో వక్రగతి ప్రారంభం అవుతుంది. అగ్ని తత్వపు రాశులలో గురు, శనులు వక్రించడం అనుకూలంకాదు. ఈ దశలోనే దేశంలో ఎన్నికలు జరుగుతాయి. తీవ్ర ఉద్రేక పూరిత పరిస్థితులు ఉంటాయి. అధికార పార్టీలకు అంత అనుకూలంకాదు. గురు వక్రగతి ప్రారంభ సమయంలో కళాశాలలో, విద్యాలయాలలో అసాంఘిక కార్యకలాపాలు బహిర్గతం అవుతాయి. ఇదే సమయంలో వైద్యుల అనైతిక సంపాదనా వ్యవహారాలు బహిర్గతం అవుతాయి. సర్వత్ర ఉత్కంఠ భరత వాతావరణం ఉంటుంది.

కేతుదశ (10.05.2019 నుండి 01.06.2019 వరకూ) : లగ్నం నుండి 6వ స్థానంలో కేతువు ఉత్తరాషాఢ-1 నక్షత్రంలో 6వ,9వ స్థానాధిపతి అయిన గురుడు (మూల-1), సప్తమ, అష్టమాధిపతి అయిన శని (పూర్వాషాఢ-4)తో కలిసి అగ్ని తత్వపు రాశి అయిన ధనస్సులో ఉన్నాడు. 07.05.2019న కుజుడు వాయుతత్వరాశి అయిన మిధునంలో ప్రవేశిస్తాడు. ఈ దశలోనే ఎన్నికల ఫలితాలు వస్తాయి. దేశంలోని రెండు ప్రాంతీయ పార్టీ నాయకులకు భంగపాటు ఉంటుంది. ఇంధన ధరలు పెరిగే అవకాశం కలదు. ఆరోగ్య సంబంధిత విషయాలలో ప్రభుత్వ నిర్లక్ష్యం బయటపడుతుంది. భూ ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. సరిహద్దులలో ఉద్రిక్తలు నెలకొంటాయి. విద్యాసంస్థల విషయంలో ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రయివేటు యూనివర్శిటీలు కొన్ని మూతపడతాయి లేదా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కుంటాయి.

శుక్రదశ (01.06.2019 నుండి 30.07.2019 వరకూ) : చతుర్థ నవమాధిపతి అయిన శుక్రుడు (శతభిషం-4) వాయుతత్వరాశి అయిన కుంభంలో, తృతీయ, వ్యయాధిపతి అయిన బుధుడు (పూర్వాభాద్ర-2), మిస్టిక్ ప్లానెట్ అయిన నెప్ట్యూన్‌లో (పూర్వాభాద్ర-1) కలసి ఉండటం అనుకూల పరిణామం కాదు. 08.07.2019న శుక్రుడు ఆరుద్ర-2 నక్షత్రంలో అస్తంగతుడు అవుతున్నాడు. 02.06.2019న బుధుడు అస్తంగత్వం నుండి బయటపడతాడు. 22.06.2019న కుజుడు జలతత్వపురాశి అయిన కర్కాటకంలో ప్రవేశించి, 12.07.2019న పుష్యమీ-3లో అస్తంగతుడు అవుతున్నాడు. 14.06.2019న కుజ-శని గ్రహముల మధ్య 180^0 కోణస్థితి ఏర్పడుతుంది. ఈ సమయంలో మరళ కాశ్మీర్ విషయంలో ఉద్రేకపూరిత పరిస్థితులు ఏర్పడతాయి. కర్ణాటక రాజకీయాలు వేడెక్కుతాయి. అమెరికాలో ఉగ్రదాడులు జరిగే అవకాశం కలదు. బర్మా దేశాధినేత ఆరోగ్యం ఇబ్బంది పెడుతుంది. అంతర్జాతీయంగా ఉగ్రవాద విషయాలలో భారత్‌కు కొంత మద్దతు పెరుగుతుంది. శ్రీలంకలో కరువు మొదలవుతుంది. ఉభయ తెలుగు రాష్ట్రాలలో రోడ్డు ప్రమాదాలు సూచనీయం. 13.07.2019న కుజ, యురేనస్‌ల మధ్య 90^0 కోణ స్థితి, ఈ సమయంలో ప్రమాదాలు సూచనీయం.

రవిదశ (30.07.2019 నుండి 18.08.2019 వరకూ) : ద్వితీయాధిపతి అయిన రవి (రేవతీ-2) జలతత్వపు రాశి అయిన మీనంలో, లగ్నాధిపతి అయిన చంద్రుడు (రేవతి-2)తో కలసి ఉండటం అనుకూల పరిణామం. కానీ రవి, శనుల మధ్య 90^0 కోణ స్థితి అనుకూలం కాదు. 08.08.2019న కుజుడు అగ్నితత్వపు రాశి అయిన సింహంలో ప్రవేశిస్తాడు. 16.08.2019న శుక్రుడు సింహరాశి ప్రవేశం జరుగుతుంది. 11.08.2019న గురుడు జ్యేష్ఠ-2 నక్షత్రంలో వక్రత్యాగం చేస్తాడు. 30.07.2019న రవి, యూరేనస్ మధ్య 90^0 కోణస్థితి ఏర్పడుతుంది, ముఖ్యనేతలకు ప్రాణగండ సూచన కలదు. ఆర్థికంగా దేశం పుంజుకుంటుంది. జి.డి.పి. క్రమంగా 7.4% నుండి పెరగడం మొదలు అవుతుంది. క్రీడా వ్యవహారాలలో దేశానికి అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. క్రొత్త ఐ.టి. కంపెనీల రాక తెలుగు రాష్ట్రాలలో ప్రారంభం అవుతుంది. ప్రత్యేక హోదా విషయంలో మార్పులతో తెలుగు రాష్ట్రాలకు అనుకూల ఫలితాలు ఉంటాయి.

చంద్రదశ (18.08.2019 నుండి 17.09.2019 వరకూ) : లగ్నాధిపతి అయిన చంద్రుడు (రేవతి-2)లో జలతత్వరాశిలో ద్వితీయాధిపతితో కలసి ఉండటం అనుకూలస్థితి. కానీ శనితో 90^0 కోణస్థితి అనుకూలంకాదు. 28.08.2019న కుజ,యురేనస్‌ల మధ్య 120^0 కోణస్థితి ఏర్పడుతుంది. ఆకస్మికంగా షేర్‌మార్కెట్ ఊపు అందుకుంటుంది. విదేశీ పెట్టుబడులు భారీగా వస్తాయి. జి.డి.పి. వృద్ధిరేటు పెరుగుతుంది. 12.09.2019న కుజ,గురు గ్రహాల మధ్య 90^0 కోణస్థితి ఏర్పడుతుంది. ఈ సమయంలో రాజకీయ మార్పులు ఉంటాయి. దక్షిణ భారత ప్రముఖునికి పదవీ వియోగాలు ఉంటాయి. ప్రభుత్వపరమైన పథకాలు ఫలించడంతో, ఖజానాకు భారీ నగదు జమ అవుతుంది. వాతావరణ మార్పులు సూచనీయం. నదుల అనుసంధాన విషయాలు ప్రారంభం అవుతాయి.

కుజదశ (17.09.2019 నుండి 08.10.2019 వరకు) : పంచమ దశమాధిపతి అయిన కుజుడు (కృత్తిక-4). భూతత్వంగల వృషభ రాశిలో 11వస్థానంలో ఉండటం అనుకూలం. 21.09.2019న బుధుడు హస్త-3 నక్షత్రంలో ఉదయిస్తాడు. 19.09.2019న శుక్రుడు అస్తగత్వం నుండి బయటపడతారు. 25.09.2019న కుజుడు కన్యారాశి ప్రవేశం చేస్తాడు. 18.09.2019న శని పూర్వాషాఢ (2) నక్షత్రంలో వక్రత్యాగం చేస్తాడు. ఈ దశ అంతా బావుటుంది. ఆర్థికపరంగా మంచి

అభివృద్ధి ఉంటుంది. ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటారు. కళారంగాలకు సంబంధించిన వారికి మంచి గుర్తింపు లభిస్తుంది. రక్షణ వ్యయం పెరుగుతుంది. 16.09.2019న శని, కేతువుల మధ్య 0^0 కోణస్థితి ఏర్పడుతుంది. ఈ సమయంలో ఆహార విషతుల్యతలు బహిర్గతం అవుతాయి.

రాహుదశ (08.10.2019 నుండి 01.12.2019 వరకు) : లగ్నం నుండి 12వ స్థానంలో రాహువు పునర్వసు (3) నక్షత్రంలో వాయుతత్వరాశి అయిన మిథునంలో ఉన్నాడు. 22.10.2019న కుజుడు ఉదయిస్తాడు. రాహు సంచారము స్వనక్షత్రంలో జరుగుతుంది. సముద్ర కల్లోలములు ఉంటాయి. అకాల వర్షములు కురిసే అవకాశం కలదు. 27.10.2019న కుజ,శని గ్రహాములు మధ్య 90^0 కోణస్థితి ఏర్పడుతుంది. ఉగ్రదాడులు సూచనీయం. ముఖ్యంగా భారత్, ఇంగ్లాండ్ దేశాలలో ఇబ్బందికర పరిస్థితులుంటాయి. ప్రముఖ నాయకుని మీద హత్యాయత్నం జరిగే అవకాశములు కలవు. రక్షణ వ్యవహారాల మీద ఆర్థికపరమైన అనుమానములు బహిర్గతం అవుతాయి. న్యాయస్థానాల ఇబ్బందికర తీర్పులు ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తాయి. అయోధ్య విషయంలో అనుసరణీయ పరిష్కారం లభిస్తుంది. కాశ్మీర్ విషయంలో ఏకాభిప్రాయం సాధ్యమవుతుంది.

గురుదశ (01.12.2019 నుండి 18.01.2020) : లగ్నం నుండి 6వ స్థానంలో గురుడు (మూల-1) స్వక్షేత్రమైన అగ్నితత్వపురాశి ధనస్సులో శని (పూర్వాషాఢ-4), కేతువు (ఉత్తరాషాఢ-1)లో ఉన్నాడు. ఆరవ తొమ్మిదవ స్థాన అధిపత్యం కారణంగా ఈ దశలో మిశ్రమ ఫలితాలు ఉంటాయి. 25.12.2019న కుజుడు స్వక్షేత్రమైన వృశ్చిక రాశి ప్రవేశం చేస్తాడు. 13.12.2019న గురుడు. మూల-3, నక్షత్రంలో అస్తమయం అయ్యి 10.01.2020 పూర్వాషాఢ నక్షత్రంలో ఉదయిస్తాడు. 04.01.2020న గురుడు పూర్వాషాఢ నక్షత్రంలో ప్రవేశిస్తాడు. ఈ సమయంలో సముద్ర ఉత్పత్తుల విషయం లాభసాటిగా ఉంటుంది. నూతన చమురు వనరులు లభ్యం అవుతాయి. ఈ దశలో ఆరోగ్య విషయాదుల గురించి ప్రభుత్వం నూతన నిర్ణయాలు తీసుకుంటుంది. రాజకీయ ఒత్తిడులతో కేసులను ఎదుర్కొంటున్నవారికి విముక్తి లభిస్తుంది. వాతావరణ సౌలభ్యతలు ఉంటాయి. కుజ, యురేనస్‌ల మధ్య 180^0 కోణస్థితి 25.11.2019న ఏర్పడుతుంది. అప్పటి నుండి 8.12.2019 మధ్యకాలంలో ప్రకృతిపరమైన భీభత్సాలు ఏర్పడవచ్చు. ముఖ్యంగా ఆస్ట్రేలియా, ఉత్తరమెరికా, పశ్చిమ భారత్‌లలో ఇబ్బందికర స్థితులు సూచనీయం.

శనిదశ (18.01.2020 నుండి 14.03.2020 వరకు) : సప్తమ అష్టమాధిపతి అయిన శని 6వ స్థానంలో అగ్నితత్వపురాశి అయిన ధనస్సులో పూర్వాషాఢ-1 నక్షత్రంలో ఉండటం, గురు (మూల-1), కేతు (పూర్వాషాఢ-1)లతో కలవడం అనుకూల స్థితిగా పరిగణించవచ్చు. ప్రభుత్వం ఆర్థికపరమైన ముఖ్య నిర్ణయాలను తీసుకుంటుంది. క్రొత్త పన్నుల ఆలోచనలు ఉంటాయి. సాఫ్ట్‌వేర్ రంగ ఉత్పత్తుల విలువ మందగిస్తుంది. శని ఉత్తరాషాఢ నక్షత్ర సంచారం కొంతవరకూ అనుకూలం. 27.01.2019న కుజ,నెప్ట్యూన్ గ్రహాల మధ్య 90^0 కోణస్థితి ఏర్పడుతుంది. ఉష్ణమండల వ్యాధులు పెరిగే అవకాశం కలదు. రక్షణ, న్యాయ వ్యవస్థలలోని లోపాలు బహిర్గతం అవుతాయి. రైతులకూ, మత్స్యకారులకు లాభాలు ఉంటాయి. రక్షణ సామాగ్రి విషయంలో స్వయంసంవృద్ధి ఉంటుంది. విహారయాత్రలలో విషాదాలు సూచనీయం. ప్రభుత్వ ఉద్యోగులకు వ్యతిరేకమైన నిర్ణయాలు ఉంటాయి.

బుధ దశ (14.03.2019 నుండి 24.03.2019 వరకూ) : తృతీయ వ్యయాధిపతి అయిన బుధుడు (పూర్వాభాద్ర-2) వాయుతత్వ రాశి అయిన కుంభంలో శుక్ర (శతభిషం-4), నెప్ట్యూన్ (పూర్వాభాద్ర-1)లో ఉండటం మిశ్రమ ఫలితాలను సూచిస్తుంది. గురు, కుజగ్రహాల మధ్య 0^0 కోణస్థితి. 20.03.2020న ఏర్పడుతుంది. ఈ సమయంలో భారత్‌లోని గుజరాత్, కాశ్మీర్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, ఈజిప్ట్ దేశాలలో భూకంప సూచనలు కలవు. ప్రభుత్వం ఆర్థికపరమైన విషయాలలో కఠినమైన నిర్ణయాలను తీసుకుంటుంది.

స్త్రీలు : ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ప్రముఖస్థానాలలో మహిళలను గుర్తింపు లభిస్తుంది. కానీ సోషల్ మీడియాల ద్వారా తీవ్ర సంకటస్థితులు ఉంటాయి. ఈ సంవత్సరం అధిక గర్భస్రావాలు నమోదు అయ్యే అవకాశం కలదు. ఆధ్యాత్మికపరమైన విషయాలపట్ల స్త్రీలు ఆకర్షితులు అవుతారు. జూలై, నవంబర్ మాసాలలో స్త్రీలపై లైంగిక దాడులు అధికం అవుతాయి. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

విదేశాల పరిస్థితులు : పాకిస్తాన్‌లో స్త్రీ వివక్షత పెరుగుతుంది. ఇమ్రాన్‌ఖాన్ అధిపత్యాన్ని సాధించగలగుతారు. చైనా, పాకిస్తాన్ బంధం బలపడుతుంది. భారత్-పాక్‌ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంటుంది. మిలటరీ ప్రముఖుని మీద దాడిజరిగే అవకాశం కలదు. నవాజ్‌షరీఫ్‌కు ఇంకా న్యాయపరమైన చిక్కులు ఉంటాయి. జర్దారీ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం. ద్రవ్యోల్బణం బాగా పెరుగుతుంది. **బంగ్లాదేశ్‌లో** ముస్లీం మతోన్మాదుల దాడులు పెరుగుతాయి. ప్రభుత్వానికి ఇబ్బందికరం. భారత్-బంగ్లాదేశ్ సంబంధాలు నామమాత్రంగానే ఉంటాయి. రొహింగ్యా ముస్లీంల విషయంలో మయన్మార్‌తో యుద్ధపూరిత వాతావరణం ఉంటుంది. ద్రవ్యోల్బణం పెరుగుతుంది. **శ్రీలంక** తమిళల అసంతృప్తులు అధికం అవుతాయి. కరువు పరిస్థితిలు, ప్రకృతిపరమైన భీభత్సాలు ఇబ్బందులను కలిగిస్తాయి. మే, జూన్ మాసాలలో జననష్టం జరిగే అవకాశములు కలవు. శ్రీలంక-భారత్ మధ్య ముఖ్య ఒప్పందాలు జరుగుతాయి. శ్రీలంక-చైనాల మధ్య బంధం బలపడుతుంది. నేపాల్‌లో పరిస్థితులు అనుకూలం. ఆర్థికపరంగా అనుకూలంగా ఉంటుంది. భారత్-నేపాల్ మైత్రి కొనసాగుతుంది. **నేపాల్** -చైనాల మైత్రి కూడా కొనసాగుతుంది. **మయన్మార్‌లో** ఆర్థికపరిస్థితులు దిగజారుతాయి. రొహింగ్యా ముస్లీంల విషయంలో అంతర్జాతీయ అంక్షలను ఎదుర్కుంటుంది. **మయన్మార్** అధినేతకు తీవ్ర అనారోగ్య పరిస్థితులు సూచనీయం. భారత-మయన్మార్ సంబంధాలు క్షీణిస్తాయి. **భూటాన్** ఆర్థికంగా బలపడుతుంది. భారత్-భూటాన్‌ల మధ్య మంచి సఖ్యత ఏర్పడుతుంది.

చైనా – మేధోపరమయిన అంశాలలో చైనా శాస్త్రవేత్తకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు లభిస్తుంది. అంతర్జాతీయ విపణిలో చైనా ఉత్పత్తులు గిరాకీ కొనసాగుతుంది. జూన్15, మరియు జూన్24 తేదీలలో ఏర్పడే శని కేతువుల కలయిక సమయంలో ప్రకృతి భీభత్సాలు, ప్రాణ నష్టం జరిగే అవకాశములు కలవు. చైనా-అమెరికా సంబంధాలు మరింత క్షీణించుతాయి. చైనా-శ్రీలంకల మధ్య మైత్రీబంధం పెరుగుతుంది. చైనా హాంగ్‌కాంగ్‌ల మధ్య స్పర్థలు మొదలు అవుతాయి. చైనా-భారత్‌ల మైత్రి తగ్గుతుంది. చైనా-రష్యాల మధ్య సిరియా విషయంలో సఖ్యత ఏర్పడుతుంది. సాఫ్ట్‌వేర్ రంగంలోకి చైనా ప్రవేశిస్తుంది. **ఆఫ్ఘనిస్తాన్‌లో** తాలీబన్ల తీవ్రవాదం పెరుగుతుంది. అమెరికా రక్షణ దళాలు ఎటువంటి పురోగతినీ సాధించలేవు. ఏప్రియల్ 2019లో జరిగే అధ్యక్ష ఎన్నికలలో ఉగ్రవాదుల ప్రభావం ఉంటుంది. జూన్ 14,15 తారీఖులలో భూకంప సూచనలు కలవు. భారత ఆఫ్ఘనిస్తాన్ సంబంధాలు పరిమితంగా ఉంటాయి. **జపాన్** - ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. భారత్, ఇంగ్లాండ్, అమెరికాలతో మంచి సంబంధాలు మరింత పెరుగుతాయి. చైనా ఎత్తుగడలను సమర్థవంతంగా తిప్పికొట్టగలగుతుంది. **ధాయ్‌లాండ్** - మే, జూన్ 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో మిలటరీ పాత్ర అధికంగా ఉంటుంది. టూరిజం ద్వారా ఆదాయం పెరుగుతుంది. పేదలకు ఇబ్బందులు కొనసాగుతాయి. **ఫిలిప్పీన్స్** -లో తరచూ వరదలూ, భూకంపాలు, తుఫానులు ఇబ్బంది పెడతాయి. ఈ సంవత్సరం ఈ దేశానికి అనుకూలం కాదు. **వియత్నాంలో** పారిశ్రామీకరణ ఊపు అందుకుంటుంది. భారత-వియత్నాం స్నేహం బలపడుతుంది. **హాంగ్‌కాంగ్** - చైనా నుండి మిలటరీ వత్తిడులు అధికంగా ఉంటాయి. **ఉత్తరకొరియా** - అధ్యక్షుడు కిమ్-జాంగ్-ఉన్‌కు ఈ సంవత్సరం ప్రతికూలం. ఉత్తరకొరియా. అమెరికాల మధ్య న్యూక్లియర్ ఆయుధాల విషయంలో యుద్ధవాతావరణం నెలకొంటుంది. దక్షిణ కొరియా ప్రయత్నాలు కూడా ఫలించవు. ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య ఘర్షణ పూర్వక వాతావరణం ఉంటుంది. చైనా, రష్యాల సహాయం కొనసాగుతుంది. ప్రజల ఆకలిచావులు కొంత తగ్గుతాయి. **దక్షిణ కొరియా** - ఆర్థికపరంగా మంచి పురోగమనం ఉంటుంది. అమెరికాతో మైత్రీ బంధం కొనసాగుతుంది. దక్షిణ-కొరియా-భారత్‌ల మధ్య ముఖ్య ఒప్పందాలు జరుగుతాయి. **ఇండోనేషియాలో** ఉగ్రవాద దాడులు పెరుగుతాయి. రాజకీయ అనిశ్చితి ఏర్పడుతుంది. **రష్యాలో** ఇంధన అందుబాటు తగ్గటంతో ధరలు పెరుగుతాయి. రష్యా-చైనా, రష్యా-పాకిస్తాన్‌ల మధ్య మైత్రి ఏర్పడుతుంది. కానీ భారత్-రష్యాల మైత్రి బంధానికి ఇబ్బందులు ఉండకపోవచ్చు. 'పుతిన్'కు తరచూ ఇబ్బందులు ఎదురు అవుతాయి. రాజకీయ కారణాలతో తనకున్న కొన్ని విశేష అధికారాలను ఇతరులకు బదలాయించవచ్చు. క్రిష్టియన్స్ నుండి 'పుతిన్' తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటారు. 'పుతిన్' ఆరోగ్య పరిస్థితి కూడా క్షీణిస్తుంది. **ఉక్రేయిన్** మీద ఇంధన సరఫరా ఆంక్షలు పెరగవచ్చు. అంతర్గతంగా కొన్ని ఉగ్రవాద సంస్థలకు రష్యా సహాయపడుతుంది. **బ్రిటన్** - ప్రధానమంత్రి "థెరిస్సామేరి"కి ఈ సంవత్సరం అనుకూలంకాదు. ఆర్థికపరిస్థితులు ఇబ్బందులకు గురిచేస్తాయి. **ఇటలీ**-ఉక్రేయిన్‌ను సహాయపడే విషయంలో స్థిర నిర్ణయం తీసుకుటుంది. ఆర్థిక పరిస్థితి అనుకూల్. **వాటికన్** - ఇతర దేశాలలో క్యాథలిక్ చర్చిలలో జరిగే అక్రమాలు వాటికన్‌ను ఇబ్బంది పెడతాయి. **జర్మనీ** - 'ఎంజేలా మార్కెల్'కు ఈ సంవత్సరం అనుకూలంకాదు. నిపుణుల కొరత వ్యాపార, పారిశ్రామిక, ఆర్థిక విషయాలను ప్రభావితం చేస్తుంది. ఎంజెలామార్కెల్ తీసుకొనే సంస్కరణలను అతికష్టంమీద అమలుచేయగలగుతారు. 'వీసాల' మంజూరు విషయంలో సడలింపులు ఉంటాయి. **ఫ్రాన్స్‌లో** "ఇమ్మాన్యుయేల్ మాక్రాన్" సంస్కరణలను అమలుచేయడంలో ఇబ్బందులు ఎదుర్కుంటారు. పదవీగండం ఏర్పడే అవకాశం కలదు. దేశంలో తీవ్ర ఆందోళనలు ఏర్పడే అవకాశం కలదు. **ఇరాక్‌లో** కుర్దుల స్వాతంత్ర సమరం ఊపు అందుకుంటుంది. ఆర్థిక పరిస్థితి దిగజారుతుంది. ఐ.యస్. తీవ్రవాదుల చొరబాట్లు పెరుగుతాయి. **ఇరాన్** జూలై 16,17, డిసెంబరు 26,27 తేదీలలో భారీ భూకంప సూచనలు కలవు. అమెరికా ఆంక్షలు ఫలించవు. భారత-ఇరాన్‌ల మధ్య చమురు ఒప్పందాలు కొనసాగుతాయి. **ఇజ్రాయెల్** - 'నెతన్యహు'కి ఈ సంవత్సరం అనుకూలం. భారత్-ఇస్రాయేల్ సంబంధాలు బలపడతాయి. **పాలస్తీనా** ఆర్థికపరంగా కొంత మెరుగుదల ఉంటుంది. భారత-పాలస్తీనా సంబంధాలు క్షీణించుతాయి. **సిరియాలో** ఆర్థికపరిస్థితి బలహీనపడుతుంది. అన్నివిధాలుగా ఈ సంవత్సరం సిరియాకు అనుకూలంకాదు. **టర్కీ**..... సిరియా తీవ్రవాదులు దాడులు అధికం అవుతాయి. మారణ హోమం జరిగే అవకాశం కలదు. **ఈజిప్ట్** - పేదరికం అధికం అవుతుంది. పాలస్తీనా విషయంలో జోక్యం చేసుకోవడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. జూలై, డిసెంబర్ మాసాలలో భూకంప సూచనలు కలవు. **అమెరికా** - డొనాల్డ్ ట్రంప్‌కు ఈ సంవత్సరం అనుకూలం. కఠినమైన నిర్ణయాలు తీసుకున్నప్పటికీ ప్రజాదరణ తగ్గదు. భారత్-అమెరికా సంబంధాలు ఆశాజనకంగా ఉండవు. పాకిస్తాన్‌తో అమెరికా సంబంధాలు క్షీణించుతాయి. అమెరికా-సౌదీ అరేబియా సంబంధాలు మెరుగుపడతాయి. ఇతర దేశ శరణార్థుల విషయంలో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఉంటుంది. భారీ అగ్ని, విమాన ప్రమాదములు జరిగే అవకాశం కలదు. ఉగ్రదాడులు జరిగే అవకాశం కలదు. విద్యాలయాలలో హింస పెరుగుతుంది. వీసాల మంజూరు విషయంలో సరళీకరణలు మొదలు అవుతాయి. మతగురువుల మీద దాడులు జరిగే అవకాశం కలదు. 'జీహాదీ' శక్తుల భీభత్సవాలు కూడా ఉంటాయి.

పూర్తిగా ఈ సంవత్సర ఫలితాలను పరిశీలించినపుడు, కేంద్రం, ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఆర్థికంగా మంచి ఫలితాలు ఉంటాయి.

శుభమస్తు

మేడికొండూరు విశ్వనాధ్ ప్రసాద్.

శ్రీ వికారి నామ సంవత్సరములో రాజాధి నవ నాయక ఫలములు

శ్రీ వికారి నామ సంవత్సర ఫలము

శ్లో॥ వికారిణో వికార్యాబ్దే పైత్యరోగాధిభి: నరా:
మేఘో వర్షితి సంపూర్ణం ఫలం భవతి నాన్యధా ॥

తా॥ ప్రభవాది 60 సంవత్సరములలో 30వది అయిన వికారి నామ సంవత్సరము నందు ప్రజలు, పైత్యరోగాదుల వలన వికారవంతులు అగుదురు. మేఘములు పూర్ణముగా వర్షించును. ఫలము కూడా సంపూర్ణముగా యుండును.

బార్హాస్పత్యమానము ప్రకారము "శ్రీ పరీధావి" నామ సంవత్సరం

శ్లో॥ అనర్ఘామయ రోగేభ్యో భీతిర్నితిర్నినరంతరం
పరీధావీ వత్సరేతు నృగాం వృష్టిస్తు మధ్యమా ॥

తా॥ పరీధావి నామ సంవత్సరము నందు తక్కువ పంటల వలననూ, రోగములు మొదలయిన వాటివల్లనూ, మనుష్యులకు ఎల్లపుడూ భయం కలిగి ఉండును. వర్షములయితే మధ్యస్తముగా కుఱియును.

గురు దయాబ్ద ఫలము (ఆషాఢాబ్దము)

(10.01.2020న "గురుడు" పూర్వాషాడా నక్షత్రములో ఉండగా,
మౌఢ్య త్యాగము జరిగెను. అందువలన ఆషాఢాబ్దము)

శ్లో॥ ఆషాఢాబ్దె ప్రాచుర్యేణ పీడ్యంతే సర్వసస్యాని
కీటాద్యై: అఫలం త్వ అపరం సస్యంచ వృద్ధి మాప్నోతి॥

తా॥ ఆషాడాబ్దమున సర్వసస్యములు పీడింపబడును. పురుగులు మొదలయిన వాటి చేత వృద్ధినొందవు. అపరధాన్యములు వృద్ధి నొందును.

శ్రీపతి పద్ధతి అనుసరించి

వేదాంగ జ్యోతిష్యం పద్ధతి ప్రకారం, అయిదు సంవత్సరములను ఒక యుగముగా వర్గీరించినప్పుడు అవి 1. సంవత్సర. 2. పరివత్సర, 3. ఇదావత్సర, 4. అనువత్సర, 5. ఇద్వత్సర. అందు 'ఇదావత్సర' మను మూడవది శ్రీ వికారి నామ సంవత్సరం.

రాజాధి నవనాయక ఫలములు

1. శని(ఉగాది వారధిపతి, చైత్ర శుక్ల పక్ష ప్రారంభ వారాధిపతి)

శ్లో॥ చోరాగ్ని శస్త్ర బాధాభి: పీడ్యింతే మనుజాభృంశం
అల్పసస్యంచ అల్పవృష్టిం కరోతి అబ్దాధప: శని: ॥

తా. శనైశ్వరుడు రాజు అయిన ఎడల మనుష్యులు చోరాగ్ని, శస్త్ర భాదలచే పీడింపబడుదురు. కొద్ది పంటలునూ, కొద్ది వర్షములునూ సంభవించును.

2. మంత్రి – రవి (మేష సంక్రమణ వారాధిపతి)

శ్లో॥ రాజ్ఞాం అన్యోన్యవైరత్వం అనావృష్టి: నిరంతం
అధర్మనిరతా: మర్త్యా: భాస్కరస్య మంత్రిత: ॥

తా॥ సూర్యుడు మంత్రిత్వము వలన రాజులు, పరస్పర విరోధమునూ, నిరంతరం అనావృష్టియూ ఉండును. మనుష్యులు అధర్మపరులై ఉందురు.

3. సేనాధిపతి – శని (సింహ సంక్రమణ వారాధిపతి)

శ్లో॥ అధర్మిరో నృపా: సేనాహీనా: పాపకృతో నరా:
పరస్పరం క్షోభకృత: సేనాధీశే శైనైశ్చరే॥

తా॥ శని సేనాధిపతి అయినందు వలన రాజుల అధర్మపరులు, సేనలు లేనివారునూ అగును. జనులందరూ పాపములు చేయువారునూ, పరస్పరం కలహించువారు అగుదురు.

4. సస్యాధిపతి. బుధ (కర్కాటక సంక్రమణ వారాధిపతి), సంక్రమణ బుధవారం తె.4.33కి అయినందువలన

శ్లో॥ మధ్యవృష్టి: మందసస్యం మేఘా: వాతేన పీడతా:
త్రసంతి మనుజా: నిత్యం బుధే సస్యాధిపేసతి॥

తా॥ బుధుడు సస్యాధిపతి అయినందువలన సామాన్య వర్షములూ, కొద్ది పంటలునూ, మబ్బులు గాలిచే పీడించబడి జనులందరూ భయపీడుతులు అయివుందురు.

5. ధాన్యాధిపతి – చంద్ర (ధనుస్సంక్రమణ వారాధిపతి)

శ్లో॥ బహు క్షీరప్రదా: గావ: సర్వే వ్యాధి వివర్జితా:
సుభిక్షం చ మహావర్షం చంద్రే ధాన్యాధిపేసతి॥

తా॥ చంద్రుడు ధాన్యాధిపతి అయినందువలన ఆవులు సంవృద్ధిగా పాలనిచ్చును. జనులెల్లరూ వ్యాధిలేనివారు అగుదురు. దేశము సుఖవంతమగును. వర్షములు అధికముగా కుఱియును.

6. అర్ఘాధిపతి: శని (మిథున సంక్రమణ వారాధిపతి)

శ్లో॥ తిలమాష కుళుత్థాది కృష్ణధ్యానాని మానిచ
ఫలంతి కృష్ణభూమిస్తు ఫలంతి అర్ఘాధీపేశనౌ ॥

తా. శని అర్ఘాధిపతి అయిన నూవులు, మినుములు, ఉలవలు మెదలగు నల్లని ధాన్యములు పండును. నల్లరేగడి భూములు మంచి ఫలసాయమును ఇచ్చును.

7. మేఘాధిపతి – శని (రవి ఆరుద్రా నక్షత్ర ప్రవేశ వారాధిపతి)

శ్లో॥ మధ్యసస్యం అనర్ఘంచ ఖండ వృష్టి: ప్రజాయతే
నీలధాన్య సమృద్ధిశ్చ మందే మేఘాదిపేసతి ॥

తా. శని మేఘాధిపతి అయినందువలన మధ్యమమగు పంటలునూ, వెలలు తగ్గుటయూ, ఖండవృష్టియూ, నల్లని ధాన్యములు పంటలునూ కలుగును.

8. రసాధిపతి – శుక్ర (తులా సంక్రమణ వారాధిపతి), సంక్రమణం గురువారం రా.1.02 అయినందువలన

శ్లో॥ క్షారాని సర్వవస్తూని కందమూల ఫలాని చ
రసానాం అతి వృద్ధిస్యాత్, శుక్ర: యది రసాధిప: ॥

తా॥ శుక్రుడు రసాధిపతి అయినందువలన క్షారములయిన అన్ని వస్తువులూ, కంద మొదలగు ఫలములు రసవస్తువులకు వృద్ధి కలుగును.

9. నీరసాధిపతి - బుధ (మకర సంక్రమణ వారాధిపతి) సంక్రమణం మంగళవారం రా.2.08 అయినందువలన

శ్లో॥ గారుత్మ తది రత్నాని, ధ్యాన్యాని వివిధాని చ
సర్వాణి వృద్ధిమాయాంతి బుధే నీరస నాయకే॥

తా॥ బుధుడు నీరసాధిపతి అయినందువలన, గరుత్మన్మణులు, వివిధ ధాన్యములూ సంవృద్ధిగా ఉండును.

10. పశుపాలకుడు. బలభద్రుడు (రాజు - శని అయినందువలన)

శ్లో॥ సువృష్టి: సర్వదేశానాం సర్వ సస్య సమృద్ధయ:
మధ్య దేశే సుభిక్షంచ రామశ్చేత్ పశునాయక:

తా॥ శని రూపుడు అను బలభద్రుడు పశునాయకుడు అయినందువలన సువృష్టి, సర్వదేశములయందూ, సస్యవృద్ధి, మధ్య దేశమున సుభిక్షము కలుగును.

సహాయ మంత్రులు

1.	పురోహితుడు	: బుధుడు	12.	నరాధిపతి	: శని
2.	పరీక్షకుడు	: కుజుడు	13.	గ్రామాధిపతి	: కుజ
3.	గణకుడు	: గురుడు	14.	వస్త్రాధిపతి	: గురు
4.	గ్రామపాలకుడు	: శని	15.	రత్నాధిపతి	: శని
5.	దైవజ్ఞుడు	: శని	16.	వృక్షాధిపతి	: చంద్ర
6.	రాష్ట్రాధిపతి	: శని	17.	జంగమాధిపతి	: కుజ
7.	సర్వదేశోద్యోగవతి	: రవి	18.	సర్వాధిపతి	: గురు
8.	అశ్వాధిపతి	: రవి	19.	మృగాధిపతి	: శని
9.	గజాధిపతి	: బుధ	20.	శుభాధిపతి	: శని
10.	పశువులకు అధిపతి	: శని	21.	స్త్రీలక అధిపతి	: శని
11.	దేవాధిపతి	: కుజ			

శుభులు. 6, పాపులు 15 - మొత్తం 21

సావన సంవత్సర ఆరంభం

రెండు సూర్యోదయముల మధ్యకాలము "సావన దినము" అవుతుంది. 360 సావన దినములు ఒక సావన సంవత్సరం అవుతుంది. ఈ పద్ధతిలో సృష్టి నుండి లెక్కించగా, శ్రీ వికారి నామ సంవత్సరం, నిజ జ్యేష్ఠ మాసం బహుళ పక్ష చతుర్దశీ గురువారం 12.07.2018 తేదిన సావన సంవత్సరం ప్రారంభం అయినది ఆ రోజు గురువారం అయినందున సావన వర్షాధిపతి గురుడు, అందువలన బ్రాహ్మణులు కర్మాసక్తులనూ, ధర్మయుక్తులునూ అగుదురు. రాజులు సన్మార్గులునూ, నీతివేత్తలునూ అగుదురు. ప్రజలకు సుభిక్షము ఆరోగ్యము సుఖము కలుగును.

ఆఢకాది నిర్ణయం

ఈ సంవత్సరము ఒక కుంచము వర్షము కుఱియును. కుంచము అనగా అరువది యోజనముల విస్తీర్ణం, వంద యోజనముల ఎత్తు కల్గిన ప్రమాణం. ఈ కుంచములో 10 భాగములు సముద్రము నందునూ, 7 భాగములు పర్వముల యందునూ, రెండు భాగములు భూమి యందునూ వర్షించును.

మేఘాధి నిర్ణయం

"పుష్కల" అను పేరుగల మేఘుడు. మేరు పర్వతమునకు ఈశాన్య ప్రాంతము నందు మేఘములు ఉద్భవించును. చతుర్మేఘ పక్షమున కూడా "పుష్కల" అను పేరుగల మేఘుడు. గాలితో పీడింపబడే మేఘాలతో స్వల్ప వర్షములు కురియును. పంటలు సరిగ్గా పడవు.

కర్తరీ నిర్ణయం

1.	ది.04.05.2019 రా. గం.2.49 ని.లకు	కర్తరీ ప్రవేశం
2.	ది. 11.05.2019 రా.గం.12.08 ని.లకు	పెద్దకర్తరీ ప్రారంభం, అగ్ని కర్తరీ
3.	ది.29.05.2019 ఉ.గం. 7.46 ని.కు	కర్తరీత్యాగం

కర్తరీ సమయము నందు ఇంటి పైకప్పులు వేయుట, వడ్రింగి పనులు చేయించుట, విగ్రహములు చేయించుట మంచివికావు.

మౌఢ్యములు

1. **శుక్ర మౌఢ్యమి :** తేది. 08.07.2019 రాత్రి 3.14 ని.లకు (ఆషాఢ మాసం శు. సప్తమి, సోమవారం) శుక్ర మౌఢ్యమి ప్రారంభం అయ్యి, తేది. 19.09.2019 రాత్రి 12.03 ని.లకు (భాద్రపదమాసం, బ. షష్ఠి, గురువారం) వరకూ ఉండును.

2. **గురు మౌఢ్యమి** : తేది. 13.12.2019 రాత్రి 1.03 ని.లకు (మార్గశీర్ష మాసం, బ. విదియ, శుక్రవారం) గురు మౌఢ్యమి ప్రారంభ అయ్యి తేది. 10.01.2020 రాత్రి 10.13 ని.లకు (పుష్యమాసం, పూర్ణిమ, శుక్రవారం) వరకూ ఉండును.

పుష్కరములు

శ్రీ వికారి నామ సంవత్సరం కార్తిక మాసం, శు. నవమి సోమవారం తేది. 04.11.2019, రా.తె. 5.17 ని॥లకు గురుడు ధనస్సు రాశియందు ప్రవేశించును. మంగళవారం తెల్లవారు ఝామున గురు ధనస్సురాశి ప్రవేశం జరిగినది కాబట్టి, 05.11.2019 మంగళవారం నుండి పుష్కరవాహినీ (బ్రహ్మపుత్రా నది) పుష్కరములు ప్రారంభమగును. తేది.05.11.2019 నుండి 16.11.2019 వరకూ 12 రోజులు పుష్కర విధులు ఆచరించుటకు అనుకూలం. ఈ 12 రోజులు బ్రహ్మపుత్రా నది పరివాహక ప్రాంతములవారు, కాలువలద్వారా బ్రహ్మపుత్రా నదిని వినియోగించువారు, ఎటువంటి శుభ కార్యములు చేయరాదు. పితరులు లేనివారు ఈ 12 రోజులలో తీర్థ విధులను నిర్వర్తించవలెను. గురుడు మొదటగా 29.03.2019 రాత్రి 8.07 లకు ధనస్సురాశిలో ప్రవేశిస్తాడు. (శ్రీ విళంభి నామ సంవత్సరం ఫాల్గుణమాసం బ. నవమీ) కాబట్టి ఉత్తర భారతదేశంలో ముఖ్యంగా అస్సాంలో బ్రహ్మపుత్రా నదీ పరివాహక ప్రాంతముల వారు 29.03.2019 నుండి 09.04.2019 12 రోజులు పుష్కరాలను ఆచరించెదరు. (కొన్ని ప్రాంతాలలో "తపతీ" నదికి పుష్కరములు ఆచరించు సాంప్రదాయము కలదు. ఈ తపతీ నది పశ్చిమ దిశగా మధ్యప్రదేశ్, మహారాష్ట్రాల మీదుగా ప్రవహించును). బ్రహ్మపుత్రా నది హిమాలయ పర్వతాలలో పుట్టి, చైనా, టిబెట్, భారతదేశం, బంగ్లాదేశ్‌లలో ప్రవహించును. బ్రహ్మపుత్రా నది అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో "సియాంగ్" అనే పేరుతో భారతదేశంలో ప్రవేశించును. ధిభాంగ్ మరియు లోహిత్ నదులలో కలసి, బ్రహ్మపుత్రా నదిగా మారి అస్సాంలో ప్రవేశించును. తదుపరి బంగ్లాదేశ్‌లో ప్రవేశించి బంగాళాఖాతంలో కలుస్తుంది. తీర్థవిధులు నిర్వర్తించడానికి అస్సాంలోని దిబ్రూఘర్, గౌహతీ, పట్టణాలు అనుకూలం.

రవి ఆరుద్ర నక్షత్ర ప్రవేశము

తేది. 22.06.2019 శ్రీ వికారి నామ సంవత్సరం జ్యేష్ఠ మాసం బ.పంచమీ సా.5.18 ని.లకు రవి ఆరుద్రా నక్షత్ర ప్రవేశం చేయును. తిథి, విధియ – సుఖము, శనివారం – మందము, నక్షత్రం – ధనిష్ఠ – సంపూర్ణ ఫలము. విష్కుంభ యోగం–అధిక జలం, తైతిల కరణం – శుభం, వృశ్చికలగ్నం – రాజభయం, సాయంకాల సమయం – ధరలు అధికం. సస్యానుకూల వర్షములు, సస్యానుకూల వర్షాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వ సహాయములు లేని కారణంగా పంటలకు గిట్టుబాటు ధరలు లభించవు.

గ్రహణములు

1. **సంపూర్ణ సూర్యగ్రహణం :** ది.02.07.2019 మంగళవారం రా.9,50 నుండి రాతె. 3.48 వరకు సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడుతుంది. ఈ గ్రహణం భారతదేశంలో కనిపించదు. ఈ గ్రహణం అర్జెంటీనా, చిలీ, ఉరుగ్వే దేశాలలో సంపూర్ణంగా, బ్రెజిల్, ఫ్రెంచ్ పాలీనేసియా, పరాగ్వే, బొలీవియా, పెరు, పాల్క్‌లాండ్, ఐలెండ్స్‌లలో పాక్షికంగా కనిపిస్తుంది. మనకు కనిపించదు కాబట్టి ఎటువంటి గ్రహణ విధులు ఆచరించవలసిన అవసరంలేదు.

2. **పాక్షిక చంద్రగ్రహణం :** ది. 16.07.2019 మంగళవారం పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడుతుంది. శ్రీ వికారి నామ సంవత్సరం ఆషాఢ మాసం పూర్ణిమ, ఉత్తరాషాఢ నక్షత్రం, ధనస్సు రాశిలో ఈ గ్రహణం ఏర్పడుతుంది. ఉత్తరాషాఢ నక్షత్రం వారూ, ధనస్సు రాశివారు ఈ గ్రహణాన్ని చూడరాదు.

గ్రహణం స్పర్శ ప్రారంభ సమయం	రాత్రి గం.12.14 ని.లు
గ్రహణం ప్రారంభ సమయం	రాత్రి గం.1.32 ని.లు
గ్రహణం మధ్య కాలం	రాత్రి గం.3.01. ని.లు
గ్రహణం మోక్షకాలం	రాత్రి 4.29 ని.లు
గ్రహణం శుద్ద మోక్షకాలం	రాత్రి 5.47 ని.లు
గ్రహణం ఆద్యంత పుణ్యకాలం	5 గం.ల 34 నిమిషములు

3. **బుధగ్రహణం (ట్రాన్సిట్ ఆఫ్ మెర్కురీ ఓవర్ ది డిస్క్ ఆఫ్ ది సన్) –** బుధుడు – రవి, భూమి గ్రహాల మధ్య ప్రయాణించినపుడు బుధగ్రహణం ఏర్పడుతుంది. పగటిపూట సూర్యుడు కనిపించు ప్రాంతాలవారు అందరికీ ఈ గ్రహణం కనబడుతుంది. భారతదేశంలో ఈ గ్రహణం కనిపించదు. ఈ గ్రహణ సమయంలో బుధుడు–సూర్యబింబము మీద నల్లని చుక్కలా కనిపిస్తాడు. మనకు ఈ గ్రహణం రా.8.50 నుండి రా.2.19 వరకూ ఉంటుంది. మే 2016 న ఏర్పడిన ఈ గ్రహణం మరళా నవంబరు 2032 లో ఏర్పడుతుంది.

4. **వలయాకార సూర్యగ్రహణం –** 26.12.2019 గురువారం, శ్రీ వికారి నామ సంవత్సరం, మార్గశీర్ష అమావాస్య పుష్య శు. పాడ్యమి, మూల నక్షత్రంలో ధనస్సురాశిలో, కేతు గ్రస్త వలయాకార, సూర్యగ్రహణం ఏర్పడుతుంది.

గ్రహణ స్పర్శ ప్రారంభ సమయం	ఉ.గం. 7.39 ని.లకు
గ్రహణ మధ్యకాలం	ఉ.గం.9.29 ని.లకు
గ్రహణ మోక్షకాలం	ఉ.గం.10.59 ని.లకు
గ్రహణ శుద్ద మోక్షకాలం	మ.గం. 1.37 ని.లకు
గ్రహణ అద్యంత పుణ్యకాలం	5 గం. 58 ని.లకు,

మూల నక్షత్రం వారూ, ధనస్సురాశి వారూ, ఈ గ్రహణం చూడరాదు.

5. **ప్రచ్ఛాయా చంద్ర గ్రహణం –** ది.10.01.2020 శ్రీ వికారి నామ సంవత్సరం పుష్యమాసం పూర్ణిమ శుక్రవారం, పునర్వసు నక్షత్రం, మిథునరాశిలో ఈ రాహుగ్రస్త ప్రచ్ఛాయా చంద్రగ్రహణం ఏర్పడుతుంది. భూమి యొక్క ప్రచ్ఛాయలోకి చంద్రుడు రా.10.39 ని.లకు ప్రవేశిస్తాడు. ఈ సమయంలో చంద్రుడు కాంతి వీహనంగా కనిచేస్తాడు. గ్రహణ మధ్యకాలం రా.12గం.ల 40 ని.లకు గ్రహణ మోక్షకాలం – రా.గం.2.42 ని.లు, ప్రచ్ఛాయా చంద్రగ్రహణం కాబట్టి ఎటువంటి గ్రహణ విధులు ఆచరించవలసిన అవసరంలేదు. పునర్వసు నక్షత్రం వారు, మిథునరాశి వారూ ఈ గ్రహణం చూడరాదు.

నక్షత్ర రీత్యా సంవత్సర ఫలము

అశ్వనీ	పుష్యమి	స్వాతి	అభిజిత్	మన:స్థాపం
భరణి	ఆశ్లేష	విశాఖ	శ్రవణం	రాజపూజ్యం
కృత్తిక	మఘ	అనూరాధ	ధనిష్ఠ	యుద్ధ భయం
రోహిణి	పూర్వఫల్గుణీ	జ్యేష్ఠ	శతభిషం	అలంకార ప్రాప్తి
మృగశిర	ఉత్తరఫల్గుణి	మూల	పూర్వాభాద్ర	రోగభయం
ఆరుద్ర	హస్త	పూర్వాషాడ	ఉత్తరాభాద్ర	ఆయుర్ వృద్ధి
పునర్వసు	చిత్త	ఉత్తరషాడ	రేవతి	ధనలాభం

ఆదాయ వ్యయాలు - రాజ్యపూజ్య అవమానములు

రాశి	ఆదాయం	వ్యయం	రాజ్యపూజ్యం	అవమానం
మేషం	14	14	3	6
వృషభం	8	8	6	6
మిథునం	11	5	2	2
కర్కాటకం	5	5	5	2
సింహం	8	14	1	5
కన్య	11	5	4	5
తుల	8	8	7	1
వృశ్చికం	14	14	3	1
ధనస్సు	2	8	6	1
మకరం	5	2	2	4
కుంభం	5	2	5	4
మీనం	2	8	1	7

సర్వాదాయం 93 సర్వ వ్యయం 93, ఫలితం - 0

కందాయ ఫలములు

అశ్వని	భరణీ	కృత్తిక	రోహిణీ	మృగశిర	ఆరుద్ర	పునర్వసు	పుష్యమి	ఆశ్లేష	మఘ	పూర్వ ఫల్గుణి	ఉత్తర ఫల్గుణి	హస్త	చిత్త
0	3	6	3	4	1	2	5	0	3	6	1	4	7
1	2	0	4	2	0	1	2	0	1	2	0	1	2
3	0	2	1	1	3	0	2	4	1	3	0	2	4
స్వాతి	**విశాఖ**	**అనూరాధ**	**జ్యేష**	**మూల**	**పూర్వా షాఢ**	**ఉత్తరా షాడ**	**శ్రవణం**	**ధనిష్ట**	**శతభిషం**	**పూర్వ భాద్ర**	**ఉత్తరా భాద్ర**	**రేవతి**	
2	5	0	3	6	1	4	7	2	5	0	3	6	
0	1	2	0	1	2	0	1	2	0	1	2	0	
1	3	0	2	4	1	3	0	2	4	1	3	0	

బేసి సంఖ్యలు - ధనలాభం, సరిసంఖ్యలు - సమలాభం, సున్న - శూన్యలాభం, మొదటి కందాయం సున్న అయిన వ్యాధి, రెండవ కందాయం సున్న అయిన భయము, చివరి కందాయం సున్న అయిన హాని జరుగును. మొదటి అంకె మొదటి నాలుగు మాసములనూ, రెండవ అంకె మధ్య నాలుగు మాసములనూ, చివరి సంఖ్య చివరి నాలుగు నెలలనూ సూచించును.

మకర సంక్రాంతి పురుష లక్షణం

శ్రీ వికారి నామ సంవత్సరం పుష్యమాసం, బహుళ పక్ష పంచమీ, మంగళవారం 14.01.2020 రాత్రి గం. 2.08 ని.లకు, పూర్వఫల్గుణీ నక్షత్రం 4వ పాదం, శోభన యోగం, తైతిల కరణం, తులాలగ్నం, 25వ ముహూర్తము నందు రవి మకర రాశి యందు ప్రవేశించును. 1. మకర సంక్రాంతి పురుషుని పేరు-మహోదర నామం (చోరులకు అరిష్టం), 2. బహుళ పక్షము - దేశము సుభిక్షము, క్షేమ ఆరోగ్యములు కలిగి, జంతువులను రోగభయం కలిగి ఉండును. 3. తిథి-పంచమీ-జయము. 4. పూర్వఫల్గుణి నక్షత్రం-ద్రవ్యనాశనం. 5. మంగళవారం - దొంగలవలన భయము. 6. తులాలగ్నం - జల ప్రళయము. 7. 25వ ముహూర్తం - గజక్షయము. 8. అపరరాత్రి-కాకులకు అరిష్టము. 9. స్నానం-బిల్వం-మహాభీతి. 10. వస్త్రధారణ-చిత్రవర్ణ వస్త్ర-శుభకరం. 11. గంధము గోరోచన గంధలేపనము - శుభకరం. 12. పుష్పం-మల్లె పుష్పము -శుభప్రదం. 13. భూషణం-వజ్రం-వృష్టి నాశనం. 14. పాత్ర-ఇనుము-శుభప్రదం. 15. ఆహారం-అపూపములు-స్ఫోటక భయప్రదం. 16. ఫలమ్-నేరేడు-సర్వజంతువులకు సుభప్రదం. 17. ఆయుధం-దంతము-చతుష్పాద జంతువులకు హాని. 18. ఛత్రమ్ - నీలఛత్రము - రోగభయం. 19. వాహనం-గాడిద-రోగభయం అధికం. 20. చేష్టా - వైరాగ్యముఖము - వర్షములు అధికం. 21. అవస్థ-పడుకొని ఉండును.-ధాన్యారిష్టము. 22. దిగ్వాసనమ్- పశ్చిమ ముఖగమనము, పశ్చిమ దేశములకు అరిష్టం.

సస్య విచారము

నవనాయక ఫలములు, సస్యజాతక పద్ధతిని పరిశీలించిన, 16 వీసముల పంటలో 8 వీసముల పంట ఫలించును. రెండవ పంటలు బాగా పండును. నల్లటి ధాన్యములూ, నువ్వులూ, మినుములు తదితరములు, నల్లరేగడి భూములు బాగా పండును.

వర్ణయోగములు

1. **చైత్రమాసం :** రేవతీ కార్తె, అశ్వనికార్తె ప్రభావం సామాన్యముగా ఉన్నది. అశ్వనీ కార్తె వర్షాలకు కొంత అనుకూలం. భరణీకార్తె ప్రభావం వర్షాలకు ప్రతికూలం. మాసారంభం నుండి ఉష్ణోగ్రతలు పెరుగును. తెలుగు రాష్ట్రాలలో, ఈశాన్య రాష్ట్రాలలో, గుజరాత్, మహారాష్ట్ర ప్రాంతాలలో ఎండలు అధికంగా ఉండును. ఏప్రియల్ 7,8,9 తారీఖులలో ఎండలు అధికం, వేడిగాలులు ఉంటాయి. ఏప్రియల్ 13,14,15 తారీఖులలో వర్ష సూచన కలదు. ఏప్రియల్ 19,20 ప్రాంతాలలో తీరప్రాంత వర్ష సూచనలు కలవు. ఏప్రియల్ 28,29 తేదీల నుండి ఎండలు అధికం.

2. **వైశాఖ మాసం :** భరణీకార్తె, కృత్తిక కార్తె, రోహిణీకార్తెల ప్రభావం వర్షాలకు ప్రతికూలం. ఆకస్మిక వర్షములు మే 4,5,6 తారీఖులలో పడే అవకాశం ఉన్నది. మే 6వ తారీఖున కుజ, గురు గ్రహాల మధ్య సమసప్తక స్థితి కారణంగా, సముద్ర కల్లోలాలు, ఉష్ణోగ్రతలలో హెచ్చులు ఉంటాయి. మే 11,13,15,16,18,19,21 , జూన్ 2,3, తేదీలలో ఆకస్మిక వర్ష సూచన కలదు. పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. భూగర్భజలాల ఉనికి తగ్గుతుంది. పండ్లతోటలకు ప్రతికూల వాతావరణం.

3. **జ్యేష్ఠ మాసం :** రోహిణీ కార్తె చివరిలో, అంటే జూన్ 5,6 తేదీలలో వాతావరణం చల్లబడుతుంది. జూన్8,9 తారీఖులలో ఆకస్మిక వర్ష సూచన కలదు. మృగశిర కార్తెలో వర్షాలు అధికం. కుజ,శని గ్రహాల మధ్య సమసప్తకం జూన్ 14న ఏర్పడుతుంది. జూన్14-19 మధ్యకాలంలో సముద్ర కల్లోలములు సూచనీయం. ఉత్తరభారతదేశంలో ముఖ్యంగా వారణాసీ, ప్రయాగ, హిమాలయ క్షేత్రాలలో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం కలదు. ఇదే సమయంలో జమ్మూకాశ్మీర్, పాక్ ఆక్రమిత కాశ్మీర్, ఆఫ్ఘనిస్తాన్ ప్రాంతాలలో భూకంప సూచనలు కలవు. జూన్ 19-26 మధ్య కాలంలో ఎండలు అధికంగా ఉంటాయి. ఆరుద్ర కార్తెలో జూన్ 27 నుండి జూలై 2 మధ్యకాలంలో దేశమంతటా విస్తారంగా వర్షాలు పడతాయి.

4. **అషాఢ మాసం :** ఆరుద్ర కార్తెలో వర్షాలకు అనుకూలం. జూలై3న ఏర్పడే సూర్యగ్రహణ ప్రభావం వలన పశ్చిమ దేశాలలో వరదలు సూచనీయం. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్ దేశాలలో అధిక ఉష్ణోగ్రత నమోదు అవుతాయి. తెలుగు రాష్ట్రాలలో, కర్ణాటక, మహారాష్ట్రాలలో విస్తారంగా వర్షాలు పడతాయి. జూలై 7వ తారీఖున బుధ వక్రగతి ప్రారంభం కావడం, జూలై 12వ తారీఖున కుజ, యూరేనస్ గ్రహాల మధ్య 90^0 కోణ స్థితి ఏర్పడటం,. జూలై9వ తారీఖున రవి శనుల మధ్య సమసప్తకస్థితి ఏర్పడటం కారణంగా, జూలై 7 నుండి 13 తేదీల మధ్యలో సముద్ర కల్లోలాలు, తీరప్రాంత పట్టణాలకు ఇబ్బందులు ఉంటాయి. పునర్వసు కార్తెలో, పౌర్ణమి ప్రాంతంలో జూలై 16-19 తారీఖుల మధ్యలో నైఋతి ఋతుపవనాల ప్రభావం అధికంగా ఉంటుంది. పుష్యమి కార్తెలో జూలై 20 నుండి 26 మధ్యకాలంలో తెలుగు రాష్ట్రాలలో నదులలో నీటి ప్రవాహములు అధికం అవుతాయి. జూలై 29,30,31 తేదీలలో హైదరాబాద్ కర్ణాటక, రాయలసీమ ప్రాంతాలలో భారీ వర్ష సూచన కలదు.

5. **శ్రావణ మాసం :** పుష్యమి కార్తెలో సామాన్య వర్షాలు ఉంటాయి. ఆశ్లేషా కార్తెలో ఆగస్టు 6 నుండి 10 మధ్యకాలంలో సాంక్రమిత వ్యాధులు సోకే వాతావరణ పరిస్థితులు ఉంటాయి. కర్ణాటక, కేరళ తీరప్రాంతాలలో వర్షాలు అధికం. తెలంగాణ, హైదరాబాద్ ప్రాంతాలలో ఆగస్టు 16,17,20,22 తేదీలలో ఆకస్మిక వర్ష సూచనలు కలవు. మఘకార్తె ప్రశాంతంగా ఉంటుంది. అచ్చటచ్చటా వర్షాలు పడే అవకాశం కలదు. ఆగస్టు 28-30 తేదీలలో తీరప్రాంతంలో భారీ వర్ష సూచన కలదు.

6. **భాద్రపద మాసం :** పూర్వఫల్గుణీ కార్తెలో వర్షాలు అధికం. ఆకాశం నల్లటి మేఘాలతో నిండి ఉంటుంది. అటవీప్రాంతాలలో వర్షాలు అధికం సెప్టెంబరు 6,8,9,10,11,12 తేదీలలో సస్యానుకూల వర్షాలు ఉంటాయి. చీడపురుగులు ప్రబలతాయి. ఉత్తరఫల్గుణీ కార్తెలో సామాన్య వర్షాలు ఉంటాయి. సెప్టెంబరు 15,16,20 తేదీలలో రాయలసీమ, కోస్తా ప్రాంతంలోనూ, దక్షిణ తెలంగాణలోనూ ఆకాశము మేఘావృతమై ఉండి అక్కడక్కడా, వడగండ్ల వానలు పడే అవకాశం కలదు. పగటి ఉష్ణోగ్రతలు తగ్గుతాయి. సెప్టెంబరు 27,28 తేదీలలో ఆకస్మిక వర్ష సూచనలు కలవు.

7. **అశ్వయుజ మాసం :** హస్త కార్తెలో వర్షాలు సామాన్యం. అక్టోబరు 9-10 తేదీలలో వర్షాలు కలవు. చిత్తకార్తెలో పూర్ణమి ప్రాంతంలో అంటే అక్టోబరు 12 నుండి 17 మధ్యకాలంలో గాలివానలు ఉంటాయి. అక్టోబరు 18 నుండి పగటి ఉష్ణోగ్రతలు క్షీణించుతాయి. చలి మొదలు అవుతుంది. ఉత్తర భారతంలో మంచు అధికంగా కురస్తుంది. నదీ ప్రవాహాలు సామాన్యంగా ఉంటాయి. స్వాతి కార్తెలో కుజ,శని గ్రహాల మధ్య 90^0 కోణ స్థితి ఏర్పడే సమయంలో అక్టోబరు 25-28 మధ్యకాలంలో సముద్రకల్లోలాలు, ప్రకృతి వైపరిత్యాలు ఏర్పడే అవకాశం కలదు.

8. **కార్తిక మాసం :** స్వాతికార్తెలో మాసారంభం నుండి వర్షాలు ఉండి, నవంబరు 2 నుండి తగ్గుతాయి. విశాఖ కార్తెలో సామన్య వర్షాలు ఉంటాయి. నవంబరు 9 నుండి చలి పెరుగుతుంది. నవంబరు 13,14 తేదీలలో ఆకస్మిక వర్షసూచన కలదు. అనూరాధ కార్తెలో కుజ, యూరేనస్ గ్రహాల మధ్య సమసప్తక స్థితి ఏర్పడే సమయంలో అంటే నవంబరు 23 నుండి 26 తారీఖుల మధ్యలో సముద్ర కల్లోలాలు ఉంటాయి. హిమాలయ పర్వత రాష్ట్రాలలో ప్రకృతి వైపరీత్యాలు జరిగే అవకాశం కలదు. మంచు అధికంగా ఉంటుంది.

9. **మార్గశీర్ష మాసం :** అనూరాధ కార్తెలో ఇబ్బందికర వాతావరణం ఉంటుంది. జ్యేష్టకార్తె సామాన్యం. డిసెంబరు 7,8 తేదీలలో ఆకస్మిక వర్ష సూచన కలదు. చలి తీవ్రత, మంచు తీవ్రత అధికం అవుతాయి. డిసెంబరు 13,16 తేదీలలో సామాన్య వర్షాలు. మూలకార్తె ప్రతికూలం. డిసెంబరు 20,21 తేదీలలో ఇబ్బందికర వాతావరణ పరిస్థితులు ఉంటాయి.

మంచు తీవ్రత అధికంగా ఉంటుంది. బాక్టీరియా, వైరస్‌లు ప్రబలే అవకాశం కలదు.

10. పుష్య మాసం : మూలకార్తెలో పూర్వాషాఢ కార్తెలు సామాన్యం. ఉత్తరాషాఢ కార్తె ప్రారంభం నుండి తీరప్రాంతాలలో వర్షసూచనలు అధికం. జనవరి 11 నుండి 13 తేదీలలో మధ్యలో ఆకస్మిక వర్షసూచనలు కలవు. చలి తీవ్రత అధికంగా అవుతుంది. జనవరి 20,21,23 తేదీలలో సామాన్య వర్షాలు. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ధనిష్ఠా కార్తె నుండి ఫిబ్రవరి 10,11,12 తేదీలలో వర్షాలు మరియు ఉష్ణోగ్రతలలో మార్పులు ఉంటాయి. ఫిబ్రవరి 15,18,19,22,23 తేదీలలో తీరప్రాంతాలలో వర్ష సూచనలు కలవు.

12. ఫాల్గుణ మాసం : శతభిషా కార్తె, ఫిబ్రవరి 25,26 తేదీలలో ప్రకృతివైపరీత్యాలు, సముద్ర కల్లోలాలు సూచనీయం. పూర్వాభాద్ర కార్తె సామాన్యం. ఉష్ణోగ్రతలు, ఉక్కబోత వాతావరణం అధికం అవుతుంది. మార్చి 9,10,11,12 తేదీలలో ఆకస్మిక వర్షాలు, వడగండ్ల వానలూ పడే అవకాశం ఉంటుంది. ఉత్తరాభాద్ర కార్తెలో మార్చి 20,21 తేదీలలో ఆకస్మిక వర్ష సూచనలు కలవు.

శ్రీ వికారి నామ సంవత్సరంలో సరుకుల ధరలు - షేర్ మార్కెట్

1. చైత్రమాసము : షేర్ మార్కెట్ కొంత అనుకూలం. ప్రభుత్వ నిర్ణయాల కారణంగా బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ షేర్లు మందకొడిగా ప్రారంభం అవుతాయి. మదుపరులకు అనుకూలం కాదు. ఏప్రియల్ 10వ తారీఖున ప్రభుత్వ సంబంధిత వ్యవహారాలకు సంబంధించిన ఊహాగానాలతో ఖనిజ ఉత్పత్తిలు, ఎగుమతి రంగ కంపెనీల షేర్లు మందగిస్తాయి. వస్త్ర పరిశ్రమకు సంబంధించిన షేర్లకు 15-17 తేదీల మధ్యలో అనుకూలం. కమ్యూనికేషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగ కంపెనీలు వడిదుడుకులు ఎదుర్కొంటాయి. పెట్రోలియం, దిగుమతులకు సంబంధించి అంతర్జాతీయ ఒత్తిడి ప్రభావం కారణంగా షేర్లు మందగిస్తాయి. రసాయనాలు, ఔషధ రంగ కంపెనీలు లాభాలు పొందుతాయి. బంగారం ధర పెరుగుతుంది. వెండి ధరలలో మార్పు ఉంటుంది. గృహోపకరణ, ఎలక్ట్రానిక్స్ వస్తువుల ధరలు పెరుగుతాయి. ఎరువులు, పురుగు మందులు, నిత్యావసర వస్తువులు ధరలలో నిలకడ ఉంటుంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రతికూలం.

2. వైశాఖ మాసం : షేర్ మార్కెట్ కొంత అనుకూలం. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్స్ సంబంధిత కంపెనీల షేర్లు మే 5-8 తేదీలలో అనుకూలం. వస్త్ర పరిశ్రమ, తోళ్ళ పరిశ్రమ, తోళ్ళ పరిశ్రమలకు ఉపయోగపడే డైలు, తదితరములు మే 9,10 తారీఖులలో అనుకూలం. ఖనిజాలు, బొగ్గు, గ్యాస్, గ్లాస్, ఆటోమొబైల్, తదితర రంగ షేర్లకు మే 15-18 తేదీలు అనుకూలం. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయి. మే 21 నుండి 23 మధ్యకాలంలో కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల కంపెనీల షేర్లు ఒడిదుడుకులకు లోను అవుతాయి. బంగారం ధరలో స్వల్ప మార్పు ఉంటుంది. వెండి ధరలు నిలకడగా ఉంటుంది. గృహ నిర్మాణ సామాగ్రి, ధరలు పెరుగుతాయి. మే 28-31 మధ్యకాలంలో షేర్ మార్కెట్ ఒడిదుడుకులు ఎదుర్కుంటుంది. విమాన ఇంధన, మత్తు పదార్థముల కంపెనీల షేర్లు పతనమవుతాయి. ఔషధ, ఆరోగ్య రంగాలకు సంబంధించిన షేర్లు లాభదాయకంగా ఉంటాయి. బియ్యం, పెసలు, మినుములు నిలువ ఉంచుకున్నవారికి లాభదాయకం.

3. జ్యేష్ఠ మాసం : షేర్ మార్కెట్ అనుకూలం. జూన్ 5 నుండి 7 తారీఖుల మధ్యలో, వజ్రాలు, అలంకరణ వస్తువులు, రెడీమేడ్ దుస్తులు, మొదలగు కంపెనీల షేర్లు లాభదాయకం. జూన్10-14 తేదీల మధ్యలో, బ్యాంకింగ్, మ్యూచువల్ ఫండ్స్ షేర్లు ప్రతికూలం. మదుపరులు జాగ్రత్తగా ఉండవలెను. జూన్ 17-21 మధ్యకాలంలో, ఆటోమొబైల్, టైర్లు, విద్యా సంబంధిత కంపెనీలు, ఏవియేషన్, పానీయముల కంపెనీలు లాభదాయకంగా ఉంటాయి. జూన్ 24-29 తేదీలలో కమ్యూనికేషన్స్, రవాణా రంగ షేర్లు అనుకూలం. బంగారు, వెండి, ఇనుము, మాంగనీస్, కాపర్ వస్తువుల ధరలు పెరుగును. కూరగాయల ధరలు తగ్గును. పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు మరల పెరుగును. అపరాలు, బియ్యం, నూనె ఉత్పత్తులకు

ఉపయోగపడే ధాన్యముల ధరలు కొంత పెరుగును. ప్రింటింగ్, పేపర్, న్యూస్‌ప్రింట్ ధరలు పెరుగును. ప్రభుత్వ ప్రోత్సాహాలతో రవాణా ఖర్చులు తగ్గును. సముద్ర ఉత్పత్తుల ధరలలో నిలకడ ఉంటుంది.

4. **ఆషాఢ మాసం :** షేర్ మార్కెట్ మిశ్రమంగా ఉంటుంది. మాస ప్రారంభంలో ఒడిదుడుకులు ఉంటాయి. జూలై 3-5, 8 నుండి 13 తేదీలలో కుజ, బుధుల కలయిక, యురేనస్‌తో 90^0 ల కోణ స్థితి కారణంగా కమ్యూనికేషన్స్, రవాణా, ఖనిజాలకు సంబంధించిన కంపెనీల షేర్లు తీవ్ర ఒత్తిడికి లోను అవుతాయి. మదుపరులు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం అవసరం. జూలై 9 నుండి11 తేదీలలో వస్త్ర పరిశ్రమ, ఎంటర్‌టైన్‌మెంట్, వజ్రాలు, ఆభరణాలకు సంబంధించిన కంపెనీల షేర్లు అనుకూలం. జూలై 10వ తేదీ ప్రాంతంలో ప్రభుత్వపరమయిన నిర్ణయాలు, అంతర్జాతీయ పుకార్ల కారణంగా స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులకు లోను అవుతుంది. జూలై 16 నుండి మరల పుంజుకుంటుంది. పెట్రోలియం ఉత్పత్తులు, పెయింటింగ్స్, టైర్లు, వాహనాలకు సంబంధించిన కంపెనీ షేర్లు లాభదాయకంగా ఉంటాయి. జూలై 24-26 నుండి మార్కెట్ అనుకూలంగా ఉంటుంది. బంగారం, వెండి తదితరముల ధరలు నిలకడగా ఉంటాయి. పెట్రోలియం ధరలు పెరుగుతాయి. గృహ నిర్మాణ సామాగ్రి, రియల్ ఎస్టేట్ తదితరముల ధరలు అధికం అవుతాయి.

5. **శ్రావణ మాసం :** షేర్ మార్కెట్ మిశ్రమంగా ఉంటుంది. ఆగస్టు 2,5-7 తేదీలలో వస్త్ర పరిశ్రమ, టైర్లు, ఎంటర్‌టైన్‌మెంట్, రవాణా రంగాలకు సంబంధించిన కంపెనీలు ఆర్థిక ఒత్తిడులు ఎదుర్కొంటాయి. కమ్యూనికేషన్స్, సాఫ్ట్‌వేర్ రంగాలకు సంబంధించి మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఆగస్టు 7-9 తేదీలలో మార్కెట్ అనుకూలంగా ఉంటుంది. ఏవియేషన్, ఖనిజ ఉత్పత్తులకు సంబంధించిన షేర్లు అనుకూలిస్తాయి. ఆగస్టు 12-17 మధ్యకాలంలో బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ కంపెనీలకు అనుకూలం. పెట్రోలియం ఉత్పత్తులు, ఇనుము, ఎగుమతుల రంగాలకు సంబంధించి ప్రతికూలం. ఆగస్టు 20,22,23 తేదీలలో మార్కెట్ సామాన్యంగా ఉండి 27 తేదీ తరువాత నుండి పుంజుకుంటుంది. వాతావరణ ప్రతికూలం కారణంగా రవాణా స్థంభన కారణంగా నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పండ్లు తదితరముల ధరలు పెరుగుతాయి. తైల సంబంధిత ధాన్యాల ధరలు పెరుగుతాయి. నూవుల, కొబ్బరికాయలు, పెసలు, బాదం పప్పు, ఆవాలు తదితరములను నిల్వ ఉంచినవారికి అనుకూలం. బంగారం, వెండి ధరలలో నిలకడ ఉంటుంది.

6. **భాద్రపద మాసం :** షేర్ మార్కెట్ అనుకూలంగా ఉంటుంది. సెప్టెంబర్ 3-6 తేదీలలో బంగారం, వెండి ధరలలో మార్పులు ఉంటాయి. అన్నిరంగాలకు సంబంధించిన కంపెనీల షేర్లు అనుకూలిస్తాయి.. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరిగే అవకాశం కలదు. పవర్, సిమెంట్, స్టీలు కంపెనీల షేర్లు అనుకూలం. సెప్టెంబరు 9-13 తేదీలలో గృహోపకరణ వస్తువులు, ఎలక్ట్రానిక్, కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్‌ల కంపెనీల ధరలు లాభసాటిగా ఉంటాయి. సెప్టెంబరు 16-18 తేదీలలో ఖనిజాలు, ఎగుమతులు, బ్యాంకింగ్ రంగాలకు సంబంధించిన కంపెనీల షేర్లు లాభదాయకం. సెప్పెంబరు 24-26 తేదీలలో షేర్ మార్కెట్ పుంజుకుంటుంది. వ్యవసాయ ఉత్పత్తులను నిలువచేసుకున్న వారికి లాభదాయకం. సముద్ర ఉత్పత్తులు, గ్రుడ్లు, మాంసము తదితరముల ధరలు పెరుగుతాయి. ఫార్మా రంగాలకు సంబంధించి అనుకూలంకాదు.

7. **అశ్వయుజ మాసం :** షేర్ మార్కెట్ సామాన్యం. అక్టోబరు 2-12 మధ్యకాలంలో ప్రభుత్వ, అంతర్జాతీయ విషయాల కారణంగా మార్కెట్ తీవ్ర ఒడిదుడుకులకు లోను అవుతుంది. అక్టోబరు 14 నుండి మార్కెట్ పుంజుకుంటుంది. అక్టోబరు 17-18,22,23 తేదీలలో బ్యాంకింగ్ రంగ షేర్లు అనుకూలం. అక్టోబరు 25-28 మార్కెట్ మరళా ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. ఈ మాసంలో మదుపరులు తొందపడకుండా ఉండటం మంచిది. నిర్మాణ సామాగ్రి, ఫాబ్రికేషన్, ఎలక్ట్రికల్ సంబంధిత కంపెనీల షేర్లకు ప్రతికూలం. బంగారం, వెండి, ముత్యాలు, వజ్రాలు ధరలు స్వల్పంగా పెరుగుతాయి. గృహ ఋణాల వడ్డీ రేట్లలలో మార్పు ఉంటుంది. ప్రింటింగ్, పబ్లికేషన్స్, ఆటోమోబైల్ రంగాలకు సంబంధించి అనుకూలం. కందిపప్పు, పెసలు, నూవుల ధరలు పెరుగుతాయి.

8. **కార్తిక మాసం :** మాసారంభంలో షేర్ మార్కెట్ ఒడిదుడుకులకు లోను అవుతుంది. అక్టోబరు 29,30 తేదీలలో మదుపరులు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవడం మంచిది. నవంబరు 4 నుండి మార్కెట్ పుంజుకుంటుంది. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, టైర్లు, రబ్బరు, ప్లాస్టిక్ కంపెనీల షేర్లు అనుకూలం. ఖనిజాలు, ఎగుమతులు, పెట్రోలియం తదితర కంపెనీల షేర్లు నిలకడగా ఉంటాయి. నవంబరు 11-14 తేదీలలో ఏవియేషన్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగ కంపెనీల షేర్లు అనుకూలం. నవంబరు 18,19 తేదీలలో మార్కెట్ ఒడిదుడుకులను ఎదుర్కుంటుంది. నవంబరు 25 నుండి మార్కెట్ పుంజుకుంటుంది. సముద్ర ఆహార ఉత్పత్తులు, ఎగుమతులు, మత్తుపానీయముల ధరలు పెరుగుతాయి. ఉల్లిపాయలు, వెల్లుల్లి, ఆవాలు, జీలకర్ర, తదితరముల ధరలు పెరుగుతాయి. బంగారం ధరలు పెరుగుతాయి. వెండి ధరలు నిలకడగా ఉంటాయి. సిమెంట్, కలప ధరలు పెరిగే అవకాశం కలదు.

9 **మార్గశీర్ష మాసం :** షేర్ మార్కెట్ అనుకూలం, వస్త్ర పరిశ్రమ, ఎంటర్‌టైన్‌మెంట్, ఆభరణాలు, ప్రసార సాధనాల కంపెనీల షేర్లు పెరిగే అవకాశం కలదు. డిసెంబరు 3-5 తేదీలలో బ్యాంకింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలకు సంబంధించిన షేర్లు అనుకూలం. డిసెంబరు 9-13 తేదీలలో హెవీ మిషనరీ, వాహీలు, ఫోన్లకు సంబంధించిన కంపెనీల షేర్లు అనుకూలం. డిసెంబరు 16-20 తేదీలలో ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ కంపెనీల షేర్లు లాభసాటిగా ఉంటాయి. నిత్యావసర వస్తువుల ధరలూ, ఆహార పదార్థాల ధరలు మాసారంభంలో పెరిగి క్రమంగా తగ్గుతాయి. డిసెంబరు 23,24, తేదీలలో మార్కెట్ ఒత్తిడికిలోను అవుతుంది. మదుపరులు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవడం అవసరం. మద్యం, మత్తుపదార్థాల ధరలు, ఔషదాల ధరలు పెరిగే అవకాశం కలదు.

10. **పుష్యమాసం :** మార్కెట్ అనుకూలం. డిసెంబరు 30, జనవరి 2 తేదీలలో లాభసాటిగా ఉంటుంది. వస్త్ర పరిశ్రమ, తినుబండారాలు, బ్యాంకింగ్, వ్యవసాయ ఆధారిత కంపెనీల షేర్లు లాభసాటిగా ఉంటాయి. జనవరి 7-8 తేదీలలో మార్కెట్ స్వల్ప ఒత్తిడికి లోను అవుతుంది. జనవరి 10 తరువాత నుండి మార్కెట్ పుంజుకుంటుంది. హెవీ మిషనరీ, ఫాబ్రికేషన్స్, కమ్యూనికేషన్స్, ఆభరణాలకు సంబంధించిన కంపెనీల షేర్లు అనుకూలం. గృహ నిర్మాణ సామాగ్రి, పెట్రోలియం, పసుపు, మినుములు, మిర్చి, పొగాకు, పశుగ్రాసం, తదితరముల ధరలు పెరుగుతాయి. వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ ఉంచుకొన్నవారికి లాభదాయంగా ఉంటుంది. జనవరి 22,23 తేదీలలో బ్యాంకింగ్ రంగాలకు సంబంధించి ప్రతికూలం. పాలు, పాల ఉత్పత్తుల ధరలు పెరిగే అవకాశం కలదు.

11. **మాఘ మాసం :** షేర్ మార్కెట్ అనుకూలం. అంతర్జాతీయ పుకార్ల కారణంగా పెట్రోలియం, ఇంధనం, ధరలు పెరిగే అవకాశం కలదు. జనవరి 27,28 తేదీలలో మార్కెట్ ఒత్తిడికిలోను అవుతుంది. మత్తుపానీయములు, ఆహార ఉత్పత్తులు, ఔషదములు, రసాయనములకు సంబంధించిన కంపెనీల షేర్లు లాభదాయకంగా ఉంటాయి. ఫిబ్రవరి 3-4 తారీఖులలో మార్కెట్ పుంజుకుంటుంది. ఫిబ్రవరి 10 నుండి ఆభరణాలు, వజ్రాలు, వాహనముల కంపెనీ షేర్లు అనుకూలం. ఫిబ్రవరి 17-19 తేదీలలో సాఫ్ట్‌వేర్ రంగము, కమ్యూనికేషన్స్, రంగాలకు సంబంధించిన షేర్లు లాభదాయకంగా ఉంటాయి. రియల్ ఎస్టేట్ రంగము లాభసాటిగా
ఉంటుంది. ధాన్యము, అపరాలను నిల్వ చేసుకున్న మంచిది. శీతలీకరించిన ఆహార పదార్థముల కంపెనీలకు ప్రతికూలం. బంగారం, వెండి ధరలు పెరుగుతాయి. పుసుపు, మిర్చి, లవంగాలు, సుగంధద్రవ్యాలు ధరలు పెరిగే అవకాశం కలదు.

12. **ఫాల్గుణ మాసం :** షేర్ మార్కెట్ ఉత్సాహభరితంగా ఉంటుంది. ఫిబ్రవరి 24-27 తేదీలలో బ్యాంకింగ్ షేర్లు అనుకూలిస్తాయి. మార్చి 2-6 తేదీలలో కమ్యూనికేషన్స్, ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ షేర్లు అనుకూలం. మార్చి 10-13 తేదీలలో పెట్రోలియం, ఖనిజాలు, ఇనుము, ఎగుమతులు, హెవీ మిషనరీ సంబంధిత షేర్లు అనుకూలం. మార్చి 17-18 తేదీలలో మార్కెట్ ఒత్తిడికి లోను అవుతుంది. మార్చి 19,20 తేదీలలో ఏవియేషన్ రంగ షేర్లకు అనుకూలం. గృహనిర్మాణ సామాగ్రి, గృహోపకరణ వస్తువులు, బంగారం, వెండి, మత్తు పదార్థముల ధరలు పెరుగును. వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకున్నవారికి మార్చి 23,24 తేదీలలో లాభదాయకంగా ఉంటుంది. రియల్ ఎస్టేట్ రంగము అనుకూలం కాదు.

శ్రీ వికారి నామ సంవత్సరంలో మాధ్వ పుణ్య దినాలు

ఏప్రియల్ 2019

7	ఆది	వేదవ్యాస తీర్థర పుణ్యదినం
13	శని	కవీంద్ర తీర్థర పుణ్యదినం
17	బుధ	సత్యవ్రత తీర్థర పుణ్యదినం
21	ఆది	వాగీశ తీర్థర పుణ్యదినం

మే 2019

2	గురు	సత్యవిజయ తీర్థర పుణ్యదినం
7	మంగళ	విద్యాధిరాజ తీర్థం పుణ్యదినం
10	శుక్ర	రామచంద్ర తీర్థర పుణ్యదినం

జూన్ 2019

4	మంగళ	సత్యసంధ తీర్థర పుణ్యదినం
15	శని	సత్యాభినవ తీర్థర పుణ్యదినం
18	మంగళ	సత్యపూర్ణ తీర్థర పుణ్యదినం
20	గురు	రఘువర్య తీర్థర పుణ్యదినం

జూలై 2019

10	బుధ	సత్యాధిరాజ తీర్థర పుణ్యదినం
21	ఆది	శ్రీ జయ తీర్థర పుణ్యదినం
31	బుధ	శ్రీ సత్యాధీశ తీర్థర పుణ్యదినం

ఆగస్టు 2019

6	మంగళ	సత్యావర తీర్థర పుణ్యదినం
17	శని	రాఘవేంద్ర తీర్థర పుణ్యదినం

సెప్టెంబరు 2019

8	ఆది	సత్యేష్టకామ తీర్థర పుణ్యదినం
28	శని	సత్యపరాక్రమ తీర్థర పుణ్యదినం

నవంబరు 2019

06	బుధ	సత్యపర తీర్థర పుణ్యదినం
07	గురు	వేదనిధి తీర్థర పుణ్యదినం
16	శని	విద్యానిధి తీర్థర పుణ్యదినం
25	సోమ	పద్మనాభ తీర్థర పుణ్యదినం

డిసెంబరు 2019

06	శుక్ర	సత్యనిధి తీర్థర పుణ్యదినం
08	ఆది	సత్యనాథ తీర్థర పుణ్యదినం
22	ఆది	రఘునాథ తీర్థర పుణ్యదినం

జనవరి 2020

07	మంగళ	రఘోత్తమ తీర్థర పుణ్యదినం
14	మంగళ	అక్షోభ్య తీర్థర పుణ్యదినం
15	బుధ	సత్యకామ తీర్థర పుణ్యదినం
16	గురు	నరహరి తీర్థర పుణ్యదినం
23	గురు	విద్యాధీశ తీర్థర పుణ్యదినం
24	శుక్ర	పురందరదాసర పుణ్యదినం

ఫిబ్రవరి 2020

3	సోమ	మధ్య నవమీ
3	సోమ	ఆనంద తీర్థర పుణ్యదినం
21	శుక్ర	విష్ణుచిత్త రామానుజ స్వామి తీర్థం
25	మంగళ	సత్యబోధ తీర్థర పుణ్యదినం
26	బుధ	వాదిరాజ స్వాగళ పుణ్యదినం
27	గురు	వ్యాసరాయస్వాతిగళ పుణ్యదినం
29	శని	సత్యవ్రత తీర్థర పుణ్యదినం

శ్రీ వికారి నామ సంవత్సరంలో రామానుజీయ వైష్ణవ తిరు నక్షత్రములు

ఏప్రియల్ 2019

18 గురు కిడంబియాచార్య తి॥న॥
18 గురు తేవ పెరుమాళ్ళు తి॥న॥
19 శుక్ర మధురకవి యాళ్వార్ తి॥న॥
20 శని పెరియ నంబి తి॥న॥

మే 2019

04 శని వడుక నంబి తి॥న॥
06 సోమ ఉయ్యక్కొండార్ తి॥న॥
09 గురు ఎంబెరుమానార్ తి॥న॥
09 గురు ఉదయవర్ తి॥న॥
10 శుక్ర మొదలియాండాన్ తి॥న॥
10 శుక్ర చక్రవర్తి తిరుమనార్ తి॥న॥
16 గురు దేవిప్పెరుమాళ్ తి॥న॥
17 శుక్ర హళయసిగర్ తి॥న॥
17 శుక్ర పెరియతిరుమడై నంబి తి॥న॥
18 శని నమ్మాళ్వారు తి॥న॥
19 ఆది శ్రీ పరాశర భట్టార్ తి॥న॥
20 సోమ తిరువరంగ పెరుమాళ్ తి॥న॥

జూన్ 2019

03 సోమ తిరుక్కోటియూర్నంబి తి॥న॥
16 ఆది నాధమునిగల్ తి॥న॥
18 మంగళ తిరుయాళ్వార్ తి॥న॥

జూలై 2019

05 శుక్ర మారనేర నంబి తి॥న॥
11 శుక్ర పెరియాళ్వార్ తి॥న॥
11 శుక్ర నడక్కుత్తిరువీధి పిళ్ళై తి॥న॥
11 శుక్ర తిరువరంగ పెరుయానార్ తి॥న॥
17 బుధ శఠగోప రామానుజ జియ్యర్ తి॥న॥
17 బుధ పుండరీకాక్షుల తి॥న॥
17 బుధ ఆళవందార్ తి॥న॥
18 గురు తెర్కాళ్వార్ తి॥న॥

ఆగస్టు 2019

3 శని శ్రీయాండాళ్ తి॥న॥
5 సోమ బదరీనారాయణ పెరుమాళ్ తి॥న॥
24 శని శ్రీ కణ్ణపిరాన్ తి॥న॥
24 శని పెరియనాచ్చారి పిళ్ళై తి॥న॥
24 శని నయనారచ్చం పిళ్ళై తి॥న॥

అక్టోబరు 2019

2 బుధ తిరుమలై నంబి తి॥న॥
8 మంగళ వేదాంత దేశికర్ తి॥న॥
8 మంగళ తిరువేంగడత్తాళ్వార్ తి॥న॥

నవంబరు 2019

1 శుక్ర మణవాళమహాముని తి॥న॥
02 శని గురువయిప్పిరాళ్వార్ తి॥న॥
02 శని శేనై ముదలియార్ తి॥న॥
04 సోమ పోయిగయాళ్వార్ తి॥న॥
04 సోమ పిళ్ళైలోకాచార్య తి॥న॥
05 మంగళ పూధత్తాళ్వార్ తి॥న॥
05 మంగళ తిరుమలైయ్యాండాళ్ తి॥న॥
07 గురు పేయాళ్వార్ తి॥న॥
13 మంగళ కురకులోత్తమదాసర్ తి॥న॥
27 బుధ కటోకన్యాదానం
27 బుధ తాతాచార్యర్ తి॥న॥

డిసెంబరు 2019

09 సోమ మాధవ పెరుమాళ్ తి॥న॥
10 మంగళ తిరుమంగయాళ్వార్ తి॥న॥
10 మంగళ నంబిళ్ళై తి॥న॥
24 మంగళ నాలూచాత్యవ్ తి॥న॥
25 బుధ తొండరడిప్పొడి యాళ్వార్ తి॥న॥
25 బుధ పెరియనంబి తి॥న॥

జనవరి 2020

16 గురు కూదత్తాళ్వార్ తి॥న॥
19 ఆది గురువావలప్ప తి॥న॥
23 గురు శొట్టయినంబి తి॥న॥

ఫిబ్రవరి 2020

5 బుధ కొవలూర్ ఎంబెరుమానార్ తి॥న॥
7 శుక్ర ఎంబార్ తి॥న॥
10 సోమ తిరుమడిశైయాళ్వార్ తి॥న॥

మార్చి 2020

04 బుధ తిరుక్కచ్చి నంబి తి॥న॥
06 శుక్ర కులశేఖర ఆళ్వార్ తి॥న॥
06 శుక్ర తిరుమలైయాండార్ తి॥న॥
08 ఆది పిళ్ళైయురంగావిల్ తి॥న॥
08 ఆది మరణంగాల్నంబి తి॥న॥

1. మేషరాశి వారి ఫలితములు

చంద్ర నక్షత్రములు : అశ్వని (1,2,3,4 పాదములు) భరణి (1,2,3,4 పాదములు) కృత్తిక (1వ పాదము)

నామ నక్షత్రం : చూ,చే,చో, లా-అశ్వని (1,2,3,4,) పాదములు, లీ,లూ,లే,లో-భరణి (1,2,3,4 పాదములు) అ-కృత్తిక 1వ పాదము

ఆదాయం : 14 వ్యయం : 14 రాజపూజ్యం : 3 అవమానం : 6

గ్రహచారము : గురుడు ఉగాది నుండి 22.4.2019 వరకు, 9వ స్థానమయిన ధనస్సు నందు సంచరించును. తదుపరి 04.11.2019 వరకు 8వ స్థానమయిన వృశ్చికం నందును, మరల సంవత్సరాంతము వరకు 9వ స్థానమయిన ధనస్సు నందు సంచరించును. శని ఉగాది నుండి 24.01.2020 వరకు 9వ స్థానమయిన ధనస్సు నందునూ, తదుపరి 10వ స్థానమైన మకరం నందును సంచరించును. ఉగాది నుండి సంవత్సర పర్యంతమూ రాహువు 3వ స్థానమయిన మిథునం నందునూ, కేతువు 9వ స్థానమయిన ధనస్సు నందునూ సంచరించును. స్థితి గోచారము, వేధగోచారము రెండూ అనుకూలంగా లేవు. ఈ రాశి వారికి ఈ సంవత్సరం ఆరోగ్య విషయాదుల యందు శ్రద్ధ అవసరం. సంతాన మూలక, కారక ఇబ్బందులు ఉంటాయి. నవంబరు 2019 తరువాత నుండి వివాహాది శుభకార్యములు స్థిరపడతాయి. నూతన స్థిరాస్తులను సమకూర్చుకుంటారు. నూతన వ్యాపార ప్రారంభాదులకు ఫిబ్రవరి 2020 నుండి అనుకూలం. దగ్గరి బంధువుల నుండి, రక్త సంబంధీకుల నుండి ఆర్థికపరమయిన ఒత్తిడులు అధికం కావచ్చు. దురవ్యసనాలు, అలసత్వం కారణంగా అధిక ధనవ్యయం అవుతుంది. సంతాన సాఫల్యతల గురించి ఎదురుచుస్తున్నవారికి ఏప్రియల్ మాసం అనుకూలం. న్యాయ చట్టపరమయిన విషయాల యందు జాగ్రత్తలు అవసరం. వాయిదాల కోరుకోవడం మంచిది. జీవితభాగస్వామి ఆరోగ్య విషయం ఆందోళన కలిగించవచ్చు.

విద్యార్థులు : మిక్కిలి శ్రమ పడవలసి ఉంటుంది. ప్రతి విషయంలోనూ ఇతరులతో పోల్చుకొని, మధనపడే పరిస్థితులు రాకుండా జాగ్రత్తపడటం అవసరం. ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థులు దుర్వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. సాఫ్ట్‌వేర్ రంగాలకు సంబంధించి ఉద్యోగ అవకాశముల గురించి ఎదురుచూస్తువారికి నవంబరు నెల ఆశాజనకంగా ఉంటుంది. న్యాయ, తర్క, జ్యోతిష్య రచనా రంగాదులకు సంబంధించి విద్యార్థులకు ఈ సంవత్సరం అనుకూలం. వైద్య, ఔషధ రంగ విద్యార్థులకు మంచి గుర్తింపు, కోరుకున్న కళాశాలలో అవకాశము లభిస్తాయి. ప్రేమ, స్నేహం తదితరములు అనుకూలం కాదు. విదేశీ ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి ఏప్రియల్, జనవరి, మార్చి నెలలు అనుకూలం.

ఉద్యోగులు : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. అదనపు భాద్యతలు తీసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. ప్రభుత్వ సంస్థలలో పనిచేయువారికి స్థానచలనం, బదిలీలు ఉంటాయి. కోరుకున్న బదిలీలకై ప్రయత్నించడానికి నవంబరు, డిసెంబరు మాసాలు అనుకూలం. సహోద్యోగుల నుండి ఆర్థిక పరమయిన ఇబ్బందులు ఎదురు అవుతాయి. కుటుంబ ఆర్థిక అవసరాల నిమిత్తం అధిక ధనవ్యయం అవుతుంది. పదవీవిరమణ పొందిన వారికి అందవలసిన ఆర్థిక బకాయిల విషయంలో జాగ్రత్త ఏర్పడుతుంది. ప్రయివేట్ సంస్థలలో పనిచేయు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు మంచి ఉపాధి అవకాశములు లభిస్తాయి. సాఫ్ట్‌వేర్ రంగ ఉద్యోగులకు స్థానచలనం ఉంటుంది.

వ్యాపారులు : భాగస్వామ్య వ్యాపారాల యందు శ్రద్ధ అవసరం. న్యాయ, చట్టపరమయిన సమస్యలు ఎదురుకావచ్చు. ఆర్థిక వ్యాపారాదుల యందున్న వారికి ఈ సంవత్సరం అనుకూలం. రియల్ ఎస్టేటు, నిర్మాణ రంగాలవారికి జనవరి 2020 నుండి అనుకూలం. ఆర్థిక సంస్థల నుండి తాఖీదులు వస్తాయి. రక్త సంబంధీకుల నుండి ఋణ సహాయం పొందుతారు. మిషనరీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ సంబంధిత వ్యాపారముల యందు స్వయంకృతాపరాధములతో ఆర్థిక ఇబ్బందులు ఎదురు అవుతాయి. వైద్యం, విద్య, ఔషధ రంగ వ్యాపారముల యందు ఆర్థిక లాభాలు ఉంటాయి. షేర్లు, స్పెక్యులేషన్, ఫీచర్స్ తదితరములు నవంబరు తదుపరి నుండి అనుకూలం.

రాజకీయ నాయకులు : ఈ సంవత్సరం అనుకూలం కాదు. తొందపాటు వ్యాఖ్యలు, వ్యాఖ్యానాల కారణంగా చెడ్డపేరు తెచ్చుకుంటారు. మంచి అవకాశములు తృటిలో తప్పిపోయే సందర్భాలు ఉంటాయి. రక్త సంబంధీకుల నుండే పోటీ ఏర్పడుతుంది. నామినేటెడ్, అలంకరణప్రాయ పదవులు లభించే అవకాశం కలదు. న్యాయ, చట్టపరమయిన చిక్కు సమస్యలు ఎదురయ్యే అవకాశం కలదు. వ్యక్తిగత వ్యవహారముల యందు గోప్యత అవసరం అవుతుంది. ఏప్రియల్, నవంబరు మధ్యకాలంలో వృధా ధనవ్యయం ఉంటుంది. మే, జూన్ మాసాలలో శారీరక గాయాల బారిన పడే అవకాశం కలదు.

వ్యవసాయదారులు : రెండు పంటలయందూ సామాన్య ఫలితాలు ఉంటాయి. నువ్వులు, మినుములు తదితరములు మంద ఫలసాయాన్ని ఇస్తాయి. వర్షాధారిత పంటలు అనుకూలం కాదు. కూరగాయలు, పండ్లు, పూవులు లాభసాటిగా ఉంటాయి. అక్టోబరు, నవంబరు మాసాలలో నకిలీ మందులు, విత్తనాల కారణంగా ఇబ్బందులు ఉంటాయి. కౌలుకు వ్యవసాయం చేయువారికి లాభదాయకంగా ఉంటుంది. చేపలు, రొయ్యల చెరువులు మంచి ఫలసాయాన్ని ఇస్తాయి. కోళ్ళు, మాంసము, గ్రుడ్లు తదితరములకు అనుకూలంకాదు. నూనె ఉత్పత్తుల సంబంధిత ధాన్యములను నిలువ చేసుకొన్న డిసెంబరు తరువాత లాభాలు ఉంటాయి. పసుపు, మిర్చి, పొగాకు ఈ సంవత్సర ప్రారంభంలో అనుకూలంకాదు.

టి.వి. మరియు సినిమా రంగము : కళాకారులకు, వ్యాఖ్యాతలకు, రచయితలకు ఈ సంవత్సరం అనుకూలం. మొదటి ప్రయత్నంలో ఆర్థిక లాభాలు లేకున్నప్పటికీ, తరువాత ప్రయత్నంలో ఆర్థిక అనుకూలతలు, ప్రోత్సాహకాలు లభిస్తాయి. సాంకేతిక నిపుణులకు, దర్శకులకు, పెట్టుబడిదారులకు అంత అనుకూలం కాదు. ఆకస్మిక నిర్ణయాల కారణంగా ఆశించిన

ఫలితాలు ఉండవు. పంపిణీదారులూ, ప్రకటన కర్తలకు మిశ్రమ ఫలితాలను పొందుతారు. కుటుంబ చికాకుల ప్రభావం వృత్తి విషయాలమీద చూపకుండా జాగ్రత్తపడటం అవసరం. భాగస్వాముల నుండి ఇబ్బందికర వ్యాఖ్యలు వినవలసివస్తుంది.

స్త్రీలు : కుటుంబ పరమయిన ఆర్థిక భారాలను మోయవలసివస్తుంది. వివాహాది శుభకార్యములు సంవత్సరాంతములో నెరవేరుతాయి. ప్రేమ, స్నేహం వంటి విషయాల అనుకూలం కాదు. యాదృచ్ఛిక పరిచయాలు, పున: పరిచయాల విషయంలో జాగ్రత్తలు అవసరం. గర్భిణీస్త్రీలు వైద్యసలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. నెలలు నిండే సమయంలో రక్తప్రసరణా బుగ్గతలు తలెత్తె అవకాశం కలదు. విదేశీప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి ఏప్రియల్, జనవరి మాసాలు అనుకూలం. నూతన ఉద్యోగ, ఆభరణ ప్రాప్తి ఉంటుంది. పీ.ని.ఓ.యస్ తదితరములతో బాధపడుతున్నవారికి ఉపశమనం ఉంటుంది. ప్రసార మాధ్యముల ద్వారా తెలిపే ఆహార నియమాలు అనుకూలం కాదు.

ఆరోగ్యం : తరచూ శిరోభారం, వేదన ఉంటాయి. ఆందోళన కారణంగా బుగ్గతలు పెరిగే అవకాశం ఉంటుంది. రోగనిరోధక శక్తి తగ్గుతుంది. దీర్ఘకాలికంగా ఊపిరితిత్తులు, చర్మ సంబంధిత బుగ్గతలతో బాధపడుతున్న వారికి ఉపశమనం ఉంటుంది. ఎముకలు, కీళ్ళ సంబంధిత నొప్పులతో బాధపడుతున్నవారు, ఆహార నిబద్ధతలతో ఉపశమనం పొందుతారు. ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో నీటి వినియోగ విషయంలో జాగ్రత్తలు అవసరం. శస్త్ర చికిత్సల అవసరం అయినవారికి, మందులతో వ్యాధి నివారణ జరిగే పరిస్థితులు ఏర్పడతాయి.

నక్షత్రరీత్యా : 'అశ్వనీ' నక్షత్రం వారికి అనుకూలంగా ఉంటుంది. నూతన ప్రయత్నాలు ప్రారంభించుకొనువారికి అనుకూలం. నిత్యం దుర్గాదేవి స్తోత్రాలు పఠించడం మంచిది. భరణి వారికి అనుకూలం కాదు. అబాల్యమిత్రుల కలయిక వలన చికాకులు ఉంటాయి. వృధాధనవ్యయం అవుతుంది. లక్ష్మీ సహస్రనామార్చన ప్రతి శుక్రవారం చేయడం మంచి ఫలితాలను ఇస్తుంది. 'కృత్తిక' వారికి శారీర అలసట, బుగ్గతలు ఉంటాయి. ఆర్థిక ఒప్పందాలు, హామీల మధ్యవర్తిత్వాలు అనుకూలంకాదు. ఆదిత్య హృదయం నిత్యం పారాయణచేయడం మంచిది.

మాసవారీ ఫలితములు

ఏప్రియల్ 2019 : మాసారంభంలో ఆకస్మిక ప్రయాణములు, విందు వినోద కార్యక్రమాలలో పాల్గొనే సందర్భాలు ఉంటాయి. గతం నుండి అందవలసిన ఆర్థిక బకాయలు చేతికి అందుతాయి. నూతన ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కానీ 14వ తారీఖు తర్వాత నుండి అనుకోని ఇబ్బందులు, శిరోవేదన, ఆకస్మిక వృధా ప్రయాణములు తటస్థపడవచ్చు. తలచిన ప్రతి పనిలోనూ ఏదో ఒక ఇబ్బంది ఎదురు అవుతుంది. వాటన్నిటినుండి వ్యతిరేకత ఏర్పడుతుంది. 16,17 తారీఖులలో కుటుంబపరమయిన విషయాల యందు శ్రద్ధ అవసరం. గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు ఉండడం మంచిది. **(అష్టమ చంద్ర 21.4.2019 ఉ॥ 11-11 నుండి 23.4.2019 సా॥ 5.17 వరకు)**

మే 2019 : ఆరోగ్య విషయాలయందు నిర్లక్ష్యం కూడదు. శారీరక అలసట, బద్ధకం పెరుగుతాయి. ప్రతి పనిలోనూ ఆటంకములు ఎదురవుతాయి. నమ్మిన వ్యక్తుల నుండి అకారణ కలహాలు వుండే అవకాశం కలదు. మంద బుద్ధి ఏర్పడే అవకాశం ఉన్నది. ఆర్థిక లావాదేవీల విషయంలో పారదర్శకత అవసరం అవుతుంది. హామీలు, మధ్యవర్తిత్వాలు అనుకూలంకాదు. సంతానం నుండి అనుకోని ఒత్తిడులు అధికం అవుతాయి. 8వ తారీఖు తర్వాత నుండి పరిస్థితులు అనుకూలిస్తాయి. ముఖ్యమయిన పనులు 11వ తేది నుండి ప్రారంభించడం మంచిది. **(అష్టమ చంద్ర 18.05.2019 రా 8.00 నుండి 20.05.2019 రా॥ 2.30 వరకూ)**

జూన్ 2019 : మాసారంభంలో తలచిన పని నెరవేరుతుంది. విందు వినోదకార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. అనారోగ్యపరిస్థితుల నుండి బయటబడతారు. గర్భిణి స్త్రీలకు సుఖ ప్రసవం జరుగుతుంది. విదేశీ పర్యటనలను ధరఖాస్తు చేసుకోవడానికి అనుకూలం. నూతన స్త్రీ పరిచయాలు, సాంగత్యాల విషయంలో జాగ్రత్తలు అవసరం. వ్యాపార విషయాల యందు గతంలో ఏర్పడిన వివాదములు తొలగిపోతాయి. విద్యార్థులకు మంచి గుర్తింపు లభిస్తుంది. కోరుకున్న కళాశాలలో ప్రవేశం కొరకు ప్రయత్నాలు ప్రారంభించడానికి అనుకూలం. వ్యక్తిగత విషయాల గోప్యత విషయంలో జాగ్రత్తలు అవసరం. **(అష్టమ చంద్ర 14.06.2019 రా.4.01 నుండి 17.06.2019 ఉ.10.43 వరకు)**

జూలై 2019 : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. గతంలో చేసిన తప్పులకు ప్రస్తుతం బాధ్యులుగా నిరూపించబడే సందర్భాలు ఉంటాయి. కుటుంబములోని పెద్దవారి ఆరోగ్యం కుదుటపడుతుంది. ఆర్థికపరంగా మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఆదాయానికి మించిన ఖర్చులు ఉంటాయి. అప్పులు చేయకుండా జాగ్రత్తలు తీసుకొనడం అవసరం. నూతన వ్యక్తుల పరిచయాలు, వారి నుండి అందే సలహాలు ఎంతో ఒత్తిడికి దారితీస్తాయి. పోటీ పరీక్షలకు తయారవుతున్న విద్యార్థులు క్రమశిక్షణ పాటించడం మంచిది. యాదృచ్ఛికంగా ఏర్పడే పరిచయాలు బలమయిన స్నేహంగా మారే అవకాశం కలదు. స్త్రీలకు ఋతు సమస్యలూ, కండరాల సమస్యలూ వుండే అవకాశం కలదు. దుర్వ్యసనాలకు దూరంగా ఉండటం మంచిది. **(అష్టమ చంద్ర - 12.07.2019 ఉ. 9.54 నుండి 14.07.2019 సా. 5.26. వరకూ)**

ఆగస్టు 2019 : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ప్రతి విషయంలోనూ వివాదాల తలెత్తకుండా జాగ్రత్తపడటం మంచిది. మితిమీరిన ఆత్మవిశ్వాసం కారణంగా ఇబ్బందులకు కొనితెచ్చుకుంటారు. ఆరోగ్యవిషయాదులయందు శ్రద్ధ అవసరం. బంధుమిత్రుల నుండి ఆర్థికపరమయిన ఒత్తిడులు అధికం అవుతాయి. భాగస్వామ్య వ్యాపారాల యందు వివాదాలు మొదలవుతాయి. ఉద్యోగులు నిబద్ధతతో వ్యవహరించడం మంచిది. రెండవ ఆదాయ మార్గాలు అనుకూలించవు. వ్యవసాయదారులకు అనుకూలం. గతంలో ఏర్పడిన బకాయాలను తీర్చగలుగుతారు. విద్యార్థులు శ్రమపడవలసి ఉంటుంది. కోర్టు వ్యవహారములయందు వాయిదాలు అనుకూలం. **(అష్టమ చంద్ర - 08.08.2019 మ.3.25 నుండి 10.08.2019 రా. 11.06 వరకు)**

సెప్టెంబరు 2019 : విందు వినోద కార్యక్రమాల యందు పాల్గొంటారు. కుటుంబ సంబంధీకులతో వివాదములు తలత్తె అవకాశం కలదు. దుబారా ఖర్చులు అధికం అవుతాయి. నూతన వస్త్ర వాహనాదులను సమకూర్చుకుంటారు. అకారణ కలహాలు, అకాల భోజనాదులు ఏర్పడే అవకాశం ఉన్నది. 15వ తారీఖు తరువాత నుండి ఆరోగ్యం కుదుటపడుతుంది. ఉద్యోగులకు బదిలీలు జరిగే అవకాశం కలదు. అందవలసిన పూర్వ బకాయిలు చేతికి అందుతాయి. విద్యార్థులు మిక్కిలి శ్రమపడవలసి వస్తుంది. మాసాంతంలో గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవం జరుగుతుంది. నూతన సాంగత్యాదులు వివాదాలకు కారణం అవుతాయి. **(అష్టమ చంద్ర - 04.09.2019 రా. 10.14 నుండి 06.09.2019 రా 4.58 వరకు)**

అక్టోబరు 2019 : ప్రభుత్వపరమయిన చిక్కు సమస్యలు ఎదురుగావచ్చు. ఉద్యోగులకు అధికారులనుండి తీవ్ర ఒత్తిడి, వేధింపులు ఎదురుకావచ్చు. సహద్యోగులు, తోటి వారితో విరోధం ఏర్పడే అవకాశం కలదు. విద్యార్థులు సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. 5వ తారీఖు తరువాత నుండి మధుమేహం, రక్తపోటుతో బాధపడుతున్నవారు ఆహార నియమాలకు, వైద్య సలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. ఔషధ మార్పులు సూచనీయం. ఆవేశపూరిత నిర్ణయాలు అనుకూలంకాదు. గర్భిణీ స్త్రీలు వైద్యులసహాలను పాటించడం మంచిది. జీవిత భాగస్వామి నుండి వ్యతిరేకత ఎదురు అవుతుంది. విద్యార్థులకు దూరప్రాంత అవకాశములు లభిస్తాయి. మాసాంతములో దూరప్రాంత వృధా ప్రయాణములు తటస్థపడతాయి. **(అష్టమ చంద్ర - 02.10.2019 ఉ.7.10 నుండి 04.10.2019 సా. 6.29 వరకూ) (మరళా29.10.2019 సా.6.35 నుండి 31.10.2019 రా 9.01 వరకు)**

నవంబరు 2019 : జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. అనవసర వివాములు తలెత్తే అవకాశం కలదు. అకస్మాత్తు వృధా దూరప్రాంత ప్రయాణాలు ఏర్పడవచ్చు. నూతన వస్తు, వస్త్ర ఆభరణాదులను సమకూర్చుకుంటారు. కుటుంబ విషయములలో అనవసర చికాకులు ప్రదర్శించేతత్వం నుండి బయటపడటం మంచిది. బంధుమిత్రుల కలయిక ఉంటుంది. అప్పులు చేయవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. అభద్రతాభావం పెరుగుతుంది. జ్వర లక్షణాలు ఏర్పడవచ్చు. ఎముకలు, కీళ్ళకు సంబంధిత రుగ్మతల విషయంలో ఆహార నియమాలు అవసరం. విద్యార్థులు క్రీడలు, వ్యాయామ విషయాల యందు జాగ్రత్తలు అవసరం. స్త్రీలు అపోహలకు, చెప్పుడుమాటలకు దూరంగా ఉండటం అవసరం. కుటుంబపరమయిన విషయాల యందు గోప్యత అవసరం. **(అష్టమ చంద్ర - 25.11.2019 రా.2.44 నుండి 28.11.2019 ఉ. 7.34 వరకు)**

డిసెంబరు 2019 : ఆవేశపూరిత నిర్ణయాలు అనుకూలం కాదు. అధికారులనుండి తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుంది. ఆకస్మిక బదలీలు జరిగే అవకాశం కలదు. ముఖ్యంగా బోధనా వృత్తిలో ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. విద్యార్థులకు అనుకూలంకాదు. ప్రయాణ విషయాల యందు జాగ్రత్తలు తీసుకోడవం అవసరం. నూతన వస్తు, వస్త్ర లాభాలు ఉంటాయి. తండ్రి ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. జ్వరలక్షణాలు ఉంటాయి. ఆహార నియమాలు పాటించడం మంచిది. అధిక ధనవ్యయం అవుతుంది. విద్యార్థులకు అనుకూలం. స్త్రీలకు గతంలో ఏర్పడిన కుటుంబ స్పర్ధలు తోలగిపోతాయి. భాగస్వామ్య వ్యాపారాలయందు శ్రద్ధ అవసరం. సంతాన మూలక ఖర్చులు పెరుగుతాయి. **(అష్టమ చంద్ర - 23.12.2019 ఉ 11.52 నుండి 25.12.2019 సా. 4.41 వరకు)**

జనవరి 2020 : శారీరక అనారోగ్య లక్షణాలు ఉంటాయి. జ్వర, వాపులకు సంబంధిత రుగ్మతలు తలెత్తే అవకాశం కలదు. కుటుంబంలో వయసులో పెద్దవారి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం అవుతుంది. బద్ధక తత్వం అలవడుతుంది. ముఖ్యమయిన విషయాలను వాయిదా వేసే తత్వం నుండి బయటపడటం మంచిది. నూతన గృహ, స్థల కొనుగోలు వ్యవహారముల కార్యరూపం దాలుస్తాయి. వ్యవసాయదారులకు పంటల విషయంలో, ధరల విషయంలో ఇబ్బందులు ఎదురు అవుతాయి. గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. విద్యార్థులకు అత్యంత అనుకూలం. విదేశీ అవకాశములు తటస్థ పడతాయి. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో పెద్దల అంగీకారం లభిస్తుంది. భాగస్వామ్య వ్యాపారాదులయందు పాదర్శకత అవసరం. **(అష్టమ చంద్ర - 19.01.2020 సా. 8.47 నుండి 21.01.2020 రా. 11.47 వరకు)**

ఫిబ్రవరి 2020 : ప్రతి విషయంలోనూ అనుకూలతలు ఉంటాయి. సంకల్పబలంతో పనులను నెరవేర్చుకుంటారు. పూర్వపు బకాయిలు వసూలు అవుతాయి. శుభకార్యప్రయత్నాలు అనుకూలిస్తాయి. రెండవ వివాహం గురించి ప్రయత్నిస్తున్నవారికి, మంచి సంబంధం స్థిరపడుతుంది. ఆరోగ్య విషయంలో స్వల్ప శ్రద్ధ అవసరం. ఉద్యోగ మార్పులు, బదలీలు ఏర్పడతాయి. చేయని తప్పులకు బాధ్యులుగా నిరూపించే అవకాశం కలదు. కోర్టు వ్యవహారాలయందు వాయిదా కోరుకోవడం మంచిది. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు అనుకూలిస్తాయి. గతం గురించి బాధపడే తత్వం నుండి బయటవడటం అవసరం. విద్యార్థులకు అనుకూలం. స్త్రీలు రహస్య సంభాషణ విషయంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. **(అష్టమ చంద్ర 15.02.2020 రా 11.18 నుండి 17.02.2020 రా 5.14 వరకూ)**

మార్చి 2020 : శుభకార్యాలను నిర్వర్తించగలుగుతారు. ఆర్థిక అనుకూలతలు ఉంటాయి. స్థాన చలనాలు ఉండవచ్చు. గృహ మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ మాసాంతములో నూతన ఉపాధి అవకాశములు లాభిస్తాయి. ఆరోగ్యవిషయంలో శ్రద్ధ అవసరం. ప్రయాణ ఆటంకములు ఏర్పడవచ్చు. మాసాంతంలో కుటుంబపరమయిన చిక్కు సమస్యలు ఏర్పడవచ్చు. కుటుంబ సభ్యుల మధ్య ఇతరుల గురించి వాడి వేడి చర్యల జరగవచ్చు. వంటావార్పుచేసే సందర్భాల్లో ప్రమాదాల బారినపడే అవకాశం కలదు. స్త్రీలు అపవాదులకు ఎదుర్కొనే అవకాశం కలదు. వృత్తి ప్రాంగణాలలో ఇబ్బందులు ఎదురుకావచ్చు. విదేశీ అవకాశములు వాయిదాపడే అవకాశం ఉన్నది. నిర్లిప్తత నుండి బయపడటం మంచిది. **(అష్టమ చంద్ర - 14.03.2020 ఉ . 6.40 నుండి 16.03.2020 ఉ 11.13 వరకు)**

2. వృషభరాశి వారి ఫలితములు

చంద్ర నక్షత్రములు : కృత్తిక (2,3,4 పాదములు) రోహిణి (1,2,3,4 పాదములు) మృగశిర (1,2 పాదములు)

నామ నక్షత్రం : ఈ,ఊ,ఏ - కృత్తిక (2,3,4 పాదములు), ఓ,వా,నీ,వూ-రోహిణి (1,2,3,4 పాదములు) వే, వో - మృగశిర (1,3 పాదములు)

ఆదాయం : 8 వ్యయం : 8 రాజపూజ్యం : 6 అపమానం : 6

గ్రహచారము : గురుడు ఉగాది నుండి 22.4.2019 వరకు, 8వ స్థానమయిన ధనస్సు నందునూ, 04.11.2019 వరకు 7వ స్థానమయిన వృశ్చికం నందునూ, తదుపరి మరళా 29.03.2019 వరకు 8వ స్థానమయిన ధనస్సు నందు సంచరించును. శని 24.01.2020 వరకు 8వ స్థానమయిన ధనస్సు నందునూ, తదుపరి 9వ స్థానమైన మకరం నందు సంచరించును. ఉగాది నుండి సంవత్సర పర్యంతమూ రాహువు 2వ స్థానమయిన మిథునం నందునూ, కేతువు 8వ స్థానమయిన ధనస్సు నందునూ సంచరించును. స్థితి గోచారము, వేధగోచారము రెండూ సమముగా ఉన్నవి. ఆరోగ్య విషయాదుల యందు శ్రద్ధ అవసరం. స్థిరాస్తి లావాదేవిల విషయంలో అత్యుత్సాహం పనికిరాదు. వివాహాది శుభకార్యములు నెమ్మదిగా అనుకూలిస్తాయి. సంతాన సాఫల్యత గురించి ఎదురుచుస్తున్నవారికి, వైద్య సలహాలు ప్రారంభించినట్లయితే శుభవార్త శ్రవణాలు ఉంటాయి. జాగ్రత్త తరువాత ప్రాణశ్నేహితులు మరల కలుస్తారు. సంతాన మూలక, కారక ఖర్చులు అధికం అవుతాయి. డబ్బులు గురించి తరచూ ఒత్తిడికిలోను అయ్యే పరిస్థితులు ఉన్నప్పటికీ, సమయానికి సర్దుబాటు అవుతాయి. కోర్టు లావాదేవీల విషయంలో జాగ్రత్త చోటుచేసుకుంటుంది. కొత్త ఆహారపు ఆలవాట్లు కారణంగా అనారోగ్యానికి గురయ్యే అవకాశం కలదు. బ్యాంకు లావాదేవీల విషయంలో ఋణమంజూరు విషయాలు వివాదస్పదం అవుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాల కారణంగా అప్రతిష్టతను కొనితెచ్చుకుంటారు. విదేశీ ప్రయత్నాలు, విహారయాత్రలు చోటుచేసుకుంటాయి. రెండవ వివాహ విషయంలో తొందరపాటు నిర్ణయాలు అనుకూలంకాదు. రక్త సంబంధీకుల మధ్య ఆర్థిక, స్థిరాస్తుల గురించి చర్యలు జరగవచ్చు. తొందరపాటు వ్యాఖ్యలు, నిర్ణయాలు అనుకూలంకాదు.

విద్యార్థులు : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. జ్ఞాపకశక్తి తగ్గే అవకాశం ఉంటుంది. కేవలం నిరంతర సాధన ప్రయత్నాలతోనే అవకాశములు లాభిస్తాయి. ఇంటర్మీడియేట్ స్థాయి విద్యార్థుల తీవ్ర భావోద్వేగాలను గురి అయ్యే అవకాశం కలదు. పరలింగ స్నేహాల విషయంలో జాగ్రత్తలు అవసరం. ఆత్మన్యూనతా భావనలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. వైద్య, ఔషధ రంగ విద్యార్థులకు అనుకూలం. సాఫ్ట్‌వేర్, ఎలక్ట్రానిక్స్ రంగ విద్యార్థులు ఎక్కువ శ్రవపడవలసి ఉంటుంది. వాహన చోదకులు వేగ నియంత్రణ, జాగ్రత్తలు పాటించడం మంచిది. రక్తసంబంధీకుల వ్యక్తిగత విషయాలకు దూరంగా ఉండటం అవసరం. క్రీడాకారులకు మంచి గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తాయి. సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు అవసరం.

ఉద్యోగులు : పదవీ విరమణ వయస్సులో ఉన్నవారు వివాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. అందవలసిన బకాయిల చేతికి అందుతాయి. సంతాన విద్య అభివృద్ధి, ఆరోగ్య విషయాదుల గురించి అధిక వ్యయం అవుతుంది. ప్రభుత్వ రంగాలలో పనిచేయువారికి బదిలీలతో కూడిన పదోన్నతులు లభించవచ్చు. ప్రయివేటు రంగ ఉద్యోగులకు ఉద్యోగ అనుకూల మార్పులు ఉంటాయి. విదేశీ అవకాశము లభిస్తాయి. వీసాల పొడిగింపు, కొత్త వీసాల విషయంలో జాగ్రత్త చోటుచేసుకుంటుంది. సాఫ్ట్‌వేర్ రంగాలకు సంబంధించిన వారికి అనుకూలం. ఆర్థిక నిపుణులు, బాధ్యతలు గలవారు వివాదాలతో ఉద్యోగ భద్రతను కోల్పోయే అవకాశం కలదు. న్యాయవాదులకూ, సంబంధిత ఉద్యోగులకూ అత్యంత అనుకూలం.

వ్యాపారులు : చేతి వృత్తులకు సంబంధించిన వారూ, ప్లాస్టిక్, గృహోపకరణ వస్తువులు, ఎలక్ట్రానిక్స్ తదితరులు యందున్నవారికి అత్యంత లాభదాయకం. కొత్త వ్యాపార అవకాశములు లాభిస్తాయి. ప్రింటింగ్, స్టేషనరీ, ఫ్యాబ్రికేషన్, ఎలక్ట్రికల్ రంగ వ్యాపారాలకు సమయానికి ధనం లభించదు. బ్యాంకుల నుండి తీవ్ర ఒత్తిడి ఎదురు అవుతుంది. రియల్ ఎస్టేటు, నిర్మాణ రంగాల వారికి లాభదాయకం, కొత్త పెట్టుబడుల పెట్టడానికి అనుకూలంకాదు. విద్య, వైద్య రంగాలకు సంబంధించి వారికి అనుకూలంకాదు. వడ్డీ వ్యాపారులు జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది. ఋణగ్రహీతల నుండి ఇబ్బందులు ఎదురుకావచ్చు. నూతన ప్రభుత్వ ప్రోత్సాహాలతో ఔషధ, మౌళిక వసతుల వస్తువుల తయారీ పరిశ్రమలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. షేర్లు, స్పెక్యులేషన్స్ తదితరములు సంవత్సరాంతములో లాభదాయకంగా ఉంటాయి.

వ్యవసాయదారులు : రెండు పంటలయందూ సామాన్య అనుకూలతలు ఉంటాయి. పట్టుదలలతో అధిక మొత్తం పెట్టుబడిపెట్టడానికీ, కౌలును పొందటానికి అనుకూలంకాదు. ప్రభుత్వ పరమయిన పథకాలు, ప్రోత్సహకాల లాభిస్తాయి. ధాన్య ఉత్పత్తుల కన్నా కూరగాయలు, పండ్లు, పూలు, పసుపు, మిరప తదితరములు మంచి ఫలసాయాన్ని, ఆర్థిక లాభాలనూ ఇస్తాయి. సరిహద్దు గట్టు తగాదాల మరళా ప్రారంభం అయ్యే అవకాశం కలదు. తైల సంబంధిత ఉత్పత్తుల విషయంలో జాగ్రత్తలు అవసరం. భూ తనఖా వంటి విషయాదులకు దూరంగా ఉండటం మంచిది. ధాన్యాలను నిల్వ ఉంచుకొని అమ్మే విషయంలో జాగ్రత్తలు అవసరం. చేపలు, రొయ్యల చెరువులు తదితరములు సామాన్యంగా ఉంటాయి. విస్తరణ గురించి ప్రయత్నించకపోవడం మంచిది. ఈమో పక్షులు, కోళ్ళు, మేకలు తదితరములు లాభదాయకంగా ఉంటాయి.

సినిమా, టి.వి. మీడియా రంగం : ముఖ్యమయిన అవకాశములు వాయిదా పడతాయి. కొత్త పెట్టుబడుల గురించి ప్రయత్నించకపోవడం మంచిది. వ్యాఖ్యాతలు, రచయితలకు మంచి అవకాశములు ఉంటాయి. యజమానుల ప్రాధాన్యతలు మారటం కారణంగా సాంకేతిక నిపుణులు ఉద్యోగ భద్రత కోల్పోతారు. కళాకారులకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. వ్యక్తిగత విషయాల ప్రభావం వృత్తి అవకాశముల మీద పడే అవకాశం కలదు. ఎగ్జిబిటర్లు, ఋణదాతలు, ప్రకటనా నిర్వాహకులకు అనుకూలంకాదు. పాత్రికేయ వృత్తుల వారికి మంచి అవకాశములూ, ఆర్థిక లాభాలూ ఉంటాయి. విదేశీ అవకాశముల

విషయంలో జాగ్రత్తలు అవసరం. న్యాయ, చట్టపరమయిన సమస్యలు నుండి బయటపడతారు.

స్త్రీలు : వ్యక్తిగత రహస్యాల గురించి జాగ్రత్తలు అవసరం. ఇతరుల గురించి చేసే వ్యాఖ్యలు వివాదాలకు కారణం అవుతాయి. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో స్థిరఅభిప్రాయాలకు రావడానికి అనుకూలంకాదు. విడాకుల ప్రయత్నాలలో ఉన్నవారు, నిర్ణయాలను వాయిదావేసుకోవడం అవసరం. సంతాన సాఫల్యతలు ఉంటాయి. సంతాన ఆర్థిక అవసరాల గురించి ఒత్తిడికిలోను అవుతారు. రక్తప్రసరణా వ్యవస్థ, లైంగిక వ్యవస్థలకు సంబంధించిన రుగ్మతలు ఏర్పడవచ్చు. బరువు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. సంవత్సరాంతములో వివాహాదులు స్థిరపడతాయి. ఉద్యోగప్రయత్నాలు అనుకూలం. వృత్తి నైపుణ్యతను పెంచుకోవడానికి ప్రయత్నించడం మంచిది.

ఆరోగ్యం : నరాలు, కీళ్ళకు సంబంధించిన సమస్యలు ఉత్పన్నం కావచ్చు. దీర్ఘకాలిక ఔషధ వినియోగం అవసరం ఏర్పడుతుంది. రోగ నిరోధక శక్తి క్షీణించకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. అధిక బరువు, మానసిక ఒత్తిడి కారణంగా చర్మ సంబంధిత రుగ్మతలు ఏర్పడే అవకాశం కలదు. పురుషులకు లైంగిక పటుత్వం, వీర్య కణాల క్షీణత ఏర్పడవచ్చు. సాంప్రదాయ వైద్య పద్ధతుల ద్వారా వ్యాధి నివారణ జరుగుతుంది. బరువులు ఎత్తడం, వ్యాయామాల కారణంగా వెన్నుపూస సంబంధిత ఇబ్బందులు ఎదురుకావచ్చు.

నక్షత్రరీత్యా : 'కృత్తిక' నక్షత్రం వారికి అనుకూలంగా ఉంటుంది. నూతన స్థిరాస్తి, ఉద్యోగ లాభాలు ఉంటాయి. ఆరోగ్య విషయాదుల యందు శ్రద్ధ అవసరం. వీరు ప్రతినెల అరుణ సూర్య నమస్కారములను చేయడం మంచిది. 'రోహిణి' వారికి మాతృవంశ ఇబ్బందులు ఉంటాయి. మానసిక ఒత్తిడి కారణంగా ముఖ్యమయిన అవకాశములను కోల్పోతారు. జీవిత భాగస్వామి ఆరోగ్యవిషయంలో శ్రద్ధ అవసరం. వీరు ప్రతి నిత్యం శ్రీసూక్తం పారాయణ చేయడం మంచిది. 'మృగశిర' వారికి లాభదాయంగా ఉంటుంది. రక్తసంబంధీకుల నుండి వచ్చే విపరీత వ్యాఖ్యలు బాధను కలిగిస్తాయి. వాహన ప్రమాదముల బారిన పడే అవకాశం కలదు. వీరు ప్రతి నిత్యం హనుమాన్ చాలీసా చదవడం లేదా ప్రతి మంగళవారం మన్యుసూక్తం పారాయణలో పాల్గొనడం మంచిది.

రాజకీయ నాయకులు : ఆశించిన ఫలితాలు లభించవు. కుటుంబ సభ్యుల నుండి తీవ్ర వ్యతిరేకత ఉంటుంది. ప్రజా ఉద్యమాల ద్వారా చట్టపరమయిన సమస్యలు ఎదుర్కొంటారు. ద్వితీయశ్రేణి కార్యకర్తలకు అనుకూలం. పైరవీలు, మధ్యవర్తిత్వాల ద్వారా అపుడపుడూ ఆర్థిక లాభాలు ఉంటాయి. సహనం కోల్పోయి వ్యవహరించడం వలన ప్రమాదాల బారిన పడతారు. మహిళలకు అనుకూలం. అవకాశములు, అవసరాల నిమిత్తం స్థిరాస్తులను అమ్మే ప్రయత్నాలను వాయిదా వేసుకోవడం మంచిది. పార్టీల మారటం వలన ఆర్థిక అనుకూలతలు ఏమీ పొందలేరు. నూతన పదవులను పొందటానికై విపరీత శ్రమ అవసరం.

మాసవారీ ఫలితములు

ఏప్రియల్ 2019 : ఆర్థిక పరమయిన బకాయిలు వసూలు అవుతాయి. శుభకార్యముల నిమిత్తం అధిక ధన వ్యయం అవుతుంది. దూరప్రాంత ప్రయాణములు తటస్థపడతాయి. విందు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆరోగ్య విషయాల యందు జాగ్రత్తలు అవసరం. జ్వర, వాపు సంబంధిత సమస్యలు రావచ్చు. చేయని తప్పులకు బాధ్యులుగా నిరూపింపబడే సందర్భాలు ఉంటాయి. గతం గురించి ఆలోచిస్తూ కాలయాపన చేసే పరిస్థితి నుండి బయటపడాలి. 15వ తారీఖు తర్వాత నుండి ఇబ్బందికర పరిస్థితులు తొలగిపోతాయి. విద్యార్థులకు అనుకూలం. భావోద్వేగాలకు గురి అయ్యే అవకాశం కలదు. రక్త సంబంధీకుల అనారోగ్యం ఒత్తిడి గురి చేస్తుంది. దూరప్రాంత ప్రయాణములను వాయిదావేసుకోవడం మంచిది. **(అష్టమ చంద్ర 23.4.2019 సా॥ 5-17 నుండి 25.4.2019 రా॥ 3.13 వరకు)**

మే 2019 : ఆకస్మిక వృధా ప్రయాణములు తటస్థపడవచ్చు. బంధుమిత్రుల నుండి ఒత్తిడి అధికం అవుతుంది. ప్రతిపనిలోనూ ఆటంకములు ఎదురు అవుతాయి. బద్ధకపు తత్వం కారణంగా ముఖ్యమయిన అవకాశములు తప్పిపోతాయి. గతం గురించి ఆలోచిస్తూ కాలయాపన చేస్తారు. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో అపార్థాలు తలెత్తకుండా జాగ్రత్తలు పడటం మంచిది. స్వయంకృతాపరాధము కారణంగా ఇష్టమయిన వ్యక్తులు దూరం అయ్యే అవకాశం కలదు. ఆహార వినియోగం విషయంలో జాగ్రత్తలు అవసరం. సంకల్పబలం పూర్తిగా అవసరమయిన మాసం. **(అష్టమ చంద్ర 20.05.2019 రా 2.30 నుండి 23.05.2019 ఉ॥ 11.44 వరకూ)**

జూన్ 2019 : శిరో సంబంధిత బుగత్లు తలెత్తె అవకాశం కలదు. వైద్యసలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. ఆర్థికపరమయిన విషయాలలో అనుకూలతలు ఉంటాయి. తలచిన ప్రతి పనీ నెరవేరుతుంది. పూర్వపు బకాయిలు వసూలు అవుతాయి. పూర్వార్జిత, పిత్రార్జితాలు చేతికి అందుతాయి. విద్యార్థులకు అనుకూలించే మాసం. స్వల్ప శ్రమతో మంచి ఫలితాలు పొందుతారు. అభూత కల్పనలు, నరదృష్టి, తదితరములవైపు ఆకర్షితులు అయ్యే అవకాశం కలదు. ఇష్టదైవ ప్రార్థన మాత్రమే అండగా ఉంటుంది. సోదర వర్గం నుండి ఆర్థిక ఇబ్బందులు అధికం అవుతాయి. సంతాన సాఫల్యతల గురించి ప్రయత్నించడానికి అనుకూలం. శుభవార్త శ్రవణాలు ఉంటాయి. కోర్టు వ్యవహారములు యందు వాయిదాకోరడం అనుకూలం. నూతన భాగస్వామ్య వ్యాపారాదులు అనుకూలంకాదు. **(అష్టమ చంద్ర 17.06.2019 ఉ.10.43 నుండి 19.06.2019 ఉ.7.59 వరకు)**

జూలై 2019 : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. ఆరోగ్య విషయాలలో పురోగతి, అనుకూలతలు ఉంటాయి. శారీరక శ్రమ అధికం అవుతుంది. విందు వినోద కార్యక్రమాలలో కలుషిత ఆహార వినియోగం జరిగే అవకాశం కలదు. వ్యాపారాదుల యందు మంచి గుర్తింపు లభిస్తుంది. విద్యార్థులకు అనుకూలం. పోటీ పరీక్షలలో మంచి ఫలితాలను పొందుతారు. సంతాన సాఫల్యతల గురించి ప్రయత్నాలు చేసుకొనువారికి అనుకూలం. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో అపార్థాలు తొలగిపోతాయి. విదేశీ ప్రయత్నాలు ప్రారంభించుకోడానికి అనుకూలం. వ్యాయామ సందర్భాలలో కండరాల ఇబ్బందులు ఎదురుకావచ్చు. స్వంత ఔషధ వినియోగం అనుకూలంకాదు. **(అష్టమ చంద్ర 14.07.2019 సా.5.26 నుండి 16.07.2019 రా.9.15 వరకు)**

ఆగస్టు 2019 : మాసారంభం అనుకూలం. ఆర్థికపరమయిన సర్దుబాట్లు చేసుకోవడం మంచిది. ఆర్థికపరమైన విషయాలలో మిత్రుల మధ్య కలహాలు, మాటపట్టింపులు ఏదురుకావచ్చు. ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది. సోదర వర్గం నుండి అకారణ కలహాలు ఎదురురయ్యే అవకాశం కలదు. అకాల భోజనాదులు ఉంటాయి. చేస్తున్న పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. విద్యార్థులకు అనుకూలం. పారితోషకాల గురించి ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. విదేశీ అవకాశములు, ప్రయాణ సౌఖ్యాలు ఉంటాయి. స్త్రీలు మంచి గౌరవాన్ని, ఉన్నతిని పొందుతారు. సహచరుల నుండి కితాబులు లభిస్తాయి. ప్రచారమాధ్యమాల ద్వారా తెలిసే ఆహార నియమాలను పాటించకపోవడం మంచిది. బాల్యమిత్రుల కలయిక ఉంటుంది. **(అష్టమ చంద్ర - 10.08.2019 రా.11.06 నుండి 13.08.2019 ఉ. 9.26 వరకు)**

సెప్టెంబరు 2019 : మాస ద్వితీయార్ధం బావుంటుంది. విందు, వినోద, ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. అధిక ధనవ్యయం అవుతుంది. అకాల భోజనాలు తటస్థపడతాయి. సంతాన, ఆరోగ్య విషయాదుల గురించి అనవసర భయాందోళనలకు గురి అవుతారు. మాతృవంశము నుండి ఆర్థిక అనుకూలతలు ఉంటాయి. నూతన వస్తువులను సమకూర్చుకుంటారు. విద్యార్థులకు దూర(ప్రాంత అవకాశములు లభిస్తాయి. నూతన ఉద్యోగ ప్రాప్తి ఉంటుంది. విదేశీ ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. నూతన వీసాలు పొందుట, వీసాల పొడిగింపు గురించి ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. గర్భిణీ స్త్రీలు వైద్య సలహాలు పాటించడం మంచిది. ప్రేమ, స్నేహం వ్యక్తీకరించడానికి అనుకూలం. **(అష్టమ చంద్ర - 06.09.2019 రా. 4.58 నుండి 09.09.2019 మ. 3.12 వరకు)**

అక్టోబరు 2019 : ఊపిరితిత్తులు, శ్వాస సంబంధించిన సమస్యలు ఎదురుకావచ్చు. ఆహార నియమాలను పాటించడం అవసరం. సంతానం నుండి ఇబ్బందికర సమాచారం తెలిసే అవకాశం ఉంటుంది. మనో నిబ్బరంతో వ్యాఖ్యలు చేయడం మంచిది. స్థిరాస్తులకు సంబంధించి గతంలో ఏర్పడిన వివాదములు తొలగిపోతాయి. ఉద్యోగులు కొంత అసౌకర్యానికి గురి అవుతారు. విద్యార్థులు అనవసర వివాదములవలన చెడ్డపేరు తెచ్చుకుంటారు. వ్యాపార భాగస్వాముల మధ్య స్పర్ధలు వచ్చే అవకాశం కలదు. ప్రభుత్వపరమయిన అనుకూలతలు విషయంలో జాప్యత చోటుచేసుకుంటుంది. ఋణాల గురించి ప్రయత్నించకపోవడం మంచిది. **(అష్టమ చంద్ర - 04.10.2019 మ. 12.20 నుండి 06.10.2019 రా. 9.36 వరకూ)**

నవంబరు 2019 : జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. అనవసర కోపతాపాలు ప్రదర్శించకుండా ఉండటం మంచిది. ఆకస్మిక ప్రయాణాలు తటస్థపడతాయి. ఆవేశం కారణంగా మేహ సంబంధిత రుగ్మతలు తలెత్తె అవకాశం కలదు. ప్రాణస్నేహితుల నుండి బహుమతులు లభిస్తాయి. శారీరక శ్రమ అధికం ఉంటుంది. దుర్వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. సామాజిక మాధ్యమాల ప్రభావానికిలోను కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. కీళ్ళకు సంబంధించిన ఋగ్మతలు మొదలయ్యే అవకాశం కలదు. ఆర్థికపరంగా అనుకూలం. కానీ, నూతన వ్యాపార ప్రయత్నాలు అనుకూలంకాదు. **(అష్టమ చంద్ర - 31.10.2019 రా.9.31 నుండి 03.11.2019 ఉ. 5.25, మరళా 28.11.2019 ఉ.7.24 నుండి 30.11.2019 మ.2.32 వరకు)**

డిసెంబరు 2019 : ఆరోగ్య విషయాదుల యందు శ్రద్ధ అవసరం. స్థానచలనాలు ఉంటాయి. అపనిందలు వచ్చే అవకాశం కలదు. ఆర్థికపరంగా అనుకూలంగా ఉంటుంది. అధికారుల ఆగ్రహానికి గురి అయ్యే అవకాశం కలదు. పూర్వపు బకాయిలు వసూలు చేసుకొనడానికి అనుకూలం. బంధుమిత్రులు కలయిక ఉంటుంది. శిరోవేదన తరచూ బాధిస్తూ ఉంటుంది. విద్యార్థులు మిక్కిలి శ్రమపడవలసి ఉంటుంది. గర్భిణీ స్త్రీలకు సుఖప్రసవం అవుతుంది. ప్రయాణ సందర్భాలలో జాగ్రత్తలు అవసరం. గారడీ విద్యలు ప్రదర్శించే వ్యక్తుల పట్ల ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. **(అష్టమ చంద్ర - 25.12.2019 సా. 4.41 నుండి 27.12.2019 రా. 11.45 వరకు)**

జనవరి 2020 : తండ్రి, కుటుంబంలో పెద్దవారి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. పితృవంశ చూతకములు ఎదురయ్యే అవకాశం కలదు. స్వయంకృతాపరాధములు, కోపతాపాల వ్యక్తీకరణ వలన విలువయిన వ్యక్తులు దూరం అవుతారు. ఔషధ వినియోగంలో జాగ్రత్తలు అవసరం. విద్యార్థులు మెలకువగా వ్యవహరించడం మంచిది. ప్రతి చిన్న విషయానికీ అభద్రతాభావానికి లోను అవుతారు. శారీరక బరువు పెరక్కుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. సులువయిన మార్గాలలో పనులు చేయించే వ్యక్తులు తారసపడతారు. వారిపట్ల జగ్రత్తలు అవసరం. పనులు సానుకూలంగా చక్కబడతాయి. సంతాన సాఫల్యతలకు అనువయిన మాసం. **(అష్టమ చంద్ర - 21.01.2020 రా. 11.47 నుండి 24.01.2020 ఉ. 7.39 వరకు)**

ఫిబ్రవరి 2020 : ఆకస్మిక మార్పులు చోటుచేసుకుంటాయి. వస్త్ర, వస్తు లాభాలు ఉంటాయి. గృహోపకరణ, అలంకరణ వస్తువుల నిమిత్తం అధిక ధనవ్యయం అవుతుంది. స్థిరాస్తి లావాదేవీలు అనుకూలం. సంతానం నుండి ఒత్తిడి అధికం అవుతుంది. స్త్రీ సంతాన ఆరోగ్య, ప్రవర్తన, వ్యక్తిగత విషయాల గురించి అపోహలు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. విదేశీ ప్రయత్నాల విషయంలో ఆటంకములు ఎదురుకావచ్చు. జలగండాలు ఉండే అవకాశం కలదు. భార్యవైపు బంధువుల నుండి ఇబ్బందికర వ్యాఖ్యలు వినవలసివస్తుంది. కంటిచూపు మందగించే అవకాశం కలదు. విద్యార్థులకు అనుకూలం శుభవార్తా శ్రవణాలు ఉంటాయి. **(అష్టమ చంద్ర 17.02.2020 రా 5.14 నుండి 20.02.2020 రా 2.45 వరకూ)**

మార్చి 2020 : అన్నివిధాలుగా అనుకూలం. పూర్వపు బకాయిలు వసూలు అవుతాయి. అనారోగ్య లక్షణాల నుండి బయటపడతారు. ఆకస్మిక వృధా ప్రయాణములు తటస్థపడవచ్చు. శారీరక శ్రమ అధికం అవుతుంది. నూతన ఋణ సదుపాయములు అందుబాటులోకి వస్తాయి. సంతానం గురించి గతంలో ఏర్పడిన భయాలు, అపోహలు తొలగిపోతాయి. వ్యక్తిగత విషయాలలో జాగ్రత్త అవసరం అవుతుంది. తల్లి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. రహస్య లావాదేవీలు, ఒప్పందాలు మంచిదికాదు. విద్యార్థులకు అనుకూలం. విదేశీ ప్రయత్నాలు లాభిస్తాయి. భాగస్వామ్య వ్యాపారులతో గతంలో ఏర్పడిన స్పర్ధలు తొలగిపోతాయి. వివాహాది శుభకార్యాలు స్థిరపడతాయి. **(అష్టమ చంద్ర - 16.03.2020 ఉ. 11.13 నుండి 18.03.2020 రా. 7.25 వరకు)**

3. మిథున రాశి వారి ఫలితములు

చంద్ర నక్షత్రములు : మృగశిర (3,4 పాదములు) ఆరుద్ర (1,2,3,4 పాదములు) పునర్వసు (1,2,3 పాదములు)

నామ నక్షత్రం : కా, కి - మృగశిర (3,4 పాదములు), కూ, ఖం, జ్ఞ, చ్ఛ - ఆరుద్ర (1,2,3,4 పాదములు) కే, కో, హ - పునర్వసు (1,2,3 పాదములు)

ఆదాయం : 11 వ్యయం : 5 రాజపూజ్యం : 2 అవమానం : 2

గ్రహచారం : ఉగాది నుండి 22.4.2019 వరకు గురుడు, 7వ స్థానమయిన ధనస్సు నందునూ, 04.11.2019 వరకు 6వ స్థానమయిన వృశ్చికం నందునూ, తదుపరి 29.03.2019 వరకు 7వ స్థానమయిన ధనస్సు నందు సంచరించును. శని 24.01.2020 వరకు 7వ స్థానమయిన ధనస్సు నందునూ, తదుపరి 8వ స్థానమైన వృశ్చికం నందు సంచరించును. ఉగాది నుండి సంవత్సర పర్యంతమూ రాహువు 1వ స్థానమయిన మిథునం నందునూ, కేతువు 7వ స్థానమయిన ధనస్సు నందునూ సంచరించును. స్థితి గోచారము, వేధగోచారము మిశ్రమముగా ఉన్నవి. ఈ రాశి వారికి ఈ సంవత్సరం అంతా ఏదో ఒక సమస్య ఇబ్బందిపెడుతుంది. 04.11.2019 నుండి సంవత్సరాంతము వరకూ గురువు సప్తమ సంచారము కారణంగా మెరుగుదల ఉంటుంది. ఆ సమయంలో స్థిరాస్తులు కొనుగోలు, వివాహాది శుభకార్య అనుకూలతలు ఉంటాయి. ఆరోగ్య విషయాదుల యందు శ్రద్ధ అవసరం. ప్రతి చిన్నవిషయానికి భయపడతూ, ముఖ్యమయిన విషయాలను వాయిదావేసుకోవడం మంచిదికాదు. సంకల్పబలం పరిపూర్ణంగా అవసరమయిన సమయం. కోర్టు వ్యవహారములయందు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ముఖ్యమయిన పత్రాలపై సంతకాలు చేసే సందర్భాలలో జాగ్రత్తలు అవసరం. ప్రభుత్వపరమయిన సాంకేతిక తప్పిదాల కారణంగా స్థిరాస్తి సంబంధిత సమస్యల ఉత్పన్నంకావచ్చు. రహస్య మంతనాలు, సంభాషణల కారణంగా బంధువిరోధం ఏర్పడుతుంది.

విద్యార్థులు : మిక్కిలి శ్రమ పడవలసి ఉంటుంది. మొదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణత సాధించడానికి ప్రయత్నించడం అవసరం. పోటీ పరీక్షలలో ఏకాగ్రతలోపాలు తలెత్తె అవకాశం కలదు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకోవడానికి, వృత్తినైపుణ్యత పెంపొందించుకోడానికి సమయాన్ని వెచ్చించుకోవడం అవసరం. విందువినోద కార్యక్రమాలు, టి.వి సెల్ ఫోన్ ద్వారా కాలక్షేపానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం మంచిది. రుచికరమయిన ఆహారం తీసుకోవాలనే ఉద్దేశ్యంతో చేటు చేసే పదార్థములను వినియోగించుకొనే అవకాశం కలదు. దూర ప్రాంతాలలో, అతికష్టం మీద విద్యాఅవకాశములు లభిస్తాయి. ఇంటర్‌మీడియట్ స్థాయి విద్యార్థులకు అనుకూలం. నూతన వాహనాదులను సమకూర్చుకుంటారు. వీసాలు, ఇమ్మిగ్రేషన్ సమస్యలూ ఉత్పన్నం కావచ్చు.

ఉద్యోగులు : కుటుంబపరమయిన చికాకులు కారణంగా వృత్తిపరమయిన విషయాల యందు శ్రద్ధ తగ్గుతుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వలన గుర్తింపును పొందుతారు. సంతాన ఆరోగ్య అభివృద్ధి విషయాల నిమిత్తం అధిక ధన వ్యయం అవుతుంది. అధికారులనుండి మధ్యమధ్యలో ప్రశంసలు పొందే అవకాశం కలదు. పదోన్నతుల గురించి ప్రయత్నాలు ప్రారంభించుటకు అనుకూలం. కానీ బదలీలు, ఉద్యోగ మార్పులకు అనుకూలంకాదు. సాంకేతిక నిపుణులు, ఆర్థిక వ్యవహార నిపుణులకు మంచి గుర్తింపు లభిస్తుంది. న్యాయ సంబంధిత విషయాదుల యందు ఉన్నవారికి అనుకూలంకాదు. సాఫ్ట్‌వేర్ రంగ ఉద్యోగులు తమ వంతు వచ్చే వరకూ సహనంగా వేచి ఉండడం మంచిది. రెండవ ఆదాయమార్గాలు అనుకూలించవు.

వ్యాపారులు : నూతన వ్యాపార ప్రయత్నాలు ప్రారంభించడానికి అనుకూలంకాదు. చేస్తున్న వ్యాపారాదులతో అనుకూలతలు ఉంటాయి. వ్యాపార భాగస్వాముల మధ్య చక్కని అవగాహన ఎదురవుతుంది. వ్యవసాయ రంగానికి సంబంధించిన అన్ని వ్యాపారములు లాభిస్తాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, నిర్మాణ రంగం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలంకాదు. ఎలక్ట్రికల్, హెవీ మిషనరీ కాంట్రాక్టర్లకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ప్రభుత్వపరమైన ఇబ్బందులు, జరిమానాలు ఎదురుకావచ్చు. వడ్డీ వ్యాపారం చేయువారికి పూర్వపు బకాయిలు వసూలు అవుతాయి. కొత్త పెట్టుబడులకు అనుకూలంకాదు. దీర్ఘకాలిక పొదుపు చర్యలు ప్రారంభించడానికి, మ్యూచువల్ ఫండ్, తదితరములు అనుకూలం. షేర్లు, స్పెక్యులేషన్స్, ఫీచర్స్ వంటివి మిశ్రమ ఫలితాలను ఇస్తాయి.

రాజకీయ రంగం : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. నమ్మిన సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరించే పరిస్థితి ఎదురుఅవుతుంది. ప్రత్యక్ష ఎన్నికలలో అతికష్టం మీద విజయం సాధించగలుగుతారు. కొన్ని సందర్భాలలో ఆకస్మిక నిర్ణయాల వలన ఆర్థిక అనుకూలతలు ఉంటాయి. కుటుంబపరమైన వ్యాపార విషయాల యందు లాభాలు ఉంటాయి. ప్రత్యర్థుల నుండి న్యాయ చట్టపరమైన సమస్యలు ఎదురుకావచ్చు. ద్వితీయశ్రేణి కార్యకర్తలకు మంచి గుర్తింపు లభిస్తుంది. అనుచర వర్గంలో ఐక్యత తగ్గుతుంది. డాక్యుమెంటేషన్, ప్రకటనల విషయంలో స్వయంకృతాపరాధముల కారణంగా ఇబ్బందులు ఎదురు అవుతాయి. మహిళలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మహిళలకు నామినేటెడ్ పదవులు లభించే అవకాశం కలదు.

వ్యవసాయదారులు : ఆర్థికపరంగా స్థిరంగా ఉంటుంది. రెండు పంటల యందు సామాన్య ఫలితాలు ఉంటాయి. గతంలో చేసిన అప్పులను తీర్చగలగుతారు. ప్రభుత్వపరమయిన సహకారాలు లభిస్తాయి. ధాన్య ఉత్పత్తుల పంటలు లాభదాయకం. వాణిజ్యపంటల విషయంలో నిల్వచేసుకున్న ఎడల నవంబరు తరువాత నుండి మంచి లాభాలు ఉంటాయి. నకిలీ మందుల వలన చేపలు, రొయ్యలు, కోళ్ళ పరిశ్రమలకు సంబంధించి ఇబ్బందులు ఎదురుకావచ్చు. సరిహద్దు గట్టు తగాదాల విషయంలో సహనం అవసరం. నూతన భూమి కొనుగోలు వ్యవహారాలను వాయిదా వేసుకోవడం మంచిది. కౌలు రైతులకు సామాన్యంగా ఉంటుంది.

సినిమా, టి.వి. మీడియా రంగం : ప్రోత్సాహకాలు నామమాత్రంగా ఉంటాయి. ఆకస్మిక ఉద్యోగ ఇబ్బందులు సూచనీయం. వ్యాఖ్యాతలూ, రచయితలూ అనవసర వివాదాల్లో చిక్కుకుంటారు. పెట్టుబడిదారులకు అనుకూలంకాదు. కొత్త ప్రాజెక్టుల

విషయంలో కొంత విరామం తీసుకోవడం మంచిది. సాంకేతిక నిపుణులకు నామమాత్రపు లాభాలు ఉంటాయి. పంపిణీదారులూ, ప్రకటన నిర్వాహకులకు లాభదాయకం. ఋణదాతలకు ఇక్కట్లు తప్పవు. సూతన స్థిరాస్తులను సమకూర్చుకొనే అవకాశం కలదు. ప్రభుత్వపరమైన చిక్కు సమస్యలు ఉత్పన్నం కావచ్చు.

స్త్రీలు : ప్రతి విషయంలోనూ ఆచీ తూచీ స్పందించడం మంచిది. వ్యాఖ్యానాలను వక్రీకరించే వ్యక్తుల వలన ఇబ్బందులను కొనితెచ్చుకుంటారు. దీర్ఘకాలికంగా లైంగిక, గర్భధారణ సమస్యలతో బాధపడుతున్నవారికి వ్యాధినివారణ అవుతుంది. ప్రేమ, స్నేహం వంటి విషయాలు అనుకూలంకాదు. ఉద్యోగప్రయత్నాలు అనుకూలిస్తాయి. జీవితభాగస్వామితో కొంతకాలం ఎడబాటు ఉండవచ్చు. వివాహాది శుభకార్యములు సంవత్సరాంతములో ఫలిస్తాయి. విదేశీ, దూరప్రాంత ప్రయాణములకు అనుకూలం.

నక్షత్ర రీత్యా : మృగశిర వారికి మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఆర్థిక లావాదేవీల విషయంలో జాగ్రత్తలు అవసరం. సంతాన మూలక ఖర్చులు అధికం అవుతాయి. శారీరక శ్రమ అధికం అవుతుంది. వీరు ప్రతి నిత్యం అంగారక గ్రహ కవచం చదువుకోవడంమంచిది. ఆరుద్ర వారికి అనుకూలంకాదు. ప్రతి విషయంలోనూ ఉద్రేక తత్వానికి లోను అవుతారు. ఆహార నియమాలు, ఆరోగ్య విషయాల యందు శ్రద్ధ అవసరం అవుతుంది. వీరు ప్రతి నిత్యం లలితా సహస్ర నామ పారాయణం చేయడం వలన అనుకూలం. పునర్వసు వారికి ఆరోగ్య సమస్యలు, స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు ఉంటాయి. తొందరపాటు అభిప్రాయములు మంచివికాదు. దూరప్రాంత, విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వీరు ప్రతి సోమవారం 'రుద్రాభిషేకం'లో పాల్గొనడం కానీ, నమక, చమక పారాయణం చేయడం గానీ మంచిది.

ఆరోగ్యం : కలుషితనీటి, ఆహార వినియోగాదులు, స్వంత ఔషద వినియోగాదుల వలన ఇబ్బందులను ఎదుర్కుంటారు. చెవి, ముక్కు గొంతు సమస్యలు ఉత్పన్నం కావచ్చు. గతంలో ఏర్పడిన శస్త్ర చికిత్స అవసరములు తగ్గుతాయి. సాంప్రదాయేతర వైద్యవిధానాలు అనుకూలిస్తాయి. మూత్రాశయ, మూత్రనాళ సంబంధిత ఋగ్మతల విషయంలో వైద్యసలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. వాహన ప్రమాదములు తటస్థపడవచ్చు.

మాసవారీ ఫలితములు

ఏప్రియల్ 2019 : ప్రారంభంలో అన్ని అనుకూలతలు ఉంటాయి. సమయాన్ని సద్వినియోగపరచుకోవడం మంచిది. శుభకార్యములను నిర్వర్తించగలుగుతారు. పూర్వపు బకాయిలు వసూలు అవుతాయి. మాస ద్వితీయార్థం నుండి ఆటంకములు ఎదురు అవుతాయి. అకారణంగా ఇతరులపై ద్వేషం పెంచుకుంటారు. మానసినక ఒత్తిడిని అధిగమించడం అవసరం. విద్యార్థులకు అనుకూలం. పరీక్షలలో మంచి ఫలితాలను పొందుతారు. ఉద్యోగులు అలసట, బద్ధకపు తత్వం కారణంగా ముఖ్యమయిన అవకాశములు చేజార్చుకుంటారు. గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు పాటించడం అవసరం. పూర్వపు బకాయిలు వసూలు గురించి ప్రయత్నించడానికి అనుకూలం. **(అష్టమ చంద్ర - 25.04.2019 రా 3.17 నుండి 28.04.2019 మ. 3.45 వరకు)**

మే 2019 : జ్వర సంబంధిత లక్షణాలు ఉంటాయి. వడగాలి ప్రభావానికి గురయ్యే అవకాశం కలదు. విందు వినోద కార్యక్రమాలయందు ఉత్సాహంగా పాల్గొంటారు. ఆర్థికపరంగా బావుంటుంది. రెండవ ఆదాయ మార్గాలు అనుకూలిస్తాయి. జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. వ్యాపారాదుల యందు అనుకోని ఆటంకములు ఎదురు అవుతాయి. కళ్ళేదుటే పరిష్కార మార్గాలు ఉంటాయి. విద్యార్థులు ముందుచూపుతో వ్యవహరించడం మంచిది. పునర్వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కుటుంబపరమైన ఆర్థిక భారాలను మోయవలసిన పరిస్థితులు ఉంటాయి. సంతాన ఆరోగ్య విషయాలకు ధనవ్యయం అవుతుంది. **(అష్టమ చంద్ర - 23.05.2019 ఉ. 11.40 నుండి 25.05.2019 రా. 11.47 వరకు)**

జూన్ 2019 : ఆకస్మిక ప్రయాణములు సూచనీయం. తలకు సంబంధించిన ఋగ్మతలు ఏర్పడే అవకాశం కలదు. తొందరపాటు, ఆవేశపూరిత నిర్ణయాల కారణంగా కుటుంబసభ్యుల వ్యతిరేకతను ఎదుర్కొంటారు. దుర్వ్యసనాల కారణంగా విపరీతమైన వ్యయం అవుతుంది. ఉద్యోగులకు స్థానచలనాలు ఉండవచ్చు. కుటుంబంలో వయస్సులో చిన్నవారి ఆరోగ్యం గురించి శ్రద్ధ అవసరం. జీవితభాగస్వామి నుండి ఆవేశపూరిత వ్యాఖ్యలు బాధిస్తాయి. సంయమనం పాటించడం అవసరం. వివాహాది శుభకార్యముల విషయంలో, వింత సలహాలు వినవలసివస్తుంది. స్వంత ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. విద్యార్థులకు జ్ఞాపకశక్తి తగ్గే అవకాశం కలదు. దూరప్రాంత ప్రయాణములలో ఆకస్మిక ఇబ్బందులు ఎదురు అవుతాయి. **(అష్టమ చంద్ర - 19.06.2019 రా 7.59 నుండి 22.06.2019 ఉ. 7.39 వరకు)**

జూలై 2019 : శారీరక, మానసిక ఒత్తిడులు అధికం అవుతాయి. కాలక్షేపానికి బంధుమిత్రులను సందర్శిస్తారు. కండరాలకు సంబంధించిన ఋగ్మతలు తలెత్తవచ్చు. ఆర్థికపరంగా అనుకూలంగా ఉంటుంది. మాసాంతములో తలచిన ప్రతిపని నెరవేరుతుంది. నూతన పరలింగ వ్యక్తుల పరిచయాలపట్ల జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం. విద్యార్థులకు పరీక్షల సమయంలో కుటుంబపరమయిన సమస్యలు ఎదురుకావచ్చు. ప్రేమ స్నేహంవంటి విషయాలలో అపఖ్యాతిని తెచ్చుకుంటారు. స్థిరాస్తిలావదేవీల విషయంలో జాగ్రత్తలు అవసరం. మాటల గారడీ వ్యక్తులు పరిచయం అవుతాయి. జ్యోతిష్యం, హస్తసాముద్రికం తదితర విషయాల యందు నిపుణుల సలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. వ్యాపార విషయాలు అనుకూలిస్తాయి. **(అష్టమ చంద్ర - 16.07.2019 రా 3.15 నుండి 19.07.2019 మ. 2.58 వరకు)**

ఆగస్టు 2019 : త్వరగా కోపతాపాలు పెరుగుతాయి. ఆవేశంలో బుద్ధిహీనత పెరక్కుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. తక్కువస్థాయి వ్యక్తులతో పోల్చుకొనడం, వారి భావాలకు ప్రేరణ పొందడం కారణంగా అనవసర ఇబ్బందులను కొనితెచ్చుకుంటారు. ఆరోగ్యం అనుకూలిస్తుంది. దీర్ఘకాలికంగా కండరాలు, కీళ్ళ సమస్యలతో బాధపడుతున్నవారికి ఉపశమనం లభిస్తుంది. కుటుంబంలో వయస్సులో పెద్దవారి ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు అవసరం అవుతాయి. ఉద్యోగులకు

పదోన్నతులు లభిస్తాయి. దూరప్రాంతాలలో విద్యాఅవకాశములు విద్యార్థులకు అనుకూలం. సంతాన సౌఖ్యతలు చోటుచేసుకుంటాయి. భార్యాభర్తలు మధ్య గొడవలు సమసిపోతాయి. రక్తసంబంధీకుల నుండి విలువయిన సమాచారం లభిస్తుంది. **(అష్టమ చంద్ర - 13.08.2019 ఉ. 9.26 నుండి 15.08.2019 రా. 9.27 వరకు)**

సెప్టెంబరు 2019 : ఆర్థికపరంగా అనుకూలం. కానీ చేస్తున్న పనులు మందకొడిగా సాగుతాయి. సంతానమూలక ఆనందం, సౌఖ్యం ఉంటాయి. సంతానసౌఖ్యతలు గురించి ప్రయత్నించడానికి అనుకూలం. బంధుమిత్రులతో అకారణ కలహాలు తలెత్తకుండా జాగ్రత్తపడటం అవసరం. తండ్రివైపు బంధువుల అనారోగ్యం సూచనీయం. విద్యార్థులకు అన్నింటా అనుకూలం. వీసాలవంటి విషయాలలో అనుకూలతలు పొందుతారు. వ్యాపారుల తొందరపాటు నిర్ణయాలతో మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటారు. తరచూ శారీరక అలసట, బడలిక ఉంటాయి. విద్యార్థులకు పురస్కారములు లభిస్తాయి. రచయితలకూ, కళాకారులకు పురస్కారములు, సన్మానములు జరుగుతాయి. మాసాంతములో సంతాన మూలక ఖర్చులు ఉండే అవకాశం కలదు. **(అష్టమ చంద్ర - 09.09.2019 మ 3.12 నుండి 11.09.2019 రా. 8.43 వరకు)**

అక్టోబరు 2019 : తరచూ భయాందోళనలకు గురి అవుతూ ఉంటారు. వింత ఆలోచనలతో కళ్ళెదుట ఉండే అవకాశములను గుర్తించలేని పరిస్థితి ఉంటుంది. అంతర్గత శత్రువులను గుర్తించగలగుతారు. తాత్సారం చేయడంద్వారా పనులు సానుకూలపడతాయి అనే తత్వం నుండి బయటపడటం మంచిది. విద్యార్థులకు, పారామెడికల్ రంగాలవారికి, రచయితలకూ గుర్తింపు, గౌరవం లభిస్తుంది. దూరప్రాంత పెట్టుబడులకు అనుకూలం. తరచూ వివాదస్పద నిర్ణయాలు తీసుకుంటారు. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు. నూతన ఉపాధి అవకాశములకు ధరఖాస్తు చేసుకొనే విషయంలో శ్రద్ధ అవసరం. అకల్ట్‌పైన్సెస్ వైపు ఆకర్షితులు అయ్యే అవకాశం కలదు. భాగస్వామ్య వ్యాపారాదుల యందు శ్రద్ధ అవసరం. **(అష్టమ చంద్ర - 06.10.2019 ఉ 6.10 నుండి 08.10.2019 రా. 2.56 వరకు)**

నవంబరు 2019 : అకాల భోజనాదులు, సోదరులతో వివాదాలు ఎదురయ్యే అవకాశం కలదు. విందు వినోద కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తారు. శుభకార్యములక ధనవ్యయం అవుతుంది. మాసారంభంలో ఆకస్మిక ప్రమాదముల బారినపడే అవకాశం కలదు. జీవితభాగస్వామితో వివాదములు మొదలవుతాయి. ఓర్పుగా వ్యవహరించడం అవసరం. ఎలర్జీ, శ్వాస సంబంధిత ఋగ్మతలు ఏర్పడే అవకాశం కలదు. ఇంటిలోని వస్తువులకు చీడపరుగులు పట్టటం కారణంగా ధనవ్యయం అవుతుంది. నూతన పరిచయాల వలన కొత్త జీవనశైలి అలవర్చుకోడానికి ప్రయత్నం చేస్తారు. నమ్మిన వ్యక్తుల నుండి నిందారోపణలను ఎదుర్కొనవలసిన పరిస్థితి ఉంటుంది. విద్యార్థులకు అనుకూలం. **(అష్టమ చంద్ర - 03.11.2019 ఉ. 5.25 నుండి 05.11.2019 సా. 4.47 వరకు)**

డిసెంబరు 2019 : జీవితభాగస్వామితో కొంత ఎడబాటు ఏర్పడవచ్చు. తలచిన ప్రతిపనీ నెరవేరుతుంది. పరలింగ వ్యక్తుల పరిచయాలు, సంభాషణలు వివాదస్పదమవుతాయి. ఆహార, పానీయ వినియోగంలో జాగ్రత్తలు అవసరం. విద్యార్థులకు జ్ఞాపకశక్తి తగ్గే అవకాశం కలదు. పరీక్షా సమయాలలో సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. శ్వాస సంబంధిత ఋగ్మతలు ఏర్పడే అవకాశం కలదు. రక్తసంబంధీకులతో అనవసర వివాదములు తలెత్తే అవకాశం కలదు. రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్నవారు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. విదేశీ పర్యటనలకు సంబంధించి శుభవార్త శ్రవణాలు ఉంటాయి. **(అష్టమ చంద్ర - 30.11.2019 మ. 2.32 నుండి 02.11.2019 సా. 6.19 వరకు, మరళా 27.12.2019 రా. 11.45 నుండి 30.12.2019 ఉ. 9.34 వరకు)**

జనవరి 2020 : నూతన వస్తు, వస్త్ర లాభాలు ఉంటాయి. జీవితభాగస్వామికి అనారోగ్యం సూచనీయం. మోసం చేసే వ్యక్తులను గుర్తించగలుగుతారు. ఆకస్మిక ప్రయాణములు తటస్థపడవచ్చు. అపవాదులు ఎదుర్కొనే అవకాశం కలదు. బంధుమిత్రుల కలయిక ఉంటుంది. దూరప్రాంతాలలో నివసిస్తున్న వ్యక్తుల నుండి ఉపయోగపడే సమాచారం లభిస్తుంది. కనిపించకుండాపోయిన ముఖ్యమైన పత్రాలు, వస్తువులు లభిస్తాయి. రద్దీప్రాంతాలలో చోరుల బారిన పడే అవకాశం కలదు. మాస ఉత్తరార్ధంలో ఆరోగ్యం గురించి శ్రద్ధ అవసరం. విద్యార్థులకు అనుకూలం అందివచ్చే అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవడం మంచిది. ఇష్టమయిన వ్యక్తుల కలయిక ఉంటుంది. **(అష్టమ చంద్ర - 24.01.2020 ఉ. 7.39 నుండి 26.01.2020 సా. 5.39 వరకు)**

ఫిబ్రవరి 2020 : గతం గురించి ఆలోచిస్తూ కాలం గడుపుతారు. ఆరోగ్యం గురించి శ్రద్ధ అవసరం. సోమరితనం, బద్ధకపు తత్వం అలవడే అవకాశం కలదు. విద్యార్థులకు అనుకూలం. స్వల్పశ్రమతో ఉన్నత ఫలితాలు పొందగలుగుతారు. ప్రేమికుల మధ్య చిరుసమస్యలు తలెత్తే అవకాశం కలదు. జరిగే ప్రతి సంఘటనకు పొరుగువారే బాధ్యులనే వింత నమ్మకం ప్రబలకుండా జాగ్రత్త పడటం మంచిది. వినోద పర్యటనలలో అపశ్రుతులు ఏర్పడే అవకాశం కలదు. వాహనచోదకులు జాగ్రత్తగా ప్రయాణించడం అవసరం. స్నేహితుల కోసం చేసే మధ్యవర్తిత్వాలు అనుకూలించవు. వాతపు తత్వ శరీర లక్షణం ఏర్పడే అవకాశం కలదు. **(అష్టమ చంద్ర - 20.02.2020 మ. 1.52 నుండి 22.02.2020 సా. 5.33 వరకు)**

మార్చి 2020 : తండ్రి, స్వంత ఆరోగ్య విషయాలలో శ్రద్ధ అవసరం. పూర్వార్జితాలు, పిత్రార్జితాలు చేతికి అందే అవకాశం కలదు. నూతన ఉద్యోగ ప్రాప్తి ఉంటుంది. బద్ధకపు తత్వం అలవడకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. విద్యార్థులకు అనుకూలం. గర్భిణీ స్త్రీలు వైద్యసలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. వెన్నుపూస, నరములకు సంబంధించిన ఋగ్మతలు బయటపడవచ్చు. నూతన స్థిరాస్తి కొనుగోలు వ్యవహారములు లభిస్తాయి. ఉద్యోగులకు స్థానచలనాలు ఉండవచ్చు. వివాహ మధ్యవర్తిత్వాలు అనుకూలంకాదు. దూరప్రాంత ప్రయాణములను వాయిదా వేసుకోవడం మంచిది. **(అష్టమ చంద్ర - 18.03.2020 రా. 7.25 నుండి 21.03.2019 ఉ. 6.20 వరకు)**

4. కర్కాటక రాశి వారి ఫలితములు

చంద్ర నక్షత్రములు : పునర్వసు (4వ పాదము) పుష్యమి (1,2,3,4 పాదములు) ఆశ్లేష (1,2,3,4 పాదములు)

నామ నక్షత్రం : హి - పునర్వసు (4వ పాదము), హూ, హే, హో, డా - పుష్యమి (1,2,3,4 పాదములు), డీ, డూ, డే, డో - ఆశ్లేష (1,2,3,4 పాదములు)

ఆదాయం : 5 వ్యయం : 5 రాజపూజ్యం : 5 అవమానం : 2

గ్రహచారం : ఉగాది నుండి 22.4.2019 వరకు గురుడు, 6వ స్థానమయిన ధనస్సు నందునూ, 04.11.2019 వరకు 5వ స్థానమయిన వృశ్చికం నందునూ, మరల 04.11.2019 నుండి 6వ స్థానమయిన ధనస్సు నందునూ సంచరించును. శని 24.01.2020 వరకు 6వ స్థానమయిన ధనస్సు నందునూ, తదుపరి 7వ స్థానమైన మకరం నందు సంచరించును. ఉగాది నుండి సంవత్సర పర్యంతమూ రాహువు 12వ స్థానం అయిన మిధునం నందునూ, కేతువు 6వ స్థానమైన ధనస్సు నందునూ సంచరించును. స్థితి గోచారము సామాన్యముగా ఉన్నది, వేధగోచారము మిశ్రమముగా ఉన్నది. నవంబరు వరకు కుటుంబంలో ఏదో చికాకు ఉంటుంది. ఆరోగ్య విషయాదుల పట్ల చాలా శ్రద్ధ అవసరం. వివాహాది శుభకార్యములు మెల్లిగా స్థిరపడతాయి. పునర్వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. ఇతరుల వ్యక్తిగత విషయాలలో జోక్యం చేసుకోవడం వలన ఇబ్బందులను కోరి తెచ్చుకుంటారు. స్థిరాస్తి అమ్మకాలకి సంబంధించిన విషయాలను వాయిదావేయడం మంచిది. సంతాన అభివృద్ధి ఆనందాన్ని కలిగిస్తుంది. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం మంచిది. నూతన వస్తువులను సమకూర్చుకుంటారు. శారీరక బరువు పెరిగే అవకాశం కలదు. కోర్టులావాదేవీలు అనుకూలిస్తాయి.

విద్యార్థులు : మంచి ఫలితాలను పొందుతారు. ఉన్నతవిద్య అవకాశములకై ప్రయత్నించడానికి అనుకూలం. సహోధ్యాయుల నుండి విలువయిన సూచనలు, సలహాలు వస్తాయి. ఇతరులతో పోటీపడే తత్వం అలవడుతుంది. క్రీడాకారులకు అనుకూలం. మంచి గుర్తింపు లభిస్తుంది. ఎదుగుతున్న వయస్సులో ఉన్నవారు కొంత అలజడికి లోను అవుతారు. కుటుంబపర స్పర్ధల ప్రభావం విద్య మీద చూడకుండా ఉండటం మంచిది. విదేశీ ప్రయత్నాలకు అనుకూలం. సాఫ్ట్‌వేర్, ఎలక్ట్రానిక్స్, బ్యాంకింగ్ రంగాల ఉద్యోగార్థులకు శుభవార్త శ్రవణాలు ఉంటాయి. ప్రేమ, స్నేహం వంటి విషయాలు అనుకూలంకాదు. జలగండాలు ఉండే అవకాశం కలదు.

ఉద్యోగులు : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. నిజాయితీగా వ్యవహరించు వారికి మంచి గుర్తింపు లభిస్తుంది. అవనీతి వలన ఇబ్బందులను ఎదుర్కొంటారు. అధికార దండన ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు అనుకూల స్థానచలనం, బదిలీల ఉండే అవకాశం కలదు. ప్రయివేటు ఉద్యోగులకు మంచి ఆకర్షనీయమైన ఆర్థిక ఫలితాలతో కితాబులు లభిస్తాయి. విదేశీ, దూరప్రాంత అవకాశముల గురించి ప్రయత్నాలు చేయడానికి అనుకూలం. నూతన వీసాలు, వీసాల పొడిగింపు తదితరములు మంజూరు అవుతాయి. ముఖ్యమైన పత్రాల మీద సంతకాలు చేసే సందర్భాలలో జాగ్రత్తలు అవసరం. న్యాయ, చట్టపరమైన సమస్యల నుండి బయటపడతారు. పూర్వపు బకాయిలు చేతికి అందుతాయి.

వ్యాపారులు : నూతన వ్యాపార ప్రయత్నాలు, వ్యాపార విస్తృతి నవంబరు తరువాత అనుకూలం. భాగస్వామ్య వ్యాపారాదుల లాభదాయకంగా ఉంటాయి. రక్తసంబంధీకుల నుండి ఆర్థిక సహాయం లభిస్తుంది. అలంకరణ, ప్లాస్టిక్ సామాగ్రి తదితరముల యందు లాభదాయకంగా ఉంటుంది. నిత్యావసర వస్తువుల విక్రేతలకు అనుకూలం. వస్త్ర పరిశ్రమ, ఎరువులు, పురుగుమందులు తదితరముల యందు ప్రభుత్వపరమయిన ఒత్తిడి ఉంటుంది. షేర్లు, స్పెక్యులేషన్స్ వంటి విషయాలలో అడపాదడపా ఆర్థిక లాభాలు ఉంటాయి. తినుబండారాలు, ఆహార పదార్థ విక్రేతలకు అత్యంత అనుకూలం. ప్రభుత్వ కంట్రాక్టర్లకు సకాలంలో డబ్బులు అందే పరిస్థితి ఉండదు.

రాజకీయ రంగం : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ప్రత్యక్ష ఎన్నికల యందు అతికష్టం మీద నెగ్గుకురాగలుగుతారు. ముఖ్యమైన పదవులు లభిస్తాయి. అతిశయం కారణంగా అపఖ్యాతిని కొనితెచ్చుకుంటారు. కుటుంబ వ్యాపారాదుల యందు నష్టం ఉంటుంది. కుటుంబ సభ్యుల నుండి సహాయ నిరాకరణ మొదలవుతుంది. ద్వితీయ శ్రేణి కార్యకర్తలకు అనుకూలం. మంచి గుర్తింపు, ఆర్థికలాభాలు కలిగే అవకాశములు లభిస్తాయి. ప్రజాఉద్యమాల వలన ఎదురయిన చట్టపర సమస్యల నుండి బయటపడతారు. మహిళలకు గౌరవం లభిస్తుంది. ప్రయాణ సందర్భాలలో స్వల్ప జాగ్రత్తలు అవసరం. విద్యార్థి ఉద్యమాలు అనుకూలంకాదు. తీవ్రవాద, ఉద్రేకపూరిత ప్రసంగాలకు దూరంగా ఉండటం మంచిది. రహస్య ఒప్పందాలు బహిర్గతం అవుతాయి.

వ్యవసాయదారులు : రెండు పంటలూ మిశ్రమ ఫలితాలను ఇస్తాయి. కౌలుకు వ్యవసాయం చేయువారికి లాభసాటిగా ఉంటుంది. కార్మికులకు, రోజూవారీ పనివారలకు అనుకూలం. ప్రభుత్వపరమైన పథకాలు అనుకూలిస్తాయి. మిరప, ప్రత్తి తదితర పంటల యందు లాభాలను పొందుతారు. ధాన్య ఉత్పత్తులు, తైల ఉత్పత్తులు, కూరగాయలు, పండ్ల విషయంలో జాగ్రత్తలు అవసరం. చేపలు, రొయ్యల చెరువుల నిర్వాహకులకు అనుకూలం కాదు. ప్రకృతిపరమైన మార్పుల కారణంగా పంటనష్టం ఉండే అవకాశం కలదు. కలప, కాగితపు పరిశ్రమ, చెరకు, తేనె సంబంధిత పంటల వారికి ఋణ సదుపాయములు అందుబాటులోకి వస్తాయి. నూతన స్థిరాస్తులను సమకూర్చుకుంటారు. ఋణదాతల నుండి ఒత్తిడి ఉండదు.

సినిమా, టి.వి. మీడియా రంగం : మంచి అవకాశములు అందుబాటులోకి వస్తాయి. వింత భేషజాల కారణంగా అవకాశములను అందిపుచ్చుకొనే పరిస్థితి ఉండదు. వ్యాఖ్యాతలకూ, రచయిలకూ, న్యాయ,చట్టపరమైన సమస్యలు ఎదురుకావచ్చు. యజమానుల అండ ఉండదు. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. నూతన పెట్టుబడులు పెట్టడానికి, కొత్త ప్రాజక్టులు ప్రారంభించడానికి అనుకూలం. భాగస్వామ్యం ఏర్పడే అవకాశం కలదు. పంపిణీదారులకూ, ప్రకటనా నిర్వాహకులకు అనుకూలంకాదు. ప్రచార, ప్రసార హక్కులను పొందే సమయంలో అధిక ధరల వలన ప్రారంభ నష్టాలను

ఎదుర్కొంటారు. కళాకారులు అందివచ్చే అవకాశములను ఆదాయవనరులుగా మార్చుకోవడంలో విఫలం అవుతారు. పాత్రికేయులకు మంచి గుర్తింపు లభిస్తుంది.

స్త్రీలు : మానసిక ఒత్తిడిని అధిగమించడానికి చేసే ప్రయత్నాలలో కొత్తగా ఏర్పడిన పరిచయాల వలన ఇబ్బందులు ఎదుర్కొంటారు. వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. స్వంతంగా స్థిరాస్తి కొనుగోలు వ్యవహారములు అనుకూలిస్తాయి. ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. బరువు పెరగడం వలన ఋతు సంబంధిత సమస్యలు ఉత్పన్నంకావచ్చు. విద్యా, అభివృద్ధి సంబంధిత విషయాలలో కుటుంబ సభ్యుల మద్దతు ఉంటుంది. పునర్వివాహ ప్రయత్నాలతో ఉన్నవారికి అనుకూలం. సంతాన సాఫల్యతల గురించి అనుకూలం. సంతాన ఆరోగ్యం, అభివృద్ధి విషయాల గురించి మానసిక ఒత్తిడి అధికం అవుతుంది. కళారంగాల వారికి మంచి గుర్తింపు లభిస్తుంది. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో తొందరపాటు నిర్ణయాలు అనుకూలం కాదు.

ఆరోగ్యం : మూత్రనాళ, మూత్రాశయం సమస్యలు ఉన్నవారు జాగ్రత్తలు తీసుకొనడం మంచిది. శారీరక శ్రమ, వ్యాయామం అవసరం. దీర్ఘకాలంగా రక్తపోటు సమస్యతో బాధపడుతున్నవారికి ఉపశమనం లభిస్తుంది. లింఫ్‌గ్రంధులు పెరిగే అవకాశంకలదు. వాహనచోదకులు వేగ నియంత్రణ పాటించడం అవసరం. అధిక బరువు, రక్తహీనత సమస్యలు ఉండవచ్చు. శస్త్ర చికిత్సా అవసరములు తప్పిపోతాయి. కీళ్ళకు, చర్మానికి సంబంధిత సమస్యల విషయంలో సాంప్రదాయ ఆహార నియమాలు, వైద్యవిధానాలు పాటించడం మంచిది. భవిష్యత్తును ప్రభావితం చేసే, ఋగ్మతల భయం ఉంటుంది. కానీ, నియంత్రణలో ఉంటాయి. ఆందోళన చెందాల్సిన అవసరంలేదు.

నక్షత్ర రీత్యా : పునర్వసు నక్షత్రం వారికి మిశ్రమ ఫలితాలు. సంతాన మూలక ఒత్తిడి ఉంటాయి. స్థానచలనాలు ఉండవచ్చు. అపోహల వలన ఇబ్బందులు ఎదుర్కునే అవకాశం కలదు. వీరు ప్రతి నిత్యం 'లక్ష్మీ సహస్రనామం' చదవడం అనుకూలం. 'పుష్యమి' నక్షత్రం వారికి అనుకూలం. కేవలం మానసిక ఒత్తిడి మాత్రమే ఉంటుంది. భయాందోళనలకు గురికాకుండా ఉంటే సక్రమంగా అన్ని పనులు నెరవేరుతాయి. వీరు వారానికి ఒకసారి రుద్రాభిషేకంలో పాల్గొనడం మంచిది. ఆశ్లేషా నక్షత్రం వారికి శారీరక శ్రమ అధికం. కష్టపడే తత్వం కారణంగా మంచి అవకాశములు పొందుతారు. తొందరపాటు మాటలూ, వాగ్దానాలూ, హామీలు మంచిది కాదు. వీరు ప్రతి నిత్యం ఆవుపాలను సేవించడం, కుదిరినపుడు తరచుగా వైష్ణవ దేవాలయాలను సందర్శించడం మంచిది.

మాసవారీ ఫలితములు

ఏప్రియల్ 2019 : తండ్రి మరియు తన స్వంత ఆరోగ్య విషయాల యందు శ్రద్ధ అవసరం. వాతావరణ మార్పుల కారణంగా అనారోగ్యం సూచనీయం. మాస ద్వితీయార్ధంలో ఆర్థిక అనుకూలతలు ఉంటాయి. బద్ధకపు తత్వం అలవడకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. నిర్లిప్తతాధోరణి కారణంగా కేవలం భవిష్యత్తు గురించి ఊహాగానాలు చేస్తూ ఉండటం అనుకూలంకాదు. జీవిత భాగస్వామితో తరచూ వాగ్వివాదముల జరిగే అవకాశం ఉన్నది. ఉద్యోగులకు బదిలీలు, స్థానమార్పులు ఉంటాయి. విద్యార్థులు మిక్కిలి శ్రమ పడవలసివస్తుంది. నూతన ఉద్యోగార్థులకు శుభ వార్తా శ్రవణాలు ఉంటాయి. గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. విదేశీ దూరప్రాంత అవకాశములు గురించి అనుకూల వార్తా శ్రవణాలు ఉంటాయి. **(అష్టమ చంద్ర 28.4.2019 మ॥ 2-45 నుండి 30.4.2019 రా॥ 4.15 వరకు)**

మే 2019 : ప్రతి పనిలోను ఊహించని ఆటంకములు ఎదురు అవుతాయి. పూర్వపు బకాయిలు శ్రమ మీద వసూలు అవుతాయి. అప్పులు చేసే తత్వం నుండి బయటపడటం మంచిది. జూదక్రీడ వంటి వ్యసనాలు అలవడే అవకాశం ఉన్నది. గతం గురించి ఆలోచిస్తూ వర్తమాన విషయాలను విస్మరిస్తారు. విద్యార్థులకు అనుకూలం. శ్రమకు తగ్గ ఫలితాలు ఉంటాయి. ప్రేమికుల, భార్యాభర్తల మధ్య స్పర్ధలు ఏర్పడే అవకాశం కలదు. సంతాన అంతరంగీక విషయాలలో మితిమీరిన జోక్యం అనుకూలంకాదు. ఉద్యోగులు ఐచ్ఛిక బదిలీల గురించి ప్రయత్నాలు ప్రారంభించకొనడానికి అనుకూలం. నూతన స్థిరాస్తి కొనుగోలు, గృహనిర్మాణం విషయాదులలో ఋణసహాయం లభిస్తుంది. సోదరవర్గం రక్తసంబంధీకుల అంద ఉంటుంది. ఆడంబరాలు గురించి వృధా వ్యయం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. **(అష్టమ చంద్ర 25.05.2019 రా 11.43 నుండి 28.05.2019 మ॥ 12.19 వరకూ)**

జూన్ 2019 : నూతన ఉపాధి, ఉద్యోగవిషయాలు అనుకూలిస్తాయి. ఉపాధి నిమిత్తం వలసలు వెళ్ళే పరిస్థితులు ఉంటాయి. పూర్వపు బకాయిలు వసూలు అవుతాయి. విద్యార్థులకు అనుకూలం. ఇతరులపట్ల అకారణ ద్వేషాలను ఏర్పరచుకుంటారు. బద్ధకపు తత్వం అలవడుతుంది. ఇంగితజ్ఞానంతో ఆలోచించడం మంచిది. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. పరీక్షల సమయంలో అనారోగ్యానికి గురికాకుండా ఆహార జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. వాహన ప్రమాదములు, జ్వర సంబంధిత లక్షణాలు ఏర్పడవచ్చు. కలుషిత ఆహారం, వడగాల్పులతో అనారోగ్యం సూచనీయం. వ్యాపారులకు ఆర్థిక సమస్యలు ఏర్పడే అవకాశం కలదు. భార్యాభర్తల మధ్య సమన్వయానికి ప్రయత్నించడం అవసరం. **(అష్టమ చంద్ర 22.06.2019 ఉ.7.39 నుండి 24.06.2019 రా. 8.19 వరకు)**

జూలై 2019 : వైరల్ జ్వరాలు వచ్చే అవకాశం కలదు. ప్రతి విషయాంలోనూ తప్పులను ఎత్తిచూపే తత్వం కారణంగా చెడ్డపేరు తెచ్చుకుంటారు. విందు వినోద కార్యక్రమాలకై ధనవ్యయం, ప్రయాణములు తలెత్తవచ్చు. మాస ఉత్తరార్ధంలో శిరోసంబంధిత ఋగ్మతలు ఎదురయ్యే అవకాశం కలదు. ఆకస్మిక పదవీ, ఉద్యోగ మార్పులు ఉంటాయి. విద్యార్థులు మిక్కిలి శ్రమ పడవలసివస్తుంది. శరీర కాంతి తగ్గుతుంది. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో మానసిక ఒత్తిడి అధికం అవుతుంది. దూరప్రాంత ప్రయాణములు వాయిదాపడతాయి. సంతాన అభివృద్ధి నిమిత్తం అధిక వ్యయం అవుతుంది. ఋణ వనరులను చూసుకొని అవసరాలను కల్పించుకోవడం మంచిదికాదు. **(అష్టమ చంద్ర - 19.07.2019 మ. 2.58 నుండి 21.07.2019 రా. 3.40 వరకు)**

ఆగస్టు 2019 : ప్రతిపనిలోనూ ఏదో ఒక ఆటంకం ఎదురు అవుతుంది. శారీరక శ్రమ, బదలిక అధికం అవుతాయి. బద్ధకపు

తత్వం కారణంగా పనులను వాయిదా వేసుకొని తత్వం అలవడుతుంది. మత్తుపదార్థములవైపు ఆకర్షితుల కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఆర్థికపరంగా కొంత అనుకూలత ఉంటుంది. స్థిరాస్తి లావాదేవీల విషయంలో జాగ్రత్తలు అవసరం. సంతాన అవసరాల నిమిత్తం అప్పులు చేయవలసిన స్థితి రాకుండా ముందు నుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం మంచిది. ఉద్యోగులకు స్థానచలనాలు ఉండవచ్చు. యాదృచ్ఛికంగా జరిగే పరిచయాలపట్ల అప్రమత్తత అవసరం. స్థిర అభిప్రాయాలను పాటించడం మంచిది. **(అష్టమ చంద్ర - 15.08.2019 రా. 9.27 నుండి 18.08.2019 ఉ. 10.10 వరకు)**

సెప్టెంబరు 2019 : శారీరక శ్రమ, అలసట, కండరాల సమస్యలు ఉంటాయి. వ్యాయామాలు చేసే సందర్భాలలో జాగ్రత్తలు పాటించడం మంచిది. ఎలివేటర్లు, లిఫ్టులు వాడే సందర్భాలలో భయాందోళనలకు గురయ్యే తత్వం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. జూదక్రీడ వంటి వ్యసనాదుల వలన ఆర్థిక నష్టాలు ఉంటాయి. అకారణ కలహాలు, ప్రతిపనిలోనూ ఆటంకాలు ఒత్తిడికి గురిచేస్తాయి. విద్యార్థులకు పరిపూర్ణ సమయస్ఫూర్తి అవసరం. ముఖ్యమైన పత్రాలను తయారుచేసే సందర్భాలలో తప్పులు దొర్లే అవకాశం కలదు. జరిగే అనర్థాలకు దిష్టిదోషం, ప్రయోగాలు కారణం అని నమ్మే మానసిక స్థితి నుంచి భయటపడం మంచిది. **(అష్టమ చంద్ర - 11.09.2019 మ 3.28 నుండి 14.09.2019 సా. 4.11 వరకు)**

అక్టోబరు 2019 : అన్నివిధాలుగా అనుకూలంగా ఉంటుంది. పూర్వపు బకాయిలు పూర్తిగా వసూలు అవుతాయి. నూతన వ్యాపార ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. తల్లిదండ్రుల ఆరోగ్యం కుదుట పడతుంది. వ్యవసాయదారులకు లాభదాయకం. విద్యార్థులకు, క్రీడాకారులకు, కళాకారులకు మంచి గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తాయి. ఉద్యోగుల ఐచ్ఛిక బదిలీల గురించి నిర్ణయాలు తీసుకోవడానికి అనుకూలం. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో పెద్దల సహకారం లభిస్తుంది. బూటకపు ఆధ్యాత్మిక గురువులు తారసపడే అవకాశం ఉంటుంది. నూతన వాహనాదులను కొనుగోలు విషయాలయందు జాగ్రత్తలు అవసరం. సోదరవర్గం నుండి ఆర్థికపరమైన ఒత్తిడులు అధికం కావచ్చు. రిజిస్ట్రేషన్స్ వంటివి వాయిదాపడతాయి. **(అష్టమ చంద్ర - 09.10.2019 ఉ 9.41 నుండి 11.10.2019 రా. 10.26 వరకు)**

నవంబరు 2019 : అనుకూలంగా ఉంటుంది. నూతన ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. ఋణసదుపాయములు అందుబాటులోనికి వస్తాయి. కాలక్షేప కబుర్లు పట్టుదలలకు దారితీయవచ్చు. స్త్రీలకు అత్యంత అనుకూలం. భార్యాభర్తల మధ్య చక్కటి అవగాహన ఏర్పడుతుంది. సంతాన అభివృద్ధి ఆనందాన్ని కలిగిస్తుంది. దీర్ఘకాలిక రోగాలు నుండి ఉపశమనం పొందుతారు. స్వల్పకాలిక పెట్టుబడులు, మ్యూచువల్ ఫండ్స్ తదితరములు లాభదాయకంగా ఉంటాయి. శుభవార్త శ్రవణాలు ఉంటాయి. విందు వినోదకార్యక్రమాలలో పాల్గొంటారు. విద్యార్థులకు అత్యంత అనుకూలం. విదేశీ, దూరప్రాంత అవకాశములు లభిస్తాయి. **(అష్టమ చంద్ర - 05.11.2019 సా. 4.47 నుండి 07.11.2019 రా. 5.29 వరకు)**

డిసెంబరు 2019 : అంతర్గత శత్రుభాధలు ఉంటాయి. స్వయంకృతాపరాధములతో జీవితభాగస్వామి నుండి వ్యతిరేకత ఎదురు అవుతుంది. భార్య ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. ఇతరుల అంతరంగీక వ్యవహారములలో జోక్యం చేసుకోకుండా ఉండటం మంచిది. సంతానం నుండి కూడా వ్యతీరేకత రావచ్చు. ఆరోగ్య విషయాల యందు శ్రద్ధ అవసరం అవుతుంది. బోధనా వృత్తుల వారికి అనుకూలం. ఆకస్మిక నిర్ణయాలు అనర్థాలకు దారితీస్తాయి. ప్రసార, ప్రచార మాధ్యమాల సలహాలకు దూరంగా ఉండటం మంచిది. సంతాన అభివృద్ధి నిమిత్తం ధనవ్యయం అవుతుంది. అకల్ట్ సైన్స్‌లపట్ల ఆకర్షితులు అయ్యే అవకాశం కలదు. గర్భిణీ స్త్రీలకు సుఖప్రసవం జరుగుతుంది. విద్యార్థులకు అనుకూలం. **(అష్టమ చంద్ర - 02.12.2019 రా. 12.56 నుండి 05.12.2019 ఉ. 6.38 వరకు)**

జనవరి 2020 : తీవ్ర మానసిక ఒత్తిడి ఉంటుంది. మేహ సంబంధిత ఋగ్మతలవలన రక్తసంబంధీకుల నుండి ఒత్తిడి అధికం అవుతుంది. అకారణ కలహాలు ఏర్పడే అవకాశం కలదు. నెరవేర్చని హామీల విషయంలో జీవితభాగస్వామి నుండి ఒత్తిడి అధికం అవుతుంది. స్థిరాస్తి లావాదేవీల విషయంలో, వ్రాతలు, సంతకాల విషయంలో జాగ్రత్తలు అవసరం. బంధుమిత్రుల కలయిక ద్వారా ధనవ్యయం అవుతుంది. విద్యార్థులకు అనుకూలం. ఆకస్మిక శుభవార్త శ్రవణాలు ఉంటాయి. దైవచింతన పెరుగుతుంది. ధార్మిక కార్యక్రమాల్లో ధనవ్యయం అవుతుంది. వివాహాది శుభకార్యాలు స్థిరపడతాయి. ఉద్యోగభద్రత లభిస్తుంది. **(అష్టమ చంద్ర - 30.12.2019 ఉ 9.34 నుండి 01.01.2020 రా. 9.38 వరకూ, మరళా 26.01.2020 సా. 5.39 నుండి 28.01.2020 రా. 5.29 వరకు)**

ఫిబ్రవరి 2020 : జీవితభాగస్వామికి అనారోగ్య సూచనలు కలవు. అంతర్గత శత్రువుల బెడద అధికం అవుతుంది. ప్రేమికుల మధ్య ఎడబాటు ఏర్పడే అవకాశం కలదు. ఉద్యోగులు నిందారోపణలను ఎదుర్కుంటారు. అకాల భోజనాదులు ఉంటాయి. విద్యార్థులకు అత్యంత అనుకూలం. నూతన ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి, ధరఖాస్తు చేసుకోవడానికి అనుకూలం. పోయిన వస్తువులు తిరిగి లభిస్తాయి. కండరాల సమస్యలు ఉత్పన్నం కావచ్చు. గర్భిణీ స్త్రీలు వైద్యసలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. పెద్ద సమస్యలకు, సులువయిన పరిష్కార మార్గాలు అందుబాటులో ఉంటాయి. గుర్తించడం అవసరం. దూరప్రాంత నివాసిత వ్యక్తుల నుండి ఒత్తిడికి గురిచేసే సమాచారం తెలిసే అవకాశం ఉంటుంది. నూతన వస్తు, వస్త్ర ఆభరణాదులను కానుకలుగా పొందుతారు. **(అష్టమ చంద్ర - 22.02.2020 రా. 12.29 నుండి 25.02.2020 రా. 7.10 వరకు)**

మార్చి 2020 : శారీరక బడలిక అనారోగ్యం ఉంటాయి. అపనిందలూ, జరిమానాల బారిన పడే అవకాశం కలదు. తండ్రి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం అవుతుంది. భవిష్యత్తు గురించి వింత అపోహలను ఏర్పరచుకొంటారు. ఊహాజీవితం నుండి బయటపడటం ఉత్తమం. శ్వాస, రక్తనాళ సంబంధిత ఋగ్మతలు ఏర్పడవచ్చు. నూతన గృహ నిర్మాణం, కొనుగోలు విషయాలు అనుకూలం. విడాకుల ప్రయత్నాలను వాయిదా వేయమనడం మంచిది. రక్తహీనత తలెత్తె అవకాశం కలదు. కుటుంబపరమైన విషయాలలో ఇతరుల జ్యోక్యాన్ని నివారించడం మంచిది. విద్యార్థులకు లాభదాయకం. పారితోషకాలు, పురస్కారములు లభిస్తాయి. **(అష్టమ చంద్ర - 21.03.2020 మ. 12.59 నుండి 27.03.2019 సా. 6.37 వరకు)**

5. సింహ రాశి వారి ఫలితములు

చంద్ర నక్షత్రములు : మఘ (1,2,3,4 పాదములు) పూర్వఫల్గుణీ (1,2,3,4 పాదములు) ఉత్తరఫల్గుణీ (1ప పాదము)

నామ నక్షత్రం : మా, మీ, మూ, మే - మఘ (1,2,3,4 పాదములు), మో,టా,టీ,టూ - పూర్వఫల్గుణీ (1,2,3,4 పాదములు), టే - ఉత్తరఫల్గుణీ (1ప పాదము)

ఆదాయం : 8 వ్యయం : 14 రాజపూజ్యం : 1 అవమానం : 5

గ్రహచారం : ఉగాది నుండి 22.4.2019 వరకు గురుడు, 5వ స్థానమైన ధనస్సు నందునూ, తదుపరి 04.11.2019 వరకు 4వ స్థానమైన వృశ్చికం నందునూ, మరల 04.11.2019 నుండి 5వ స్థానమయిన ధనస్సు నందునూ సంచరించును. శని 24.01.2020 వరకు 5వ స్థానమైన ధనస్సు నందునూ, తదుపరి 6వ స్థానమైన మకరం నందు సంచరించును. ఉగాది నుండి సంవత్సర పర్యంతమూ రాహువు 11వ స్థానమైన మిథునం నందునూ, కేతువు 5వ స్థానమైన ధనస్సు నందునూ సంచరించును. స్థితి గోచారము మధ్యమోన్నతంగా ఉన్నది, వేధగోచారము సామాన్యముగా ఉన్నది. సంతాన మూలక ఒత్తిడులు అధికంగా ఉంటాయి. రక్తసంబంధీకులు, దాయాదుల నుండి తీవ్ర ఒత్తిడులు ఏర్పడతాయి. కుటుంబపరమైన విషయాలలో గోప్యత అవసరం. వివాహాది శుభకార్యములను అతికష్టంమీద నెరవేర్చగలుగుతారు. ఆర్థికముగా అనుకూలం. పూర్వపు బకాయిలు వసూలు అవుతాయి. అప్పులను తీర్చగలుగుతారు. జీవితభాగస్వామి ఆరోగ్యవిషయంలో శ్రద్ధ అవసరం. చంచల మనస్తత్వం కారణంగా తరచూ ఇబ్బందులకు ఎదుర్కొంటారు. ఇతరుల ఆంతరంగిక విషయాలలో జోక్యం కారణంగా చెడ్డపేరు వచ్చే ఆవకాశం కలదు. కోర్టు తీర్పులు అనుకూలంగా వస్తాయి. కొత్త వివాదములు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

విద్యార్థులు : అన్నివిధాలుగా అనుకూలించే సంవత్సరం. స్వల్ప ప్రయత్నానికే మంచి ఫలితాలు ఉంటాయి. పోటీ పరీక్షల యందు మంచి ఫలితాలు పొందగలుగుతారు. గతంలో ఏర్పడిన అనారోగ్య సమస్యలను అధికమించగలుగుతారు. దూరప్రాంతాలలో విద్యా ఉపాధి అవకాశములు లాభిస్తాయి. యాదృచ్ఛికంగా ఏర్పడే పరిచయాలు బలమైన స్నేహాలుగా మారుతాయి. భవిష్యత్తును అనుకూలంగా ప్రభావితం చేసే వ్యక్తులు పరిచయం అవుతారు. కొన్ని సందర్భాలలో ఊగిసలాట మనస్తత్వం ఏర్పడుతుంది. కుటుంబపరమైన వ్యాపారాలు, విధులలో తప్పనిసరిగా పాల్గొనవలసిన పరిస్థితులు ఉంటాయి. విదేశీ, దూరప్రాంత ప్రయాణ ప్రయత్నం చేయడానికి ధరఖాస్తు చేసుకోవడానికి అనుకూలం. వైద్యరంగాల వారికి మంచి గుర్తింపు లభిస్తుంది.

ఉద్యోగులు : ప్రతి విషయంలోనూ పారదర్శకత పాటించడం మంచిది. గోప్యంగా ఉంచిన వ్యక్తిగత విషయాలు బహిర్గతం అవుతాయి. రెండవ ఆదాయ మార్గాల అనుకూలిస్తాయి. శత్రువులు మిత్రులుగా మారే పరిస్థితి ఉంటుంది. పదోన్నతులతో బదిలీలు జరగవచ్చు. ప్రయివేటు రంగ ఉద్యోగులు, కార్మికులకు మంచి గుర్తింపు లభిస్తుంది. సాఫ్ట్‌వేర్ రంగ ఉద్యోగులు, ఆర్థిక నిపుణులకు అత్యంత అనుకూలం. అందవలసిన ఆర్థిక బకాయిలు పూర్తిగా అందుతాయి. న్యాయ చట్టపరమైన సమస్యల నుండి బయటపడతారు. బోధనావృత్తిలో ఉన్నవారికి ఆకస్మిక అదనపు బాధ్యతలు ఉంటాయి. విదేశీ అవకాశములు అందుబాటులోకి వస్తాయి.

వ్యాపారులు : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఆర్థికపరమైన ఒత్తిడి అధికంగా ఉంటుంది. కానీ సమయానికి ఋణ సదుపాయములు అందుబాటులోకి వస్తాయి. భాగస్వామ్య వ్యాపారాల యందు శ్రద్ధ అవసరం. వ్యాపార విస్తృతి గురించి ప్రయత్నాలు చేయడానికి అనుకూలం. రియల్ ఎస్టేటు వ్యాపారాదుల యందు ఆధిక అనుకూలతలు ఉంటాయి. బ్యాంకుల నుండి కొంత కష్టం మీద ఋణ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. నిర్మాణ రంగాలవారికి ప్రభుత్వ కాంట్రాక్టర్లకు చేతికి డబ్బులు అందే సంధ్భరాలు ఉండవు. ఎగుమతిదారులకు, ఆహారపదార్థాల వ్యాపారులకు అనుకూలంకాదు. షేర్లు, స్పెక్యులేషన్స్, ఫీచర్స్ వంటి విషయాలు పూర్తిగా అనుకూలిస్తాయి. స్వల్పకాలిక పెట్టుబడులు పెట్టడానికి అనుకూలం.

రాజకీయ రంగం : అనుకూలంగా ఉంటుంది. స్వల్పశ్రమతో మంచి ఫలితాలు, గుర్తింపు లభిస్తుంది. ప్రత్యక్ష ఎన్నికలలో అనుకూల ఫలితాలు ఉంటాయి. ద్వితీయశ్రేణి కార్యకర్తల నుండి మంచి ప్రోత్సాహం లభిస్తుంది. ప్రజాఉద్యమాలలో గతంలో వచ్చిన చిక్కు సమస్యలు, కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. తమతోపాటుగా కుటుంబ సభ్యులకు, సోదరవర్గం వారికి రాజకీయ గుర్తింపు లభిస్తుంది. ప్రయాణ సందర్భాలలో జాగ్రత్తలు అవసరం. శత్రువులు మిత్రులుగా మారే అవకాశం కలదు. మహిళలకు మంచి గుర్తింపు లభిస్తుంది. కార్యకర్తలకు, స్థానిక సంస్థలలో బాధ్యులకు అనుకూలం. డబ్బులు ఖర్చు పెట్టే విషయంలో ఆచితూచి వ్యవహరించడం మంచిది. స్థిరాస్తులకు సంబంధించిన మధ్యవర్తిత్వాలు, పెద్దరిక తీర్పులు అనుకూలంకాదు. ఆవేశపూరిత ప్రసంగాలకు దూరంగా ఉండటం మంచిది.

వ్యవసాయదారులు : మొదటి పంట మంచి ఫలసాయాన్ని ఇస్తుంది. వాణిజ్య పంటలకు మంచి గిట్టుబాటు ధరలు, లాభాలు లభిస్తాయి. నూతన స్థిరాస్తి కొనుగోలు వ్యవహారములు అనుకూలిస్తాయి. సరిహద్దు గట్టు తగాదాల విషయంలో పరిష్కారం లభిస్తుంది. పంట మార్పిడిల గురించి నిపుణుల సలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. కౌలుకు వ్యవసాయం చేయువారికి భూస్వాముల నుండి సహకారం లభిస్తుంది. శుభకార్య నిర్వహణ నిమిత్తం, భూ తనఖా వంటి సదుపాయాల విషయంలో జాగ్రత్తలు అవసరం. రెండవ ఆదాయమార్గాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. చేపలు, రొయ్యలు, చెరువుల విషయంలో సామాన్య లాభాలు ఉంటాయి. దాణా వినియోగం విషయంలో నాణ్యతను గుర్తించడం మంచిది.

సినిమా, టి.వి. మీడియా రంగం : పెట్టబడిదారులకు, స్థిరపడిన నిర్మాతలకు, లాభదాయకం. కొత్తగా పరిశ్రమలో పెట్టుబడులను పెట్టాలనుకొనేవారు ఈ సంవత్సరం ఆగి ఉండటం మంచిది. వ్యాఖ్యాతలకూ, కళాకారులకు, రచయితలకు సామాన్య ఫలితాలతో సజావుగాసాగుతుంది. న్యాయ, చట్టపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. సాంకేతిక నిపుణులకు, ప్రకటనా నిర్వహకులకు, పంపిణీదారులకు నిరుత్సాహ పరిస్థితులు ఉంటాయి. పూర్వపు

బాకాయిల వసూలుకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. పాత్రికేయులకు మంచి గుర్తింపు గౌరవం లభిస్తాయి. డి.టి.పి. ఆపరేటర్లకు, ప్రింటింగ్ వారు స్వంతంగా నిర్వహణా సంస్థను స్థాపించుకోగలుగుతారు.

స్త్రీలు : వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచుకోవడం మంచిది. వివాహితులకు పుట్టించి వారివైపు నుండి వ్యతిరేకత ఏర్పడుతుంది. భర్త సహకారం పూర్తిగా ఉంటుంది. పునర్వివాహ ప్రయత్నాలలో ఉన్నవారు సంవత్సరాంతములో అనుకూలతలను పొందుతారు. వివాహాది శుభకార్యములు మెల్లిగా నెరవేరుతాయి. ప్రేమ, స్నేహం వంటివి వ్యక్తీకరించడానికి అనుకూలం. గర్భకోశ, ఋతు సంబంధిత సమస్యలు తొలగిపోతాయి. ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ముఖ్యమైన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. బోధనా రంగాలకు సంబంధించిన వారికి అనుకూలం. విదేశీ ప్రయత్నాలు ప్రారంభించుకోవచ్చు. సామాజిక మాధ్యమాల విషయంలో శ్రద్ధ అవసరం.

ఆరోగ్యం : కుటుంబంలో పెద్దవారి ఆరోగ్యం ఇబ్బంది పెట్టవచ్చు. దీర్ఘకాలికంగా మత్తుమందులు వినియోగం చేస్తున్నవారికి అనారోగ్యం సూచనీయం. రక్తపోటు పెరిగే అవకాశం ఉన్నది. జీవనశైలి మార్పుల ద్వారా ఇబ్బందులను అధికమించగలుగుతారు. వాతావరణ మార్పులు, ఆహార వినియోగ లోపాల కారణంగా జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఏర్పడవచ్చు. కంటి సమస్యల నుండి పూర్తిగా బయటపడతారు. సంతాన ఆరోగ్యవిషయాదుల గురించి ధనవ్యయం అవుతుంది. వాహనచోదకుల వేగనియంత్రణ పాటించడం అవసరం.

నక్షత్ర రీత్యా : 'మఘ నక్షత్రం వారికి అన్నింటా అనుకూలం. ఆర్థిక లాభాలు ఉంటాయి. ఆవేశపూరిత వ్యాఖ్యలు చేయకుండా ఉండటం మంచిది. కేవలం మాటల ద్వారానే మిత్ర శత్రుత్వాలు ఏర్పడతాయి అని గర్తించడం మంచిది. వీరు ప్రతిరోజు ఆవుపాలు సేవించడం, వినాయకున్ని ప్రార్థించడం మంచిది. 'పూర్వఫల్గుణీ' నక్షత్రం వారు ఆరోగ్య విషయాల యందు శ్రద్ధ వహించడం మంచిది. జీవితభాగస్వామి ఆరోగ్యం ఇబ్బందికలిగించవచ్చు. ఆహార వినియోగ విషయాదుల యందు శ్రద్ధ అవసరం. ఆర్థికపరంగా అనుకూలం. వీరు ప్రతిరోజు 'లక్ష్మీ సహస్రనామం' చదువుకున్న మంచిది. 'ఉత్తరఫల్గుణీ' నక్షత్రం వారికి ఆర్థికపరమైన ఒత్తిడి అధికంగా ఉంటుంది. ఋణసదుపాయాల విషయంలో జాగ్రత్తలు అవసరం. బ్యాంకు నుండి తాఖీదు రావచ్చు. వీరు ప్రతినిత్యం "సుబ్రహ్మణ్య కవచం" చదువుకోవడం మంచిది.

మాసవారీ ఫలితములు

ఏప్రియల్ 2019 : అపనిందలూ, అవమానములు ఎదురు అవుతాయి. ఆవేశపూరిత నిర్ణయాలు అనుకూలంకాదు. తండ్రి ఆరోగ్యవిషయంలో శ్రద్ధ అవసరం. తరచూ ఆత్మనూన్యతా భావానికి గురయ్యే అవకాశం కలదు. దీర్ఘకాలికంగా మధుమేహం, రక్తపోటుతో బాధపడుతున్నవారు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. సంతానసూలక సమస్యలు ఉంటాయి. ఋణసదుపాయాల విషయంలో అధికారుల ఒత్తిడి అధికంగా ఉంటుంది. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. సంకల్పబలంతో వ్యవహరించడం మంచిది. నూతన వ్యాపార ప్రయత్నాలు అనుకూలంకాదు. స్థిరాస్తి లావాదేవీలు వాయిదా వేసుకోవడం మంచిది. **(అష్టమ చంద్ర - లేదు)**

మే 2019 : బంధువుల కలయిక ఉంటుంది. గత ఇబ్బందుల నుండి బయటపడతారు. ఆర్థికపరంగా అనుకూలంగా ఉంటుంది. నూతన ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. ఉద్యోగులకు అనుకూలం. వియ్యపువారి నుండి వింత సమస్యలు, ఆక్షేపణలు ఎదురు అవుతాయి. విద్యార్థులకు అనుకూలం. నూతన ప్రయత్నాలు ప్రారంభించుకోవచ్చు. భార్యభర్తల మధ్య గతంలో ఏర్పడిన సమస్యలు తొలగిపోతాయి. న్యాయ, చట్టపరమైన సమస్యల నుండి బయటపడతారు. పూర్వపు బకాయిలు చేతికి అందుతాయి. అప్పులను కొంతమేరకు తీర్చగలగుతారు. ఆకస్మిక దూరప్రాంత ప్రయాణ సందర్భాలు ఉంటాయి. వాహన చోదకులు జాగ్రత్తగా ప్రయాణించడం అవసరం. **(అష్టమ చంద్ర - 20.04.2019 రా. 4-15 నుండి 03.05.2019 మ. 2.40 నుండి మరలా 28.05.2019 మ.12-19 నుండి 30.5.2019 రా. 11-04 వరకు)**

జూన్ 2019 : కొంత మానసికపరమైన ఒత్తిడి ఉన్నప్పటికీ ఆర్థికపరంగా అనుకూలం. విందు వినోద కార్యక్రమాలకై అధిక ధనవ్యయం అవుతుంది. బయటపడకుండా ఉన్న పీనాసి తత్వం బయటపడుతుంది. పొదుపు పేరుతో ముఖ్యమైన అవసరాలను, ఔషధాలను కూడా నియంత్రించుకొనే తత్వం నుండి బయటపడటం మంచిది. విద్యార్థులకు అత్యంత అనుకూలం. రెండవ ప్రయత్నంలో మంచి మార్కులను సాధించగలగుతారు. విదేశీ, దూరప్రాంత అవకాశములు కలసివస్తాయి. ఋణ సంస్థల నుండి సానుకూల స్పందన వస్తుంది. జీవితభాగస్వామి ఆరోగ్యవిషయంలో శ్రద్ధ అవసరం. విహార, ధార్మిక పర్యటనలో జలగండాలు ఏర్పడే అవకాశం కలదు. విషప్రయోగాలకు ఆస్కారం ఉంటుంది. నచ్చని వ్యక్తుల ఇంటికి వెళ్ళవలసిన పరిస్థితులు ఉంటాయి. వీసాల గురించి ధరఖాస్తు చేసుకోవడానికి అనుకూలం. **(అష్టమ చంద్ర - 24.06.2019 రా 8.14 నుండి 27.06.2019 ఉ. 7.53 వరకు)**

జూలై 2019 : పూర్వపు బకాయిలు వసూలు అవుతాయి. శుభకార్యములక ధనవ్యయం అవుతుంది. సంతాన అభివృద్ధి విషయాలలో అనవసర భయాలను ఏర్పరచుకుంటారు. అప్పుల బాధలనుండి బయటపడతారు. బద్ధకతత్వంతో పనులపట్ల ఆశక్తి తగ్గుతుంది. పెంపుడు జంతువుల ద్వారా గాయాలు ఏర్పడే అవకాశం కలదు. నూతన వ్యాపార ప్రయత్నాలు ప్రారంభించుకోడానికి అనుకూలం. విద్యార్థులకు మంచి గుర్తింపు. దూరప్రాంతాలలో ఉన్నతవిద్యా అవకాశములు లభిస్తాయి. స్త్రీలు గతంలో ఎదుర్కొన్న వ్యక్తిగత మానసిక ఒత్తిడులనుండి బయటపడతారు. నూతన స్త్రీ సాంగత్యం వివాదస్పదమవుతుంది. కాలక్షేప కబుర్ల విషయంలో జాగ్రత్తలు అవసరం. రాజకీయనాయకులకు వత్తిళ్ళు ఉంటాయి. తండ్రివైపు బంధువుల అనారోగ్యం సూచనీయం. **(అష్టమ చంద్ర - 21.07.2019 రా 3.40 నుండి 24.07.2019 రా. 4.45 వరకు)**

ఆగస్టు 2019 : వినోద కార్యక్రమాలు అధికం అవుతాయి. వృధా ప్రయాణములు తటస్థపడవచ్చు. బద్ధకపు తత్వం ప్రబలతుంది. దుర్వ్యసనాలపట్ల ఆకర్షితులను చేసే వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. జీవనశైలి అస్థవస్తంగా తయారు

అవుతుంది. క్రమబద్ధీకరించుకోవడం మంచిది. దొంగతనం సరదాగా చేయాలనే ఆలోచనలను నియంత్రించుకోవడం మంచిది. విలువయిన వస్తువులకు కానుకలుగా పొందుతారు. శరీర ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం కలదు. ఔషధ ప్రయోగాలకు దూరంగా ఉండటం మంచిది. విద్యార్థులకు అనుకూలం. గర్భిణీ స్త్రీలు ప్రారంభ నుండి వైద్యసలహాలను పాటించడం మంచిది. సన్నిహిత మిత్రుల ద్వారా సంతాన అంతరంగిక విషయాలు తెలిసే అవకాశం కలదు. విచక్షణతో నిర్ణయాలు తీసుకోవడం మంచిది. **(అష్టమ చంద్ర - 18.08.2019 ఉ. 10.10 నుండి 20.08.2019 రా. 10.19 వరకు)**

సెప్టెంబరు 2019 : మాసారంభంలో అవగాహనలేమితో చేసే పనులకారణంగా ఇబ్బందులు ఎదురుఅవుతాయి. శారీరక గాయాల బారినపడే పరిస్థితులు ఉంటాయి. ప్రయాణ సంబంధిత విషయాలలో జాగ్రత్తలు అవసరం. మానసిక ఒత్తిడి అధికంగా ఉంటుంది. మాటల గాంభీర్యం, కార్యశూన్యత లక్షణాలు అలవడుతాయి. అనవసర ఢాంబికాలకు అధిక ధనవ్యయం అవుతుంది. సంతాన అవసరాలు, కోర్కెల నిమిత్తం స్థిరాస్తులను విక్రయించాలనే ఆలోచనలు వాయిదా వేసుకోవడం ఉత్తమం. ఉద్యోగులకు స్థానచలనం ఉండవచ్చు. విద్యుపువారి నుండి విమర్శలు ఎదురు అవుతాయి. సంకల్పబలంతో వ్యవహరించవలసిన మాసం. ద్వితీయార్థం కొంత ఆర్థిక అనుకూలతలు ఉంటాయి. విద్యార్థులు స్వయంకృషికి ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. **(అష్టమ చంద్ర - 14.09.2019 సా. 4.11 నుండి 16.09.2019 రా. 4.42 వరకు)**

అక్టోబరు 2019 : శారీరక మానసిక ఒత్తిడి అధికంగా ఉంటుంది. ప్రతిపనిలోనూ ఏదో ఒక ఆటంకం ఎదురు అవుతుంది. ఆర్థికపరంగా కొంత అనుకూలం. షేర్లు వంటి విషయాలలో జాగ్రత్తలు పాటించడం మంచిది. ఆరోగ్య పరీక్షల విషయంలో పొరపాటు ఫలితాలు రావచ్చు. ఒత్తిడికి గురికాకుండా వైద్యులను సంప్రదించడం మంచిది. ఉద్యోగ మార్పులకు అలవాటు పడటానికి కొంత సమయం పట్టవచ్చు. పనికి తగిన గుర్తింపు లభిస్తుంది. బోధనా రంగాల వారికి సన్మానం జరిగే అవకాశములు కలవు. ద్వితీయార్థం నుండి కొంత ఆర్థిక పురోగతి ఉంటుంది. రహస్య సంభాషణలు, ఒప్పందాలు బహిర్గతం అవుతాయి. వయస్సులో పెద్దవారి ఆరోగ్య నిమిత్తం ధనవ్యయం అవుతుంది. **(అష్టమ చంద్ర - 11.10.2019 రా. 10.26 నుండి 14.10.2019 ఉ. 10.20 వరకు)**

నవంబరు 2019 : ప్రథమార్ధం అనుకూలం. ఆర్థికపరంగా మంచి ఫలితాలు ఉంటాయి. నూతన వస్తు వాహనాదులకై ఋణ సదుపాయం లభిస్తుంది. సమయానికి ధనసహాయం చేసే వ్యక్తులు తారసపడతారు. దూరప్రాంత ప్రయాణములు ఆకస్మికంగా వాయిదా పడవచ్చు. నిర్ణన ప్రదేశాలలో ఒంటరిగా ప్రయాణాలు అనుకూలంకాదు. భయాందోళనలకు గురయ్యే అవకాశం కలదు. స్త్రీలు తీవ్ర భావోద్వేగాలకు గురి అవుతారు. ఇరుగుపొరుగు వారితో స్పర్ధలు ఏర్పడతాయి. గృహ మరమత్తుల గురించి అధిక వ్యయం అవుతుంది. తమ క్రింద పనిచేయు వ్యక్తుల నుండి ఆశించిన ఫలితాలు ఉండవు. సంతాన భవిష్యత్తు గురించి అనవసర ఆందోళనలను ఏర్పరచుకుంటారు. విద్యార్థులకు సవ్యంగా జరుగుతుంది. దూరప్రాంత అవకాశములు తటస్థ పడవచ్చు. శ్రామికులు, కార్మికులకు అంతా అనుకూలం. **(అష్టమ చంద్ర - 07.11.2019 ఉ. 5.29 నుండి 10.11.2019 సా. 5.18 వరకు)**

డిసెంబరు 2019 : స్త్రీ సంబంధిత విషయాలలో పర్యవసనాలు ఊహించకుండా చేసే వ్యాఖ్యలు ఇబ్బందులకు దారితీస్తాయి. మాటలను అదుపులో ఉంచుకోవడం మంచిది. పనిలో ఇబ్బందికర పరిస్థితులకు తమ ధోరణే కారణం అని గుర్తించడం మంచిది. స్త్రీ సంతాన విషయాదుల గురించి ఒత్తిడికి గురయ్యే సమాచారం వింటారు. విద్యార్థులకు లాభదాయకంగా ఉంటుంది. ప్రోత్సాహకాలు లభించవచ్చు. ఇతరుల గురించి, భార్యాభర్తల మధ్య వాదోపవాదములు జరిగే అవకాశం కలదు. శారీరక కాంతి తగ్గుతుంది. ముఖ్యమైన పత్రాలను తయారు చేసుకునే సందర్భాలలో జాగ్రత్తలు అవసరం. నెలలు నిండిన గర్భిణీ స్త్రీలు ఆందోళనలకు, ఒత్తిడికి గురికాకుండా ఉండటం మంచిది. **(అష్టమ చంద్ర - 05.12.2019 ఉ. 6.38 నుండి 07.12.2019 రా. 1.28 వరకు)**

జనవరి 2020 : అంతర్గత శత్రువుల బాధలు అధికంగా ఉంటాయి. స్త్రీ విరోధం ఒత్తిడికి కారణం అవుతుంది. వివాహ మధ్యవర్తిత్వాలు అనుకూలంకాదు. శుభకార్యములకై ధన వ్యయం అవుతుంది. పనులయందు శ్రద్ధలేకపోవడం కారణంగా ఉద్యోగ భద్రతకు ముప్పుఉండవచ్చు. వాక్చాతుర్యం వలన కొంత అనుకూలతలు ఉంటాయి. కానీ, కేవలం మాటలమనిషి అని విమర్శించే విధంగా వ్యక్తిత్వం మారకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. విద్యార్థులు ఏకాగ్రత లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. విడాకుల ఆలోచనలను వాయిదా వేసుకోవడం మంచిది. నెలలు నిండకుండా పుట్టిన పిల్లల ఆరోగ్యవిషయంలో భయపడవలసిన పరిస్థితులు ఉండవు. నూతన వ్యాపార ప్రయత్నాలు అనుకూలిస్తాయి. **(అష్టమ చంద్ర - 01.01.2020 రా. 9.38 నుండి 04.01.2020 ఉ. 10.06 వరకు, మరళా 28.01.2020 రా. 5.29 నుండి 31.01.2020 సా. 6.10 వరకు)**

ఫిబ్రవరి 2020 : బంధుమిత్రుల కలయిక ఉంటుంది. ధన అనుకూలతలు ఉంటాయి. భావోద్వేగాల కారణంగా సోదరవర్గంలో మాటపట్టింపులు ఎదురుకావచ్చు. ఆకాల భోజనాదులు ఉంటాయి. సంతానంలో చిక్కు సమస్యలు అధికం కావచ్చు. అధికారుల నుండి ఒత్తిడి అధికంగా ఉంటుంది. విమర్శలు, అపనిందలు ఏర్పడవచ్చు. ద్వితీయార్థంలో భార్య ఆరోగ్యవిషయంలో శ్రద్ధ అవసరం. విద్యార్థులకు అత్యంత అనుకూలం. తలచిన ప్రతిపనీ నెరవేరుతుంది. దూరప్రాంతాలలో ఉపాధి, విద్యా అవకాశములకై ధరఖాస్తు చేసుకోవడానికి అనుకూలం. కోర్టు తీర్పులు అనుకూలంగా రావడంతో బాకాయిలు పూర్తగా వసూలు అవుతాయి. **(అష్టమ చంద్ర - 25.02.2020 మ. 12.27 నుండి 27.02.2020 రా. 1-09 వరకు)**

మార్చి 2020 : ఆరోగ్యం కుదుట పడుతుంది. నూతన పరిచయాల విషయంలో జాగ్రత్తలు అవసరం. వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసే విధంగా పరిస్థితులు ఉండవచ్చు. ప్రయాణ సందర్భాలలో అనారోగ్యం సూచనీయం. నూతన వస్త్ర, వస్తు, వాహనాదులు సమకూరుతాయి. కాలి మడిమలు, కీళ్ళకు సంబంధించిన నొప్పులు ఆహార నియంత్రణల ద్వారా ఉపశమనం ఉంటుంది. లైంగిక విషయాల గురించి అనవసర అపోహలు ఏర్పకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. సంతాన ఆర్థిక అవసరాలు, ఒత్తిడి అధికంగా ఉంటుంది. విద్యార్థులకు అనుకూలం. ఉద్యోగార్థులకు శుభవార్త శ్రవణాలు ఉంటాయి. **(అష్టమ చంద్ర - 27.03.2020 సా. 6.33 నుండి -)**

6. కన్యారాశి వారి ఫలితములు

చంద్ర నక్షత్రం : ఉత్తర ఫల్గుణీ (2,3,4 పాదములు), హస్త (1,2,3,4 పాదములు) చిత్త (1,2, పాదములు)

నామ నక్షత్రం : టో, పా, పి - ఉత్తర ఫల్గుణి (2,3,4 పాదములు), పూ, షం, ణా,

ఠ - హస్త (1,2,3,4 పాదములు) పే, పా-చిత్త (1,2, పాదములు)

ఆదాయం : 11 వ్యయం : 5 రాజ్యపూజ్యం : 4 అవమానం : 5

గ్రహసంచారము : ఉగాది నుండి 22.04.2019 వరకూ గురుడు 4వ స్థానమైన ధనుస్సు నందునూ, తదుపరి 04.11.2019 వరకూ 3వ స్థానమైన వృశ్చికం నందునూ, మరల 04.11.2019 నుండి 4వ స్థానమైన ధనస్సు నందునూ సంచరించును. శని ఉగాది నుండి 24.01.2020 వరకు 4వ స్థానమైన ధనస్సు నందునూ, తదుపరి 5వ స్థానమైన వృశ్చికం నందు సంచరించును. ఉగాది నుండి సంవత్సరపర్యంతమూ రాహువు 10 స్థానమైన మిథునం నందునూ, కేతువు 4వ స్థానమైన ధనస్సు నందునూ సంచరించును. స్థితిగోచారము అనుకూలంగా లేదు. వేధగోచారము మిశ్రమముగా ఉన్నది. ఈ రాశివారు ఈ సంవత్సరమంతా సంకల్పబలంతో వ్యవహరించడం మంచిది. శారీరక అనారోగ్యత సూచనీయం. కుటుంబ వ్యవహారముల యందు జాగ్రత్తలతో కూడిన నిర్ణయాలు తీసుకోవడం అవసరం. అర్ధాష్టమ శని, గురు,కేతు ప్రభావములు అధికంగా ఉంటాయి. అవగాహనలేమితో నిర్ణయాలు తీసుకోవడం, ఇతరులతో అనవసర వాగ్వివాదములకు దిగటం లాంటి చర్యలను నియంత్రించుకోవడం మంచిది. వివాహాది శుభకార్యక్రమాలు శ్రమతో నెరవేరుతాయి. నూతన వ్యాపార ప్రయత్నాలను, స్థిరాస్తి కొనుగోలు విషయాలను వాయిదా వేసుకోవడం మంచిది. సంతాన సాఫల్యతల గురించి ఎదురుచుస్తున్నవారికి సంవత్సర ప్రథమార్ధంలో అనుకూలతలు ఉంటాయి. భార్యాభర్తల మధ్య స్పర్ధలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. అనవసర అదనపు బాధ్యతలు చిక్కులను తెచ్చిపెడతాయి. కోర్టుకు సంబంధించిన లావాదేవీల విషయంలో వాయిదాలు కోరుకోవడం మంచిది.

విద్యార్థులు : అత్యంత శ్రద్ధతో, సంకల్పబలంతో వ్యవహరించవలసిన సంవత్సరం. కేవలం నిరంతర అధ్యయనం ద్వారా, కృషితో మాత్రమే అనుకూల ఫలితాలు లభిస్తాయి. స్వంత ప్రజ్ఞాపాటవాలను నమ్ముకోవడం మంచిది. అంతర్జాల సాహిత్యం, మార్ధమాల విశ్లేషణల ప్రభావం వ్యక్తిత్వం మీద పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. దూరప్రాంతాలలో, విదేశాలలో ఉన్నత విద్య, ఉపాధి అవకాశములకై మిక్కిలి శ్రమపడవలసివస్తుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగార్థులకు సంవత్సర ఆరంభంలో అనుకూలం. ప్రేమ, స్నేహం వంటి విషయాల కారణంగా ఆత్మనూన్యత భావానికి లోను అవుతారు. కుటుంబ పెద్దల సలహాలకు విలువ ఇవ్వడం మంచిది. ఈ రాశి విద్యార్థులపట్ల వారి తల్లిదండ్రులు పరిపూర్ణ జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

ఉద్యోగులు : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. భావవ్యక్తీకరణలో స్పష్టత అవసరం. చేస్తున్నపనిపట్ల శ్రద్ధ, ఏకాగ్రత లోపించడం వలన గుర్తింపును పొందలేకపోతారు. ఎండమావుల చందం లానే ఊహలు ఉంటాయి. విదేశీ అవకాశములు, దూరప్రాంతాలలో ఉన్నత అవకాశములు అడపాదడపా వస్తాయి. అందిపుచ్చుకొనే చాకచక్యత అవసరం. వీసాల మంజూరు, పొడిగింపు విషయాలలో జాప్యత చోటుచేసుకుంటుంది. ఔషధ, నిర్మాణ రంగ ఉద్యోగులకు లాభదాయకం. కుటుంబ అవసరాల నిమిత్తం సహోద్యుగుల నుండి అప్పులు తీసుకోవల్సిన పరిస్థితులు ఉంటాయి. ఆర్థిక విషయాలలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం మంచిది.

వ్యాపారులు : ప్రతివిషయంలోనూ ఏదో ఒక అడ్డంకి, ప్రతిష్టంబన ఏర్పడుతుంది. నిర్మాణరంగం, రియల్ ఎస్టేట్ రంగాలవారికి లాభదాయకం. నూతన పెట్టుబడుల విషయంలో తొందరపాటు కూడదు. షేర్లు, స్పెక్యులేషన్స్ వంటి విషయాలలో జాగ్రత్తలు అవసరం. సంవత్సర ద్వితీయార్ధం నుండి ఎగుమతులు, ఖనిజ ఉత్పత్తులు రంగాలవారికి అనుకూలంగా ఉంటుంది. ఆర్థికపరమైన విషయాలలో శ్రద్ధాలోపం కారణంగా ఋణ సంస్థలనుండి, ప్రభుత్వం నుండి తాఖీదులు ఎదురుకావచ్చు. శారీరక శ్రమతో కూడిన వ్యాపారాలను నిర్వహిస్తున్న వారికి లాభదాయకంగా ఉంటుంది. ఆహార ఉత్పత్తుల కాంట్రాక్టర్లకు లాభదాయకం.

వ్యవసాయ రంగం : రెండు పంటల యందు సామాన్య లాభాలు ఉంటాయి. దళారుల వలన ఇబ్బందులు ఎదురుకావచ్చు. పంటల మార్పిడి అనుకూల ఫలితాలను ఇస్తుంది. నూతన స్థిరాస్తి కొనుగోలు వ్యవహారములను వాయిదా వేయడం మంచిది. కౌలుదార్లు భూమిని స్వంతం చేసుకోవాలనే ప్రయత్నాలకు యజమానుల నుండి అడ్డంకి ఏర్పడుతుంది. ప్రభుత్వపరమైన పథకాలు నామమాత్రంగానే అందుబాటులోకి వస్తాయి. ఋణ సంబంధిత విషయాలలో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటారు. రైతు కూలీలకు, శ్రామికులకు అనుకూలం. చేపల చెరువులు, అధిక నీటి వినియోగ పంటలు అనుకూలంకాదు. మాంసపు ఉత్పత్తులకు సంబంధించిన వారు, దాణా విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. కొత్త పెట్టుబడులు శ్రేయస్కరం కాదు.

రాజకీయ రంగం : సామాజిక, కులసంబంధిత విషయాల కారణంగా ప్రత్యక్ష ఎన్నికలలో విజయం సాధించడం కష్టం. ప్రత్యర్థుల నుండి తీవ్ర ఆరోపణలూ, అపనిందలూ ఎదుర్కొనవలసి వస్తుంది. పార్టీ సిద్ధాంత కర్తల నుండి పరిపూర్ణ సహకారం లభిస్తుంది. శారీరక ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. మహిళలకు అనుకూలంకాదు. ద్వితీయశ్రేణి కార్యకర్తలకు చిన్న ప్రతిపాదిత పదవులు లభించే అవకాశం కలదు. ఈ సంవత్సరం ఆర్థిక చిక్కు సమస్యలు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. కుటుంబ వ్యాపారాలు కూడా నామమాత్రపు ఫలితాలను ఇస్తాయి.

సినిమా, టివి మీడియా రంగం : కళాకారులకు, వ్యాఖ్యాతలకు, అనుకూలం. మంచి గుర్తింపు, పారితోషకాలు లభిస్తాయి. రచయితలకు సామాన్య గుర్తింపు ఉంటుంది. సంగీత విద్వాంసులకు, గాయనీ గాయకులకూ ఆర్థిక లాభాలు ఉంటాయి.

పాత్రికేయులు గాయాల బారిన పడే అవకాశం కలదు. ప్రకటనా నిర్వహకులు, ముణదాతలకు సామాన్య లాభాలు ఉంటాయి. నూతన ప్రాజెక్ట్‌ల ప్రారంభాలను వాయిదా వేసుకోవడం మంచిది. సాంకేతిక నిపుణులకు సంస్థల మార్పుతో ఆర్థిక లాభాలు ఉంటాయి.

స్త్రీలు : స్వయంకృతాపరాధములు అధికంగా ఉంటాయి. సరయిన ప్రణాళిక, అంచనా లేకుండా వ్యవహరించడం కారణంగా ఇబ్బందులు ఎదురవుతాయి. వివాహితులు పుట్టింటివారి సలహాలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం కారణంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటారు. భర్త ప్రేమను గుర్తించడం అవసరం. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో స్థిర అభిప్రాయం మంచిదికాదు. విడాకుల ప్రయత్నాలు ఫలించవు. వివాహేది శుభకార్యములు స్థలమార్పిడి ద్వారా అనుకూలిస్తాయి. ఉద్యోగార్థులకు అనుకూలం. ప్రభుత్వ స్థిర ఉద్యోగాలు లభించే అవకాశం కలదు. దూరప్రాంత ప్రయాణాలు, అవకాశములు లాభించవు.

ఆరోగ్యం : మానసికపరమైన ఒత్తిడి కారణంగా కండరాలు, కీళ్ళకు సంబంధించిన ఋగ్మతలు ఎదురుకావచ్చు. తీపి పదార్థములు, తీవ్ర కారం అనిపించే పదార్థములు అతిగా తీసుకోవడం వలన జీర్ణ సమస్యలు ఉత్పన్నంకావచ్చు. కాలేయానికి సంబంధించిన ఋగ్మతలు గలవారు జాగ్రత్తలు పాటించడం అవసరం. గతంలో ఏర్పడిన నరాలు, గుండెకు సంబంధించిన సమస్యలు నుండి నివారణ పొందగలుగుతారు. శస్త్ర చికిత్స విషయాలలో తొందరపాటు మంచిదికాదు. గర్భిణీ స్త్రీలు హార్మోను సమస్యలను ఎదుర్కొనే అవకాశం కలదు.

నక్షత్ర రీత్యా : 'ఉత్తరఫల్గుణీ' నక్షత్రంవారికి ప్రభుత్వపరమయిన ఒత్తిడులు అధికంగా ఉంటాయి. స్థిరాస్తులను కాపాడుకొనేందుకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. వీరు 'సౌరమాతంగీ' యంత్రధారణ చేయడం లేదా ప్రతి వారం అరుణ సూర్యనమస్కారాలలో పాల్గొనడం మంచిది. 'హస్త' నక్షత్రవారికి ఊహాజనిత భయాలు, అపోహలు ఉంటాయి. అందివచ్చే అవకాశములను ఉపయోగించుకోవడం మంచిది. వీరు ప్రతి నిత్యమూ, హనుమాన్ చాలీసా, చదవడం లేదా ప్రతి మంగళవారం 'మన్యుసూక్తం' పారాయణంలో పాల్గొనడం మంచిది. 'చిత్త' నక్షత్రం వారికి ఆదాయం అనుకూలంగా ఉన్నప్పటికీ, ఖర్చులు అధికం అవుతాయి. ప్రణాళికాయుక్తంగా ఆర్థిక విషయాలను క్రమ బద్ధీకరించుకోవడం మంచిది. వీరు ప్రతినిత్యం 'అంగారక గ్రహకవచం' చదవడం మంచిది.

మాసవారీ ఫలితములు

ఏప్రియల్ 2019 : జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. ఆర్థికపరంగా కొంత అనుకూలం. శత్రుబాధలు అధికంగా ఉంటాయి. ఉద్యోగులకు అనుకూలం. అదనపు బాధ్యతలను తీసుకోవలసివస్తుంది. మాస ద్వితీయార్థంలో అనారోగ్యం సూచనీయం. అపనిందలు, అపవాదులు, ఎదుర్కొనవలసివస్తుంది. సంతాన ప్రేమ వ్యవహారాదులు చికాకుని కలిగిస్తాయి. ఓర్పుగా, నేర్పుగా వ్యవహరించడం మంచిది. శరీరక గాయాల బారిన పడే పరిస్థితులు ఉంటాయి. గురు, శనివారాలలో వీరు దూరప్రయాణము చేయుట మంచిదికాదు. కాఁయే జీవితభాస్వామిని యాదృచ్ఛికంగా కలుసుకొనే సందర్భాలు ఉంటాయి. విద్యార్థులు సమయస్ఫూర్తిగా వ్యవహరించవలసి ఉంటుంది. **(అష్టమ చంద్ర - 06.04.2019 ఉ. 7-23 నుండి 08.04.2019 మ. 3.54 వరకు)**

మే 2019 : స్థాన చలనాలు ఉంటాయి. అద్దె ఇండ్లు మారటానికి అనుకూలం. తండ్రి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. వాతావరణ మార్పుల కారణంగా వేడి తత్వం, కండరాలకు కురుపులు ఏర్పడే అవకాశం కలదు. ఉపాధి అవకాశములు లాభిస్తాయి. ప్రభుత్వ సంస్థలలో మంచి అవకాశములు లభించవచ్చు. ఆర్థికపరంగా అనుకూలం. బంధుమిత్రుల కలయిక ఉంటుంది. విశిష్ట వ్యక్తుల ద్వారా జీవనశైలి మార్పులు ఉంటాయి. ప్రేమ, స్నేహం విషయాలు అనుకూలం కాదు. కనిపించకుండా పోయిన ముఖ్యవస్తువులు లభిస్తాయి. నోటి దురుసుతనాన్ని అదుపులో ఉంచుకోవడం మంచిది. **(అష్టమ చంద్ర - 03.05.2019 మ.2-40 నుండి 05.5.2019 రా. 10-29 వరకు)**

జూన్ 2019 : ఆరోగ్య విషయాల యందు శ్రద్ధ అవసరం. కలుషిత ఆహారాల ద్వారా అనారోగ్యం ఉంటుంది. వాత సంబంధిత నొప్పులు వచ్చే అవకాశం కలదు. ఉద్యోగ విషయాలలో అనుకూలం. ఆర్థిక అనుకూలతలు చేతికి అందుతాయి. నూతన వస్తు, వస్త్రాదులను సమకూర్చుకుంటారు. విద్యార్థులు మిక్కిలి శ్రమించాల్సి ఉంటుంది. దూరప్రాంత ప్రయాణములు ఆకస్మికంగా వాయిదా పడతాయి. స్త్రీలకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. తొందపాటుతనం, ఆవేశపూరిత నిర్ణయాలు అనుకూలంకాదు. ఇతరులతో పోల్చుకోవడం వలన సూన్యతాభావం పెరుగుతుంది. **(అష్టమ చంద్ర - 30.05.2019 రా. 11.04 నుండి 02.06.2019 ఉ. 6.44 వరకు, మరళా 27.06.2019 ఉ. 7.43 నుండి 29.06.2019 ఉ. 9.58 వరకు)**

జూలై 2019 : ప్రతి విషయంలోనూ అనుకూలతలు ఉంటాయి. వృత్తి విషయాదుల యందు గుర్తింపును పొందుతారు. శుభకార్యాలను నిర్వర్తించగలుగుతారు. పూర్వపు బకాయిలు అందుతాయి. ఆర్థికపరంగా మాసారంభంలో ఇబ్బందులు ఎదురయినప్పటికీ, క్రమంగా అనుకూలంగా ఉంటుంది. ధైర్యంగా పనులను నిర్వర్తించగలగుతారు. స్త్రీ సంబంధిత విషయాలలో జాగ్రత్తలు అవసరం. తొందరపాటు వ్యాఖ్యలు కూడదు. స్త్రీలకు అనుకూలం. సంతాన సాఫల్యతల గురించి నిర్ణయాలు తీసుకోవడానికి అనుకూలం. జీవితభాగస్వామితో అనుకూలతలు ఉంటాయి. కుటుంబ, భార్యాభర్తల వ్యవహారాలలో ఇతరుల జోక్యాన్ని నివారించడం మంచిది. రక్తసంబంధీకల నుండి ఆర్థిక సహాయం అందుతుంది. **(అష్టమ చంద్ర - 24.07.2019 మ. 3.43 నుండి 26.07.2019 రా. 1.09 వరకు)**

ఆగష్టు 2019 : ప్రథమార్ధం చాలా అనుకూలం. ప్రతి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవడం మంచిది. ఉద్యోగులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వ్యాపార విషయాదుల యందు శ్రద్ధ తగ్గుతుంది. ఇతరులపై ఆధారపడే తత్వం నుండి బయటపడటం మంచిది. ఆకస్మిక ప్రయాణములు ఉండవచ్చు అనవసర కలహాలు ఏర్పడే అవకాశం కలదు. వ్యక్తిగత విషయాలను

గోప్యంగా ఉంచుకోవడం అవసరం. సులువైన మార్గాలలో ధనసంపాదన గురించి వివరించే వ్యక్తులపట్ల జాగ్రత్త అవసరం. తల్లివైపు బంధువుల అనారోగ్యం సూచనీయం. విడాకుల ప్రయత్నాలలో ఉన్నవారి మధ్య అవగాహన పెరుగుతుంది. స్థిరాస్తి కొనుగోలుకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. **(అష్టమ చంద్ర - 20.08.2019 రా. 10.29 నుండి 23.08.2019 ఉ. 8.57 వరకు)**

సెప్టెంబరు 2019 : ప్రయాణములు అధికం అవుతాయి. ప్రతిపనీలోనూ ఏదో ఒక ప్రతిష్ఠంబన కొనసాగుతుంది. స్థలమార్పులు ఉంటాయి. విద్యార్థులకు అనుకూలం. ఉద్యోగులు వృత్తిపట్ల ఏర్పరచుకున్న స్థిర అభిప్రాయాల నుండి బయటపడటం మంచిది. శారీరక వ్యాయామం అవసరం అవుతుంది. స్వల్పకాలిక పెట్టుబడులు పెట్టవచ్చు. ఋణ సదుపాయాలను చూసి అవసరాలను వెతుక్కునే పరిస్థితి రాకుండా జాగ్రత్త పడటం అవసరం. బద్ధకపు తత్వం అలవడుతుంది. స్త్రీలకు అనుకూలం. తొందరపాటు మాటలను అదుపులో ఉంచుకోవడం మంచిది. క్యాంపస్ ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. వీసాల మంజూరు విషయంలో తాత్సారం జరుగుతుంది. వాహనచోదకులు వేగ నియంత్రణ పాటించడం అవసరం. **(అష్టమ చంద్ర - 16.09.2019 రా. 3.11 నుండి 16.09.2019 రా. 4.42 వరకు)**

అక్టోబరు 2019 : వాతావరణ మార్పులు కారణంగా జ్వరసంబంధిత లక్షణాలు ఉంటాయి. స్వంత వైద్యం కూడదు. గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఉద్యోగులకు అనుకూలం. ఇతరుల బాధ్యతలను కూడా నిర్వర్తించవలసివస్తుంది. మొహమాటపు తత్వం కారణంగా అప్పుల బాధలు పెరుగుతాయి. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. ఋతు సమస్యల నుండి స్త్రీలకు ఉపశమనం లభిస్తుంది. ఆరోగ్య పరీక్షల విషయాలలో పునసమీక్ష అవసరం. సంతాన మూలక కారక ఖర్చులు అధికం అవుతాయి. ప్రవర్తనా విషయాలలో ఆక్షేపణలను ఎదుర్కొంటారు. స్వల్పకాలిక పొదుపు చర్యలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. **(అష్టమ చంద్ర - 14.10.2019 ఉ. 10.20 నుండి 16.10.2019 రా. 8.46 వరకు)**

నవంబరు 2019 : ప్రతి పని గురించి కష్టపడవలసి వస్తుంది. ఆర్థికంగా అనుకూలం. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో తొందరపాటు కూడదు. ప్రయాణ సందర్భాలలో జాగ్రత్తలు అవసరం. వాహనచోదకులు శిరస్త్రాణముల ధరించడం అవసరం. వింత వికృత కలలతో నిద్రలేమి ఉంటుంది. పోషకాహార లోపం కారణం కావచ్చు. స్త్రీలకు మానసిక ఒత్తిడి అధికంగా ఉంటుంది. సంతాన నుండి ఇబ్బందికర వ్యాఖ్యలు బాధకలిగిస్తాయి. దూరప్రాంతాలలో మంచి ఉపాధి అవకాశములు అందుబాటులోకి వస్తాయి. నూతన వ్యాపార ప్రయత్నాలకు అనుకూలం. వ్యాపార భాగస్వాముల మధ్య సమన్వయం ఏర్పడుతుంది. **(అష్టమ చంద్ర - 10.11.2019 సా. 5.18 నుండి 12.11.2019 రా. 3.10 వరకు)**

డిసెంబరు 2019 : అన్ని విషయాలందు సానుకూలతలు ఉంటాయి. నూతన ప్రయత్నాలకు అనుకూలం. రియల్ ఎస్టేటు రంగాలవారికి లాభదాయకం. ఉద్యోగులు ఐచ్ఛిక బదిలీలు, పదోన్నతులు గురించి ప్రయత్నించడానికి అనుకూలం. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. నిలకడలేని మనస్థత్వం అలవడకుండా జాగ్రత్త తీసుకోవడం మంచిది. విద్యార్థులకు అనుకూలం. పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు పొందుతారు. జోతిష్య సంబంధిత విషయాలవైపు ఆకర్షితులు అవుతారు. అకారణ కలహాలు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. సంతాన ఆరోగ్య విషయాదుల యందు శ్రద్ధ అవసరం. ఆకస్మికంగా జరిగే సంఘటనల కారణంగా అభద్రతాభావం పెరుగుతుంది. శారీరక శ్రమ చేయువారికి ఆర్థికపరంగా అనుకూలం. **(అష్టమ చంద్ర - 07.12.2019 రా. 1.28 నుండి 10.12.2019 ఉ. 11.17 వరకు)**

జనవరి 2020 : చేసే పనికి తగిన గుర్తింపు లభిస్తుంది. రచయితలకు, కళాకారులకి ప్రోత్సాహం ఉంటుంది. ఉద్యోగులకు ఆశించిన మార్పులు ఉంటాయి. ఇతరులను బాధించే తత్వం నుండి బయటపడటం మంచిది. స్త్రీలకు అదనపు బాధ్యతలు తీసుకోవలసిన సందర్భాలు ఉంటాయి. నూతన వస్తు, వస్త్రాదులను కొనుగోలు చేస్తారు. ఆర్థికపరంగా అనుకూలం. దుర్వ్యసనాల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. జూదక్రీడ వంటి వ్యసనాల ద్వారా కుటుంబ చిక్కులు ఎదురు అవుతాయి. పునర్వివాహ ప్రయత్నాలలో ఉన్నవారికి సంబంధాలు స్థిరపడతాయి. **(అష్టమ చంద్ర - 04.01.2020 ఉ. 10.06 నుండి 06.01.2020 రా. 8.06 వరకు)**

ఫిబ్రవరి 2020 : విందు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. అన్నివిధాలుగా అనుకూలం. రాబడి పెరుగుతుంది. సంకల్పబలంతో కష్టమైన పనిని కూడా నిర్వర్తించగలుగుతారు. మిత్రులు శత్రువులుగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం కలదు. స్త్రీలకు రక్తహీనత సమస్యలు ఏర్పడవచ్చు. మేహ సంబంధిత ఋగ్మతలు ఏర్పడే అవకాశం కలదు. ఆహార నియమాల విషయంలో జాగ్రత్తలు అవసరం. ఉద్యోగార్హులకు లాభదాయకం. స్త్రీ సంబంధిత వ్యవహారాలలో జాగ్రత్తలు అవసరం. **(అష్టమ చంద్ర - 31.01.2020 సా. 6.10 నుండి 03.02.2020 ఉ. 5.40 వరకు, మరళా 27.02.2020 రా. 1.09 నుండి 01.03.2020 మ. 1-18 వరకు)**

మార్చి 2020 : బంధుమిత్రుల కలయిక, ఆర్థికలాభాలు ఉంటాయి. గత అప్పులను తీర్చగలుగుతారు. కొత్త అప్పులు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. ఆకస్మికంగా ఏర్పడే పరిచయాలు, జీవనశైలిని మార్చకుండా జాగ్రత్త పడటం అవసరం. వాక్చాతుర్యము వలన మంచి అవకాశములు లభిస్తాయి. గతంలో ఏర్పడిన భార్యాభర్తల సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. దాయాదుల నుండి ఆర్థికపర సహాయములు లభిస్తాయి. నూతన పెట్టుబడులు పెట్టడానికి అనుకూలం. షేర్ మార్కెట్ నందు విశేష లాభాలు ఉంటాయి. విదేశీ ప్రయత్నాలకు సంబంధించిన పనులు సానుకూలపడతాయి. ప్రాణ స్నేహితుల చొరవతో ఉపాధి అవకాశములు అందుబాటులోకి వస్తాయి. (అష్టమ చంద్ర -)

7. తులా రాశి వారి ఫలితములు

చంద్ర నక్షత్రం : చిత్త (3,4 పాదములు), స్వాతి (1,2,3,4 పాదములు) విశాఖ (1,2,3 పాదములు)

నామ నక్షత్రం : రా, రి - చిత్త (3,4 పాదములు), రూ, రే, రో, త - స్వాతి (1,2,3,4 పాదములు)
తీ, తూ, తే - విశాఖ (1,2,3 పాదములు)

ఆదాయం : 8 వ్యయం : 8 రాజ్యపూజ్యం : 7 అవమానం : 1

గ్రహసంచారము : ఉగాది నుండి 22.04.2019 వరకూ గురుడు 3వ స్థానమైన ధనుస్సు నందునూ, తదుపరి 04.11.2019 వరకూ రెండవ స్థానమైన వృశ్చికం నందునూ, మరల 04.11.2019 నుండి 3వ స్థానమైన ధనస్సు నందునూ సంచరించును. శని ఉగాది నుండి 24.01.2020 వరకు 3వ స్థానమైన ధనస్సు నందునూ, తదుపరి 4వ స్థానమైన మకరం నందు సంచరించును. ఉగాది నుండి సంవత్సర పర్యంతమూ రాహువు 9 స్థానమైన మిథునం నందునూ, కేతువు 3వ స్థానమైన ధనస్సు నందునూ సంచరించును. స్థితిగోచారము మధ్యమోన్నతముగా ఉన్నది. వేధగోచారము అనుకూలం. ఈ రాశివారు ఈ సంవత్సరం సమయస్ఫూర్తిగా వ్యవహరించినట్లయితే అన్నింటా అనుకూల ఫలితాలు పొందుతారు. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. శుభకార్యములను నిర్వర్తించుతారు. సంతాన అభివృద్ధి ఆనందాన్ని కలిగిస్తుంది. ఆరోగ్య విషయాల యందు శ్రద్ధ అవసరం. ఎంతోకాలంగా అందవలసిన బకాయిలు, అప్పులు చేతికి అందుతాయి. యాదృచ్ఛికంగా ఏర్పడే పరలింగ పరిచయాలపట్ల అవగాహనతో వ్యవహరించవలసి ఉంటుంది. స్త్రీ సంతానమూలక ఖర్చులు అధికం అవుతాయి. స్థిరాస్తి కొనుగోలుకు సంబంధించిన వ్యవహారములు కార్యరూపం దాలుస్తాయి. తరచూ దుర్వార్తా శ్రవణాల ద్వారా కొంత ఆందోళనలకు గురి అవుతారు. జీవితభాగస్వామి నుండి పూర్తి సహకారం లభించడంతో నూతన పెట్టుబడులు, అంశాలవైపు ఆకర్షితులు అవుతారు. కోర్టు వ్యవహారముల యందు అనుకూల తీర్పులు ఉంటాయి. నూతన మిత్రత్వాలు ఏర్పడతాయి. సంతాన సాఫల్యతకు అనుకూలం. విచిత్ర పరిస్థితులలో వివాహం జరిగే అవకాశం కలదు.

విద్యార్థులు : అనుకూల ఫలితాలు ఉంటాయి. ఇతర వ్యాపకాల కారణంగా ముఖ్యమైన అవకాశములు తప్పిపోయే సందర్భాలు ఉండవచ్చు. యాదృచ్ఛికంగా ఏర్పడే పరిచయాలు, బలమైన స్నేహాలుగా మారుతాయి. దూరప్రాంత, విదేశీ విద్యా అవకాశాలు లభిస్తాయి. వైద్య, ఔషధ రంగ విద్యార్థులకు అనుకూలం. ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ రంగ విద్యార్థులకు సామాన్యంగా, కామర్స్, న్యాయ సంబంధిత విద్యార్థులకు వ్యతిరేకంగా ఉంటుంది. ఇంటర్ మీడియట్ స్థాయి విద్యార్థులకు అనుకూలం. జాతీయస్థాయి పరీక్షలలో మంచి స్థానాలను సంపాదించుకో గలుగుతారు. కుటుంబ, సామాజిక పరమైన ఇబ్బందుల ప్రభావం విద్య మీద పడకుండా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.

ఉద్యోగులు : అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుంది. రెండవ ఆదాయ మార్గాలు లాభదాయకం. ఐచ్ఛిక బదిలీలు గురించి ప్రయత్నాలు చేయడానికి అనుకూలం. గతంలో ఏర్పడిన సాంకేతిక సమస్యలు విడిపోతాయి. దూరప్రాంత ఉన్నత ఉపాధి అవకాశములు అనుకూలిస్తాయి. వీసాలకు సంబంధించి ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. ప్రయివేటు రంగ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లభిస్తుంది. పోటీ పరీక్షల ద్వారా స్థిర ఉపాధి అవకాశములు అనుకూలిస్తాయి. ఆర్థిక రంగ నిపుణులు, వ్యాపార విశ్లేషకులకు లాభదాయకం. మితిమీరిన ఖర్చులను అదుపులో ఉంచుకోవడం మంచిది.

వ్యాపారులు : ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. నూతన పథకాలు ప్రారంభించుకోవడానికి కావల్సిన మౌళిక వసతులు సమకూరుతాయి. ఋణ సంస్థల మధ్యవర్తిత్వ హామీల విషయంలో జాగ్రత్తలు అవసరం. వ్యవసాయ ఆధారిత వ్యాపారాదులను నిర్వహిస్తున్నవారు అపవాదులను ఎదుర్కొనవలసి వస్తుంది. వడ్డీ వ్యాపారాలకు అనుకూలంకాదు. గతంలో చేసిన తప్పులు బహిర్గతమవుతాయి. విద్యుత్ కాంట్రాక్టులు నిర్వహిస్తున్న వారికి అనుకూలం. నిర్మాణ, మౌళిక వసతుల గుత్తేదార్లకు నూతన అవకాశములు అందుబాటులోకి వస్తాయి. ఆహార పదార్థాల విక్రేతలకు ప్రతికూలం. వినియోగదారుల వ్యతిరేకతను ఎదుర్కొనవలసి వస్తుంది. షేర్లు, మార్కెట్ విశ్లేషణ వంటి విషయాలు లాభదాయకంగా ఉంటాయి.

వ్యవసాయ రంగం : రెండు పంటలూ అనుకూల ఫలితాలను ఇస్తాయి. ధాన్య ఉత్పత్తులు లాభదాయకంగా ఉంటాయి. పంటమార్పిడి విషయాలు అనుకూలిస్తాయి. కౌలుకు వ్యవసాయం చేయువారికి అనుకూలం. స్థిరాస్తి కొనుగోలు వ్యవహారములు అనుకూలిస్తాయి. నదీ పరివాహక ప్రాంతాలలో వ్యవసాయం చేయువారు, కాలవనీటి వినియోగదారులకు మంచి దిగుబడి లభిస్తుంది. మెట్ట సాగు విషయంలో ప్రత్తి, పసుపు వంటివి అనుకూలిస్తాయి. పట్టు పరిశ్రమకు సంబంధించి మిశ్రమ ఫలితాలు ఉంటాయి. మాంసము, చేపలు తదితరములు సామాన్య లాభాలను ఇస్తాయి. ఉత్పత్తుల దళారీలకు, రైతుకూలీలకు అనుకూలం. ప్రభుత్వపరమైన పథకాల ద్వారా లబ్ధిపొందుతారు. అధిక వడ్డీ ఋణాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

రాజకీయ రంగం : గట్టిపోటీతో ప్రత్యక్ష ఎన్నికలలో అనుకూల ఫలితాలు ఉంటాయి. స్వల్ప అధిక్యతతో పదవులు లభిస్తాయి. వింత విమర్శలబారిన పడే అవకాశం కలదు. ద్వితీయశ్రేణి కార్యకర్తలు, అనుచరవర్గ లోపాల బహిర్గతం అవుతాయి. కుటుంబ వ్యాపారాలు నామ మాత్రంగానే లాభిస్తాయి. మహిళలకు మంచి గుర్తింపు లభిస్తుంది. ఊహించని ప్రతిపాదిత పదవులు లభించే అవకాశం కలదు. రక్తసంబంధీకులు స్నేహితుల నుండి ఆర్థిక సహాయం ఆశించవచ్చు. న్యాయ చట్టపరమైన సమస్యల నుండి బయటపడతారు. మధ్యవర్తిత్వాలు నెరిపే విషయంలో జాగ్రత్తలు అవసరం. వెన్నుపోటులకు గురయ్యే అవకాశం కలదు.

సినిమా, టివి మీడియా రంగం : వ్యాఖ్యాతలకు, రచయితలకు అనుకూలం. గాత్ర కళాకారులకు, గాయనీ గాయకులకు ఆర్థిక లేమితో అవకాశములు లభిస్తాయి. నూతన చిత్రాలను ప్రారంభించే క్రమంలో పెట్టుబడిదారులకు ప్రారంభ విఘ్నాలు సూచనీయం. పూర్తియిన చిత్రాల విషయంలో ఉపగ్రహ హక్కులు రాజకీయకారణాలతో లాభసాటిగా అమ్ముకోవడం కష్టం. పూర్తి ప్రణాళికా బద్ధంగా వ్యవహరించడం మంచిది. ప్రకటనా కర్తల నిర్వాహకులకు, ప్రదర్శనదారులకు ప్రభుత్వపరమయిన

సమస్యలు అధికం అవుతాయి. ధారావాహిక, ప్రయోజిత కార్యక్రమాల నిర్మాతలకు అనుకూలంకాదు. స్వల్పకాలిక చిత్రాలకు, హాస్యభరిత సన్నివేశ నిర్మాతలకు మంచి గుర్తింపు, లాభాలు ఉంటాయి.

స్త్రీలు : భావ వ్యక్తీకరణ విషయంలో జాగ్రత్తలు అవసరం. ఆవేశపూరిత, న్యూనతాభావంతో చేసే వ్యాఖ్యలు అనుకూలంకాదు. భార్యాభర్తల మధ్య సమస్యలకు కారణం అవుతాయి. అకస్మాత్తు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్తలు పాటించడం మంచిది. విద్యార్థినులు పున:మూల్యాంకనా పరిశీలన ద్వారా లబ్ధిపొందుతారు. ప్రేమ, స్నేహం వంటి విషయాలు అనుకూలిస్తాయి. సన్నిహితులు ఆశ్చరపడేవిధంగా ప్రవర్తన ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. కలిసే ప్రతీ వ్యక్తీ కేవలం లబ్ధికొరకే కలుస్తారనే అపోహనుండి బయటపడటం మంచిది. ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. విదేశీ ప్రయత్నాలు అనుకూలం. ధరఖాస్తులను నింపే ప్రయత్నాలలో పొరపాట్లు దొర్లవచ్చు. నూతన ఆహార అలవాట్ల ద్వారా ఇబ్బందులు ఉంటాయి. నూతన అలంకరణ సామాగ్రి, వస్త్ర, వ్యాపారాదులు ప్రారంభించుకోవడానికి అనుకూలం.

ఆరోగ్యం : రక్త పరీక్షల విషయంలో జాగ్రత్తలు అవసరం. నమూనా విశ్లేషణ విషయంలో పొరపాట్లు దొర్లుతాయి. వైద్యుల నుండి పరిపూర్ణ సలహాలు లభిస్తాయి. కండరాలు, కీళ్ళు, దవడ ఎముకలకు సంబంధించిన సమస్యలు ఉత్పన్నం కావచ్చు. దీర్ఘకాలికంగా మోహ సంబంధిత ఋగ్మతల నుండి బయటపడతారు. పోషకాహార వినియోగ విషయాలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. ఔషద వినియోగాలు తగ్గుతాయి. స్త్రీలకు సంబంధించిన పునరుత్పత్తి ఋగ్మతలు, గ్రంధుల ఉత్తేజితాల అసమతుల్యతలు ఎదురు అవుతాయి. సంతాన సాఫల్యత నిమిత్తం వైద్య సలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. లైంగిక సామర్థ్యం, నరాల సమస్యలకు పరిష్కార మార్గాలు లభిస్తాయి.

నక్షత్ర రీత్యా : 'చిత్త' నక్షత్రంవారికి అనుకూలం. గత కాలపు ఇబ్బందులు తొలగిపోతాయి. అప్పుల బాధ నుండి బయటపడతారు. ఆవేశపూరిత వ్యాఖ్యలు చేయకుండా ఉండటం మంచిది. వీరు ప్రతినిత్యం సుబ్రహ్మణ్యస్వామి ఆరాధన చేయడం అనుకూలం. 'స్వాతి' వారికి మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఇతరుల ద్వారా ప్రభావితం అయ్యే తత్వం నుండి బయటపడటం మంచిది. మాంసాహార, కొవ్వు పదార్థముల వినియోగం తగ్గించుకోవడం అవసరం. వీరు కుదిరిన సందర్భాలలో గ్రామ దేవతల ఆలయాలను సందర్శించడం మంచిది. 'విశాఖ' వారికి అన్నివిధాలుగా అనుకూలం. ఆరోగ్య, ఆహార విషయాదులలో శ్రద్ధ అవసరం. దూరప్రాంత అవకాశములు ఉంటాయి. నూతన వ్యక్తుల పరిచయ లాభాలు ఉంటాయి. వీరు ప్రతి నిత్యం "శ్రీ సూర్యపంజర స్తోత్రం" చదువుకోవడం మంచిది.

మాసవారీ ఫలితములు

ఏప్రియల్ 2019 : జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. స్త్రీ విరోధం కూడా ఉండవచ్చు. ప్రతి విషయంలోను విమర్శలను ఎదుర్కొనవలసి వస్తుంది. ఇతరుల తప్పిదాలను ప్రశ్నించకుండా, సహనంగా వ్యవహరించవలసి ఉంటుంది. శ్వాస సంబంధిత సమస్యలు ఎదురుకావచ్చు. ఆహార నియమాలను పాటించడం అవసరం. నూతన వస్తు, వాహనాదులను సమకూర్చుకుంటారు. మోహ సంబంధిత రోగులు జాగ్రత్తలు పాటించడం అవసరం. ఇతరుల వ్యక్తిగత విషయాల గురించి వ్యాఖ్యలు మంచిదికాదు. నూతన ఉపాధి అవకాశములు లాభిస్తాయి. విద్యార్థులకు అత్యంత అనుకూలం. సంతాన సాఫల్యతలు ఉంటాయి. సంతానం ద్వారా శుభవార్తా శ్రవణాలు ఉంటాయి. **(అష్టమ చంద్ర - 08.04.2019 ఉ. 3-54 నుండి 10.04.2019 రా. 10.32 వరకు)**

మే 2019 : మితిమీరిన ఆత్మ విశ్వాసముతో చేసే పనుల వలన ఆర్థిక నష్టాలు ఎదురు అవుతాయి. ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. కండరాల వాపు, జ్వర సంబంధిత లక్షణాలు ఉంటాయి. భార్య, భర్త వైపు బంధువుల ఆరోగ్య నిమిత్తం ఒత్తిడి, ధన వ్యయం అవుతాయి. వృత్తి వ్యాపారాదులలో అనుకూలతలు ఉంటాయి. తీరికలేకుండా గడిపే పరిస్థితులు ఉంటాయి. నూతన పరలింగ పరచయాలు, స్నేహాలుగా మారే అవకాశం కలదు. అప్పులు చేసే విషయంలో నియంత్రణ అవసరం. మొదటివారంలో ఆవేశపూరిత పరిస్థితులు, ఇష్టంలేని వ్యక్తుల కలయిక ఉండవచ్చు. విద్యార్థులకు అనుకూలం. పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించగలుగుతారు. మెట్టినింటి వారి నుండి విలువయిన కానుకులు లభిస్తాయి. శారీరక సౌఖ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తారు. **(అష్టమ చంద్ర - 05.05.2019 రా. 10-29 నుండి 07.5.2019 రా. 4-15 వరకు)**

జూన్ 2019 : స్థాన చలనాలు, అనవసర కాలయాపనలు ఉంటాయి. సమాచారలోపం కారణంగా వారి బంధుమిత్రుల మధ్య అపార్థాలు ఏర్పడే అవకాశం కలదు. ఆహార నియమాలయందు శ్రద్ధ అవసరం. కలుషిత ఆహార వినియోగం వలన జీర్ణ వాయు సమస్యలు ఉంటాయి. నూతన పెట్టుబడులు పెట్టే విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఆర్థిక అనుకూలతలు ఉంటాయి. ప్రభుత్వపరమైన ఆర్థిక రాబడి విషయంలో జాఫ్యత చోటుచేసుకుంటుంది. అనాలోచిత నిర్ణయాలు, ప్రసంగాలు అనుకూలంకాదు. కలుషిత రక్త సమస్యలు ఉత్పన్నం అవుతాయి. విద్యార్థులకు అనుకూలం. ఉద్యోగార్థులకు, ప్రథమ సంతానం గురించి ఎదురుచూస్తున్న వారికి, పునర్వివాహ ప్రయత్నాలలోని వారికి శుభవార్తా శ్రవణాలు ఉంటాయి. **(అష్టమ చంద్ర - 02.06.2019 ఉ. 6.44 నుండి 04.06.2019 ఉ. 5.53 వరకు, మరళా 29.06.2019 సా. 4.02 నుండి 01.07.2019 రా. 8.53 వరకు)**

జూలై 2019 : తండ్రి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. వాతావరణ మార్పుల ప్రభావం ఉంటుంది. అధిక ధనవ్యయం అవుతుంది. నూతన వస్తువులను కానుకలుగా పొందుతారు. ఉపాధి అవకాశములు లభిస్తాయి. ఆదాయ వృద్ధి ఉంటుంది. అనాలోచిత, ఆవేశపూరిత మాటలను అదుపులో ఉంచుకోవడం అవసరం. నూతన స్త్రీ పరిచయాలు, సాంగత్యాలు ఉంటాయి. కపటప్రేమను వ్యక్తీకరించే వ్యక్తులపట్ల జాగ్రత్తలు అవసరం. విమర్శలు చేసిన వ్యక్తులే, తమ అవసరాలకోసం దగ్గర అవుతారు. పోటీ పరీక్షలలో సమయాభావ పరిస్థితులు ఏర్పడకుండా విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. పూర్వపు బకాయిలు, స్థిరాస్తి విషయాలు అనుకూలిస్తాయి. **(అష్టమ చంద్ర - 26.07.2019 రా. 1.09 నుండి 29.07.2019 ఉ. 6.55 వరకు)**

ఆగస్టు 2019 : కేవలం ఆరోగ్య విషయాదుల పట్ల శ్రద్ధ అవసరం. కుటుంబపరమైన చిక్కు సమస్యలు తొలగిపోతాయి. ఆర్థిక విషయాలలో అభివృద్ధి ఉంటుంది. నూతన యోచనలు ప్రారంభించుకోడానికి అనుకూలం. విద్యార్థులు మానసిక ఒత్తిడిని

ఎదుర్కొంటారు. కాలయాపన చేయకుండా పరీక్షలకు తయారవడం మంచిది. స్త్రీలకు అనుకూలం. నూతన ఉపాధి అవకాశములు లభిస్తాయి. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో పెద్దల అంగీకారం లభిస్తుంది. వీసాల గురించి ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. వ్యాయామం, శారీరక శ్రమ సందర్భాలలో కండరాల ఇబ్బందులు ఎదురుకావచ్చు. ఉద్రేకపరిచే సాహిత్యం చదవడం ద్వారా పనులయందు శ్రద్ధ తగ్గుతుంది. భూముల ద్వారా ఆకస్మిక ధనరాబడి ఉంటుంది. జీవితభాగస్వామి ఉన్నతి ఆనందాన్ని కలిగిస్తుంది. **(అష్టమ చంద్ర - 23.08.2019 ఉ. 8.57 నుండి 25.08.2019 సా. 4.13 వరకు)**

సెప్టెంబరు 2019 : ఆర్థికపరంగా అత్యంత అనుకూలం. నూతన యోచనలకు పూర్తి ధనసహాయం లభిస్తుంది. సంతాన అభివృద్ధి ఆనందాన్ని కలిగిస్తుంది. దీర్ఘకాలిక రోగముల నుండి ఉపశమనం లభిస్తుంది. పండుగల సందర్భాలలో వృధా ఖర్చులు ఉంటాయి. నకిలీ ఆధ్యాత్మిక గురువుల విషయంలో జాగ్రత్తలు అవసరం. తృటిలో ప్రమాదములు తప్పిపోతాయి. గతంలో ఏర్పడిన శారీరక అవ లక్షణాలు తొలగిపోతాయి. పలుకుబడి, గుర్తింపు లభిస్తాయి. దూరప్రాంత నివాసిత వ్యక్తుల నుండి విశేష సమాచారం లభిస్తుంది. వ్యక్తిత్వలోపాల కారణంగా పరలింగ వ్యక్తులు ఆర్థికులు అవుతారు. విచక్షణతో వ్యవహరించడం మంచిది. వీసాల పొడిగింపులో ప్రతిష్టంబన ఉంటుంది. సంతాన మూలక ఖర్చులు అధికం అవుతాయి. పర్వతప్రాంత విహారయాత్రలను వాయిదా వేసుకోవడం మంచిది. **(అష్టమ చంద్ర - 19.09.2019 మ. 3.11 నుండి 21.09.2019 సా. 5.31 వరకు)**

అక్టోబరు 2019 : ఆలోచనారాహిత్యం, లేమి కారణంగా ఇబ్బందులు ఏర్పడతాయి. ఆవేశపూరితంగా వ్యాఖ్యలు చేయడం ద్వారా అనవసర కలహాలు ఉంటాయి. ఆకస్మిక ప్రయాణముల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఆర్థికపరంగా అనుకూలం. చంచల మనస్థత్వం కారణంగా ముఖ్యమైన అవకాశములు తప్పిపోతాయి. విద్యార్థులు ఏకాగ్రతతో వ్యవహరించడం మంచిది. కుటుంబపరమైన విషయాలలో నిరంతరం ఏదో చర్చ జరుతూ ఉంటుంది. వ్యక్తిత్వ లోపాలు విమర్శలకు దారితీస్తాయి. అదనపు బాధ్యతలు తీసుకోకుండా ఉండటం మంచిది. స్త్రీ మూలక వృధ పెరుగుతుంది. సోదర వర్గం నుండి ఆర్థిక సహాయములు ఉంటాయి. గర్భిణీ స్త్రీలు ప్రయాణ సందర్భాలలో జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. **(అష్టమ చంద్ర - 16.10.2019 రా. 8.46 నుండి 19.10.2019 ఉ. 5.27 వరకు)**

నవంబరు 2019 : నేత్ర సంబంధిత, శిరో సంబంధిత బుగ్గతులు ఏర్పడే అవకాశం కలదు. ప్రయాణ సందర్భాలలో గాయాల బారిన పడే అవకాశం కలదు. వాతావరణ మార్పుల ప్రభావానికి లోను కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఆర్థికపరంగా అనుకూలం. వ్యక్తిగత సౌఖ్యానికి, అలంకరణకి ఎక్కువ ధన వ్యయం అవుతుంది. విద్యార్థులు అపోహల కారణంగా అవకాశములను చేజార్చుకుంటారు. సామాజికపరమైన మార్పులు, దిగువ స్థాయి వ్యక్తుల నుండి శారీరక హాని ఉండవచ్చు. ప్రేమ, స్నేహం విషయాలను వ్యక్తీకరించడానికి అనుకూలం. సంతానం ద్వారా ఏర్పడే పరిచయాల కారణంగా అసౌకర్యానికి గురి అవుతారు. ముఖ్యమైన పత్రాల మీద సంతకాలను అవగాహనతో చేయడం మంచిది. **(అష్టమ చంద్ర - 12.11.2019 రా. 3.10 నుండి 15.11.2019 ఉ. 11.02 వరకు)**

డిసెంబరు 2019 : ఆర్థికపరంగా బావుంటుంది. అనారోగ్య లక్షణాల నుండి పూర్తిగా బయటపడతారు. ఎత్తయిన ప్రాంతాల సంచారంలో కళ్ళు తిరగడం లాంటి సమస్యలు ఉత్పన్నం కావచ్చు. ప్రతీ పనిలోనూ ఇతరుల ప్రమేయం వలన కాలయాపన జరుగుతుంది. నూతన అవకాశములు లభిస్తాయి. కుటుంబంలో పెద్దవారి సహాయ సహకారములు లభిస్తాయి. చంచల మనస్థత్వం ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. విద్యార్థులకు శ్రద్ధ ఏకాగ్రతా లోపాలు ఉంటాయి. చదువుతున్నట్లు నటించే తత్వం నుండి బయటవడటం మంచిది. యుక్త వయస్సు స్త్రీలు తీవ్ర భావావేశాలకు గురి అవుతారు. గ్రంధుల ఉత్తేజితాల మార్పు ఒత్తిడికి గురిచేస్తుంది. సంతాన సాఫల్యత విషయంలో వైద్య సలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. **(అష్టమ చంద్ర - 10.12.2019 ఉ. 11.17 నుండి 12.12.2019 సా. 6.23 వరకు)**

జనవరి 2020 : ఆర్థికలాభాలు ఉంటాయి. కుటుంబ పరమయిన సమస్యల నుండి బయటపడతారు. చేస్తున్న పనులలో మంచి గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తాయి. వివాహాది శుభకార్యములు స్థిరపడతాయి. మాటల వక్రీకరణ ద్వారా అపవాదులు ఎదుర్కొనే అవకాశం కలదు. విద్యార్థులకు కొంత అనుకూలం. కేవలం శ్రద్ధ పెరగడం ద్వారానే మంచి ఫలితాలు ఉంటాయి. అప్పులు చేసే విషయంలో జాగ్రత్తలు అవసరం. నూతన వ్యాపార ప్రయత్నాలకు అనుకూలం. సంతాన ఉన్నత విద్యా అవకాశములకై అధిక ధన వ్యయం అవుతుంది. వాహన చోదకులు జాగ్రత్తగా ప్రయాణించడం అవసరం. పనిచేయు ప్రాంగణాలలో స్త్రీలకు ఇబ్బందులు ఎదురుకావచ్చు. **(అష్టమ చంద్ర - 06.01.2020 ఉ. 8.36 నుండి 08.01.2020 రా. 3.49 వరకు)**

ఫిబ్రవరి 2020 : ప్రతి పనిలోనూ ఏదో ఒక ఆటంకం ఎదురవుతుంది. కాలయాపనలు జరుగుతాయి. ప్రణాళికాలేమి, సరయిన పర్యవేక్షణ లేకపోవడం వలన ముఖ్యమైన పనులలో జాప్యత చోటుచేసుకుంటుంది. మాటల ద్వారా ఆకట్టుకునే వ్యక్తులు తారసపడతారు. శరీర ధర్మాల విషయంలో నిబద్ధత అవసరంకాదు. కీళ్ళు, ఎముకలకు సంబంధించిన విషయాలలో శ్రద్ధ అవసరం అవుతుంది. ఆంతరంగీక మిత్రుల నుండి అనుకోని ధన సహాయములు లభిస్తాయి. జరిగే పరిణామాలకు అదృశ్య శక్తి కారణమని నమ్మే తత్వం ఏర్పడుతుంది. స్త్రీలకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. గొంతుకు సంబంధించిన చిన్న సమస్యల గురించి భయాందోళనలకు గురి అవుతారు. భార్యాభర్తల మధ్య అర్థిక సమన్వయం కొరవడుతుంది. **(అష్టమ చంద్ర - 03.02.2020 ఉ. 5.40 నుండి 05.02.2020 మ. 2.00 వరకు)**

మార్చి 2020 : చిన్న విషయాలలో కూడా ఉద్వేగానికి లోను అవుతారు. మేహ సంబంధిత బుగ్గతులు ఎదురయ్యే అవకాశం కలదు. యాదృచ్ఛికంగా బలమైన స్త్రీ పరిచయాలు ఏర్పడతాయి. పునర్వివాహ ప్రయత్నాలలో ఉన్నవారికి సంతానం ఉన్నవ్యక్తుల సంబంధాలు స్థిరపడతాయి. వృత్తి వ్యాపారములలో పరిపూర్ణ లాభాలు ఉంటాయి. నూతన పెట్టుబడులు పెట్టడానికి అనుకూలం. విద్యార్థులకు అనుకూలం. జాతీయ స్థాయి పరీక్షలలో మంచి ఫలితాలను పొందుతారు. అంతర్జాతీయ ప్రవేశ పరీక్షల విషయంలో సమయాభావం ఇబ్బంది పెడుతుంది. స్త్రీ సంతాన సదవడిక గురించి ఒత్తిడి అధికం అవుతుంది. విహారయాత్రను వాయిదా వేసుకోవడం మంచిది. సంతాన సాఫల్యతల విషయంలో జాగ్రత్తలు అవసరం. **(అష్టమ చంద్ర - 01.03.2020 మ. 1.18 నుండి 03.03.2019 రా. 11.03 వరకు)**

8. వృశ్చిక రాశి వారి ఫలితములు

చంద్ర నక్షత్రం : విశాఖ (4వ పాదము), అనూరాధ (1,2,3,4 పాదములు) జ్యేష్ఠ (1,2,3,4 పాదములు)
నామ నక్షత్రం : తో - విశాఖ (4వ పాదము), నా,నీ,నూ, నే - అనూరాధ (1,2,3,4 పాదములు)
నో,యా,యీ,యు - జ్యేష్ఠ (1,2,3,4 పాదములు)

ఆదాయం : 14 వ్యయం : 14 రాజ్యపూజ్యం : 3 అవమానం : 1

గ్రహసంచారము : ఉగాది నుండి 22.04.2019 వరకూ గురుడు ద్వితీయ స్థానమైన ధనుస్సు నందునూ, తదుపరి 04.11.2019 వరకూ జన్మ స్థానమైన వృశ్చికం నందునూ, మరల 04.11.2019 నుండి ద్వితీయ స్థానమైన ధనస్సు నందునూ సంచరించును. శని ఉగాది నుండి 24.01.2020 వరకు 2వ స్థానమైన ధనస్సు నందునూ, తదుపరి 3వ స్థానమైన మకరం నందు సంచరించును. ఉగాది నుండి సంవత్సరపర్యంతమూ రాహువు 8వ స్థానమైన మిథునం నందునూ, కేతువు 2వ స్థానమైన ధనస్సు నందునూ సంచరించును. స్థితిగోచారము అనుకూలంగా లేదు. వేధగోచారము సామాన్యముగా ఉన్నది. ఈ రాశివారు ఆరోగ్య విషయాదుల గురించి శ్రద్ధ తీసుకోవడం అవసరం. ప్రతిపనిలో ఏదో ఒక సమస్య బాధిస్తుంది. ఆవేశపూరిత నిర్ణయాల కారణంగా వివాదములు ఎదుర్కొంటారు. అనాలోచిత నిర్ణయాలు వలన చెడ్డపేరు వచ్చే అవకాశం కలదు. న్యాయ చట్టపరమైన విషయాలలో రాజీమార్గాలు అనుకూలం. ఇంటా, బయటా ఒత్తిడికి గురయ్యే అవకాశములు కలవు. ప్రణాళికాలేమి కారణంగా దూరప్రాంత ప్రయాణములు వాయిదా పడతాయి. సంతాన అభివృద్ధి ఆనందాన్ని కలిగిస్తుంది. అతి శుభ్రత, లేదా అతి ఆధ్యాత్మిక వంటి లక్షణాలు ఏర్పడతాయి. ఆరోగ్య విషయాల యందు అనవసర భయాందోళనలకు గురి అవుతారు. ఆమోదయోగ్యమైన జీవనశైలిని అలవరచుకోవడం మంచిది. రక్తసంబంధీకుల వ్యక్తిగత విషయాలలో జోక్యం, ఆర్థిక విషయాలలో పట్టుదలలు వివాదాలకు దారితీస్తాయి. వివాహాది శుభకార్యములు మెల్లిగా నెరవేరుతాయి.

విద్యార్థులు : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఇతర వ్యాపకాల కారణంగా విద్యా సంబంధిత విషయాలలో అనుకూలతలు ఉండవు. ఏకాగ్రతల గురించి జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. దూరప్రాంత ఉన్నత విద్య అవకాశముల గురించి ఎక్కువ శ్రమపడవలసి ఉంటుంది. సాఫ్ట్‌వేర్ రంగాల, ఎలక్ట్రానిక్స్ రంగాల వారికి సామాన్యంగానూ, వైద్య, ఔషధ రంగాలవారికి మిశ్రమంగానూ, ఆర్థిక, మెకానికల్, సివిల్ రంగాలవారికి చాలా అనుకూలంగాను ఉంటుంది. ప్రోత్సహకాలు, పారితోషకాల విషయంలో ప్రభుత్వపరమైన సాంకేతిక అవరోధములు ఉండవచ్చు. తీవ్రవాద, ఉద్రేకపరిచే సాహిత్యాలవైపు ఆకర్షితులు అయ్యే అవకాశం కలదు. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో ఒత్తిడి అధికంగా ఉంటుంది.

ఉద్యోగులు : తరచూ అధికారుల ఆగ్రహానికి గురయ్యే సందర్భాలు ఉంటాయి. పదోన్నతుల, బదిలీల విషయంలో తొందరపాటుకూడదు. ప్రయివేటు రంగాల వారికి శారీరక శ్రమతో కూడిన అదనపు బాధ్యతలు ఉంటాయి. రెండవ ఆదాయమార్గాలు అనుకూలిస్తాయి. వృత్తి వ్యవహారాదులలో నిర్లిప్తత, ఉదాసీన వైఖరుల కారణంగా చట్టపరమైన సమస్యలు ఎదురుకావచ్చు. సహోద్యోగుల నుండి సహకారం లభిస్తుంది. వరలింగ వ్యక్తులు, తమక్రింద పనిచేయువారి నుండి వివాదములు ఎదురు అవుతాయి. వీసాల మంజూరు విషయంలో జాప్యత చోటుచేసుకుంటుంది. ఉద్యోగ విషయాదుల గురించి గతంలో మొదలయిన న్యాయ ప్రక్రియలలో కదలిక వస్తుంది.

వ్యాపారం : ఇతరులకు హామీలు, మధ్యవర్తిత్వాలు అనుకూలంకాదు. వ్యాపార విస్తృతికి సంబంధించి తొందరపాటు నిర్ణయాలు అనుకూలంకాదు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాలలో స్థబ్దత ఏర్పడుతుంది. ఆర్థిక సంస్థల నుండి ఒత్తిడి అధికం అవుతుంది. ఇంటి పనుల నిమిత్తం అధిక సమయం హెచ్చించడంతో, వృత్తి విషయాలలో ఇబ్బందులు ఎదురు అవుతాయి. వ్యాపార భాగస్వాముల మధ్య బేధాభిప్రాయములు వచ్చే అవకాశం కలదు. నూతన వ్యాపార ప్రారంభాదులు అనుకూలంకాదు. ఇతరుల వ్యాపార రహస్యాలు తెలుసుకోవాలనే ఉత్సాహం వలన అపకీర్తిని తెచ్చుకుంటారు. పేర్ల వ్యాపారానికి కొంత విరామం ఇవ్వడం అవసరం. తినుబండాల వ్యాపారం అనుకూలం. మైనింగ్ రంగాల వారికి ప్రభుత్వపరమైన అవరోధములు ఉంటాయి.

వ్యవసాయ రంగం : రెండు పంటల యందు నష్టాలు రావు. మితిమీరిన అభిజాత్యం కారణంగా వృధా ధనవ్యయం అవుతుంది. ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రారంభించుకోవడానికి అనుకూలం. భారీ వ్యవసాయ విషయాల యందు మంచి దిగుబడి వస్తుంది. కానీ, ఆర్థిక సమతూకం ఉండదు. కౌలు వ్యవహారముల యందు భూయజమానుల వృతిరేకత ఉంటుంది. నదీ పరివాహక ప్రాంత వ్యవసాయదారులకు, ప్రభుత్వంతో భూసంబంధిత వివాదములు తలెత్తుతాయి. చేపల, రొయ్యల చెరువులు, మాంసపు ఉత్పత్తుల వారికి లాభదాయకం. కూరగాయలు, పండ్లు తదితరాలు అనుకూలంకాదు. సరిహద్దు, గట్టు తగాదాలు మరళా ప్రారంభం అవుతాయి. వ్యవసాయ కూలీలకు, చిరు వ్యవసాయం చేయువారికి లాభదాయకం. అవగాహన దృక్పథంతో వ్యవహరించవలసిన సంవత్సరం.

రాజకీయ రంగం : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. సామాజిక సమీకరణాల ద్వారా లబ్ధిపొందుతారు. అధిక ధన వ్యయం అవుతుంది. స్వవర్గ కార్యకర్తల నుండి సహకారం లభిస్తుంది. స్వంత పక్షంలోనే అపజయానికి ప్రయత్నించే వ్యక్తులు ఉంటారు. న్యాయ చట్టపరమైన సమస్యలు అధికం అవుతాయి. మహిళలకు అనుకూలంకాదు. చివరి నిమిషంలో పదవులు తప్పిపోయే అవకాశం కలదు. సమాజ వ్యతిరేక వ్యాపారాలు చేస్తున్నవారు, మానుకోవడం అవసరం. కోర్టు వ్యవహారములలో ఊరట లభించడం కష్టం. మధ్యవర్తిత్వాలు నిర్వహిస్తున్నవారు పెద్దరిక తీర్పులను చెప్పేవారికి అధిక ధననష్టం ఉంటుంది. కులానికి సంబంధించిన వ్యక్తిగా ముద్రపడే అవకాశం ఉంటుంది.

సినిమా, టివి మీడియా రంగం : మీడియా రంగాలవారికి అనుకూలం. వ్యాఖ్యాతలు, రచయితలు, నిర్మాతలకు లాభదాయకం. చిత్రపరిశ్రమ పెట్టుబడిదారులకు అనుకూలంకాదు. కొత్త ప్రారంభాలను వాయిదా వేసుకోవడం మంచిది. అన్ని విషయాలు అనుకూలిస్తున్నట్లు ప్రారంభంలో ఆకర్షితులు అవుతారు. ముగింపులో ఆర్థిక నష్టాలు ఉంటాయి. సాంకేతిక కారణాలతో, ఉపగ్రహ హక్కుల విషయం నష్టాలకు దారితీస్తుంది. గాత్రదానం చేయువారు, సంగీత రంగాల వారికి అనుకూలం. నాటక రంగాల వారికి మంచి గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తుంది. సాంకేతిక నిపుణులకు అనుకూలంకాదు.

స్త్రీలు : ఇతర వ్యాపకాలపట్ల శ్రద్ధ కారణంగా ఇంటా, బయటా విమర్శలు ఎదుర్కొంటారు. వృత్తి వ్యాపారముల యందు పురోగతి ఉంటుంది. ఇతరులు విమర్శించే విధంగా వ్యక్తిత్వం మారుతుంది. అభిజాత్యం పెరుగుతుంది. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో గత అభిప్రాయాలు మారతాయి. అనాలోచిత నిర్ణయాలు అధికం అవుతాయి. శారీరక ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. వ్యక్తులపట్ల ప్రాధాన్యతలను మార్చటం, అపోహల కారణంగా ఒత్తిడిని ఎదుర్కొంటారు. భర్త నుండి సహకారం లభిస్తుంది. విడాకుల ఆలోచనను వాయిదా వేయడం అవసరం. సంతాన సాఫల్యతల గురించి ప్రయత్నాలు చేయడానికి అనుకూలం. దూరప్రాంత ప్రయాణాల అనుమతులు లభిస్తాయి.

ఆరోగ్యం : శిరో సంబంధిత, చర్మ సంబంధిత ఋగ్మతలు ఏర్పడే అవకాశం కలదు. కంటికి సంబంధించి శస్త్ర చికిత్స అవసరములు ఏర్పడవచ్చు. రక్తపోటు, గ్రంధుల ఉత్తేజితాలను అదుపులో ఉంచుకోవడం అవసరం. ప్రయాణ సందర్భాలలో అనారోగ్యానికి గురయ్యే సందర్భాలు ఉంటాయి. లైంగిత విషయాలలో స్వల్ప ఇబ్బందులు ఉంటాయి. వ్యాయామం, ధ్యానం ద్వారా అధిగమించవచ్చు. స్త్రీలకు అండం విడుదల, పురుషులకు వీర్యకణాల చురుకుదనం తగ్గటం వంటి సమస్యలు ఏర్పడతాయి. వైద్య సలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. చర్మ సంబంధిత సమస్యలకు సాంప్రదాయ వైద్య విధానాలు అనుకూలం. చీలమండల సమస్యలు వేడి కురుపుల విషయంలో ఔషధ వినియోగం మోతాదు మించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

నక్షత్ర రీత్యా : 'విశాఖ' నక్షత్రంవారికి ప్రారంభ అనుకూలతలు ఉంటాయి. శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. జీవిత భాగస్వామి సంతానం నుండి ఒత్తిడులు అధికం అవుతాయి. వీరు ప్రతి నిత్యం 'త్రైలోక్య మోహనకర గణపతి' మంత్రాన్ని చదువుకోవడం మంచిది. అనూరాధ వారికి సంతాన మూలక వ్యధలు, మానసిక ఋగ్మతలు ఉంటాయి. వీరు ప్రతి నిత్యం 'బిల్వార్చన' చేయడం మంచిది. 'జ్యేష్ట' నక్షత్రం వారికి, అప్రతిష్ట, చట్టపరమైన సమస్యలు ఉంటాయి. ఆర్థికపరంగా అనుకూలం. వీరు ప్రతి నిత్యం 'వటయక్షిణీ' మంత్రాన్ని చదువుకోవడం మంచిది.

మాసవారీ ఫలితములు

ఏప్రియల్ 2019 : తరచూ ఆవేశ కావేషాలకు లోనవుతూ ఉంటారు. ఇతరుల వ్యవహారాల పట్ల జోక్యం కూడదు. శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. విందు, వినోద కార్యక్రమాలకు తప్పనిసరై పాల్గొంటారు. ధన వ్యయం అవుతుంది. వ్యవసాయ రంగాలవారికి అనుకూలం. లాభదాయకంగా ఉంటుంది. స్థిరాస్థి కొనుగోలు వ్యవహారములు ప్రారంభించుతారు. శ్వాస సంబంధిత ఋగ్మతలు తలెత్తకుండా జాగ్రత్తపడటం అవసరం. నూతన వస్తు ఆభరణాలను సమకుర్చుకుంటారు. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు ఏర్పడతాయి. విద్యార్థులు సమయస్ఫూర్తిగా వ్యవహరించడం అవసరం. పరలింగ పరిచయాలు కుటుంబ ఒత్తిడికి దారితీస్తాయి. **(అష్టమ చంద్ర - 10.04.2019 రా. 10-02 నుండి 12.04.2019 రా. 3.14 వరకు)**

మే 2019 : శారీరక శ్రమ, ఋగ్మతలు పెరిగే అవకాశం కలదు. తరచూ వైద్యశాల సందర్శనాలు ఉంటాయి. ఇతరుల అనారోగ్య లక్షణాలను అన్వయించుకొని భయాందోళనలకు లోను అవుతారు. స్త్రీ సంతాన మూలక అనుకూలతలు ఉంటాయి. కానీ సంతానం పరిచయం చేసే వ్యక్తుల ప్రవర్తన వలన ఒత్తిడి అధికం అవుతుంది. నూతన విలాస వస్తువులను సమకూర్చుకుంటారు. భార్యాభర్తల విషయాలలో ఇతరుల జోక్యాన్ని నివారించడం మంచిది. తల్లివైపు బంధువుల అనారోగ్యం ఆర్థిక ఒత్తిడికి కారణం అవుతుంది. విద్యార్థులకు సమయాభావ పరిస్థితులు ఉంటాయి. సంతాన సాఫల్యతల గురించి ప్రయత్నించడానికి అనుకూలం. విదేశీ ప్రయాణాలకు సంబంధించిన అనుకూల సమాచారం లభిస్తుంది. విలువైన వస్తువులు కనిపించకుండా పోయే అవకాశం కలదు. **(అష్టమ చంద్ర - 07.04.2019 రా. 4-15 నుండి 10.05.2019 ఉ. 8.36 వరకు)**

జూన్ 2019 : జీవితభాగస్వామి అనారోగ్యం సూచనీయం. అంతర్గత శత్రువుల నుండి ఒత్తిడి అధికం అవుతుంది. మాట తొందరపాటు కారణంగా బంధుమిత్రుల నుండి వ్యతిరేకత ఏర్పడుతుంది. వ్యాఖ్యలు చేసే విషయంలో సంయమనం అవసరం. ఆకస్మిక ప్రయాణములు తటస్థ పడవచ్చు. సమయానికి ఆహారం తీసుకోకపోవడం, ఔషధ వినియోగ విషయంలో పరిజ్ఞానము లేకుండా ఉండటం కారణంగా తరచూ నిస్సత్తువకు గురి అవుతూ ఉంటారు. అపనిందలు ఎదుర్కొనే పరిస్థితులు ఉంటాయి. సంకల్పబలంతో వ్యవహరించవలసిన మాసం. మేహ సంబంధిత రోగులు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. **(అష్టమ చంద్ర - 04.06.2019 ఉ. 11.39 నుండి 06.06.2019 మ. 2.40 వరకు)**

జూలై 2019 : సోమరితనం అలవకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. అనాలోచిత వ్యాఖ్యలకు దూరంగా ఉండటం అవసరం. ఉద్యోగులకు స్థాన మార్పు ఉంటుంది. అద్దె ఇండ్లలో ఉండువారికి చలనాలు ఉండవచ్చు. స్థిరాస్తి ప్రయత్నాలు ప్రారంభించడానికి అనుకూలం. బంధుమిత్రుల కలయిక ఉంటుంది. నడివయస్సు ఉన్న స్త్రీలకు ప్రయాణ ఇబ్బందులు ఎదురుకావచ్చు. విద్యార్థులు ఏకాగ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. అదృశ్య శక్తుల ప్రమేయంతో అనర్థాలు జరుగుతున్నాయనే అపోహ నుండి బయటపడటం మంచిది. వీసాల మంజూరు విషయాలలో జాప్యత ఉంటుంది. రెండవ ఆదాయ మార్గాల గురించి ప్రయత్నాలు ప్రారంభించుకోవడం అవసరం. **(అష్టమ చంద్ర - 01.07.2019 రా 8.50 నుండి 04.07.2019 రా. 9.03 వరకు, మరళా 29.07.2019 ఉ.6.55 నుండి 31.07.2019 ఉ. 9.15 వరకు)**

ఆగస్టు 2019 : అధికారుల నుండి ఇబ్బందులు ఎదురు అవుతాయి. తండ్రి ఆరోగ్య విషయం బాధించవచ్చు. వాతావరణ మార్పుల కారణంగా శరీర ఉష్ణోగ్రతలలో మార్పు ఉంటుంది. నూతన వస్త్ర, ఆభరణాదులను పొందుతారు. బద్దక తత్వం నుండి బయటపడటం

అవసరం. మాటల ద్వారా ఆకర్షితులయ్యే వ్యక్తుల నుండి ఇబ్బందులు ఉండవచ్చు. జీవితభాగస్వామివైపు బంధువుల నుండి మంచి గుర్తింపు లభిస్తుంది. తీరకలేకుండా గడిపే అవకాశములు ఉంటాయి. ఉద్యోగులకు అన్నివిధాలుగా అనుకూలం. పూర్వపు బాకాయిలు చేతికి అందుతాయి. విద్యార్థుల మిక్కిలి శ్రమపడవలసి ఉంటుంది. స్థిరాస్తి లావాదేవీల విషయంలో ప్రతిష్టంబన కొనసాగుతుంది. సంతానం నుండి అసౌకర్య వ్యాఖ్యలు ఉంటాయి. **(అష్టమ చంద్ర - 25.08.2019 సా. 4.13 నుండి 27.08.2019 సా. 7.42 వరకు)**

సెప్టెంబరు 2019 : ప్రతి విషయంలో లోనూ అనుకూలతలు ఉంటాయి. ఉద్యోగార్థులకు మంచి ఉపాధి లభిస్తుంది. ఆరోగ్య విషయంలో స్వల్ప జాగ్రత్తలు అవసరం. పనులు సక్రమంగా జరుగుతున్నప్పటికీ విమర్శలు ఎదురవుతూనే ఉంటాయి. పట్టించుకోకుండా పనులు చేసుకుంటూ ఉండటం ఉత్తమం. వ్యాపార విషయాల యందు ఆచితూచి వ్యవహరించడం అవసరం. నూతన పరిచయాల వలన ఇబ్బందులు ఉంటాయి. సంతాన అభివృద్ధి ఆనందాన్ని కలిగిస్తుంది. విదేశీ ప్రయత్నాలకు అనుకూలం. వాతావరణ మార్పుల కారణంగా ముఖ్య వ్యక్తుల కలయిక వాయిదా పడుతుంది. ప్రేమ, స్నేహం వంటి విషయాలను వ్యక్తీకరించడానికి అనుకూలం. విద్యార్థులకు సంకల్పబలం అవసరం. **(అష్టమ చంద్ర - 21.09.2019 రా. 11.39 నుండి 23.09.2019 రా. 4.49 వరకు)**

అక్టోబరు 2019 : బుద్ధిహీనత కారణంగా అకారణ కలహాలు ఎదురు అవుతాయి. ఆకస్మిక ప్రయాణములు ఉండవచ్చు. తరచూ తలనెప్పి బాధించే అవకాశములు ఉంటాయి. ఇతరుల చర్యల వలన అసహనానికి గురవుతూ ఉంటారు. సంయమనం పాటించడం అవసరం. పూర్వపు బకాయిలు చేతికి అందుతాయి. కొత్త అప్పులు చేయకుండా ఉండటం మంచిది. విద్యార్థులకు అనుకూలం. కానీ వ్యాయామ, క్రీడల సందర్భాలలో శారీరక గాయాల బారినపడే అవకాశం కలదు. ఉద్యోగులకు నామమాత్రపు గుర్తింపు లభిస్తుంది. అతి శుభ్రత లేదా అతి ఆధ్యాత్మికత కారణంగా మానసిక ఒత్తిడి అధికం అవుతుంది. నూతన వ్యాపారాదుల యందు ప్రారంభ విఘ్నాలు ఉంటాయి. చర్మ సంబంధిత ఋగ్మతలు ఏర్పడే అవకాశం కలదు. **(అష్టమ చంద్ర - 19.10.2019 ఉ. 5.23 నుండి 21.10.2019 ఉ. 11.40 వరకు)**

నవంబరు 2019 : ప్రయాణములు, విందు వినోద కార్యక్రమాలు అధికంగా ఉంటాయి. ప్రతి పనిలోనూ ఏదో ఒక ఆటంకం బాధిస్తుంది. నిరుత్సాహపడకుండా మరలా ప్రయత్నించడం అవసరం. నరాలకు సంబంధించిన సమస్యలు అధికం అవుతాయి. వైద్యసలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. ఆర్థికపరంగా అనుకూలం. మృతధనం చేతికి అందుతుంది. ఇతరుల వ్యక్తిగత విషయాల గురించి విశ్లేషణల కారణంగా అపఖ్యాతి కొనితెచ్చుకుంటారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఒత్తిడి అధికంగా ఉంటుంది. విద్యార్థులు ఊహాజనిత విషయాలతో, భ్రమలతో కాలక్షేపం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఉద్యోగులకు స్థానచలనాలు ఉంటాయి. జీవితభాగస్వామి ఆరోగ్యం ఒత్తిడికి గురిచేస్తుంది. **(అష్టమ చంద్ర - 15.11.2019 ఉ. 11.02 నుండి 17.11.2019 సా. 5.05 వరకు)**

డిసెంబరు 2019 : మానసిక ఒత్తిడుల నుండి బయటపడటం మంచిది. కుటుంబ సభ్యుల నుండి పూర్తి సహకారం లభిస్తుంది. తండ్రి మరియు స్వంత ఆరోగ్య విషయాల యందు శ్రద్ధ అవసరం. నూతన స్థిరాస్తి కొనుగోలును ప్రారంభించుకోవడానికి అనుకూలం. ద్వేషభావంతో చేసే పనుల ద్వారా ఆర్థిక అసౌకర్యాలు ఉంటాయి. శక్తికి మించిన పనులు చేయాలనే తాపత్రయం పెరుగుతుంది. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. చెడు సహవాసాల ప్రభావం అధికంగా ఉంటుంది. క్రీడాకారులకు మంచి గుర్తింపు లభిస్తుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అధిక ధనవ్యయం అవుతుంది. దూరప్రాంతాలలో నివసిస్తున్న వ్యక్తుల నుండి తరచూ ఆందోళనకర విషయాలను వింటుంటారు. ఉద్యోగులు తొందరపాటుతనం వలన ముఖ్యమైన అవకాశములు చేజార్చుకుంటారు. **(అష్టమ చంద్ర - 12.12.2019 సా. 6.27 నుండి 14.12.2019 రా. 11.16 వరకు)**

జనవరి 2020 : శరీరక గాయాల బారిన పడే అవకాశం కలదు. జ్వర, వాపులకు సంబంధించిన లక్షణాలు ఉంటాయి. ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. ఆర్థికపరమైన చిక్కుసమస్యలను అధిగమించగలుగుతారు. తలలిన ప్రతీపనిలోనూ ఏదో ఒక ఆటంకం బాధిస్తుంది. కంటిచూపు మందగించే అవకాశం కలదు. శస్త్ర చికిత్స అవసరములు ఉండవు. విద్యార్థులకు అనుకూలం. పునశ్చరణ మంచి ఫలితాలను ఇస్తుంది. జ్యోతిష్యం, సంగీతం వంటి వ్యాపకాలపై ఆకర్షితులు అవుతారు. గతంలో ఏర్పరచుకొనిన వ్యక్తిగత భయాలు, అపోహల నుండి పూర్తిగా బయటపడతారు. కుటుంబ విషయాలలో శ్రద్ధ అవసరం అవుతుంది. **(అష్టమ చంద్ర - 08.01.2020 రా. 3.49 నుండి 11.01.2020 ఉ. 7.52 వరకు)**

ఫిబ్రవరి 2020 : ప్రతి పనిలోనూ ప్రారంభ విఘ్నాలు ఉంటాయి. ఇష్టమైన వ్యక్తుల కలయిక ఉంటుంది. భూముల ద్వారా, వ్యవసాయం ద్వారా ధనాదాయం ఉంటుంది. గతంలో చేసిన అప్పులను తీర్చగలుగుతారు. సున్నితమైన అంశాలలో విపరీతప్రవర్తన మంచిదికాదు. స్త్రీ సంతానం నుండి అధిక ఒత్తిడి ఉంటుంది. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో తొందరపాటు నిర్ణయాలు అనుకూలంకాదు. ఇతర వ్యాపకాల కారణంగా విద్య, ఉపాధి అవకాశముల పట్ల శ్రద్ధ తగ్గుతుంది. వినోద, విహారయాత్రలను వాయిదా వేసుకోవడం మంచిది. అధిక బరువు పెరిగే అవకాశం ఉన్నది. కనపించకుండా పోయిన ముఖ్యమైన వస్తువులు దొరుకుతాయి. **(అష్టమ చంద్ర - 05.02.2020 మ. 2.00 నుండి 07.02.2020 సా. 6-14 వరకు)**

మార్చి 2020 : శుభకార్యములను నిర్వర్తించ గలుగుతారు. అధిక ధన వ్యయం అవుతుంది. విమర్శకుల బాధలు ఎక్కువగా ఉంటాయి. అకారణ ద్వేషాలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. మధుమేహ వ్యాధిగ్రస్తులు వైద్య సలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. ఆర్థికపరంగా అనుకూలతలు ఉన్నప్పటికీ రక్త సంబంధీకుల నుండి ఒత్తిడి అధికం అవుతుంది. చరవాణి ద్వారా ఏర్పడే పరిచయాల విషయంలో జాగ్రత్తలు అవసరం. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. కుటుంబ సభ్యుల అనారోగ్యం కారణంగా ఒత్తిడి పెరిగే అవకాశములు ఉంటాయి. స్త్రీ మూలక ధన వ్యయం ఉంటుంది. ఉద్యగులకు మంచి గుర్తింపు లభిస్తుంది. **(అష్టమ చంద్ర - 03.03.2020 రా. 11.03 నుండి 05.03.2020 రా. 4.55 వరకు)**

9. ధనస్సు రాశి వారి ఫలితములు

చంద్ర నక్షత్రం : మూల (1,2,3,4 పాదములు), పూర్వాషాఢ (1,2,3,4 పాదములు) ఉత్తరాషాఢ (1వ పాదము)

నామ నక్షత్రం : యే,యో,భా,భీ - మూల (1,2,3,4 పాదములు), భూ,ధ,ఫ,ధా - పూర్వాషాఢ (1,2,3,4 పాదములు) భే - ఉత్తరాషాఢ (1వ పాదము)

ఆదాయం : 2 వ్యయం : 8 రాజ్యపూజ్యం : 6 అవమానం : 1

గ్రహసంచారము : ఉగాది నుండి 22.04.2019 వరకూ గురుడు జన్మ స్థానమైన ధనుస్సు నందునూ, తదుపరి 04.11.2019 వరకూ 12వ స్థానమైన వృశ్చికం నందునూ, మరల 04.11.2019 నుండి జన్మ స్థానమైన ధనుస్సు నందునూ సంచరించును. ఉగాది నుండి 24.01.2020 వరకు శని 1వ స్థానమైన ధనుస్సు నందునూ, తదుపరి 2వ స్థానమైన మకరం నందు సంచరించును. ఉగాది నుండి సంవత్సర పర్యంతమూ రాహువు 7వ స్థానమైన మిథునం నందునూ, కేతువు 1వ స్థానమైన ధనుస్సు నందునూ సంచరించును. స్థితిగోచారము అనుకూలంగా లేదు. వేధగోచారము అనుకూలం.తలచిన ప్రతిపనిలోనూ ఏదో ఒక ఆటంకం ఎదురవుతూ ఉంటుంది. భవిష్యత్తు గురించి అనవసర భయాందోళనలకు గురవుతూ ఉంటారు. స్థిరాస్తి క్రయ విక్రయాల గురించి తొందరపాటు ఆలోచనలు కూడవు. భార్యభర్తల సమస్యల పరిష్కారం అవుతాయి. విడాకుల ప్రయత్నాలలో ఉన్నవారు విరమించుకుంటారు. శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. సంతాన అభివృద్ధి ఆనందాన్ని కలిగిస్తుంది. వివాహాది శుభకార్యములు కష్టం మీద నెరవేర్చగలుగుతారు. న్యాయచట్టపరమైన విషయాల యందు జాగ్రత్త, అనుకూల తీర్పులు వస్తాయి. ఇతరులను మోసం చేయాలనే ఆలోచనలనుండి బయటపడటం మంచిది. కపటపు ప్రేమను వ్యక్తీకరించే వ్యక్తులపట్ల జాగ్రత్తలు అవసరం. ఆకస్మిక సంతాన సౌఖ్యతలు ఉంటాయి. సామాజిక మాధ్యమాల ద్వారా ఏర్పడే పరిచయాలు పట్ల జాగ్రత్తలు అవసరం. మిత్రులు శత్రువులుగా మారకుండా నోటిదురుసును తగ్గించుకోవడం అవసరం.

విద్యార్థులు : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. శ్రమపడవలసిన అవసరం ఉంది. న్యాయ, బోధనా రంగాల విద్యార్థులకు మంచి గుర్తింపు లభిస్తుంది. సాంకేతిక విద్యల యందు నామమాత్రపు గుర్తింపు లభిస్తుంది. విద్యార్థినులకు జాతీయస్థాయి పోటీపరీక్షలలో గుర్తింపు లభిస్తుంది. వైద్య విద్యారంగ ప్రవేశాలకు మిక్కిలి శ్రమ పడవలసి వస్తుంది. ఔషధ రంగం, సహాయ వైద్యరంగం, వ్యవసాయ రంగాలకు సంబంధించిన అవకాశములు లభిస్తాయి. గణితం, వాణిజ్యరంగాల విద్యార్థులకు మంచి పునాది పడే సంవత్సరం. ప్రభుత్వపరమైన ప్రోత్సాహకాలు లభించవు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం అవసరం.

ఉద్యోగులు : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. గుర్తింపు కొరకు మిక్కిలి శ్రమపడవలసి వస్తుంది. ఆదాయ మార్గాలు అనుకూలంగా ఉంటాయి. సద్వినియోగ పరచుకోవడానికి ప్రయత్నించడం అవసరం. నూతన ఉపాధి అవకాశములు అతికష్టంమీద నేరవేరుతాయి. అదనపు బాధ్యతల భారం అధికంగా ఉంటుంది. తీరిక లేకుండా గడిపే సందర్భాలు ఉంటాయి. వైద్యం, బోధనారంగాల వారికి శ్రమ ఎక్కువగా ఉంటుంది. బదిలీలు జరిగే అవకాశం కలదు. ఎంతోకాలంగా స్థబ్దుగా ఉన్న న్యాయ చట్టపరమైన విషయాలలో కదలిక వస్తుంది. పూర్వపు బకాయిలు చేతికి అందే సందర్భాలు ఉంటాయి. సంతాన అవసరాల నిమిత్తం అప్పులు చేయవలసిన స్థితి ఉంటుంది. దూరప్రాంత, విదేశీ అవకాశములు అనుకూలిస్తాయి. నూతన పత్రాలపై సంతకాల చేసే విషయంలో అవగాహనతో వ్యవహరించడం అవసరం.

వ్యాపారం : వ్యాపారం అనుకూలంగా ఉన్నప్పటికీ లావాదేవీల విషయంలో ప్రతిష్ఠంభన ఏర్పడుతుంది. భాగస్వాముల మధ్య స్వల్ప విభేదాలు ఏర్పడవచ్చు. ధాన్య వ్యాపారులు, కర్మాగారముల వారికి లాభదాయకంగా ఉంటుంది. ప్రజాపంపిణీ వ్యవస్థల వారికి ప్రతికూలం. భారీ యంత్రసామాగ్రి, విద్యుత్ పరికరముల వారికి మిశ్రమ ఫలితాలు ఉంటాయి. భూసంబంధిత వ్యాపారాదుల అనుకూలించవు. ప్రభుత్వపరమైన పరిమితుల కారణంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటారు. షేర్లు, వడ్డీ వ్యాపారాలకు కొంత విరామం ఇవ్వడం అవసరం. ప్లాస్టిక్, గృహోపకరణ వస్తువులు, గొలుసుకట్టు వ్యాపారాదుల యందు ప్రతికూల వాతావరణం ఉంటుంది.

వ్యవసాయ రంగం : తైల సంబంధిత పంటలూ, మాంసము, గ్రుడ్లు, చేపలు తదితరములు లాభసాటిగా ఉంటాయి. మిగిలిన వాణిజ్య పంటలలో అరకొర లాభాలు ఉంటాయి. వర్షాధారిత పంటల విషయంలో నకిలీ విత్తనాలు, పురుగు మందుల వలన సరయిన ఫలసాయం ఉండదు. ధాన్య ఉత్పత్తులను నిల్వవుంచి, వ్యాపారం చేయువారికి లాభదాయకంగా ఉంటుంది. కౌలు వ్యవసాయదారులకు అనుకూలంకాదు. తొందరపాటు, ఆవేశపూరిత నిర్ణయాల కారణంగా యజమానుల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటారు. ప్రభుత్వ పర వివాదములు, పరిహారాల విషయంలోనూ, సరిహద్దు తగాదాల విషయంలోనూ స్థబ్దత చోటుచేసుకుంటుంది.

రాజకీయ రంగం : పరోక్ష రాజకీయాలలో అనుకూలతలు ఉంటాయి. ప్రత్యక్ష ఎన్నికలలో వివాదములు ఎదురయ్యే అవకాశములు కలవు. కుటుంబ వ్యాపారాదులు కుంటుపడతాయి. ఉన్నతశ్రేణి కార్యకర్తలు, నాయకుల నుండి సహాయం లభించదు. సహచర వర్గాన్ని సంతృప్తిపరచడానికి మిక్కిలి శ్రమపడవలసి వస్తుంది. శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. మహిళలకు అనుకూలంకాదు. గతంలో ఏర్పడిన చట్టపరమైన విషయాల ద్వారా అనర్హత గురయ్యే అవకాశం కలదు. ఆవేశపూరిత, తీవ్రవాద తత్వాలకు దూరంగా ఉండటం మంచిది.

సినిమా, టివి మీడియా రంగం : కొత్త యోజనలు ప్రారంభించుకోవడానికి అనుకూలంకాదు. పెట్టుబడిదారులకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. కళాకారులకూ, వ్యాఖ్యాతలకు, గాత్రదానం చేయువారికీ, ఆశించిన అభివృద్ధి ఉండదు. వచ్చిన అవకాశములను సద్వినియోగపరచుకోవడం మంచిది. ప్రకటనా నిర్వహకులకు, ప్రదర్శకులకు అనుకూలం. పాత్రికేయ వృత్తిలో ఉన్నవారికి యజమానుల ఆగ్రహానికి గురయ్యే అవకాశం కలదు. సామాజిక కారణాల వలన గుర్తింపు, ప్రోత్సాహకాల

అందుబాటులో ఉండవు. సంవత్సరాంతం నుండి పొదుపు చర్యలు ప్రారంభించుకోవడం ఉత్తమం. అనారోగ్యం కూడా అవకాశములు తప్పిపోవడానికి కారణం కావచ్చు.

స్త్రీలు : భావావేశాలను అదుపులో ఉంచుకోవడం అవసరం. ఇతరులతో పోల్చుకోవడం, ఇతరులు తమపట్ల వ్యతిరేక భావం చూపుతున్నారనే అపోహలతో తరచూ మానసిక అశాంతిని ఎదుర్కుంటారు. కుటుంబ పరిస్థితులు అన్ని సవ్యంగా ఉన్నప్పటికీ, ఊహజనిత భయాలతో ఒత్తిడికి లోనవుతూ ఉంటారు. వృత్తి ఉద్యోగ వ్యాపారాదుల యందు సహజమైన ఒత్తిడి ఉంటుంది. జీవితభాగస్వామి నుండి అపూర్వ సహకారం లభిస్తుంది. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో గతంలో ఏర్పరచుకొన్న అభిప్రాయాలను మార్చుకుంటారు. దూరప్రాంత ప్రయాణములు, అపకాశములు లభిస్తాయి. ఉద్యోగస్థులకు, సంతాన సాఫల్యతల గురించి ఎదురుచుస్తున్నవారికి శుభవార్తా శ్రవణాలు ఉంటాయి. పుట్టింటి వారి నుండి ఆర్థిక ఒత్తిడులు అధికం ఉంటాయి.

ఆరోగ్యం : రక్తహీనత, రోగనిరోధకత సమస్యలు అధికం అవుతాయి. జీర్ణవ్యవస్థలను, కాలేయ సంబంధిత సమస్యలు బాధిస్తాయి. మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ప్రయత్నం చేయడం అవసరం. కలుషిత నీరు, ఆహార వినియోగాల ద్వారా సమస్యలు ఉత్పన్నంకావచ్చు. గ్రంధుల ఉత్తేజితాలు మార్పు కారణంగా మన:స్థత్వ మార్పులు ఉంటాయి. భవిష్యత్తును ప్రభావితం చేసేంతటి ఋగ్మతలు ఏవీ తలెత్తవు. గతంలో ఏర్పడిన శస్త్ర చికిత్సావసరములు తప్పిపోతాయి. ఎక్కువ ఉష్ణోగ్రతలు ఉండే సమయంలో చిన్న చిన్న వేడి కురుపులు రావచ్చు.

నక్షత్ర రీత్యా : 'మూల' నక్షత్రం వారికి మానసిక ఒత్తిడి, ఇతరుల నుండి విమర్శలు అధికంగా ఉంటాయి. కానీ, స్థిరాస్తులను సమకూర్చుకుంటారు. ఆర్థికపరంగా అనుకూలంగా ఉంటుంది. వీరు ప్రతిరోజూ 'దత్త చరిత్ర' పారాయణం చేయడం మంచిది. 'పూర్వాషాఢ' వారికి కుటుంబ సమస్యలు, ఆత్మన్యూనతాభావాలు ఉంటాయి. మృతధనం చేతికి అందుతుంది. సంతాన మూలక ఆనందం ఉంటుంది. పూర్వాషాఢ నక్షత్రం వారు ప్రతి మంగళవారం "మన్యుసూక్తం" పారాయణంలో పాల్గొనడం మంచిది. ఉత్తరాషాఢ వారికి పరలింగ వ్యక్తుల నుండి విమర్శలు ఎదురు అవుతాయి. ఉద్యోగ ఒత్తిడి అధికంగా ఉంటుంది. ఆరోగ్య విషయాదుల యందు శ్రద్ధ అవసరం. వీరు ప్రతి నిత్యం 'ఆదిత్యహృదయం' పారాయణం చేయడం మంచిది.

మాసవారీ ఫలితములు

ఏప్రియల్ 2019 : స్వంత నిర్ణయాలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. ఇతరుల అభిప్రాయాలకు అయిష్టంగానే ప్రభావితం అవుతారు. తమ స్వంత విచక్షణ మేరకు నిర్ణయాలు తీసుకున్న అనుకూలంగా ఉంటుంది. వృత్తిపరమైన అపవాదులు ఎదురయ్యే అవకాశం కలదు. ఎవరి నుండి విమర్శలు ఎదురయినా మౌనంగా ఉండటం శ్రేయస్కరం. ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురవుతాయి. తల్లివైపు బంధువుల నుండి కొంత వ్యతిరేకత ఎదురుకావచ్చు. నూతన వస్తు వస్త్రాలను సమకూర్చుకుంటారు. విద్యార్థులు సంకల్పబలంతో వ్యవహరించడం మంచిది. ఉద్యోగులకు స్థాన చలనాలు ఉండవచ్చు. **(అష్టమ చంద్ర - 12.04.2019 రా. 3-14 నుండి 15.04.2019 ఉ. 5.59 వరకు)**

మే 2019 : విందు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. శుభకార్యాలకు ధనవ్యయం అవుతుంది. ఆరోగ్యం క్రమంగా కుదుటపడుతుంది. ఉద్యోగ అదనపు బాధ్యతల నుండి ఉపశమనం లభిస్తుంది. తరచూ ఆవేశకావేషాలకు లోనవుతారు. అనాలోచిత నిర్ణయాల కారణంగా ప్రతిపనిలోనూ ఆటంకములు ఎదురు అవుతాయి. కలుషిత ఆహారం, మోతాదు మించిన ఔషద వినియోగం ద్వారా శారీరక ఋగ్మతలు సూచనీయం. మత్తు పదార్థములకు దూరంగా ఉండటం మంచిది. వాతావరణ కాలుష్యం కారణంగా శ్వాససంబంధిత ఋగ్మతలు ఏర్పడవచ్చు. విద్యార్థులకు ఆకస్మికంగా జరిగే పరిణామాల వలన కొంత అనుకూలతలు ఉంటాయి. ఉద్యోగులకు కొంత ఉపశమనం లభిస్తుంది. గత అధికారుల నుండి కొత్త పని ఒత్తిడులు ఏర్పడవచ్చు. ప్రయాణ సందర్భాలలో జాగ్రత్తలు అవసరం. **(అష్టమ చంద్ర - 10.05.2019 ఉ. 8.36 నుండి 12.05.2019 ఉ.11.54 వరకు)**

జూన్ 2019 : అధికారుల, యజమానుల ఆగ్రహానికి గురయ్యే సందర్భాలు ఉంటాయి. ఇతరులపట్ల అసూయా ద్వేషాలను పెంచుకుంటారు. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో, స్వంత ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. కుటుంబ వ్యవహారాదులలో ఇతరుల ప్రమేయం అనివార్యమౌతుంది. భావవ్యక్తీకరణలో కాఠిన్యం పెరుగుతుంది. సంతాన మూలక ఖర్చులు అధికం అవుతాయి. మాదకద్రవ్యాలవైపు ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. విద్యార్థులకు ఇతర వ్యాపకాల కారణంగా ఏకాగ్రతను కోల్పోతారు. వివాహ సంబంధిత మధ్యవర్తిత్వాలు అనుకూలంకాదు. **(అష్టమ చంద్ర - 06.06.2019 మ. 2.50 నుండి 08.06.2019 సా. 5.22 వరకు)**

జూలై 2019 : జీవితభాగస్వామి ఆరోగ్యవిషయంలో శ్రద్ధ అవసరం అవుతుంది. దగ్గరి వ్యక్తుల నుండే అవనిందలు ఎదురు అయ్యే అవకాశం కలదు. ఆకస్మిక ప్రయాణాల విషయంలో జాగ్రత్తలు అవసరం. విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడితో అందివచ్చే అవకాశములు చేజార్చుకుంటారు. ఉద్యోగులకు అనుకూలం. ఐచ్ఛిక బదిలీలు జరిగే అవకాశం కలదు. దూరప్రాంత ప్రయాణములు వాయిదా పడతాయి. సంతాన సాఫల్యతల గురించి ఎదురుచుస్తున్నవారికి శుభవార్త శ్రవణాలు ఉంటాయి. స్థిరాస్తి లావాదేవీల విషయంలో శ్రద్ధ అవసరం. సలహాదారులు తప్పుదోవ పట్టించే అవకాశం కలదు. వివాహాది శుభకార్యములు క్రమంగా అనుకూలిస్తాయి. రక్తసంబంధీకుల నుండి విచిత్ర బహుమానాలు లభిస్తాయి. ప్రేమ, స్నేహం వంటి విషయాలను వ్యక్తీరించడానికి అనుకూలంకాదు. **(అష్టమ చంద్ర - 03.07.2019 రా 11.09 నుండి 07.07.2019 రా. 12.17 వరకు)**

ఆగస్టు 2019 : తండ్రి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. పితృవంశ చూతకము సూచనీయం. ఆడంబరాలకోసం అధిక ధన వ్యయం అవుతుంది. బంధుమిత్రుల కలయిక ఉంటుంది. వాహనచోదకులు ప్రయాణ సందర్భాలలో జాగ్రత్తలు పాటించడం అవసరం. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో తీవ్ర భావోద్వేగాలకు లోను అవుతారు. సంతాన వ్యక్తిగత విషయాల గురించి

ఊహాగానాలు చేస్తారు. శారీరక ఆరోగ్యం ఇబ్బంది పెట్టే అవకాశం కలదు. ఉద్యోగులకు స్థాన మార్పులు సూచనీయం. అధికారుల నుండి సానుకూల సహాయం లభిస్తుంది. విద్యార్థులకు అనుకూలం. దూరప్రాంత ప్రయత్నాలు చేయడానికి, వీసాల మంజూరు వంటి వాటికి ధరఖాస్తు చేసుకోవడానికి అనుకూలం. **(అష్టమ చంద్ర - 31.07.2019 ఉ. 9.15 నుండి 02.08.2019 ఉ. 9.28 వరకు, మరల 27.08.2019 సా. 7.42 నుండి 29.08.2019 రా. 8.11 వరకు)**

సెప్టెంబరు 2019 : ఆరోగ్య విషయాల యందు శ్రద్ధ అవసరం. ఆకస్మిక వృత్తిపరమైన మార్పులు చోటుచేసుకొనే అవకాశం క ల ద .
ఉద్యోగార్థులకు మంచి ఉపాధి అవకాశములు అందుబాటులోకి వస్తాయి. దూరప్రాంతాలలో విద్యాఅవకాశముల గురించి ప్రయత్నాలు చేయడానికి, ధరఖాస్తు చేసుకోడానికి అనుకూలం. ఇతరుల గురించి ఆలోచించుతూ అనవసర భయాందోళనలనకు గురి అవుతారు. వ్యాయామాలు చేసే సందర్భాలలో జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. దగ్గర బంధువుల నుండి అపవాదులు ఎదురయ్యే అవకాశం కలదు. దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనం లభిస్తుంది. మాటల ద్వారా అందరినీ ఆకర్షించగలగుతారు. నకిలీ ఆధ్యాత్మిక గురువులు తారసపడే అవకాశం కలదు. కుటుంబ సభ్యులతో విహార యాత్రలు చేసే అవకాశం కలదు. **(అష్టమ చంద్ర - 23.09.2019 రా. 4.49 నుండి 26.09.2019 ఉ. 6.39 వరకు)**

అక్టోబరు 2019 : ప్రతిపనిలోనూ అనుకూలతలు పొందుతారు. ఆర్థికపరమైన లాభాలు ఉంటాయి. గత ఇబ్బందులను అధిగమించగలుగుతారు. ఉద్యోగార్థులకు మంచి అవకాశములు లభిస్తాయి. ఆరోగ్య విషయాల యందు స్వల్ప శ్రద్ధ అవసరం అవుతుంది. యజమానుల ప్రాధాన్యతలు మారటంతో వృత్తి వ్యవహారముల యందు ఒత్తిడి అధికం అవుతుంది. విద్యార్థులకు సవ్యంగా జరుగుతుంది. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో తొందరపాటు నిర్ణయాలు సరికావు. బ్యాంకు లావాదేవీలలో సాంకేతిక కారణాలవలన పనుల జాప్యత ఉంటుంది. నూతన వస్తువాహనాలను కొనే క్రమంలో మోసాల బారినపడే అవకాశం కలదు. సంతాన ఆరోగ్యవిషయాలు కొంత ఆందోళన కలిస్తాయి. దూరప్రాంత ప్రయాణ సందర్భాలలో చోరలు భయం ఉంటుంది. **(అష్టమ చంద్ర - 20.10.2019 ఉ. 11.40 నుండి 23.10.2019 మ. 3.12 వరకు)**

నవంబరు 2019 :పూర్వపు బకాయిలు చేతికి అందుతాయి. పూర్వార్జిత, పిత్రార్జితలు అనుకూలిస్తాయి. అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుంది. విద్యార్థులు సమయస్ఫూర్తిగా వ్యవహరించిన సందర్భాలలో మంచి అవకాశములను పొందుతారు. విందు వినోద కార్యక్రమాలలో పాల్గొనే సందర్భాలలో ధనం, ముఖ్యమైన వస్తువులు చోరుల బారిన పడే అవకాశం ఉంటుంది. స్థిరాస్తులకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. వ్యక్తిగత విషయాలు ఇతరులతో పంచుకోవడం అనుకూలంకాదు. భావావేశాలను అదుపులో ఉంచుకోవడం మంచిది. సంతాన సాఫల్యతలు ఉంటాయి. రోగనిర్ధారణ పరీక్షలను పునసమీక్షించడం మంచిది. నడివయస్సులో ఉన్న స్త్రీలకు శారీరక అసౌకర్యానికి గురయ్యే అవకాశం కలదు. **(అష్టమ చంద్ర - 17.11.2019 సా. 5.05 నుండి 19.11.2019 రా. 9.22 వరకు)**

డిసెంబరు 2019 : ఆకస్మిక ప్రయాణములు ఏర్పడతాయి. శిరోభారం ఉంటుంది. తినుబండారాలను వినియోగించుకునే సందర్భాలలో జాగ్రత్తలు అవసరం. ప్రతి విషయంలోనూ అనుకూలతలు ఉంటాయి. నూతన వ్యాపార ప్రయత్నాలు ప్రారంభించుకొనడానికి అనుకూలం. చిన్ననాటి స్నేహితులు కలిసే అవకాశం కలదు. విడిపోయిన ప్రేమికులు యాదృచ్ఛికంగా కలిసే సందర్భాలు ఉంటాయి. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. చదువుతున్నట్లు నటించే తత్వం నుండి బయటపడటం అవసరం. బద్ధక తత్వం కారణంగా ముఖ్యమైన అవకాశములు తప్పిపోతాయి. భ్రమలను కల్పించే వ్యక్తులు తారసపడతారు. **(అష్టమ చంద్ర - 14.12.2019 రా. 11.16 నుండి 16.12.2019 రా. 2.47 వరకు)**

జనవరి 2020 : స్థిరాస్తి కొనుగోలు అనుకూలిస్తుంది. ఎంతోకాలంగా ఎదురుచుస్తున్న బకాయిలు చేతికి అందుతాయి. అప్పుల బాధల నుండి పూర్తిగా బయటపడతారు. ఇతరుల ప్రవర్తన కొంత అసౌకర్యానికి గురి చేస్తుంది. భావావేశాలను అదుపులో ఉంచుకోవడం మంచిది. జూదక్రీడ వంటి వ్యసనాల ద్వారా ధన వ్యయం అవుతుంది. వ్యాపార విస్తృతి గురించి ప్రయత్నించడానికి అనుకూలం. రహస్యలావాదేవీలు, రహస్య సంభాషణ విషయంలో జాగ్రత్తలు అవసరం. ఇష్టంలేని వ్యక్తులను కలిసే సందర్భాలు ఉంటాయి. విద్యార్థులకు నామమాత్రపు ఫలితాలు ఉంటాయి. కృషికి తగ్గ ఫలితం మాత్రమే లభిస్తుంది. భూసంబంధిత లావాదేవీల విషయంలో పురోగతి ఉంటుంది. **(అష్టమ చంద్ర - 11.01.2020 ఉ. 7.52 నుండి 13.01.2020 ఉ. 9.55 వరకు)**

ఫిబ్రవరి 2020 : మాస ప్రారంభంలో శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. బడలిక, అలసటల వలన నిరాసక్తత ఏర్పడుతుంది. క్రమంగా పనులపట్ల ఆశక్తి పెరిగి మంచి గుర్తింపును పొందుతారు. వివాహాది శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉద్యోగార్థులకు, సంతాన సాఫల్యతల గురించి ఎదురుచుస్తున్నవారికి శుభవార్త శ్రవణాలు ఉంటాయి. సంతాన అభివృద్ధి విషయాల గురించి తరచూ ఆలోచిస్తూ ఉంటారు. విమర్శకులకు మీ పనితనం ద్వారా సమాధానం ఇవ్వగలుగుతారు. నూతన వ్యాపకాలు ఏర్పడతాయి. పరలింగ పరిచయాల విషయంలో జాగ్రత్తలు అవసరం. ప్రేమ, స్నేహం వంటి విషయాలను వ్యక్తీకరించడానికి అనుకూలంకాదు. **(అష్టమ చంద్ర - 07.02.2020 సా. 6.24 నుండి 09.02.2020 సా. 7-42 వరకు)**

మార్చి 2020 : ప్రతి విషయాన్నీ వివాదం చేసే తత్వం నుండి బయటపడటం మంచిది. దగ్గర బంధువుల సానుభూతి కూడా తగ్గుతుంది. జరిగే పరిణామాలకు ఇతరుల దృష్టిదోషం కారణం అనే మానసిక స్థితి నుండి బయటపడటం అవసరం. కేవలం ప్రణాళిక లోపాల కారణంగా మాత్రమే ఇబ్బందులు ఎదురువుతాయి. జ్వర సంబంధిత లక్షణాలు ప్రకోపించే అవకాశం కలదు. అకారణంగా రక్తసంబంధీకులను ద్వేషించే సందర్భాలు ఉండవచ్చు. విద్యార్థులు మిక్కిలి శ్రమ పడవలసి ఉంటుంది. నూతన వ్యక్తుల పరిచయాలు, వారి నుండి అందే సలహాలు ఆచరణ యోగ్యంగా ఉంటాయి. మాదక ద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. **(అష్టమ చంద్ర - 05.03.2020 రా. 4.55 నుండి 07.03.2020 ఉ. 9.04 వరకు)**

10. మకర రాశి వారి ఫలితములు

చంద్ర నక్షత్రం : ఉత్తరాషాఢ (2,3,4 పాదములు) శ్రవణం (1,2,3,4 పాదములు) ధనిష్ఠ (1,2 పాదములు)

నామ నక్షత్రం : భో,జా,జి - ఉత్తరాషాఢ (2,3,4 పాదములు), ఖి,ఖు,ఖే,ఖో - శ్రవణ (1,2,3,4 పాదములు) గా,గి - ధనిష్ఠ (1,2 పాదములు)

ఆదాయం : 5 వ్యయం : 2 రాజ్యపూజ్యం : 2 అవమానం : 4

గ్రహసంచారము : ఉగాది నుండి 22.04.2019 వరకూ గురుడు 12వ స్థానమైన ధనుస్సు నందునూ, తదుపరి 04.11.2019 వరకూ 11వ స్థానమైన వృశ్చికం నందునూ, మరల 04.11.2019 నుండి 12వ స్థానమైన ధనుస్సు నందునూ సంచరించును. శని 24.01.2020 వరకు 12వ స్థానమైన ధనుస్సు నందునూ, తదుపరి జన్మ స్థానమైన మకరం నందు సంచరించును. ఉగాది నుండి సంవత్సర పర్యంతమూ రాహువు 6వ స్థానమైన మిథునం నందునూ, కేతువు 12వ స్థానమైన ధనుస్సు నందునూ సంచరించును. స్థితిగోచారము మధ్యమోన్నతముగా ఉన్నది. వేధగోచారము అనుకూలం. ఈ సంవత్సరం ఈ రాశివారు ప్రతిపనిలోనూ అనుకూలతలు పొందుతారు. కుటుంబ వ్యవహారములు యందు స్త్రీ మూలక వ్యధ ఉంటుంది. గతంలో ఏర్పడిన చిక్కు సమస్యలను అధిగమించగలుగుతారు. వృత్తి వ్యాపారములయందు గుర్తింపు లభిస్తుంది. ఆవేశ కావేషాలను అదుపులో ఉంచుకోవడం మంచిది. తామే అధికులమనే అహంకార తత్వం అలవడుతుంది. జీవితభాగస్వామి విషయమై అసహనాలను అదుపులో ఉంచుకోవాలి. స్థిరాస్తులను సమకూర్చుకునే పరిస్థితులు ఉంటాయి. శారీరక శ్రమకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. తల్లిదండ్రుల ఆరోగ్యం, స్వంత ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. వివాహాది శుభ కార్యములు స్వల్ప వివాదములతో పూర్తి అవుతాయి.

విద్యార్థులు : ప్రతి విషయంలో అవగాహనతో, ప్రణాళికా యుక్తంగా వ్యవహరించడం అవసరం. ఆలోచనలను ప్రభావితం చేసే వ్యక్తులకు, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండటం మంచిది. పరీక్షల ఫలితాల విషయంలో పునఃసమీక్ష మంచి ఫలితాలను ఇస్తుంది. ఆర్థికపరమైన సహకారములు లభిస్తాయి. ప్రభుత్వపర ప్రోత్సాహకాల గురించి ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. ఇంటర్‌మీడియట్ స్థాయి విద్యార్థులకు కుటుంబపరమైన సమస్యల కారణంగా ఏకాగ్రత భంగాలు ఉంటాయి. వాణిజ్య, వ్యాపార శాస్త్ర విద్యార్థులకు అత్యంత అనుకూలం. సాంకేతిక విద్యార్థులకు కొంత వ్యతిరేకత ఉంటుంది. వైద్య, ఔషధ, వ్యవసాయరంగాల వారికి ప్రతికూలం. దూరప్రాంత, విదేశీ ఉన్నత విద్యా అవకాశములలో ధరఖాస్తులోపాల కారణంగా వేచి ఉండే పరిస్థితి ఏర్పడవచ్చు.

ఉద్యోగులు : ఆర్థికపర అనుకూలతలతో అవకాశములు అందుబాటులో ఉన్నప్పటికీ, ఉపయోగించుకొనే చాకచక్యత కొరవడుతుంది. గత ఇబ్బందులను గుర్తుచేసుకుంటూ కాలయాపన చేస్తారు. దురభ్యాసాల బారిన పడే అకాశం కలదు. రెండవ ఆదాయమార్గాల విషయంలో ప్రతిష్టంభన ఏర్పడుతుంది. ప్రయివేటు ఉద్యోగులకు వృత్తిపరమైన విషయాలలో ఒత్తిడి అధికంగా ఉంటుంది. స్వంత విషయాలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం కారణంగా ఇబ్బందులు ఎదురు అవుతాయి. తాత్కాలిక సౌలభ్యతల కోసం, ముఖ్యమైన విషయాలను విస్మరిస్తారు. విదేశీ పర్యటనలూ, హామీలూ, మధ్యవర్తిత్వాల విషయంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం అవసరం. సహోద్యుగుల నుండి పరిపూర్ణ సహకారం లభిస్తుంది.

వ్యాపారం : ప్రతి విషయంలోనూ అవగాహనలేమి, నిర్లక్ష్యతత్వం బయటపడుతుంది. సాంకేతిక కారణాల కారణంగా ఆర్థిక సంస్థల నుండి అనుకున్న సమయానికి సహాయములు లభించవు. వ్యాపార విస్తృతి విషయంలో జాగ్రత్తలు అవసరం. షేర్లు, వంటి విషయాలలో ప్రారంభ అనుకూలతలు ఉంటాయి. స్థిరాస్తి లావాదేవీలు విషయంలో మోసాలకు గురయ్యే అవకాశం కలదు. రియల్ ఎస్టేటు వ్యాపారం అనుకూలం కాదు. ప్రభుత్వపరమైన కాంట్రాక్టులు నిర్వహిస్తున్నవారు పెట్టుబడుల కొరకు, అవసరాల కొరకు మిక్కిలి శ్రమపడవలసి వస్తుంది. సామాజికపరమైన, రాజకీయపరమైన మార్పుల ప్రభావం వ్యాపారుల మీద ఉంటుంది. కొత్త ప్రాజెక్టులు గురించిన ప్రయత్నాలను వాయిదా వేసుకోవడం మంచిది.

వ్యవసాయ రంగం : రెండు పంటల యందూ ఆర్థికలాభాలు ఉంటాయి. వర్షాధారిత పంటల విషయంలో శ్రద్ధ అవసరం. పంట చేతికి అందే సందర్భాలలో వాతావరణ అంతరాయాలు ఏర్పడవచ్చు. ప్రభుత్వపరమైన ప్రోత్సాహకాలు, పథకాలు నామమాత్రంగా అందుతాయి. స్థిరాస్తులను సమకూర్చుకొనే అవకాశం కలదు. కూరగాయలు, పండ్లు, మాంస ఉత్పత్తులు, నీటి ఉత్పత్తులు లాభదాయకంగా ఉంటాయి. వాణిజ్య, తైల సంబంధిత ఉత్పత్తుల విషయంలో నిపుణుల సలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. పంట భూములను విక్రయించాలనే ఆలోచనలను వాయిదా వేసుకోవడం మంచిది. సరిహద్దు, భూసంబంధిత వివాదముల మరల మొదలు అవుతాయి. కౌలుకు ఇచ్చే సందర్భాలలో భూస్వాములు మోసాలు బారినన పడే అవకాశం కలదు. పట్టుదలల వలన కాలయాపన జరుగుతుంది.

రాజకీయ రంగం : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. అహంకార పూరిత తత్వం కారణంగా ప్రజలకూ, కార్యకర్తలకూ దూరం అవుతారు. స్వంత సామాజిక వర్గాల నుండి కూడా వ్యతిరేకత ఎదురు అవుతుంది. ప్రత్యక్ష ఎన్నికలలో వర్గ రాజకీయాల కారణంగా అధిక ధన వ్యయం అవుతుంది. ఉన్నతశ్రేణి నాయకుల నుండి ఆదరణ తగ్గుతుంది. స్థబ్దుగా ఉన్న న్యాయ చట్టపరమైన విషయాలలో ప్రతికూలతలు మొదలు అవుతాయి. మహిళలకు కూడా అనుకూలం కాదు. ప్రతిపాదిత పదవులు లభించే అవకాశం కలదు. స్వంత వ్యాపార విషయాలలో కుటుంబ సభ్యుల నుండి వ్యతిరేకత ఏర్పడుతుంది. సామాజిక మాధ్యమాలలో ప్రసంగించే సందర్భాలలో అనాలోచిత వ్యాఖ్యలు ఇబ్బందులకు గురిచేస్తాయి.

సినిమా, టివి మీడియా రంగం : నూతన ప్రయత్నాలు ప్రారంభించడానికి అనుకూలంకాదు. కొత్త ప్రాజెక్టులు ఆర్థిక

నదుపాయాలు లేక అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితి ఉంటుంది. ప్రజాదరణ కలిగిన నటుల సమయం నులువుగా దొరకిందనే ఆలోచనలలో అప్పులు చేయడం శ్రేయస్కరంకాదు. వ్యాఖ్యాతలు, నటులూ, రచయితలకు, వ్యక్తిగత కారణాల వలన అవకాశములను కోల్పోతారు. యజమానుల ప్రాధాన్యత మారటంతో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉంటాయి. గాత్రదానం చేయువారికీ, సంగీత రంగాలవారికీ లాభదాయకంగా ఉంటుంది. రాజకీయ, సామాజిక మార్పుల ప్రభావం వృత్తి విషయాదుల మీదకూడ ఉండవచ్చు. పనితనం కన్నా పైరవీలకు ప్రాధాన్యత లభిస్తుంది.

స్త్రీలు : గ్రంధుల ఉత్తేజితాల అసమతుల్యత ప్రభావం మానసిక, శారీరక లక్షణాల మీద చూపుతుంది. ఇంటా, బయటా, ఆవేశపూరితంగా వ్యవహరించడం కారణంగా విమర్శలు ఎదుర్కొంటారు. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో అభిప్రాయాలను మార్చుకుంటారు. భర్తవైపు బంధువుల అనారోగ్యం ఆర్థిక ఒత్తిడులకు దారితీస్తుంది. భార్యాభర్తల విషయాలలో ఇతరుల జోక్యాన్ని నివారించడం మంచిది. వైద్య సలహాలతో, జీవనశైలి మార్పులతో ఋతుసంబంధిత సమస్యల నుండి బయటపడవచ్చు. సంతాన ఆరోగ్య విషయాదుల గురించి ఆందోళనలకు లోను అవుతారు. ఉద్యోగ, వ్యాపారాదుల యందు అనుకూలతలు ఉంటాయి. నూతన అవకాశముల గురించి ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. విదేశీ పర్యటనలూ, అవకాశములూ జాప్యతతో లభిస్తాయి. సాంకేతిక రంగ ఉద్యోగార్థులకు మంచి ఉపాధి లభిస్తుంది.

ఆరోగ్యం : మానసిక ఒత్తిడి, జీవనశైలి లోపాల కారణంగా సమస్యలు ఉత్పన్నం అవుతాయి అని గుర్తించడం మంచిది. లైంగిక గ్రంధుల ఉత్తేజితాల లోపం ఏర్పడే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంగా ఉన్న కండరాలు, కీళ్ళు ఎముకలకు సంబంధిత ఋగ్మతల నుండి బయటపడతారు. వాహన చోదకులు శిరస్త్రాణములను ఉపయోగించడం అవసరం. వాతావరణ మార్పుల ప్రభావం అధికంగా ఉంటుంది. ధమనులకు సంబంధించిన సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. మోతాదుకు మించి ఔషద వినియోగాలు, జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తాయి.

నక్షత్ర రీత్యా : 'ఉత్తర ఫల్గుణీ' నక్షత్రంవారికి అనుకూలం. ఆర్థికపరమైన సౌలభ్యతలు ఉంటాయి. రక్తసంబంధీకుల నుండి ఒత్తిడి అధికంగా ఉంటుంది. ఆరోగ్య విషయాదుల యందు శ్రద్ధ అవసరం. వీరు ప్రతి నిత్యం 'శ్రీసూక్తమ్' పారాయణ చేయడం మంచిది. 'శ్రవణా' నక్షత్రం వారికి అహంకార పూరిత, అనాలోచిత వ్యక్తిత్వం ఏర్పడకుండా జాగ్రత్తలు పడిన పక్షంలో అన్నింటా మంచి అనుభూతులు ఉంటాయి. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. వీరు ప్రతి శుక్రవారం లక్ష్మీసహస్రనామార్చనలో పాల్గొనడం మంచిది. 'ధనిష్టా' నక్షత్రం వారికి అన్నివిధాలుగా అనుకూలం. నూతన ప్రయత్నాల విషయంలో స్వల్ప ఆటంకాలతో అనుకూలతలు ఉంటాయి. కానీ చంచలత్వం అలవడే అవకాశం ఉంటుంది. వీరు ప్రతినిత్యం 'వాగ్వాదగణపతి' మంత్రాన్ని చదువుకోవడం మంచిది.

మాసవారీ ఫలితములు

ఏప్రియల్ 2019 : మాసారంభంలో ఆర్థిక లాభాలు ఉంటాయి. ఋణసదుపాయాల గురించి ప్రయత్నాలు చేసుకోవడానికి అనుకూలం. రక్తసంబంధీకుల నుండి ఒత్తిడి అధికంగా ఉంటుంది. అకాల భోజనాదులు ఎదురయ్యే అవకాశం కలదు. వృత్తివ్యాపారముల యందు పరిపూర్ణ అనుకూలతలు ఉంటాయి. ఉత్తరార్ధంలో స్వయంకృతాపరాధముల కారణంగా విమర్శలు ఎదురు అవుతాయి. ఆవేశకావేషాలను అదుపులో ఉంచుకోవడం మంచిది. కుటుంబ పెద్దల ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. విద్యార్థులకు అనుకూల పరిస్థితులు ఉంటాయి. వీసాల మంజూరు విషయాలు అనుకూలం. వాహనచోదకులు జాగ్రత్తలు పాటించడం అవసరం. **(అష్టమ చంద్ర - 15.04.2019 ఉ. 5-59 నుండి 17.04.2019 ఉ. 7.17 వరకు)**

మే 2019 : ఆర్థికపరమైన ఒత్తిడులు అధికం అవుతాయి. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించిన వాటిని అధిగమించవచ్చు. అకారణ కలహాలు, కుటుంబ సభ్యుల వ్యతిరేకత ఉంటుంది. వ్యాపార విషయాదుల యందు మార్పిడి సూచనీయం. ముఖవర్చస్సు తగ్గుతుంది. తల్లిదండ్రులవైపు నుండి పరిపూర్ణ సహకారం లభించినప్పటికీ, తరచూ అసౌకర్యానికి గురవుతూ ఉంటాయి. తమకు జరిగే ప్రతి పరిణామాలకు ఇతరులు దృష్టిదోషాలు కారణం అని నమ్మించే వ్యక్తులు తారసపడతారు. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. పరీక్షల సమయంలో కూడా వ్యాపకాల కారణంగా ఇబ్బందులు ఎదురు అవుతాయి. ప్రయాణ సందర్భాలలో ముఖ్యమైన వస్తువులు, పత్రాలు పోగొట్టుకునే అవకాశం కలదు. దూరప్రాంత రక్తసంబంధీకుల నుండి పూర్తిసహకారం లభిస్తుంది. నూతన వస్తు, వస్త్ర, ఆభరణాదులను సమకూర్చుకుంటారు. **(అష్టమ చంద్ర - 12.05.2019 ఉ. 11-54 నుండి 14.05.2019 మ. 2.28 వరకు)**

జూన్ 2019 : తమ ఆలోచనలే తమ శత్రువులు అని గుర్తించడం అవసరం. ఇష్టంలేని వ్యక్తులకు హాని జరగాలనే ఆలోచనలతో కాలయాపన జరుగుతుంది. కుటుంబ సభ్యుల పట్ల కూడా అకారణ ద్వేషాలను ఏర్పరచుకుంటారు. జారిపడటం లేదా దెబ్బతగలడం కారణంగా ఎముకలకు సంబంధించిన ఇబ్బందులు ఎదురుకావచ్చు. కాలక్షేపానికి చేసే వ్యాఖ్యల కారణంగా అపఖ్యాతి ఉంటుంది. స్వంత వ్యాపారాదులను నిర్వహిస్తున్న వారికి మంచి అవకాశములు అందుబాటులోకి వస్తాయి. తమ క్రింద పనిచేయువారి నుండి సహకారంలోపిస్తుంది. స్వయంకృషికి ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. విద్యార్థులకు అనుకూలం. ఉద్యోగులకు చలనాలు ఉండవచ్చు. **(అష్టమ చంద్ర - 08.06.2019 సా. 5.21 నుండి 10.06.2019 రా. 8.10 వరకు)**

జూలై 2019 : కోపావేశాలతో చేసే వ్యాఖ్యల కారణంగా ఇంటా, బయటా ఒత్తిడులు అధికం అవుతాయి. శారీరక శ్రమ అధికం అవుతుంది. జీవితభాగస్వామి ఆరోగ్యవిషయంలో శ్రద్ధ అవసరం. స్వంత ఔషద వినియోగాల వలన ఇబ్బందులు అధికం అవుతాయి. గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. రక్తపోటు సమస్యల కారణంగా ప్రసవ విషయాలలో ఇబ్బందులు ఎదురుకావచ్చు. విద్యార్థులకు అనుకూలం. మంచి కళాశాలలో ప్రవేశం లభిస్తుంది. ఉద్యోగ విషయాదులలో సహోద్యోగుల నుండి ఒత్తిడి అధికం అవుతుంది. ఇతరులకు ఆర్థిక హామీలు, మధ్యవర్తిత్వాలు అనుకూలంకాదు. సాంకేతిక ఆర్థిక బదలాయింపు విషయాలలో ఇబ్బందులు ఎదురవుతాయి. వాతావరణం కారణంగా ప్రయాణములు వాయిదాపడతాయి. **అష్టమ చంద్ర - 05.07.2019 రా. 12.17 నుండి 07.07.2019 రా. 1.47 వరకు)**

ఆగస్టు 2019 : భార్య ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. అపనిందలు ఎదుర్కొనవలసిన పరిస్థితులు ఉంటాయి. కోపతాపాలను, ఆవేశాలను అదుపులో ఉంచుకోవడం అవసరం. ప్రభుత్వాధికారులు, యజమానుల నుండి వ్యతిరేకత ఎదురు అవుతుంది. జరిమానాల బారినపడే అవకాశం కలదు. విద్యార్థులు అసాంఘీక విషయాలవైపు ఆకర్షితులు అయ్యే అవకాశం కలదు. దీర్ఘకాలిక పొదుపుచర్యలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. స్థిరాస్తి లావాదేవీలు అనుకూలిస్తాయి. ఎంతోకాలంగా ఎదురుచుస్తున్న ముఖ్యమైన అవకాశములు లాభిస్తాయి. విందు వినోదకార్యక్రమాలలో చోరుల బారిన పడే అవకాశం కలదు. వ్యవసాయ రంగాలవారికి అనుకూలం. **(అష్టమ చంద్ర - 02.08.2019 ఉ. 9.28 నుండి 04.08.2019 ఉ. 9.28 వరకు, మరలా 29.08.2019 రా. 8.11 నుండి 31.08.2019 రా 7.22 వరకు)**

సెప్టెంబరు 2019 : తల్లిదండ్రుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. ఆర్థికపరంగా లాభదాయకం. భావవ్యక్తీకరణలో స్పష్టత అవసరం అవుతుంది. కుటుంబ సభ్యుల మాటల కన్నా ఇతరులు మాటలు నమ్మే పరిస్థితి నుండి బయటపడటం మంచిది. విద్యార్థులకు నూతన అవకాశములు లభిస్తాయి. జీర్ణవ్యవస్థ, కాలేయానికి సంబంధించిన సమస్యలు ఉత్పన్నం కావచ్చు. ఉద్యోగవిషయాల యందు ఆర్థికలాభాలు ఉంటాయి. వాయిదా పద్ధతులలో స్థిరాస్తులను కొనుగోలు చేసే అవకాశం కలదు. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో ఒత్తిడి అధికంగా ఉంటుంది. సంతాన సాఫల్యతల గురించి ఎదురుచూస్తున్నవారికి శుభవార్తా శ్రవణాలు ఉంటాయి. **(అష్టమ చంద్ర - 26.09.2019 ఉ. 6.39 నుండి 28.09.2019 ఉ. 6.19 వరకు)**

అక్టోబరు 2019 : ఆర్థిక విషయాలలో కట్టుబాట్లు అవసరం. మోసపూరితంగా అప్పులు తీసుకునే వ్యక్తులు తారసపడతారు. జ్వర సంబంధిత లక్షణాలు ఉంటాయి. వృత్తి వ్యాపారాదుల యందు ఆర్థిక అనుకూలతలు ఉంటాయి. రెండవ ఆదాయ మార్గాలను ఏర్పరచుకుంటారు. ఉద్యోగార్థులకు దూరప్రాంతాలలో ఉపాధి లభిస్తుంది. షేర్లు వంటివి అనుకూలం కాదు. నూతన పరలింగ పరిచయాలు, సాన్నిహిత్యాలు ఉంటాయి. కాలక్షేప వ్యాపకాల ద్వారా గుర్తింపు లభిస్తుంది. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. కుటుంబ విషయాలలో బంధువుల ప్రమేయం నివారించడం మంచిది. **(అష్టమ చంద్ర - 23.10.2019 మ. 3.12 నుండి 25.10.2019 సా. 4.23 వరకు)**

నవంబరు 2019 : స్థాన చలనాలు సూచనీయం. నూతన ఉపాధి అవకాశములు లభిస్తాయి. అన్నివిధాలుగా అనుకూలం. నూతన పొదుపు చర్యలను ప్రారంభించుకోవచ్చు. గత అప్పులను తీర్చగలుగుతారు. నూతన వాహనాదులను సమకూర్చుకుంటారు. భక్తిభావం పెరుగుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలకై అధిక ధన వ్యయం అవుతుంది. ఆధ్యాత్మిక గురువులు తారసపడతారు. విద్యార్థులు తమ తత్వాన్ని అనుకూలంగా మార్చుకుంటారు. శారీరక వ్యాయామాల వైపు ఆకర్షితులు అయ్యే అవకాశం కలదు. స్నేహితుల సలహాలు లాభిస్తాయి. **(అష్టమ చంద్ర - 19.11.2019 రా. 9.22 నుండి 21.11.2019 రా. 12.03 వరకు)**

డిసెంబరు 2019 : ప్రతి విషయంలోనూ అనుకోని అవరోధాలు ఎదురు అవుతాయి. దూరప్రాంత విహార యాత్రలను వాయిదావేసుకోవడం మంచిది. స్త్రీ మూలక వృధలు ఉంటాయి. నూతన పరిచయాల పట్ల జాగ్రత్తలు అవసరం. దైవచింతన పెరుగుతుంది. దానధర్మాలు చేయాలనే తత్వం అలవడుతుంది. అనాలోచిత పనులకు, వ్యాఖ్యలకు దూరంగా ఉండటం అవసరం. సంతాన వ్యక్తిగత విషయాల గురించి అనవసర అపోహలను ఏర్పరచుకుంటారు. నూతన ఉద్యోగంలో మంచి గుర్తింపు లభిస్తుంది. వివాహాది శుభకార్యములు స్థిరపడతాయి. **(అష్టమ చంద్ర - 16.12.2019 రా. 2.47 నుండి 19.12.2019 ఉ. 5.39 వరకు)**

జనవరి 2020 : ఆర్థిక అనుకూలతలు ఉంటాయి. స్త్రీ మూలక ధనం లభిస్తుంది. సంతాన అభివృద్ధి ఆనందాన్ని కలిగిస్తుంది. విద్యార్థులకు అనుకూలం. నూతన ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి, ధరఖాస్తు చేసుకోవడానికీ అనుకూలం. శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. ఆకస్మిక నిర్ణయాల విషయంలో పునసమీక్ష అవసరం. ఇంటి నిర్వహణా ఖర్చులు అధికం అవుతాయి. శ్వాస సంబంధిత ఋగ్మతల నుండి బయటపడతారు. భార్యాభర్తల మధ్య అవగాహన, అంగీకారం కుదురుతాయి. యాదృచ్ఛిక పరిచయాల పట్ల జాగ్రత్తలు అవసరం. విశిష్ట వ్యక్తుల కలయిక ఉంటుంది. ప్రభుత్వ, బ్యాంకు పథకాలు అనుకూలిస్తాయి. **(అష్టమ చంద్ర - 13.01.2020 ఉ. 9.55 నుండి 15.01.2020 ఉ. 9.28 వరకు)**

ఫిబ్రవరి 2020 : ఆరోగ్య విషయాల యందు శ్రద్ధ అవసరం. రక్తపోటు వంటి ఋగ్మతలతో తరచూ శిరోవేదనను ఎదుర్కొంటారు. రక్తనాళముల సమస్యల విషయంలో వైద్యనిపుణుల సలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. రోగనిర్ధారణ పరీక్షల విషయంలో పునపరిశీలన అవసరం అవుతుంది. వృత్తి వ్యాపారాదుల యందు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. అధికారులతో సంభాషించే సందర్భాలలో జాగ్రత్తలు అవసరం. చిన్న పొరపాట్లకు భారీ మూల్యం చెల్లించే పరిస్థితులు ఉంటాయి. వాహన కొనుగోలు విషయాల యందు జాగ్రత్తలు అవసరం అవుతాయి. లైంగికపరమైన సమస్యల విషయంలో స్వంత ఔషద వినియోగం కూడదు. విద్యార్థులకు ఏకాగ్రత భంగాలు ఉంటాయి. **(అష్టమ చంద్ర - 09.02.2020 సా. 7.42 నుండి 11.02.2020 రా. 7-43 వరకు)**

మార్చి 2020 : మీరు చేస్తున్న పనులకు మంచి గుర్తింపు, గౌరవం లభిస్తాయి. అతి మంచితనం కూడా ఉద్యోగ భంగాలకు కారణం కావచ్చు. స్త్రీ సంబంధిత విషయాల ఒత్తిడికి గురిచేస్తాయి. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో ఆవేశపూరిత నిర్ణయాలు అనుకూలం కాదు. ఇతరుల గురించి వాస్తవ విరుద్ధంగా ఆలోచించి వారిపట్ల ద్వేషభావాన్ని ఏర్పరచుకుంటారు. విద్యార్థులకు అనుకూలం. స్వల్ప శ్రమతో మంచి ఫలితాలు లభిస్తాయి. ముఖ్యమైన పత్రాల తయారీ విషయంలో అవగాహనతో వ్యవహరించడం మంచిది. యధాలాపంగా చేసే సంతకాల కారణంగా భవిష్యత్తు ఇబ్బందుల సూచనీయం. అహంకార తత్వం నుండి బయటపడిన సందర్భాలలో ఉన్నత అవకాశములు అందుబాటులోకి వస్తాయి. **(అష్టమ చంద్ర - 08.03.2020 ఉ. 6.52 నుండి 10.03.2020 ఉ. 6.22 వరకు)**

11. కుంభ రాశి వారి ఫలితములు

చంద్ర నక్షత్రం : ధనిష్ఠ (3,4 పాదములు), శతభిషం (1,2,3,4 పాదములు) పూర్వాభాద్ర (1,2,3 పాదములు)

నామ నక్షత్రం : గూ,గే - ధనిష్ఠ (3,4 పాదములు), గో,సా,సీ,సు - శతభిషం (1,2,3,4 పాదములు) సే,సో,దా - పూర్వాభాద్ర (1,2,3 పాదములు)

ఆదాయం : 5 వ్యయం : 2 రాజ్యపూజ్యం : 5 అవమానం : 4

గ్రహసంచారము : ఉగాది నుండి 22.04.2019 వరకూ గురుడు 11వ స్థానమైన ధనుస్సు నందునూ, తదుపరి 04.11.2019 వరకూ 10వ స్థానమైన వృశ్చికం నందునూ, మరల 04.11.2019 నుండి 11వ స్థానమైన ధనస్సు నందునూ సంచరించును. శని ఉగాది నుండి 24.01.2020 వరకు 11వ స్థానమైన ధనస్సు నందునూ, తదుపరి 12వ స్థానమైన మకరం నందు సంచరించును. ఉగాది నుండి సంవత్సరపర్యంతమూ రాహూవు 5వ స్థానమైన మిథునం నందునూ, కేతువు 11వ స్థానమైన ధనస్సు నందునూ సంచరించును. స్థితిగోచారము అనుకూలంగా ఉన్నది. వేధగోచారము మిశ్రమంగా ఉన్నది. ఈ రాశివారికి ఈ సంవత్సరం మధ్యమోన్నతంగా ఉంటుంది. చిన్నచిన్న ప్రారంభ విఘ్నాలు తప్ప ప్రతి విషయంలోను అనుకూలతలు ఉంటాయి. శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. వివాహాది శుభకార్యములు స్థిరపడతాయి. రక్త సంబంధీకుల నుండి ఒత్తిడి అధికంగా ఉంటుంది. ఆరోగ్య విషయంలో అనవసర అపోహలు ఏర్పరచుకొని తీవ్ర ఒత్తిడికి లోను అవుతారు. స్థిరాస్తి లావాదేవీల విషయంలో జాగ్రత్తలు అవసరం. ఉద్యోగార్హులకు శుభవార్తా శ్రవణాలు ఉంటాయి. సంతాన సౌఖ్యతల గురించి ప్రయత్నాలు చేసుకోవడానికి అనుకూలం. అహంభావాన్ని ఆత్మగౌరవంగా భావించడం వలన ఇబ్బందులు ఉంటాయి. ఎదుటివారి లోపాలను మాత్రమే గుర్తించే స్థితి నుండి బయటబడటం అవసరం.

విద్యార్థులు : అనుకూల ఫలితాలు ఉంటాయి. నూతన విషయాదుల యందు ప్రవేశించడానికి అనుకూలం. పోటీ పరీక్షల యందు స్వల్పశ్రమతో మంచి ఫలితాలు సాధించగలుగుతారు. ఇతర విషయాల కారణంగా తరచూ ఆత్మన్యూన్యత భావానికి లోను అవుతారు. సంకల్పబలంతో వ్యవహరించడం మంచిది. వ్యక్తిగత ద్వేషంతో అధ్యాపకులు, ఉపాధ్యాయులు సాధిస్తున్నారు అనే భావం నుండి బయటపడటం అవసరం. ఫలితాల పునపరిశీలన కూడా అనుకూలం. విదేశీ ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి, వీసాలు గురించి ధరఖాస్తు చేసుకోవడానికి అనుకూలం. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. వ్యాయామ, క్రీడాకారులకు మంచి గుర్తింపు లభిస్తుంది.

ఉద్యోగులు : రాజకీయ కారణాల వలన ఇబ్బందులు ఎదుర్కొంటారు. తీవ్ర అభద్రతా భావంతో తీసుకునే నిర్ణయాల కారణంగా ఒత్తిడి అధికం అవుతుంది. ఐచ్ఛిక బదిలీలు జరిగే అవకాశం కలదు. కుటుంబపరమైన కార్యక్రమాలకు అధిక సమయం వృధా అవుతుంది. ప్రయివేటు రంగ ఉద్యోగులకు అనుకూల స్థాన చలనాలు ఉంటాయి. సహోద్యోగులతో సంభాషణలు విమర్శలకు దారిస్తాయి. సాఫ్ట్‌వేర్ రంగ ఉద్యోగులకు అనుకూలం. పూర్వపు బకాయిలు చేతికి అందుతాయి. విదేశీ ప్రయత్నాలు అనుకూలం. ఆర్థిక రంగాలకు సంబంధించిన వారికి ఆకస్మిక ఇబ్బందులు సూచనీయం. వైద్యరంగాల వారికి గుర్తింపు ప్రోత్సాహం లభిస్తుంది.

వ్యాపారం : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. నూతన ప్రాజెక్టుల విషయంలో ఒడిదుడుకులు ఎదురు అవుతాయి. వ్యాపార విస్తృతికి సంబంధించి ప్రయత్నాలు చేసుకోవడానికి అనుకూలం. ఆర్థిక సంస్థల ఋణసదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. ఆహార ఉత్పత్తులు, ప్లాస్టిక్, గృహోపకరణ వస్తువులు, చైన్ మార్కెటింగ్ రంగాల వారికి లాభదాయకం. సంతకాల పొరపాట్లు కారణంగా ముఖ్యమైన సందర్భాలలో బ్యాంకుల నుండి ఇబ్బందులు ఎదురుకావచ్చు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం. ఎగుమతులు, దిగుమతుల రంగాలవారికి ప్రతికూలం. షేర్ మార్కెటింగ్ రంగాల వారికి ప్రారంభ విఘ్నాలు ఉంటాయి. రాజకీయ, వాతావరణ కారణాలను కూడా విశ్లేషించుకొని షేర్లు కొనడం మంచిది. అధికృతను ప్రదర్శించకుండా తమ పని తాము చేసుపోయే తత్వం గలవారికి లాభదాయకం ఉంటుంది.

వ్యవసాయ రంగం : రెండు పంటల యందూ లాభాలను పొందుతారు. ఆర్థిక క్రమశిక్షణ అవసరం అవుతుంది. వాణిజ్య పంటల విషయంలో స్వంత నిర్ణయాలకు ప్రాధాన్యత ఇచ్చిన సందర్భాలో ఆర్థిక అనుకూలతలు ఉంటాయి. చిరు వ్యవసాయం చేయువారు, శ్రామికులకు ప్రభుత్వ పరమైన పథకాలు అందుబాటులోకి వస్తాయి. నూతన స్థిరాస్తి కొనుగోలు వ్యవహారములు అనుకూలిస్తాయి. వాతావరణ మార్పుల కారణంగా కూరగాయాలు, పండ్లు తదితరములలో దిగుబడి తగ్గుతుంది. దాణా నాణ్యత లోపాల కారణంగా చేపలు, రొయ్యలు చెరువుల యందు పంట నష్టం జరిగే అవకాశములు కలవు. కౌలు వ్యవసాయదారులకు నామమాత్రపు మిగులు ఉంటుంది.

రాజకీయ రంగం : అన్ని విధాలుగా అనుకూలం. సమయానుకూల నిర్ణయాలు తీసుకోగలుగుతారు. ప్రత్యక్ష ఎన్నికలలో అధిక ధన వ్యయం అవుతుంది. అధినాయకత్వం నుండి వ్యతిరేకత ఉండే అవకాశం కలదు. అనుచరవర్గం, సామాజిక వర్గం నుండి పూర్తి సహకారం లభిస్తుంది. రాజకీయ గురువులతో విభేదాలు ఏర్పడవచ్చు. కుటుంబ వ్యాపారాదులు, రెండవ ఆదాయ మార్గాలు అనుకూలం. న్యాయ చట్టపరమైన సమస్యలను అధికమించగలుగుతారు.

సినిమా, టివి మీడియా రంగం : రచయితలకు, పాత్రికేయులకు అనుకూలంకాదు. ఆకస్మికంగా చేదు అనుభవాలు ఎదురుఅవుతాయి. కళాకారులకు, వ్యాఖ్యాతలకు మంచి గుర్తింపు లభిస్తుంది. నూతన ప్రాజెక్టులను ప్రారంభించుకోవడానికి అనుకూలం. ప్రారంభించినవి త్వరగా పూర్తి అవుతాయి. గాత్రదానం చేయువారికీ, సంగీత రంగాల వారికి ఆర్థికపరమైన అనుకూలతలతో అవకాశములు లభిస్తాయి. ప్రింటింగ్, పబ్లికేషన్స్ రంగాలవారికి ప్రోత్సాహం ఉంటుంది. కానీ ప్రభుత్వ పరమైన సౌలభ్యతలు లభించవు. దూరప్రాంత ప్రయాణ సందర్భాలలో వివాదముల బారినపడే అవకాశం కలదు. స్థిరాస్తులను సమకూర్చుకుంటారు.

స్త్రీలు : అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుంది. వివాహాది శుభకార్యములు నెరవేరుతాయి. ఆత్మస్తుతి, పరనింద తత్వం నుండి బయటపడటం అవసరం. సంతాన సాఫల్యతలు ఉంటాయి. దూరప్రాంతాలలో ఉన్నత ఉపాధి అవకాశములు, విద్యా అవకాశములు లభించుతాయి. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో కుటుంబ సభ్యుల మద్దతు లభిస్తుంది. నూతన పరిచయాల విషయంలో స్థిర అభిప్రాయానికి రావడం అనుకూలంకాదు. కుటుంబ ఆర్థిక భారాన్ని మోయవలసి వస్తుంది. ఇతరుల వ్యక్తిగత విషయాల గురించిన వ్యాఖ్యలు ఇబ్బందులను గురిచేస్తాయి. దీర్ఘకాలిక వ్యక్తిగత ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. సామాజిక కార్యక్రమాల వైపు ఆకర్షితులు అవుతారు.

ఆరోగ్యం : మేహ సంబంధిత ఋగ్మతలు ఏర్పడవచ్చు. ఆరోగ్యనియమాలలో మార్పుల కారణంగా జీర్ణవ్యవస్థ లోపాలు ఉంటాయి. గతంలో ఏర్పడిన నరాలు, కీళ్ళకు సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. సముద్రతీరప్రాంత వాసులకు, శ్వాస సంబంధిత, చర్మ సంబంధిత సమస్యలు ఏర్పడే అవకాశం కలదు. రోగనిర్ధారణా పరీక్షల విషయంలో జాగ్రత్తలు అవసరం. వాహనచోదకులకు ప్రమాదాల కారణంగా కండరాల సమస్యలు ఏర్పడే అవకాశం కలదు. స్త్రీలకు ఏర్పడిన ఋతు సమస్యల నుండి బయటపడతారు. శారీరక బరువు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. చర్మలేపనాలు, సౌందర్య ప్రక్రియలకు ఎలర్జీ సమస్యలు ఉత్పన్నం కావచ్చు.

నక్షత్ర రీత్యా : 'ధనిష్ఠా' నక్షత్రంవారికి అన్నింటా అనుకూలం. వ్యవహార జయం ఉంటుంది. స్థిరాస్తుల కొనుగోలు వ్యవహారముల యందు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. నూతన ఉద్యోగప్రాప్తి ఉంటుంది. వీరు ప్రతినిత్యం దుర్గాదేవి ఆరాధన చేయటం మంచిది. శతభిషా నక్షత్రం వారికి స్త్రీ మూలక వృధలు ఉంటాయి. ఆర్థిక అనుకూలతలు ఉన్నప్పటికీ, ఏదో ఒక కొరత బాధిస్తూ ఉంటుంది. కుటుంబ వ్యవహారాల విషయంలో శ్రద్ధ అవసరం. వీరు ప్రతినిత్యం "సుబ్రహ్మణ్య ఆరాధనం" చేయడం మంచిది. పూర్వాభాద్ర వారికి అతిశయ లక్షణాలు పెరుగుతాయి. డాంబికాలకు అధిక ధన వ్యయం అవుతుంది. తొందరపాటు వ్యాఖ్యలకు దూరంగా ఉండటం మంచిది. వీరు ప్రతి నిత్యం వటయక్షిణీ మంత్రాన్ని జపించడం అనుకూలం.

మాసవారీ ఫలితములు

ఏప్రియల్ 2019 : ఏకపక్షంగా ఆలోచించే తత్వం కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదురు అవుతాయి. సోదర వర్గం నుండి అపవాదులు ఉంటాయి. స్వయంకృతాపరాధముల కారణంగా స్త్రీ మూలక మానసిక ఒత్తిడి ఉంటుంది. ఈ మాసం అంతా మౌనంగా వ్యవహించడం అవసరం. ఉద్యోగులకు ఆర్థిపరమైన అనుకూలతలు ఉంటాయి. ఐచ్ఛిక బదిలీల గురించి ప్రయత్నాలు ప్రారంభించుకోవచ్చు. విద్యార్థులకు అనుకూలం. జాతీయస్థాయి పోటీ పరీక్షల యందు మంచి ఫలితాలను పొందగలుగుతారు. ఆవేశపూరిత తత్వం కారణంగా ముఖ్యమైన అవకాశములు తప్పిపోయే సందర్భాలు ఉంటాయి. **(అష్టమ చంద్ర - 17.04.2019 ఉ. 7-17 నుండి 19.04.2019 ఉ. 8.25 వరకు)**

మే 2019 : అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుంది. ఉల్లాసంగా ప్రతి విషయాన్ని నిర్వర్తించ గలుగుతారు. ఆర్థిక సౌలభ్యతలు ఉంటాయి. అభద్రతా భావం, ఆత్మన్యూన్యతా భావాల కారణంగా వివాదములను కొనితెచ్చుకుంటారు. పరలింగ వ్యక్తుల వ్యవహారశైలి ఇబ్బందులకు దారితీస్తుంది. చరవాణి, సామాజిక మాధ్యమాల వినియోగం కారణంగా అపోహలు పెరుగుతాయి. ఉద్యోగులకు అనుకూలం. విద్యార్థులు పరీక్షల సమయంలో ఏకాగ్రతలను కోల్పోతారు. స్త్రీలకు కుటుంబపరమైన ఒత్తిడి అధికంగా ఉంటుంది. సంతానం ద్వారా శుభవార్తా శ్రవణాలు ఉంటాయి. విదేశీ ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. **(అష్టమ చంద్ర - 14.05.2019 మ. 2-28 నుండి 16.05.2019 సా. 4.57 వరకు)**

జూన్ 2019 : ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం అవుతుంది. ఎలర్జీ సంబంధిత ఋగ్మతలు ఏర్పడే అవకాశం కలదు. దూరప్రాంత విహారయాత్ర సందర్భాలలో జాగ్రత్తలు అవసరం. ప్రతి విషయంలోనూ కటుంబ సభ్యుల విమర్శలు ఉంటాయి. ఉద్యోగ విషయాదుల యందు అధికారుల ఒత్తిడి అధికంగా ఉంటుంది. విద్యార్థులు దురభ్యాసాలపట్ల ఆకర్షితులు కాకుండా నియంత్రించుకోవడం అవసరం. వ్యాపార రంగాల వారికి అనుకూలం. అప్పుల బాధల నుండి బయటపడతారు. నూతన వాహన కొనుగోలు అవసరాలు ఏర్పడతాయి. కుటుంబ వ్యవహారాలలో తీరికలేకుండా గడుపుతారు. స్త్రీలు ఆవేశపూరిత తత్వానికి లోనయ్యే అవకాశం కలదు. **(అష్టమ చంద్ర - 10.06.2019 రా. 8.10 నుండి 12.06.2019 రా. 11.21 వరకు)**

జూలై 2019 : అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుంది. నూతన ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. గతంలో ఏర్పడిన అప్పుల సమస్యల నుండి బయటపడతారు. విద్యార్థులకు అత్యంత అనుకూలం. దూరప్రాంతాలలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో ప్రవేశం లభిస్తుంది. కుటుంబపరమైన చికాకులు నుండి పూర్తిగా బయటపడతారు. జీవనశైలిలో మార్పులు ఉంటాయి. వ్యాపార రంగాల వారికి అనుకూలం. విదేశీ ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి,. ధరఖాస్తు చేసుకోవడానికి అనుకూలం. సంతాన సాఫల్యతలు ఉంటాయి. సంతాన విద్యా, అభివృద్ధి విషయాల నిమిత్తం అధిక ధనవ్యయం అవుతుంది. **(అష్టమ చంద్ర - 07.07.2019 రా. 1.47 నుండి 09.07.2019 రా. 4.45 వరకు)**

ఆగస్టు 2019 : జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. ఆవేశ కావేషములను అదుపులో ఉంచుకోవడం మంచిది. తొందపాటు వ్యాఖ్యల కారణంగా దగ్గరి బంధువుల వ్యతిరేకతను ఎదుర్కొంటారు. వ్యక్తిగత విషయాలలో గోప్యత అవసరం అవుతుంది. అనాలోచితంగా చేసే పనుల ద్వారా ధన వ్యయం అవుతుంది. సంతాన వ్యక్తిగత విషయాల గురించి ఆందోళన అధికం అవుతుంది. ఉద్యోగులకు అనుకూల స్థల మార్పులు, బదిలీలు ఉండవచ్చు. ఔషద వినియోగాదుల యందు శ్రద్ధ అవసరం. రద్దీ ప్రాంతాలలో చోరుల బారిన పడే అవకాశం కలదు. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. **(అష్టమ చంద్ర - 04.08.2019 ఉ. 9.28 నుండి 06.08.2019 ఉ. 11.01 వరకు)**

సెప్టెంబరు 2019 : ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. మేహ సంబంధిత లక్షణాలు ఉంటాయి. నిర్లప్తతాధోరణి కారణంగా ఉద్యోగ విషయాదుల యందు అపశృతులు ఎదురు అవుతాయి. అధికారుల నుండి ఒత్తిడి అధికం అవుతుంది. వ్యాపారులకు ప్రభుత్వపరమైన ఇబ్బందులు ఏర్పడవచ్చు. విద్యార్థులు మితిమీరిన ఉత్సాహంతో చేసే పనుల కారణంగా తీవ్ర విమర్శలను ఎదుర్కొంటారు. మాదక(ద్రవ్యాలపట్ల ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. పరలింగ వ్యక్తులతో సంభాషించే సందర్భాలలో జాగ్రత్తలు అవసరం. శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. **(అష్టమ చంద్ర - 31.08.2019 రా. 722 నుండి 02.09.2019 రా. 7.24 వరకు, మరళా 28.09.2019 ఉ. 6.19 నుండి 30.09.2019 ఉ. 5.44 వరకు)**

అక్టోబరు 2019 : జ్వర సంబంధిత లక్షణాలు ఉంటాయి. బడలిక అధికంగా ఉంటుంది. అపవాదులను ఎదుర్కొనే పరిస్థితులు ఉంటాయి. సంతాన విషయాదుల గురించి అధిక ధన వ్యయం అవుతుంది. కుటుంబంలో పెద్దవారి అనారోగ్యం ఒత్తిడికి దారితీస్తుంది. స్త్రీ మూలక వ్యధలు అధికంగా ఉంటాయి. నూతన పరిచయాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ కాలయాపన చేస్తారు. భావవ్యక్తీకరణలో జాగ్రత్తలు అవసరం. గర్భిణీ స్త్రీలు వైద్యసలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. నరాల సమస్యల కారణంగా కళ్ళు తిరగడం లాంటి సమస్యలు ఉత్పన్నం కావచ్చు. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. **(అష్టమ చంద్ర - 25.10.2019 సా. 4.23 నుండి 27.10.2019 రా. 4.31 వరకు)**

నవంబరు 2019 : ఆకస్మిక ప్రయాణములు తటస్థపడవచ్చు. ప్రతి విషయంలో అనుకూలతలు ఉంటాయి. వివాహాది శుభకార్యములు అనుకూలిస్తాయి. నూతన పరిచయాల విషయంలో జాగ్రత్తలు అవసరం. వివాహాది శుభకార్యములు స్థిరపడతాయి. వ్యాపార విషయాదుల యందు ఆర్థిక సంస్థల సహాయం లభించడంతో వ్యాపార విస్తృతి గురించి ప్రయత్నించుతారు. స్త్రీ సంతాన మూలక ఒత్తిడులు ఉంటాయి. విద్యార్థులు దురభ్యాసాల బారిన పడే సందర్భాలు ఉండవచ్చు. జూదక్రీడ వంటి విషయాలకు దూరంగా ఉండటం మంచిది. విదేశీ ప్రయత్నాలకు అనుకూలం శరీర కాంతి, ముఖ వర్చస్సు తగ్గుతాయి. **(అష్టమ చంద్ర - 21.11.2019 రా. 12.00 నుండి 23.11.2019 రా. 1.45 వరకు)**

డిసెంబరు 2019 : ఉద్యోగప్రాప్తి ఉంటుంది. దూరప్రాంత విద్యా అవకాశములు లాభిస్తాయి. శుభకార్యములను నిర్వర్తిస్తారు. పూర్వపు బకాయిలు వసూలు అవుతాయి. ఐచ్ఛిక బదిలీలు జరిగే అవకాశం కలదు. వ్యాపార రంగాల వారికి అనుకూలం. ప్రభుత్వపరమైన సహాయములు, ప్రోత్సాహకాలు లభిస్తాయి. స్త్రీలకు కొంత వ్యతిరేకత ఉంటుంది. ఇతరుల జీవనశైలితో పోల్చుకోవడం కారణంగా తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటారు. దైవచింతన,. ఆధ్యాత్మక విషయాదులపట్ల శ్రద్ధ పెరుగుతుంది. విశిష్ట వ్యక్తుల కలయిక ఉంటుంది. కోపావేశముతో భావవ్యక్తీకరణ దోషాలు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. **(అష్టమ చంద్ర - 19.12.2019 ఉ. 5.39 నుండి 21.12.2019 ఉ. 8.28 వరకు)**

జనవరి 2020 : చంచల మనస్థత్వం ఏర్పడుతుంది. దగ్గరి మిత్రుల నుండి ఆర్థికపరమైన ఒత్తిడి అధికం అవుతుంది. సంతాన మూలక ఖర్చులు పెరుగుతాయి. నూతన ఆధ్యాత్మిక దీక్షలను ప్రారంభిస్తారు. ఇంటిలో పండుగ వాతావరణం నెలకొంటుంది. నూతన వస్తు వాహనాదులను సమకూర్చుకుంటారు. ప్రయాణ సందర్భాలలో అనారోగ్య సూచనలు కలవు. నూతన వ్యాపార విషయాదులపట్ల ఆకర్షితులు అవుతారు. ఋణ సంస్థల నుండి పూర్తి ధన సహాయం లభిస్తుంది. తల్లి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. గృహ అలంకరణ మార్పుల నిమిత్తం అధిక ధన వ్యయం అవుతుంది. విద్యార్థులకు అన్నింటా అనుకూలం. శ్రమకు తగిన ఫలితం ఉంటుంది. **(అష్టమ చంద్ర - 15.01.2020 ఉ. 11.28 నుండి 17.01.2020 మ. 1.49 వరకు)**

ఫిబ్రవరి 2020 : మానసిక ఒత్తిడి అధికంగా ఉండటంతో సరయిన నిర్ణయాలు తీసుకోరు. సమాచారలోపం, అన్వయించుకోవడంలో అపార్థాల కారణంగా దగ్గరి మిత్రుల గురించి అపార్థం చేసుకునే అవకాశములు ఉంటాయి. విందు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. అనారోగ్య సమస్యలను అధిగమించ గలుగుతారు. వ్యాపార విస్తృతి గురించి ప్రయత్నాలు అనుకూలిస్తాయి. పదోన్నతులకై ఉద్యోగులు ప్రయత్నించవచ్చు. నేత్ర సంబంధిత ఋగ్మతలు కారణంగా తలనెప్పి బాధలు ఉంటాయి. సంతాన అవసరాల నిమిత్తం దూరప్రాంత, విదేశీ పర్యటనలు ఉండవచ్చు. పోటీ పరీక్షలకు తయారు అవుతున్న విద్యార్థులకు అనుకూల సమాచారం లభిస్తుంది. **(అష్టమ చంద్ర - 11.02.2020 రా. 7.43 నుండి 13.02.2020 రా. 8-22 వరకు)**

మార్చి 2020 : నన్మానాలు, గుర్తింపులు లభిస్తాయి. విమర్శించిన వారి నుండే ప్రసంశలు లభిస్తాయి. విద్యార్థులకు లాభదాయకం. నూతన విషయాదులపట్ల ఆకర్షితులు అవుతారు. వివాహాది శుభకార్యములు స్థిరపడతాయి. గతంలో ఏర్పడిన అనారోగ్య సమస్యల నుండి బయటపడతారు. వింత మానసిక ప్రవృత్తి పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఆర్థిక సంస్థల నుండి తాఖీదులు ఎదురవుతాయి. వ్యాపార విస్తృతికి సంబంధించిన నిర్ణయాలను వాయిదా వేసుకోవడం మంచిది. భ్రమలను నిజాలుగా భావించే తత్వం నుండి బయటపడటం మంచిది. స్త్రీలకు కుటుంబపరమైన వ్యతిరేకత ఉంటుంది. **(అష్టమ చంద్ర - 10.03.2020 ఉ. 6.22 నుండి 12.03.2020 ఉ. 5.35 వరకు)**

12. మీన రాశి వారి ఫలితములు

చంద్ర నక్షత్రం : పూర్వాభాద్ర (4వ పాదము) ఉత్తరాభాద్ర (1,2,3,4 పాదములు) రేవతీ (1,2,3,4 పాదములు)

నామ నక్షత్రం : దీ - పూర్వాభాద్ర (4వ పాదము), దూ,ఞ,ఝ, ధా -

ఉత్తరాభాద్ర (1,2,3,4 పాదములు) దే,దో,చా,చి - రేవతి (1,2,3,4 పాదములు)

ఆదాయం : 2 వ్యయం ని 8 రాజ్యపూజ్యం : 1 అవమానం : 7

గ్రహసంచారము : ఉగాది నుండి 22.04.2019 వరకూ గురుడు 10వ స్థానమైన ధనుస్సు నందునూ, తదుపరి 04.11.2019 నుండి 9వ స్థానమైన వృశ్చికం నందునూ, మరల 04.11.2019 నుండి 10వ స్థానమైన ధనస్సు నందునూ సంచరించును. శని ఉగాది నుండి 24.01.2020 వరకు 10వ స్థానమైన ధనస్సు నందునూ, తదుపరి 11వ స్థానమైన మకరం నందు సంచరించును. ఉగాది నుండి సంవత్సర పర్యంతమూ రాహువు 4వ స్థానమైన మిథునం నందునూ, కేతువు 10వ స్థానమైన ధనస్సు నందునూ సంచరించును. స్థితిగోచారము సామాన్యముగా, వేధగోచారము మధ్యమోన్నతంగాను ఉన్నది. ఈ రాశివారికి ఈ సంవత్సరం అన్నివిధాలుగా లాభదాయకంగా ఉంటుంది. వివాహాది శుభకార్యములు ఫలిస్తాయి. పునర్వివాహ ప్రయత్నాలలో ఉన్నవారు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. స్థిరాస్తులను, వాహనాదులు సమకూర్చుకుంటారు. కోర్టు సంబంధిత వ్యవహారములు అనుకూలిస్తాయి. అహంకార పూరిత ధోరణి ప్రబలే అవకాశం ఉంటుంది. ఆత్మస్తుతి, పరనింద తత్వం నుండి బయటపడటం మంచిది. కుటుంబంలో వయస్సులో చిన్నవారి ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం అవుతుంది. స్థిరాస్తి లావాదేవీల విషయంలో స్థబ్దత చోటుచేసుకుంటుంది. ప్రతిపనీ ప్రారంభించడానికి తెలియని భయం వెంటాడుతుంది.

విద్యార్థులు : అన్ని విధాలుగా అనుకూలం. స్వల్ప ప్రయత్నంలో ఉన్నత ఫలితాలు సాధించగలుగుతారు. క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఉద్యోగప్రాప్తి ఉంటుంది. విదేశీ, దూరప్రాంత ఉన్నత విద్యా అవకాశముల గురించి ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో తీవ్ర ఒత్తిడి ఉంటుంది. సహోద్యోగుల నుండి పరిపూర్ణ సహకారం లభిస్తుంది. వైద్య, ఔషధ రంగాలవారికి అనుకూలం. సాఫ్ట్‌వేర్ రంగాలవారికి మిశ్రమ ఫలితాలు, కామర్స్, న్యాయ సంబంధిత విద్యార్థులకు సామాన్య ఫలితాలు ఉంటాయి. జాతీయస్థాయి పోటీ పరీక్షలలో మంచి అవకాశములు లభిస్తాయి.

ఉద్యోగులు : ప్రభుత్వ ఉద్యోగులకు ఐచ్ఛిక బదిలీలు, పదోన్నతులు జరిగే అవకాశం కలదు. అదనపు బాధ్యతలు తీసుకోవలసి ఉంటుంది. కుటుంబ అవసరాలకు తగిన ధన సహాయం లభిస్తుంది. రెండవ ఆదాయ మార్గాలు వివాదస్పద మవుతాయి. బోధనా రంగాలవారికి మంచి అవకాశములు, గుర్తింపు లభిస్తాయి. నూతన పొదుపుచర్యలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. ఆర్థిక నిపుణులకు, సాఫ్ట్‌వేర్ రంగ ఉద్యోగులకు కొంత విరామం తరువాత మరల నూతన ఉపాధి అవకాశములు లభిస్తాయి. రాజకీయ కారణాల వలన వీసాల మంజూరు, పొడిగింపు తదితరాలలో జాప్యత చోటుచేసుకుంటుంది. ముఖ్యమైన యదాలాప సంతకాల విషయంలో జాగ్రత్తలు అవసరం.

వ్యాపారం : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ముఖ్యమైన అవకాశములు చేజార్చుకుంటారు. సమయస్ఫూర్తిగా వ్యవహరించడం మంచిది. ఎదుగుతున్న కొద్ది ఒదిగి ఉండే తత్వం గలవారికి చక్కటి అనుకూలతలు, ఆర్థిక సంస్థల నుండి పరిపూర్ణ సహాయములు లభిస్తాయి. గతంలో ఏర్పడిన చిక్కు సమస్యలను అధిగమించగలుగుతారు. వ్యాపార విస్తృతి గురించి ప్రయత్నాలకు అనుకూలం. నూతన వ్యాపార ఆరంభకులకు షేర్లు, స్పెక్యులేషన్స్, ఫీచర్స్ వంటివి అనుకూలిస్తాయి. ధార్మిక చింతన పెరుగుతుంది.

వ్యవసాయ రంగం : రెండు పంటల యందూ అనుకూల ఫలితాలు ఉంటాయి. పురుగు మందులను వినియోగించే సందర్భాలలో జాగ్రత్తలు అవసరం. వాణిజ్య పంటలు లాభదాయకంగా ఉంటాయి. ధాన్య ఉత్పత్తులకు సంబంధించి మిశ్రమ ఫలితాలు ఉంటాయి. పొగాకు, తైల సంబంధిత పంటల విషయంలో ప్రారంభంలోనే లాభాలు ఉంటాయి. శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. కేవలం వ్యవసాయ వృత్తిగలవారికి లాభదాయకం. రెండవ ఆదాయ మార్గంగా వ్యవసాయం చేయువారికి ప్రభుత్వపరమైన ఇబ్బందులు ఉంటాయి. న్యాయచట్టపరమైన వివాదాలు పరిష్కారం అవుతాయి. జల, మాంస ఉత్పత్తుల విషయంలో ఇబ్బందులు సూచనీయం.

రాజకీయ రంగం : వ్యక్తిగత రహస్యాలు బహిర్గతం అవుతాయి. కొత్త న్యాయచట్టపరమైన సమస్యలు ఏర్పడతాయి. గుర్తింపు పొందిన పార్టీల నుండి ఆహ్వానాలు లభిస్తాయి. అధినాయకత్వం నుండి కూడా పరిపూర్ణ హామీలు లభిస్తాయి. కానీ పార్టీలు మారటం అనుకూలంకాదు. కార్యకర్తల నుండి సహకారం లభిస్తుంది. స్వంత సామాజిక వర్గం నుండి వ్యతిరేకత ఉంటుంది. స్వల్ప ఆధిక్యంతో పదవులు లభిస్తాయి. ఉత్తరార్ధంలో ప్రతిపాదిత పదవుల గురించి ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. మహిళలకు విశేష గుర్తింపు లభిస్తుంది. న్యాయ, చట్టపరమైన సమస్యల నుండి బయటపడతారు.

సినిమా, టివి మీడియా రంగం : కళాకారులకు, వ్యాఖ్యాతలకు, సాంకేతిక నిపుణులకు లాభదాయకం. ప్రోత్సాహకాలు లభిస్తాయి. పెట్టుబడిదారులకు, ప్రకటనా నిర్వాహకులకు, పంపిణీదారులకు, ఇబ్బందికరం. ప్రభుత్వపరమైన ఇబ్బందులు కారణంగా నూతన ప్రాజెక్టులు ఆటంకాలు ఎదుర్కొంటాయి. అభిజాత్యం కారణంగా ముఖ్యమైన అవకాశములను చేజార్చుకుంటారు. పాత్రికేయులకు లాభదాయకంగా ఉంటుంది. కొత్త ప్రదేశాలలో మంచి ఉపాధి అవకాశములు లభిస్తాయి.

పూర్తయిన చిత్రాల విషయంలో జాగ్రత్తతో ఉపగ్రహ హక్కుల అనుకూలతలు ఉంటాయి.

స్త్రీలు : చంచల తత్వం నుండి బయటపడటం అవసరం. చిన్న విషయాలకే తీవ్ర వ్యాఖ్యలు చేయడం వలన ఇబ్బందులు ఎదురుఅవుతాయి. కుటుంబ సభ్యుల నుండి పూర్తి సహకారం లభిస్తుంది. మధ్యవయస్సు స్త్రీలకు అనుకూలంకాదు. గ్రంథుల ఉత్తేజితాల మార్పు కారణంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటారు. నూతన పరిచయాలు ఏర్పడతాయి. ప్రభావిత అయ్యే అవకాశం కలదు. మితిమీరిన శుభ్రత, ఆధ్యాత్మిక లక్షణాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. హేతబద్ధంగా ఆలోచిస్తూనే, వింత నిర్ణయాలు తీసుకుంటారు. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో అభిప్రాయాలను మార్చుకుంటారు. ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ప్రభుత్వ పోటీ పరీక్షలలో మంచి గుర్తింపు లభిస్తుంది. సంతానసాఫల్యతలకు అనుకూలం.

ఆరోగ్యం : శిరో సంబంధిత ఋగ్మతలు ఉంటాయి. అతి నిద్ర, బద్దక తత్వం అలవడే అవకాశం ఉన్నది. కంటి చూపు విషయంలో వైద్యసలహాలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. కుటుంబ సభ్యుల వ్యతిరేకత వలన మానసిక ఒత్తిడి అధికంగా ఉంటుంది. జీర్ణవ్యవస్థ, పునురుత్పత్తి వ్యవస్థలలో ఇబ్బందులు ఎదురుకావచ్చు. స్వంత ఔషద వినియోగాదులు అనుకూలంకాదు. అలంకర వస్తువులు, రసాయనాల మిళితమైన చర్మ లేపనాల ద్వారా ఎలర్జీలు మొదలయ్యే అవకాశం కలదు. శరీర చివరి భాగాలలో స్పర్శలోపాలు, గాయాలు ఏర్పడే అవకాశం కలదు. సర్వైకల్ స్పాండిలైటిస్ లక్షణాల నుండి ఉపశమనం లభిస్తుంది.

నక్షత్ర రీత్యా : 'పూర్వాభాద్ర' నక్షత్రంవారికి అశాంతి, మానసిక ఒత్తిడి అధికంగా ఉంటాయి. ఆర్థికపరమైన ఒత్తిడులు అధికం. ఉద్యోగ అనుకూలతలు ఉంటాయి. తీరికలేకుండా గడిపే పరిస్థితులు ఉంటాయి. వీరు ప్రతినిత్యం 'హనుమంతుని' స్తోత్రాలు చదవడం మంచిది. ఉత్తరాభాద్ర వారికి అనుకూలం. ఆర్థికపర స్థిరత్వం ఏర్పడుతుంది. ఆవేశకావేషాలను అదుపులో ఉంచుకోవడం మంచిది. దగ్గరి బంధువుల అనారోగ్యం వలన బాధ్యతలు పెరుగుతాయి. వీరి ప్రతినిత్యం వైష్ణవ దేవాలయాలను సందర్శించడం మంచిది. 'రేవతీ' నక్షత్రం వారికి బద్దకపు తత్వం అలవడుతుంది. అభిజాత్య లక్షణాలు నుండి బయటపడటం అవసరం. స్థిరాస్తులను సమకూర్చుకుంటారు. వీరు ప్రతినిత్యం 'త్రైలోక్యమోహనకర గణపతి' మంత్రాన్ని జపించడం మంచిది.

మాసవారీ ఫలితములు

ఏప్రియల్ 2019 : ఆరోగ్య విషయాదుల యందు శ్రద్ధ అవసరం. వాతావరణ మార్పుల కారణంగా శరీర ఉష్ణోగ్రతలు, తలనెప్పి పెరిగే అవకాశం కలదు. ఆర్థికపరమైన అంశాలు అనుకూలం. కుటుంబ వ్యక్తుల ప్రవర్తన కారణంగా మానసిక ఒత్తిడి అధికంగా ఉంటుంది. బద్ధకం తత్వం నుండి బయటపడటం అవసరం. విద్యార్థులకు లాభదాయకం. నూతన అవకాశములు లభిస్తాయి. ఆర్థిక బకాయిలు వసూలు విషయంలో తీవ్ర శ్రమ అవసరం అవుతుంది. పూర్వార్జితాలు, పిత్రార్జితాలు చేతికి అందే సందర్భాలు ఉంటాయి. వివాహాది శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. సంతాన మూలక ఖర్చులు అధికం అవుతాయి. **(అష్టమ చంద్ర - 19.04.2019 ఉ. 8-25 నుండి 21.04.2019 ఉ. 11.11 వరకు)**

మే 2019 : ఆరోగ్యం కుదుట పడుతుంది. శ్రమతో పూర్వపు బకాయిలు చేతికి అందుతాయి. అనవసర భయాందోళనలతో ఇతరులపట్ల ద్వేషభావం పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఆహార వినియోగాలలో శ్రద్ధ అవసరం. రక్తహీనత ఎదురయ్యే అవకాశం కలదు. తల్లి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం అవుతుంది. విద్యార్థులకు అనుకూలం. స్వల్ప శ్రమతోనే ఉన్నత అవకాశములను స్వంతంచేసుకుంటారు. నూతన వ్యాపార ప్రయత్నాలకు అనుకూలంకాదు. సులువైన సంపాదనా మార్గాల పట్ల ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. విందు, వినోద కార్యక్రమాలలో వస్తు నష్టం జరిగే అవకాశం కలదు. బాల్యమిత్రులు మరళా కలిసే అవకాశం ఉంటుంది. సంతాన సాఫల్యతలు గురించి ప్రయత్నాలు చేయడానికి అనుకూలం. **(అష్టమ చంద్ర - 16.05.2019 సా. 4-59 నుండి 18.05.2019 రా. 8.40 వరకు)**

జూన్ 2019 : పిత్రార్జితం చేతికి అందుతుంది. తల్లిదండ్రుల పరిపూర్ణ సహకారం లభిస్తుంది. తీవ్రంగా ప్రతిస్పందించే తత్వం అలవడుతుంది. సంతానం నుండి వ్యతిరేకతలు ఉంటాయి. అకాల భోజనాదులు, రక్తసంబంధీకుల నుండి ఆస్తి విషయాలలో ఒత్తిడి ఉంటాయి. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. విద్యార్థులు సమయస్ఫూర్తిగా వ్యవహరించిన సందర్భాలలో మంచి అవకాశములను పొందుతారు. దీర్ఘకాలికంగా బాధిస్తున్న ఎముకలు, కండరాల సమస్యల నుండి బయటపడతారు. చేస్తున్న పనులకు మంచి గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగార్థులకు శుభవార్తా శ్రవణాలు ఉంటాయి. **(అష్టమ చంద్ర - 12.06.2019 రా. 11.21 నుండి 14.06.2019 రా. 4.01 వరకు)**

జూలై 2019 : మానసిక స్థైర్యంతో అన్నిపనులూ నిర్వర్తించగలుగుతారు. పూర్వపు బకాయిలు చేతికి అందుతాయి. వ్యాపార విషయాదుల యందు రాణింపు ఉంటుంది. సంతాన వ్యతిరేకత విషయంలో సంయమనం పాటించడం అవసరం. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. ఊహాజనిత భ్రమలకు లోను అయ్యే అవకాశం కలదు. స్త్రీ మూలక వృధ ఉంటుంది. ఆర్థిక అవసరాల నిమిత్తం నూతన పరిచయాలు ఏర్పడతాయి. మోహమాటంతో అప్పులు ఇచ్చే పరిస్థితి నుండి బయటపడటం మంచిది. ఆర్థిక సంస్థల నుండి పరిపూర్ణ సహకారం లభిస్తుంది. విద్యార్థులకు అనుకూలం. జాతీయస్థాయి పోటీ పరీక్షలలో మంచి ఫలితాలను పొందుతారు. సామాజిక మాధ్యమాల ప్రచారాలకు ఆకర్షితులు అయ్యే అవకాశం కలదు. **(అష్టమ చంద్ర - 09.07.2019 రా. 4.45 నుండి 12.07.2019 ఉ. 9.54 వరకు)**

ఆగస్టు 2019 : వ్యవసాయరంగాలవారికి అనుకూలం. శ్వాస సంబంధిత సమస్యలు, చర్మ సంబంధిత సమస్యలు ఎదురయ్యే అవకాశం కలదు. దూరప్రాంత ప్రయాణములు తటస్థపడతాయి. అనాలోచిత వ్యాఖ్యలను అదుపులో ఉంచుకోవడం అవసరం. సంతాన మూలక ధన వ్యయం అవుతుంది. ప్రయాణ సందర్భాలలో జాగ్రత్తలు అవసరం. నూతన స్త్రీ పరిచయాలు, సాంగత్యాలు వివాదస్పదం అవుతాయి. నూతన వస్తు, ఆభరణాలను సమకూర్చుకుంటారు. వివాహ మధ్యవర్తిత్వాలు

అనుకూలంకాదు. దూరప్రాంత నివాసిత వ్యక్తుల నుండి అనుకూల సమాచారం లభిస్తుంది. వ్యాపార విస్తృతి గురించి ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. **(అష్టమ చంద్ర - 06.08.2019 ఉ. 11.01 నుండి 08.08.2019 ము. 3.25 వరకు)**

సెప్టెంబరు 2019 : ఆర్థికపరంగా అనుకూలం. వ్యాపార విషయాదుల యందు ఆర్థిక లాభాలు ఉంటాయి. ఉద్యోగులకు స్థాన చలనాలు ఉంటాయి. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. కుటుంబంలో అపోహపూరిత వాతావరణం నెలకొంటుంది. చిన్న విషయాలకు కూడా ఉద్రేకాలకు లోను అవుతారు. సంతానం ద్వారా పరిచయం అయ్యే వ్యక్తుల ద్వారా అసౌకార్యానికి గురి అవుతారు. తాహతుకు మించిన నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్తలు పడటం అవసరం. సోదర వర్గం నుండి ఆర్థిక ఒత్తిడులు అధికం అయ్యే అవకాశములు కలవు. శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. సంతకాలు చేసే విషయంలో జాగ్రత్తలు అవసరం. **(అష్టమ చంద్ర - 02.09.2019 రా. 7.24 నుండి 04.09.2019 రా. 10.14 వరకు)**

అక్టోబరు 2019 : శారీర ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. మేహ సంబంధిత ఋగ్మతలు పెరిగే అవకాశం కలదు. ఆవేశ ప్రవృత్తి కారణంగా ముఖ్యమైన అవకాశములు తప్పిపోతాయి. నూతన స్థిరాస్తి కొనుగోలు వ్యవహారములు లాభిస్తాయి. ఆధ్యాత్మిక భావనలు పెరుగుతాయి. దేవతామూర్తుల దర్శనాలు ఉంటాయి. ఆకస్మికంగా దూరప్రాంతాల నుండి ఉద్యోగ, వ్యాపార అవకాశములు లభిస్తాయి. సద్వినియోగపరుచుకోవడం ఉత్తమం. గత బకాయిలు వసూలు నిమిత్తం న్యాయపరమైన నిర్ణయాలు తీసుకుంటారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం అవసరం. పరలింగ వ్యక్తుల నుండి ఆర్థిక ఒత్తిడి అధికంగా ఉంటుంది. **(అష్టమ చంద్ర - 30.09.2019 ఉ. 5.44 నుండి 02.10.2019 ఉ.7.10 వరకు, మరల 27.10.2019 రా. 4.31 నుండి 29.10.2019 సా. 6.35 వరకు)**

నవంబరు 2019 : శారీరక బడలిక ఉంటుంది. కండరాలను సంబంధించి వేడి కురుపులు ఏర్పడే అవకాశం కలదు. నెప్పి నివారణ మందులను వినియోగించడం కారణంగా జీర్ణవ్యవస్థ సమస్యలు ఉంటాయి. వెన్నుపూసకు సంబంధించిన ఋగ్మతలు ఏర్పడే అవకాశం కలదు. శస్త్ర చికిత్స అవసరములు ఉండవు. విమర్శలను ఎదుర్కొనవలసి వస్తుంది. బద్ధకపు తత్వం అలవడకుండా నియంత్రించుకోవడం అవసరం. నూతన స్థిరాస్తుల కొనుగోలు వ్యవహారములు అనుకూలిస్తాయి. శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. కుటుంబ విషయాదులలో బంధువుల ప్రమేయాన్ని నివారించుకోవడం అవసరం. విద్యార్థులకు లాభదాయకం. క్యాంపస్ ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. **(అష్టమ చంద్ర - 23.11.2019 రా. 1.45 నుండి 25.11.2019 రా. 3.44 వరకు)**

డిసెంబరు 2019 : ప్రయాణ ఆటంకాలు ఎదురు అవుతాయి. వాతారణ మార్పుల కారణంగా వ్యాపార విషయాదులలో ప్రతిష్ఠంబన ఉంటుంది. స్థిరాస్తి లావాదేవీలు అనుకూలిస్తాయి. తండ్రి ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. కుటుంబ వ్యక్తుల నుండి సహాయ నిరాకరణ ఉంటుంది. విద్యార్థులకు లాభదాయకం. ఆర్థిక విషయాలలో ప్రణాళిక బద్ధంగా వ్యవహరించడం మంచిది. శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. ఉద్యోగులకు ఆకస్మిక ఉద్యోగ మార్పులు ఉంటాయి. పునర్వివాహ ప్రయత్నాలలో ఉన్నవారు మంచి సంబంధాలను పొందుతారు. అరచేతిలో వైకుంఠం చూపించే వ్యక్తులు తారసపడతారు. ప్రలోభాలకు లోనుకాకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఆహార నియమాలకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. **(అష్టమ చంద్ర - 21.12.2019 ఉ. 8.28 నుండి 23.12.2019 ఉ. 11.52 వరకు)**

జనవరి 2020 : స్థాన చలనాలు చోటుచేసుకుంటాయి. వింత వింత విమర్శలను ఎదుర్కొనే అవకాశం కలదు. స్థిర సంకల్పం లేమి కారణంగా ముఖ్యమైన విషయాలలో అధికారుల నుండి వ్యతిరేకత ఎదురు అవతుంది. కుటుంబ వ్యక్తుల నుండి సహాయం లభిస్తుంది. ప్రేమ, స్నేహం వంటి విషయాలలో తొందరపాటు నిర్ణయాలు అనుకూలంకాదు. నూతన ఉపాధి అవకాశములు లాభిస్తాయి. వివాహేది శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ప్రయత్నాలు ప్రారంభించుకున్నట్లయితే అనుకూల ఫలితాలను పొందుతారు. పోటీ పరీక్షల విషయంలో శ్రద్ధ అవసరం. స్త్రీలకు కుటుంబపరమైన పనుల వలన తీరకలేకుండా ఉంటుంది. అకాల భోజనాదులు ఉంటాయి. **(అష్టమ చంద్ర - 17.01.2020 రా. 1.49 నుండి 19.01.2020 సా. 5.29 వరకు)**

ఫిబ్రవరి 2020 : ఆర్థిక లాభాలు ఉంటాయి. వ్యాపార విషయాదుల యందు అనుకూలతలు ఉంటాయి. బద్ధక తత్వం అలవడకుండా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. వ్యాపార ప్రాంగణాల విషయంలో ప్రభుత్వపర సాంకేతిక ఇబ్బందులు ఎదురుకావచ్చు. అందోళన చెందాల్సిన అవసరంలేదు. విద్యార్థులు సమయస్ఫూర్తిగా వ్యవహరించవలసి ఉంటుంది. అధ్యాపకుల నుండి సహాయం లభిస్తుంది. క్రీడా రంగాల వారికి అనుకూలం. చిన్న విషయాలకు న్యూన్యతా భావానికి లోను అయ్యే అవకాశం కలదు. వృత్తి వ్యవహారముల యందు ఋణసదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. స్త్రీలు భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం అవసరం. నరాలు, శిరో సంబంధిత ఋగ్మతలు పెరిగే అవకాశం కలదు. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు అనుకూలిస్తాయి. **(అష్టమ చంద్ర - 13.02.2020 రా. 8.22 నుండి 15.02.2020 రా. 11-18 వరకు)**

మార్చి 2020 : అలసట, బద్ధక తత్వం ఏర్పడతాయి. ప్రతి విషయంలోను చురుకుగా నిర్ణయాలు తీసుకోవడం అవసరం. శారీరక ఆరోగ్యం కుదుట పడుతుంది. మానసిక అందోళనలు అధికం అవుతాయి. స్త్రీ మూలక ధన వ్యయం ఉంటుంది. వివాహేది శుభకార్య నిమిత్తం అధిక ధన వ్యయం అవుతుంది. విద్యార్థులకు అనుకూలం. ఉన్నత విద్యా ఉపాధి అవకాశములు లాభిస్తాయి. సంతాన సాఫల్యతల గురించి ప్రయత్నాలు ప్రారంభించుకోవడానికి అనుకూలం. వ్యాపార లాభాలు ఉంటాయి. ఉద్యోగులకు శారీరక శ్రమ అధికంగా ఉంటుంది. రాజకీయ కారణాలతో, ప్రభుత్వ పరమైన సౌలభ్యతలు అందుబాటులోకి వస్తాయి. **(అష్టమ చంద్ర - 12.03.2020 ఉ. 5.35 నుండి 14.03.2020 ఉ. 6.40 వరకు)**

శ్రీ వికారి నామ సంవత్సరములో గ్రహ నక్షత్ర పాద రాశి ప్రవేశ సమయములు

రవి సంచారము

మేషం	14.04.2019	మ. 2.09
వృషభం	15.05.2019	ఉ.11.01
మిథునం	15.06.2019	సా.5.38
కర్కాటకం	16.07.2019	రా.తె.4.33
సింహం	17.08.2019	మ.1.02
కన్య	17.09.2019	మ.1.02
తుల	17.10.2019	రా.1.02
వృశ్చికం	16.11.2019	రా.12.51
ధనస్సు	16.12.2019	మ.3.27
మకరం	14.01.2020	రా.2.08
కుంభం	13.02.2020	మ.3.03
మీనం	14..03.2020	ఉ.11.53

సాయన రవి సంచారము

మేషాయణం	20.03.2019	రా.3.28
వృషభాయణం	20.04.2019	మ.2.25
మిధనాయణం	21.05.2019	మ.1.29
కర్కాటకాయణం	21.062019	రా.9.24
సింహాయణం	23.07.2019	ఉ.8.20
కన్యాయణం	23.082019	మ.3.32
తులాయణం	23.09.2019	మ.1.20
వృశ్చికాయణం	23.10.2019	రా.10.49
ధనురాయణం	22.11.2019	రా.8.29
మకరాయణం	22.12.2019	ఉ.9.49
కుంభాయణం	20.01.2020	రా.8.24
మీనాయణం	19.02.2020	ఉ.10.27
మేషాయణం	20.03.2020	ఉ.9.19

రవి నక్షత్ర ప్రవేశములు

రేవతి (3)	07.04.2019	రా.7.11
రేవతి (4)	10.04.2019	రా.4.35
అశ్వని (1)	**14.04.2019**	**మ.2.09**
అశ్వని(2)	17.04.2019	రా.11.54
అశ్వని (3)	21.04.2019	ఉ.9.49
అశ్వని (4)	24.04.2019	రా.7.52
భరణీ (1)	28.04.2019	ఉ.6.03
భరణీ (2)	01.05.2019	సా.4.22
భరణీ (3)	04.05.2019	రా.2.49
భరణీ (4)	08.05.2019	రా.1.24
కృత్తిక (1)	11.05.2019	రా. 12.08
కృత్తిక (2)	**15.05.2019**	**ఉ. 11.01**
కృత్తిక (3)	18.05.2019	రా. 10.03
కృత్తిక (4)	22.05.2019	ఉ. 9.11
రోహిణి (1)	25.05.2019	రా. 8.26
రోహిణి (2)	29.05.2019	ఉ. 7.46
రోహిణి (3)	01.06.2019	రా. 7.10
రోహిణి (4)	05.06.2019	ఉ. 6.39
మృగశిర (1)	08.06.2019	సా.6.13
మృగశిర (2)	16.06.2019	ఉ.5.53
మృగశిర (3)	**15.06.2019**	**సా.5.38**
మృగశిర (4)	19.06.2019	ఉ.5.27
ఆరుద్ర (1)	22.06.2019	సా.5.18
ఆరుద్ర (2)	26.06.2019	ఉ.5.11
ఆరుద్ర (3)	29.06.2019	సా.5.03
ఆరుద్ర (4)	02.07.2019	రా.4.56
పునర్వసు (1)	06.07.2019	సా.4.49
పునర్వసు (2)	09.07.2019	రా.4.44
పునర్వసు (3)	13.07.2019	సా.4.39
పునర్వసు (4)	**16.07.2019**	**రా.4.33**
పుష్యమీ (1)	20.07.2019	సా.4.26
పుష్యమీ (2)	23.07.2019	రా.4.16
పుష్యమీ (3)	27.07.2019	సా.4.01
పుష్యమీ (4)	30.07.2019	రా.3.42
ఆశ్లేష (1)	03.08.2019	మ.3.18
ఆశ్లేష (2)	06.08.2019	రా.2.50
ఆశ్లేష (3)	10.08.2019	మ.2.19
ఆశ్లేష (4)	13.08.2019	రా.1.43
మఘ (1)	**17.08.2019**	**మ.1.02**
మఘ (2)	20.08.2019	రా.12.14
మఘ (3)	24.08.2019	ఉ.11.18
మఘ (4)	27.08.2019	రా.10.13
పూర్వఫల్గుణీ (1)	31,08,2019	ఉ.9.00
పూర్వఫల్గుణీ (2)	03,09,2019	సా. 7.39
పూర్వఫల్గుణీ (3)	07,09,2019	ఉ.6.12
పూర్వఫల్గుణీ (4)	10,09,2019	సా.4.37
ఉత్తర ఫల్గుణీ (1)	13.09.2019	రా.2.54
ఉత్తర ఫల్గుణీ (2)	**17.09.2019**	**మ.1.02**
ఉత్తర ఫల్గుణీ (3)	20.09.2019	రా.11.0
ఉత్తర ఫల్గుణీ (4)	24.09.2019	ఉ.8.49

శ్రీ వికారి నామ సంవత్సరములో గ్రహ నక్షత్ర పాద రాశి ప్రవేశ సమయములు

హస్త (1)	27.09.2019	సా. 6.26
హస్త (2)	30.09.2019	రా. 3.54
హస్త (3)	04.10.2019	మ. 1.13
హస్త (4)	07.10.2019	రా. 10.23
చిత్త (1)	11.10.2019	ఉ. 7.25
చిత్త (2)	14.10.2019	సా. 4.19
చిత్త (3)	**17.10.2019**	**రా. 1.02**
చిత్త (4)	21.10.2019	ఉ. 9.36
స్వాతి (1)	24.10.2019	సా. 6.00
స్వాతి (2)	27.10.2019	రా. 2.13
స్వాతి (3)	31.10.2019	ఉ. 10.17
స్వాతి (4)	03.11.2019	సా. 6.14
విశాఖ (1)	06.11.2019	రా. 2.04
విశాఖ (2)	10.11.2019	ఉ. 9.47
విశాఖ (3)	13.11.2019	సా. 5.23
విశాఖ (4)	**16.11.2019**	**రా. 12.51**
అనూరాధ (1)	20.11.2019	ఉ. 8.11
అనూరాధ (2)	23.11.2019	మ. 3.24
అనూరాధ (3)	26.11.2019	రా. 10.29
అనూరాధ (4)	30.11.2019	ఉ. 5.28
జ్యేష్ఠ (1)	03.12.2019	మ. 12.23
జ్యేష్ఠ (2)	06.12.2019	సా. 7.15
జ్యేష్ఠ (3)	09.12.2019	రా. 2.02
జ్యేష్ఠ (4)	13.12.2019	ఉ. 8.47
మూల (1)	**16.12.2019**	**మ. 3.28**
మూల (2)	19.12.2019	రా. 10.04
మూల (3)	22.12.2019	రా. 4.37
మూల (4)	26.12.2019	ఉ. 11.07
పూర్వాషాఢ (1)	29.12.2019	సా. 5.36
పూర్వాషాఢ (2)	01.01.2020	రా. 12.04
పూర్వాషాఢ (3)	05.01.2020	ఉ. 6.33
పూర్వాషాఢ (4)	08.01.2020	మ. 1.04
ఉత్తరాషాఢ (1)	11.01.2020	రా. 7.35
ఉత్తరాషాఢ (2)	**14.01.2020**	**రా. 2.08**
ఉత్తరాషాఢ (3)	18.01.2020	ఉ. 8.41
ఉత్తరాషాఢ (4)	21.01.2020	మ. 3.15
శ్రవణం (1)	24.01.2020	రా. 9.51
శ్రవణం (2)	27.01.2020	రా. 4.30
శ్రవణం (3)	31.01.2020	ఉ. 11.14
శ్రవణం (4)	03.02.2020	సా. 6.03
ధనిష్ఠ (1)	06.02.2020	రా. 12.57
ధనిష్ఠ (2)	10.02.2020	ఉ. 7.58
ధనిష్ఠ (3)	**13.02.2020**	**మ. 2.03**
ధనిష్ఠ (4)	16.02.2020	రా. 10.14
శతభిషం (1)	20.02.2020	ఉ. 5.29
శతభిషం (2)	23.02.2020	మ. 12.51
శతభిషం (3)	26.02.2020	రా. 8.20
శతభిషం (4)	29.02.2020	రా. 3.57
పూర్వాభాద్ర (1)	04.03.2020	ఉ. 11.42
పూర్వాభాద్ర (2)	07.03.2020	రా. 7.37
పూర్వాభాద్ర (3)	10.03.2020	రా. 3.41
పూర్వాభాద్ర (4)	**14.03.2020**	**ఉ. 11.53**
ఉత్తరాభాద్ర (1)	17.03.2020	రా. 8.13
ఉత్తరాభాద్ర (2)	20.03.2020	రా. 4.41
ఉత్తరాభాద్ర (3)	24.03.2020	మ. 1.17
ఉత్తరాభాద్ర (4)	27.03.2020	రా. 10.02

బుధ సంచారము

మీన బుధ	11.04.2019	రా. 4.24
మేష బుధ	03.05.2019	సా. 5.02
వృషభ బుధ	18.05.2019	రా. 11.34
మిథున బుధ	01.06.2019	రా. 12.17
కర్కాటక బుధ	20.06.2019	రా. 2.26
మిథున బుధ (వ)	30.07.2019	మ. 12.00
కర్కాటక బుధ	03.08.2019	ఉ. 6.00
సింహ బుధ	26.08.2019	మ. 2.07
కన్యా బుధ	10.09.2019	రా. 4.59
తులా బుధ	29.09.2019	మ. 12.55
వృశ్చిక బుధ	23.10.2019	రా. 11.12
తులా బుధ (వ)	07.11.2019	మ. 3.55
వృశ్చిక బుధ	05.12.2019	రా. 10.34
ధనుస్సు బుధ	25.12.2019	మ. 3.45
మకర బుధ	13.01.2020	ఉ. 11.35
కుంభ బుధ	30.01.2020	రా. 2.53

శ్రీ వికారి నామ సంవత్సరములో గ్రహ నక్షత్ర పాద రాశి ప్రవేశ సమయములు

బుధ నక్షత్ర పాద ప్రవేశము

పూర్వాభాద్ర (3)	08.04.2019	ఉ.11.53
పూర్వాభాద్ర (4)	**12.04.2019**	**రా.4.24**
ఉత్తరాభాద్ర (1)	15.04.2019	ఉ.7.30
ఉత్తరాభాద్ర (2)	17.04.2019	రా.255
ఉత్తరాభాద్ర (3)	20.04.2019	సా.5.06
ఉత్తరాభాద్ర (4)	22.04.2019	రా.3.23
రేవతి (1)	25.04.2019	ఉ.10.35
రేవతి (2)	27.04.2019	మ.3.13
రేవతి (3)	29.04.2019	సా.5.41
రేవతి (4)	01.05.2019	సా.6.13
అశ్వని (1)	**03.05.2019**	**సా.5.02**
అశ్వని (2)	05.05.2019	మ.2.19
అశ్వని (3)	07.05.2019	ఉ.10.11
అశ్వని (4)	08.05.2019	రా.4.45
తూర్పున బుధాస్తమయం	**09.05.2019**	**ఉ.6.16**
భరణీ (1)	10.05.2019	రా.10.09
భరణీ (2)	12.05.2019	మ.2.30
భరణీ (3)	14.05.2019	ఉ.5.53
భరణీ (4)	15.05.2019	రా.8.26
కృత్తిక (1)	17.05.2019	ఉ.10.18
కృత్తిక (2)	**18.05.2019**	**రా.11.34**
కృత్తిక (3)	20.05.2019	మ.12.26
కృత్తిక (4)	21.05.2019	రా.01.01
రోహిణీ (1)	23.05.2019	మ.01.29
రోహిణీ (2)	24.05.2019	రా.2.01
రోహిణీ (3)	26.05.2019	మ.2.48
రోహిణీ (4)	27.05.2019	రా.4.01
మృగశిర (1)	29.05.2019	సా.5.52
మృగశిర (2)	31.05.2019	ఉ.8.33
మృగశిర (3)	**01.06.2019**	**రా.12.17**
పశ్చిమమున బుధోదయం	**02.06.2019**	**సా.6.02**
మృగశిర (4)	03.06.2019	సా.5.17
ఆరుద్ర (1)	05.06.2019	ఉ.11.48
ఆరుద్ర (2)	07.06.2019	ఉ.8.07
ఆరుద్ర (3)	09.06.2019	ఉ.6.32
ఆరుద్ర (4)	11.06.2019	ఉ.7.27
పునర్వసు (1)	13.06.2019	ఉ.11.23
పునర్వసు (2)	15.06.2019	సా.7.01
పునర్వసు (3)	18.06.2019	ఉ.7.27
పునర్వసు (4)	**20.06.2019**	**రా.2.26**
పుష్యమీ (1)	24.06.2019	ఉ.7.28
పుష్యమీ (2)	28.06.2019	ఉ.7.13
పుష్యమీ (3)	05.07.2019	ఉ.5.59
బుధ వక్ర ఆరంభం	**07.07.2019**	**రా.తె.4.45**
పుష్యమీ (2)	11.07.2019	రా. 3.28
పశ్చిమమున బుధాస్తమయం	**14.07.2019**	**మ.1.50**
పుష్యమీ (1)	18.07.2019	ఉ.7.48
పునర్వసు (4)	23.07.2019	ఉ.6.28
తూర్పున బుధోదయం	**29.07.2019**	**ఉ.5.39**
పునర్వసు (3)	**30.07.2019**	**మ.12.00**
బుధ వక్రత్యాగం	**01.08.2019**	**ఉ.9.28**
పునర్వసు (4)	03.08.2019	ఉ.6.00
పుష్యమి (1)	09.08.2019	మ.12.15
పుష్యమి (2)	12.08.2019	సా.5.40
పుష్యమి (3)	15.08.2019	ఉ.6.42
పుష్యమి (4)	17.08.2019	ఉ.11.37
ఆశ్లేష (1)	19.08.2019	ఉ.11.42
తూర్పున బుధాస్తమయం	**20.08.2019**	**రా.12.35**
ఆశ్లేష (2)	21.08.2019	ఉ.8.40
ఆశ్లేష (3)	22.08.2019	రా.3.37
పుంసవనము సీమంతములు	2,3,5,7,10 11,13,15	ఆ, మం, బుధ గు, శు	మృ, పు, పుష్య, హ, అనూ, శ్రవ, ధ, శత, రే అశ్వి, రో, చి, స్వా, ఉత్తరాత్రేయం	మే, వృష, మి, తుల కుంభ, మీన	పుంసవనమునకు 3వ నెల సీమంతమునకు 4,6,8 నెలలు
జాతకర్మ	2,3,5,7	ఆది, సోమ	రో, మృ, పున, హ, చి, స్వా	శుభలగ్నములు	అష్టమశుద్ధి
నామకరణములు	10,11,13	బు, గు, శు	అనూ, ఉత్తరాత్రయం, శ్ర, ధ, శత, రేవతి		
అన్నప్రాసనం	2,3,6,7 10,13,15	ఆది, సోమ బు, గు, శు	అశ్వి, రో, మృ, పున, పుష్య, ఉత్తరాత్రయం హ, చి, స్వా, అనూ, శ్రే, ధ, శత, రేవతి	శుభలగ్నములు	దశమశుద్ధి, పూర్వాహ్ణం పురుషులకు సరి స్త్రీలకు బేసి నెలలు
కర్ణవేధ	2,3,5,7 10,13,15	సోమ, బుధ గురు,శుక్ర,ఆది	అశ్వి, రో, మృ, ఆర్ద్ర, పున, పుష్య, ఉత్తరాత్రయం హ, చి, శ్ర, ధ, అనూ, రేవతి (ఆరుద్ర)	మేష, వృష, మిధున, కటక, కన్య తుల, ధను, మక, మీనం	6,7,8 మాసములు అష్టమశుద్ధి
కేశఖండనం	2,3,5,7,10 13	సోమ, బుధ గురు, శుక్ర	అశ్వి, మృగ, పున, పుష్య, హ, చి, స్వా (జ్యే) శ్ర, ధ, శత (రేవతి)	శుభలగ్నములు	ఉత్తరాయణ పూర్వాహ్ణం విషమ వర్షములు, అష్టమశుద్ధి
అక్షరాభ్యాసం	2,3,5,7 10,11,13	సోమ, బుధ గురు, శుక్ర	అశ్వి, రేవతి, పున, హ, చి, స్వా అనూ, శ్రవ, రేవతి (ఆరుద్ర, మృ, ధ, శ)	మిధునం, కన్య, ధను, మీనం	అష్టమ శుద్ధి, ఉత్తరాయణం 5వ సంవత్సరము

విషయములు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషములు
విద్యారంభం	2,3,5,7 10,11,12	సోమ, బుధ గురు, శుక్ర	అశ్వి, మృగ, ఆర్ద్ర, పున, పుష్య, ఆశ్రే, పూర్వా త్రయం, హ, చి, స్వా, మూ, శ్రవ (ధ,శత,అనూ)	మే, మి, కటక, కన్య, తుల ధన, మకరం, మీనం	దివా భాగము శుభము
ఉపనయనం	2,3,5,10 11(6-12)	సోమ, బుధ గురు, శుక్ర	అశ్విని, రో, మృ, పున, పుష్య, ఉత్తరాత్రయం హ, చి, స్వా, అనూ, శ్ర, ద, శత, రేవతి	శుభలగ్నములు	అష్టమశుద్ధి మీన చైత్రము శుభము
వివాహం	2,3,5,7,10 11,12,13,15	బుధ, గురు శుక్ర, సోమ	రోహిణి, మృగ, మఘ, ఉత్తరాత్రయం, హ, అనూ (జ్యే) స్వాతి, మూ,రే (అశ్వి, శ్ర, చి, ధ)	శుభలగ్నములు	జామిత్ర శుద్ధి
వాపీ కూపాదికం	1,3,5,7,15 10,11,13,15	సోమ, బుధ గురు, శుక్ర	అశ్వి, రో, మృ, పుష్య, ఉత్తరాత్రయం, హస్త అనూ (జ్యే) మూల, శ్రవ, ధ, శత, రేవతి	కర్కాటకం, మకరం కుంభం, మీనం	ఆగ్నేయ,దక్షిణ,నైఋతి,వాయు దిశలు, గృహమధ్యం కూడదు
బీజావాసము	2,3,5,7 10,11,12,13	సోమ, బుధ గురు, శుక్ర	(అశ్వి),రో,మృ, పుష్య, మఖ, ఉత్తరాత్రయం, హస్త స్వా,అనూ,మూల,శ్రవ,శత,రే (మృతగ, పుష,రవి)	వృష, కర్కట, సింహ (తుల) మక (కుంభం, మీన)	అష్టమశుద్ధి 3,6లలో శుభులు కూడదు
దేవతాప్రతిష్ట	2,3,5,7,8 10,11,12,13	ఆది, సోమ బు,గు,శు	అశ్వి, రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రేయం హ, చి, స్వా, అనూ, శ్రవ, ధని, శత, రేవతి	వృష, వృశ్చి, సిం, కన్య ధను, కుంభం, మీనం	సౌమ్యదేవతలకు ఉత్తరాయణం ఉగ్రదేవతలకు దక్షిణాయణం
యాత్ర	2,3,5,7 10,11,13	బుధ, గురు శుక్ర	అశ్వి(రో), మృ, పున, పుష్య, పుష్య (ఉత్తరాత్రేయం) హ, అనూ(మూ), శ్రవ, ధ (శత) రే	మే, కటక, తుల, వృశ్చి ధను, మకర, మీనం	పంచమశుద్ధి, వారశూలలు కూడవు
హలకర్మ	2,3,5,7 10,11,13,15	ఆది, మంగళ బుధ,గురు,శుక్ర	అశ్వి, రో, మృగ, పున, పుష్య, మఖ,ఉత్తరాత్రయం హ, చి, స్వా, చి, అనూ, మూల, శ్రవ, ద, శత	వృష, మిధున, కన్య, వృశ్చి ధను, మీనం	కర్తరి కూడదు
క్రయ, విక్రయ వాణిజ్యారంభం	2,3,5,7 10,11 13,15	ఆది, సోమ బుధ, గురు శుక్ర, శని	అశ్వి, భర, కృత్తి, రో, మృ (ఆర్ద్ర), పుష్య, ఆశ్లే పూర్వాత్రయం, ఉత్తరాత్రయం, హ, చి, స్వా (విశా), అనూ, శ్రవ, శత, రేవతి	కుంభం, మీనం	శు.చ. శుభయుత, అష్టమ శుద్ధి 12,2,11 శుద్ధి

శుభకర్మల యందు మహాదోషములు, దుష్యతిథివార నక్షత్ర, యోగకరణములు (విష్కుంభ, అతిగండ, శూల,గండ, వ్యాఘ్యా, వజ్ర, పరిఘ, వ్యాతీ, పరిఘ, వైధృతి, దుష్యయోగములు, విష్టి, శకుని, చతు, నాగ, కింస్తుఘ్నం, సంక్రాంతి ఆయన దినములు పాపాక్రాంత పాపదుష్ట లగ్నములు, షష్టమ శుక్రుడు, పాపగ్రహకర్తరి, జన్మలగ్న చంద్ర లగ్నములకు అష్టమ లగ్నములకు, షష్టాష్టమ ద్వాదశములలో చంద్రుడు, సగ్రహ చంద్రుడు, వేధక్రాంతలు, గ్రహణ నక్షత్రము వర్జ్య దుర్ముహూర్తములు, తిథి నక్షత్ర లగ్నసంధులు మహాపాతలు ఇవి విడువదగినవి. శుభముహూర్తములకు మహాదోషములను విడువవలెను. ఆయా శుభకర్మలకై ఇందు చెప్పబడిన ఉత్తమ్యాలమునన్నవి యగు తిది పక్షాది నుండి లెక్కించవలెను. తిథి, వార, నక్షత్ర లగ్న సంఖ్యలను కలిపి 9చే భాగించగా వచ్చు శేషం 1,2,4,6,8 అగుచో మృత్యు అగ్ని, రాజ, చోర, రోగ, భయములను చేయును. 3,5,6,9 ఇవి శేషమగుట శుభం. 1,8 మిక్కిలి దోషం. గత తిథి లగ్న సంఖ్యలను 9 చే భాగించుట మతాంతరము. ధ్రువకము కలుపుట శాస్త్రీయం కాదు (మే, సిం 4, వృ 2, కర్కాటకము 5, మిధు 6, కన్య మీన 3, తుల కుంభం 2, వృశ్చి మకరం 1, ధన 0)

ఏకవింశతి మహాదోషములు

1. పంచాంగశుద్ధి రాహిత్యదోషం
2. సంక్రాంతి దోషము
3. పాపిషడ్వర్గ దోషము
4. కునవాంశ దోషము
5. కుజాష్టము దోషము
6. భృగుషట్క దోషము
7. కర్తరీ దోషము
8. అష్టమలగ్న దోషము
9. అష్టమ చంద్ర దోషము
10. షడష్టరిప్పచంద్ర దోషము
11. సగ్రహ దోషము
12. దుర్ముహూర్త దోషము
13. ఖర్జూరిష్ట సమాంఘ్రిభ దోషము
14. గ్రహణభ దోషము
15. ఉత్పాతభ దోషము
16. క్రూరరయుగ్భ దోషము
17. అశుభవిద్ధభ దోషము
18. విషయుగ్లగ్న దోషము
19. లగ్నాన్త దోషము
20. గండాన్త దోషము
21. వ్యతీపాత వైధృతి మహాదోషము

లగ్న పుష్కరకారములు

॥ ఏకవింశో యసుశ్చైవ జినాశ్చమునయః క్రమాత్ మేషాది మీనపర్యన్తం పుష్క రాంశాः ప్రకీర్తితాः ॥

గోధూళి లగ్నము

సూర్యోదయ లగ్నమునకు సప్తమలగ్నము గోధూళిలగ్నము. ఇది సర్వ శుభకార్యముల యందు శుభప్రదము. ఈ లగ్నము పశ్చిమ దేశీయుల చేత, కళింగ దేశీయుల చేతను ముఖ్యముగా ఉపయోగించబడుచున్నది.

అభిజిల్లగ్నము

సూర్యుడుదయించుచున్న లగ్నమునకు నాల్గవలగ్నము అభిజిల్లగ్నము. ఇది సర్వదోషములను నశింపచేయును. సర్వదేశములందును సర్వవర్ణములందును ఉపనయనా రిక్తములగు సర్వశుభకర్మల యందును సర్వకార్యములందును ప్రశస్తమైనది. దైవజ్ఞులు నిశ్చయించెడి సుముహూర్తములనకు లగ్నబల సంపదచే స్వల్పదోషములు నశించినను మహాదోషములు తొలగుటను గూర్చి చెప్పుట లేదు. ఈ అభిజిల్లగ్నము గూర్చి శాస్త్రము "అశేష దోషపహరం" అని దోష విభేదము లేక సర్వ దోషములను నశింపచేయును అని చెప్పుచున్నది. గాన దైవజ్ఞ భారము వహించలేనివారు ఈ అభిజిల్లగ్నమును సర్వకార్యముల యందును ఆశ్రయించుట మంచిది. ఈ లగ్నమును పూర్వులంగీకరించినదే గాన అభిజిల్లగ్నము శుభప్రదం.

వివాహలగ్న విశేషములు : సప్తమశుద్ధి లేని యెడల జామిత్ర దోషము కలుగును. అనగా ఆ స్థానమునందు రవి, చంద్ర, కుజ, బుధ, గురు, శుక్రలలో నొక్కరున్న క్రమంగా వైధవ్యమును, సాపత్న్యమును (సవతిని), మరణమును, పుత్రహానిని, నాశనమును, రోగమును, స్త్రీకి కలుగజేయుదురు. శని, రాహు, కేతువులు, క్రమంగా దంపతులకు మరణము బంధనం ఆపదలు కలుగజేయుదురు అని కొందరు శాస్త్రవేత్తలు చెప్పుచున్నారు.

ఉపనయన లగ్న విశేషములు : లగ్నమునకు 1-4-7-10 స్థానముల యందు క్రూర గ్రహములు 1 రవి, 1 కుజులు, 3 శని, 4 రాహువు, 5 కేతువు ఉండకూడదు. రవియున్న స్ఫుజిత దోషము వటువును తండ్రిని హరించును. కుజుడున్న కూజితదోషము తల్లిని హరింజును. శని యున్న రుధిరదోషము ఉపవీతుని కులమును మరణించును. రాహువున్న ఉగ్రదోషము వటువును హరించును. 1 కేతువుఉన్న రంధ్రదోషము తండ్రిని హరించును. గాన ఇట్టి దోషములు లేక లగ్న గుణసంపద కలిగి మహా దోష శూన్యమగు ముహూర్తమును నిశ్చయించుట దైవజ్ఞుని పూర్ణ విజ్ఞాన సాధ్యము చిరకాల సాధ్యముగా తెలియవలెను.

ఏలినాటి శని ప్రభావము

జన్మరాశికి 12,1,2 రాశులలో శని సంచరించుటనే ఏలినాటి శని యందురు. ఒక్కొక్క రాశిలో 2 1/2 సంవత్సరము చొప్పున మొత్తం 7 1/2 సంవత్సరములు దోషమగును. 12వ రాశిలోనికి రాగానే ధనవ్యయముపై దెబ్బతీయును. దరిద్రము, ఇంటిపోరు, కష్టములు, మానహాని, వ్యవహార చిక్కులు కలుగును. జన్మ (1) రాశిలోనికి రాగానే గతంలో మిగిలినదేమైనా ఉంటే అది కూడా ఖర్చు చేయించి శరీరమును బాధించును. బంధు అరిష్టము, కళత్రపీడ, గుర్తించలేని వ్యాధులు, మతిభ్రమణం, కళాకాంతులు లేకపోవుట కలిగించును. 2వ రాశికి రాగానే ఎనలేని ఆశలు కల్పించును. కానీ నిందలు పడుట, నిత్యదుఃఖము కలుగును. మానసికముగా కృంగదీయును. 3వ రాశిలోనికి ప్రవేశించగానే సర్వశుభములూ కలిగించును. 12, 1, 12 రాశులలో శని సంచారమిట్లుండును.

భాగము	సంపత్సరం	నెల	రోజులు	ఫలితములు
1వ	0	3	10	ముఖమునందు – హాని, పీడ
2వ	1	1	00	దక్షిణ భుజము – జయం, లాభం
3వ	1	8	10	పాదములు – త్రిప్పు, బెంగ, అశాంతి
4వ	1	4	20	హృదయస్థానము – ధనప్రాప్తి, గౌరవం
5వ	1	1	10	వామభుజం – రోగం, దుఃఖము
6వ	0	10	00	శిరోభారము – సంతోషము, లాభం
7వ	0	6	20	కన్నులు – మర్యాద, మన్ననా, సంతోషం
8వ	0	6	20	గుదము – గొప్ప దుఃఖము, మానహాని
మొత్తం	**7**	**6**	**00**	

నవ విధ శాంతులు – వివరణ

1. తైలావలోకనం : కంచు లేదా మట్టిపాత్రలో తగినంత మంచినూనెపోసి అందులో పగడం, ముత్యం ఉంచాలి. ఒకచోట ఉప్పు గుట్టగా పోసి ఈ పాత్రను దానిపై ఉంచి ముందుగా గణపతిని పూజించి తదుపరి తైలపాత్రను పూజించాలి. ఆ తైలంలో ఒకరి ముఖం ఒకరు చూడాలి.

2. రుద్రాభిషేకం : శక్తివంచన లేకుండా ముగ్గురు గాని ఐదురుగు గాని ఏడుగురు గాని తొమ్మండుగురు గాని లేదా 11 మంది బ్రాహ్మణులను యథాశక్తి పూజించి 11 పర్యాయములు రుద్రాభిషేకం చేయాలి.

3. సూర్యనమస్కారాలు : ఒంటికాలిపై నిలిచి అరుణమంత్రమును 108 సార్లు జపించవలెను. ఇందుకు ఒక్కరు కాని ముగ్గురు లేదా ఐదుగురు గాని బ్రాహ్మణులను నియుక్తపరచవలెను.

4. మృత్యుంజయ జపం : దీనినే "అపమృత్యుహరం" అని అంటారు. బ్రాహ్మణులను నియమించి వారిచే లక్షసార్లు మృత్యుంజయ మంత్రమును జపింప చేయవలెను.

5. నక్షత్రజపం : 27గురు బ్రాహ్మణులను నియమించి ఒక్కొక్క నక్షత్రమునకు 108 నుండి 1008 పర్యాయములు శాంతిమంత్రము జపింప చేయవలెను.

6. నవగ్రహజపం : నవగ్రహములకు 9మంది బ్రాహ్మణులచే అవసరమైన శాంతి నిర్ణీత మంత్రములను జపింపచేయవలెను.

7. హోమం : నవగ్రహముల పేరిట అగ్నిపూరకంగా హోమం జరిపించవలెను.

8. సువాసినీ పూజ : యథాశక్తిన పదకొండు మందిని కాని, 27 మందిని కాని ముత్తయిదువలకు భోజన తాంబూలాదులు, పువ్వులు, పండ్లను సమర్పించి వారి ఆశీస్సులను పొందవలెను.

9. పై ఎనిమిది శాంతుల అనంతరం యధాశక్తిన బ్రాహ్మణులకు సమారాధన చేయవలెను.

ఇలా 9 పద్ధతులలో చేయునది "శాంతి" అనబడును. దుష్ట నక్షత్రముల యందు బాలికలు రజస్వల అయినపుడు లేదా గండ నక్షత్రములలో శిశుజననం అయినపుడు ఈ పద్ధతులను ఆచరించుట వలన సర్వనక్షత్ర గ్రహ దోషములు, అపమృత్యు భయములు తొలగి సుఖశాంతులు లభించును.

వధూవరులకు రాశ్యాధిపతులకు గ్రహమైత్రిని తెలుసుకొను చక్రము

గ్రహములు	రవి	చంద్ర	కుజ	బుధ	గురు	శుక్ర	శని
మిత్రులు	చం,కు,గు	ర,బు	ర,చం,గు	ర,శు	ర,చం,కు	బు,శ	బు,శు
సములు	బు	కు,గు,శు,శ	శు,శ	కు,గుశ	శని	కు,గు	గు,శు
శత్రువులు	శు,శ	లేరు	బుధ	చంద్ర	బు,శు	సూ,చం	ర,చం,కు

శిశు లింగ నిర్ధారణా పట్టిక

వయస్సు / నెల	18	19	20	21	22	23	24	25	26	27	28	29	30	31	32	33	34	35	36	37	38	39	40	41	42	43	44	45
జనవరి	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ
ఫిబ్రవరి	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ
మార్చి	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	మ గ	మ గ	మ గ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ
ఏప్రియల్	మ గ	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	మ గ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ
మే	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ
జూన్	మ గ	మ గ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	మ గ	మ గ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	బ గ	ఆ డ	మ గ	ఆ డ
జూలై	మ గ	మ గ	మ గ	ఆ డ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	ఆ డ	మ గ	మ గ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ
ఆగస్టు	మ గ	మ గ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	మ గ	మ గ	మ గ	మ గ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	మ గ	ఆ డ
సెప్టెంబర్	మ గ	మ గ	మ గ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	మ గ
అక్టోబర్	మ గ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ
నవంబర్	మ గ	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	మ గ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	మ గ	ఆ డ	మ గ
డిశెంబర్	మ గ	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	ఆ డ	మ గ	మ గ	మ గ	మ గ	మ గ	మ గ	మ గ	మ గ	ఆ డ	ఆ డ	ఆ డ	మ గ	ఆ డ	మ గ	ఆ డ	మ గ

సూచన : ఈ పట్టికను అనుసరించి, పుట్టబోయే శిశువు, మగా? ఆడా? అని తెలుసుకొనవచ్చును. చైనా ప్రాచీన జ్యోతిర్విద్య నందు ఇది వివరించబడినది.ఉదాహరణకు స్త్రీ వయస్సు 25 సంవత్సరములు అయ్యి, ఆమె "ఆగస్టు" నెలలోనే నెల తప్పినది అనుకోండి. 25 సంవత్సరముల వయస్సు సూచించు నిలువుగడిలో, ఆగస్టు నెలను సూచించు అడ్డగడిలో చూడాలి. దాని ప్రకారం, పుట్టబోయే శిశువు "మగబిడ్డ".

వివాహమునకు ఉపయోగించు రాశికూటాది చక్రము

నక్షత్రం	రాశి	వర్ణం	వశ్యం	యోని	గణం	నాడి	రాశీసుడు
అశ్విని	మేషము	క్షత్రి	చతుష్ప	అశ్వ	దేవ	ఆది	కుజుడు
భరణి	మేషము	క్షత్రి	చతుష్ప	గజ	మను	మధ్య	కుజుడు
కృత్తిక 1పా	మేషము	క్షత్రి	చతుష్ప	మేక	రాక్ష	అంత్య	కుజుడు
కృత్తిక 1,2,3	వృషభం	వైశ్య	చతుష్ప	మేక	రాక్ష	అంత్య	శుక్రుడు
రోహిణి	వృషభం	వైశ్య	చతుష్ప	సర్ప	మను	అంత్య	శుక్రుడు
మృగశిర 1,2	వృషభం	వైశ్య	చతుష్ప	సర్ప	దేవ	మధ్య	శుక్రుడు
మృగశిర 3,4	మిధున	శూద్ర	మనుష్య	సర్ప	దేవ	మధ్య	బుధుడు
ఆర్ద్ర	మిధున	శూద్ర	మను	శునక	మను	ఆది	బుధుడు
పునర్వసు 1,2,3	మిధున	పూద్ర	మను	మార్జాల	దేవ	ఆది	బుధుడు
పునర్వసు 4పా	కర్కాట	బ్రహ్మ	జలచర	మార్జాల	దేవ	ఆది	చంద్రుడు
పుష్య	కర్కాట	బ్రహ్మ	జలచర	మేక	దేవ	మధ్య	చంద్రుడు
ఆశ్లేష	కర్కాట	బ్రహ్మ	జలచర	మార్జాల	రాక్ష	అంత్య	చంద్రుడు
మఘ	సింహ	క్షత్రి	చతుష్ప	మూషిక	రాక్ష	అంత్య	రవి
పూర్వఫల్గుణి	సింహ	క్షత్రి	చతుష్ప	మూషిక	మను	మధ్య	రవి
ఉత్తర 1పా	సింహ	క్షత్రి	చతుష్ప	గోవు	మను	ఆది	రవి
ఉత్తర 1,2,3	కన్య	వైశ్య	మను	గోవు	మను	ఆది	బుధుడు
హస్త	కన్య	వైశ్య	మను	దున్న	దేవ	ఆది	బుధుడు
చిత్ర 1,2పా	కన్య	వైశ్య	మను	వ్యాఘ్ర	రాక్ష	మధ్య	బుధుడు
చిత్ర 3,4పా	తుల	శూద్ర	మను	వ్యాఘ్ర	రాక్ష	మధ్య	శుక్రుడు
స్వాతి	తుల	శూద్ర	మను	దున్న	దేవ	అంత్య	శుక్రుడు
విశాఖ 1,2,3	తుల	శూద్ర	మను	వ్యాఘ్ర	రాక్ష	అంత్య	శుక్రుడు
విశాఖ 4పా	వృశ్చిక	బ్రహ్మ	కీట	వ్యాఘ్ర	రాక్ష	అంత్య	కుజుడు
అనూరాధ	వృశ్చిక	బ్రహ్మ	కీట	లేడి	దేవ	మధ్య	కుజుడు
జ్యేష్ఠ	వృశ్చిక	బ్రహ్మ	కీట	లేడి	రాక్ష	ఆది	కుజుడు
మూల	ధను	క్షత్రి	మను	శునక	రాక్ష	ఆది	గురుడు
పూర్వాషాఢ	ధను	క్షత్రి	చతుష్ప	వానర	మను	మధ్య	గురుడు
ఉషా 1పా	ధను	క్షత్రి	చతు	ముంగీస	మను	అంత్య	గురుడు
ఉషా 2,3,4పా	మకర	వైశ్య	చతు	ముంగీస	మను	అంత్య	శని
శ్రవణ	మకర	వైశ్య	చతు	వాన	దేవ	అంత్య	శని
ధని 1,2	మకర	వైశ్య	జలచర	సింహ	రాక్ష	మధ్య	శని
ధని 3,4	కుంభ	శూద్ర	మను	సింహ	రాక్ష	మధ్య	శని
శతతా	కుంభ	శూద్ర	మను	అశ్వ	రాక్ష	ఆది	శని
పూ.భా 1,2,3	కుంభ	శూద్ర	మను	సింహ	మను	ఆది	శని
పూ.భా. 4పా	మీన	బ్రహ్మ	మను	సింహ	మను	ఆది	గురుడు
ఉ.భా	మీన	బ్రహ్మ	జలచర	గోవు	మను	మధ్య	గురుడు
రేవ	మీన	బ్రహ్మ	జలచర	గజ	దేవ	అంత్య	గురుడు

సంక్రమణ పుణ్యకాల విజ్ఞానం

1. మేషరాశి యందు సూర్యుడు ప్రవేశించు సంక్రమణమునకు విషువమని పేరు. ఈ సంక్రమణమునకు పూర్వము 10 ఘడియల కాలము, పరము నందు 10 ఘడియలు కాలం విషువ పుణ్యకాలం. ఆ పుణ్యకాలమందు స్నానదానములు చేయుట పుణ్యముగా భావించవలెను.

2.	వృషభం నందు	సంక్రమణమునకు	విష్ణుపదమని పేరు	పూర్వమునందు 16 ఘడియలు పుణ్యకాలం
3.	మిథునమందు	"	షడశీతి	పరము 16 ఘడియలు
4.	కటకమునందు	"	ఆయనము	పూర్వము 30 ఘడియలు
5.	సింహమునందు	"	విష్ణుపదము	పూర్వము 16 ఘడియలు
6.	కన్యయందు	"	షడశీతి	పరము 16 ఘడియలు
7.	తులయందు	"	విషువము	పూర్వము 15 ఘడియలు పరము 15 ఘడియలు
8.	వృశ్చికముయందు	"	విష్ణుపదము	పూర్వము 16 ఘడియలు
9.	ధనుస్సుయందు	"	షడశీతి	పరము 16 ఘడియలు
10.	మకరమునందు	"	ఆయనము	పరము 40 ఘడియలు
11.	కుంభమునందు	"	విష్ణుపదము	పూర్వం 16 ఘడియలు
12.	మీనమునందు	"	షడశీతి	పరము 16 ఘడియలు

ఈ విష్ణుపద, షడశీతి, విషువ, ఆయన అను నామములు గల సూర్య సంక్రమణ పుణ్యకాలములో ఉత్తరోత్తమరము పుణ్యమధికముగా తెలియవలెను.

వాస్తు కర్తరీ విజ్ఞానము

సూర్యుడు భరణీ నక్షత్రము యొక్క 3,4 పాదముల యందు సంచరించుచుండగాను, కృత్తికా నక్షత్రము 1,2,3,4 పాదముల యందు సంచరించుచుండగాను, రోహిణీ నక్షత్రము యొక్క మొదటి పాదమునందు సంచరించుచుండగాను, ఆ కాలము కర్తరీ యను పేరుతో వ్యవహరింపబడుచున్నది. ఆ కాలము నందు గృహమునకు శంకుస్థాపన మొనరించినను, గృహనిర్మాణ మొనరించినను అగ్నిహోత్ర ప్రీతికరములగును అని కాలామృతం, కృష్ణవాస్తు మొదలగు గ్రంథములు చెప్పుచున్నవి.

కృష్యారంభమునకు యుక్తకాలము

అనూరాధ, హస్త, చిత్త, స్వాతి, రోహిణి, ధనిష్ట, మఘ, అశ్విని, ఉత్తర ఫల్గుణి, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి, మూల ఈ నక్షత్రములును, భాను, భౌమ, బుధ, శుక్ర వారములును, భూమి దున్నుట ఆరంభించుట చేత శుభము కలుగుననియును, సోమవారము మధ్యమమనియును, రిక్త తిథులను, దగ్ధ తిథులను, పాడ్యమియును, అమావాస్యయును, అవమయును, వైధృతి, వ్యాఘాత, వ్యతీపాత యోగములును, భద్రవాకరణమును అనువానిని విడిచిపెట్టి, మిగిలిన దినముల యందు కృషిని చేయుటకు నూతనముగా ప్రవేశించుటచేత శుభములు కలుగును.

ఏరువాకకు యుక్తకాలము

విశాఖ, హస్త, మృగశిర, మఖ, పునర్వసు, రోహిణి, అశ్వని, శ్రవణం, ధనిష్ట, శతభిషం, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, మూల, రేవతి, స్వాతి, అనూరాధ, పుష్యమి నక్షత్రముల యందును, కుజ గురు, భానువారుల యందును, వృషభము, మీనము, మిథునము, కన్య, ధనుస్సు, వృశ్చికము ఈ లగ్నముల యందును, కృషి కర్మను ఆరంభించుటచేత నానా విధములయిన శుభఫలములు కలుగును. తులా లగ్నము నందు కృషి కర్మ నారంభించిన ప్రాణహాని కలుగును. మకరమునందారంభించిన సస్యనాశనమును, కుంభమునందారంభిన చోరభయమును, మేషమునందారంభించిన పశుహానియు, కర్కాటకము నందారంభించిన దహనమును, సింహమునందారంభించిన యెడల సర్పముల వలన మనుష్యులకు భయమును కలుగును.

చెఱకు, అరటి, మామిడిచెట్లు వేయుటకు యుక్తకాలము

రేవతి, ఉత్తర, రోహిణి, పుష్యమి, హస్త, పునర్వసు, మూల, స్వాతి, శతభిషం, అశ్వని ఈ 10 నక్షత్రములను గురు, బుధ సోమవారములును; కన్య, కర్కాటక, మిథున, వృషభ, మీన, మకర రాశులును అన్ని విత్తనములు నాటుటకు, కృషికర్మ ఆరంభించుటకు, విత్తనములు చల్లుటకు ప్రశస్తములైనవి. పైన చెప్పబడిన కార్యములను ముహూర్తములు చూచి ప్రారంభించిన సంపూర్ణముగా సకల సస్యములు ఫలించును.

ఉల్లితోట వేయుటకు యుక్తకాలము

రేవతి, అశ్వని, అనూరాధ, స్వాతి, శతభిషం, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, జ్యేష్ఠ, శ్రవణం, మూల, మృగశిర ఈ 13 నక్షత్రములును; ఆది, గురు, సోమవారములును; పంచమి, దశమి, పూర్ణిమ తిథులును; మకర, మీన, వృశ్చిక, ధనుః, కుంభములు ఈ లగ్నములున్ను ఉల్లి విత్తనములు పాతిపెట్టుటకు మేలని వశిష్ఠాది మహామునులు తెలిపిరి.

శనగ విత్తనము మొదలగునవి చల్లుటకును, విత్తనములు కట్ట కట్టుటకును యుక్తకాలము

మూల, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శ్రవణము, మృగశిర, పునర్వసు, ధనిష్ఠ, రేవతి, రోహిణి, అనూరాధ, స్వాతి ఈ 12 నక్షత్రముల యందును, కర్కాటకము, ధనుస్సు, తుల, వృషభము, సింహము, వృశ్చికము, కుంభము ఈ లగ్నముల యందును, బుధ, గురు, శుక్ర వారముల యందును శనగ, గోధుమ, కందులు ఈ విత్తనములు చేలయందు చల్లుటచేత అధికముగా ఫలించునని యెరుంగవలయును. మరియు మూల, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, అనూరాధ, విశాఖ, మఖ, శ్రవణము, రేవతి, పుష్యమి... ఈ 10 నక్షత్రముల యందు నానాజాతి విత్తనములను మూటలు కట్టి పెట్టుటచే నానా విధములగు శుభములు కలుగును.

మౌఢ్యమందు జేయతగని కార్యములు

గురు శుక్రులలో ఎవరయినను అస్తంగతుండగుచుండగా బావి, కొలను, చెరువు త్రవ్వుట, యాగము గమనము, క్షురకర్మ, దేవతా ప్రతిష్ఠ, వివాహోపనయనములు, విద్యారంభము, నూతన గృహారంభము, కర్ణవేధ, మహాదానములు, వనములు స్థాపించుట, పుణ్యతీర్థములు సేవించుట, నూతన మంత్రానుష్ఠానము చేయుట, పట్టాభిషేకములు మొదలయిన సమస్త శుభకార్యములు చేయుట వర్జింపవలయును. వివాహాది శుభకార్యములు క్షయమాసాధిక మాసముల యందు కూడా చేయకూడదు.

మౌఢ్యమందు చేయతగిన కార్యములు

ఆశ్లేషా జ్యేష్ఠా మూలాది గండ నక్షత్రముల శాంతులకును, రోగసంబంధమైన జపహోమాది శాంతులకును, గ్రహశాంతికిని, అభిషేకము, సమస్త వ్రతములు, ఉత్పాత దోషములు మొదలగు వాని శాంతులకును మాస ప్రయుక్తములగు పుంసవనాది కార్యములకును గురు శుక్ర మౌఢ్యములు దోషములు కానేరవు.

కర్తరి యందు జేయతగని కార్యములు

కర్తరి యందు చెట్లు నరుకుట, నారతీయుట, కృష్యారంభము చేయుట, విత్తనము వేయుట, భూమిని త్రవ్వుట, క్రొత్త గ్రామమును కట్టుట, గృహమును కట్టుట, క్షవరము చేసుకొనుట, తోటలు వేయుట, చెరువులు బావులు త్రవ్వుట, క్రొత్తబండి ఎక్కుట ఇట్టి కార్యములు చేయగూడదు.

కర్తరి యందు జేయతగిన కార్యములు

కర్తరి యందు ఉపనయనము, వివాహము, ప్రవేశము, యజ్ఞము, మంటపాదులు కట్టుట ఇట్టి కార్యములు చేయవచ్చును అని కొందరి అభిప్రాయము.

ఆయా మాసముల యందు చేయతగని కార్యములు

చిత్రి 6-15, వైయ్యాశి 7-16-17, అని 1-6 ఆడి 2-10, ఆవణి 2-9-28, పెరటాశి 16-29, అల్పిశి 6-20, కార్తికి 1-11-17, మార్గళి 6-9-11, తై 1-2-3-11-17, మాశి 15-16-17, ఫంగుని 6-15-17 ఇందులో కనీస తేదీలలో పగలు శుభకార్యములు వర్జింపతగినవి. ఇది ద్రావిడాచారము.

జన్మనక్షత్రమందు చేయతగిన కార్యములు

నిషేకము, యాగము, చౌలము, అన్నప్రాశనము, వ్యవసాయము, ఉపనయనము, పట్టాభిషేకము, భూసంపాదనము, అక్షరాభ్యాసము ఇట్టి కార్యములు చేయవచ్చును.

జన్మనక్షత్రమందు చేయతగని కార్యములు

పుంసవనము, యుద్ధం, సీమంతము, గర్భాదానము, శ్రాద్ధము, క్షౌరము, ఔషధసేవ, ప్రయాణము, వివాహము ఇవి చేయగూడదు. మరియును స్త్రీలకు వివాహ విషయమందు జన్మనక్షత్రము శ్రేష్ఠమని గ్రంథాంతరమందు చెప్పియుండుట వలన ఈ వివాహ నిషేధము పురుషుని విషయమని తెలియతగినది.

లగ్నముల యందు వదలతగిన కాలము

మేష, వృషభ, ధనుఃకన్యాలగ్నముల ఆదియందు భుజంగమును వేరుతోను; మీన, మకర, కర్కట, వృశ్చికముల కడపట రాహువను పేరుతోను; మిథున, కుంభ, తులా, సింహముల మధ్య భాగమందు గృధమను పేరుతోను లగ్నత్యాజ్యము కలదు. కనుక త్యాజ్యకాలము అరఘడియ దానిని విడువవలయును. మరియు కాలవిధానమందు లగ్నమునకు ఆదియందు విషఘడియలు వచ్చినచో ఆ ఘడియలను మాత్రము త్రోసి శుభకర్మలు చేయవచ్చును. కడపట విషఘడియలు తగిలిన లగ్నమునే విడువవలయును.

వివాహ ప్రకరణము
వివాహానంతరము చేయతగని కార్యములు

కుటుంబమునందొకరికి వివాహము జరిగిన ఆరుమాసములలోగా చెవులు కుట్టుట, ఉపనయనము, తీర్థయాత్ర, వ్రతములు, ఉద్యాపనము మొదలైన కార్యములు పనికిరావు. సంవత్సర ఋతు భేదములున్నచో పనికివచ్చును.

వివాహచక్రము – ఫలము

ఈశాన్యం సకలసంపదలు	తూర్పు శుభము	ఆగ్నేయం వంశహాని
ఉత్తరం ధనము ధాన్యం	మధ్య దంపతులకు మరణం	దక్షిణ వైధవ్యం
వాయువ్యం స్త్రీ వ్యభిచారిణి	పశ్చిమం ఋణం, వ్యాధి	నైఋతి కులవృద్ధి

నిడుపుగా నాలుగు రేఖలును అడ్డముగా నాలుగు రేఖలును లిఖింపంగా తొమ్మిది గదులు గల వివాహచక్రము ఏర్పడును. ఆ చక్రమునందు సూర్యుడున్న నక్షత్రము మొదలుకొని, మధ్యం, ప్రాక్, ఆగ్నేయాది క్రమంగా గదికి మూడు నక్షత్రముల చొప్పున 9 గదులకు (9×3 = 27) నక్షత్రములు లిఖించవలయును. అప్పుడు చంద్రుడున్న నక్షత్రము అనగా వివాహ ముహూర్త కాలానికి చంద్రనక్షత్రము, యే దిక్కున గదిలో ఉన్నదో తెలుసుకొనవలయును. ఆ దిక్కున ఏ ఫలము ఈ ఫలచక్రమున చూపబడినదో చూడుము. అది శుభఫలమే. ఆ నక్షత్రమున వివాహము శుభప్రదము. ఈ చక్రమును, ఫలములను, శివుడు నందికేశ్వరునకు చెప్పినాడు అని కాళిదాసు చెప్పినాడు.

వింశతి (కూట వర్గములు)

దైవజ్ఞులు వివాహప్రకరణమున వధూవరుల సొంతనములను గూర్చి కొందరు వింవతి వర్గములనియు, కొందరు ద్వాదశి వర్గములనియు, దశవర్గములనియు, కొందరు అష్టవర్గములనియు, కొందరు షడ్వర్గములు ప్రధానమనియు, కొందరు చతుర్వర్గములు ప్రధానమనియు చెప్పుచున్నారు.

శాస్త్రముల అభిప్రాయము అనుసరించి ఇరువది వర్గములు ఈ క్రింద వివరించబడుచున్నవి.

వింశతి వర్గ నామములు

1. గ్రహమైత్రవర్గము
2. గణవర్గము
3. స్త్రీ దీర్ఘవర్గము
4. యోనివర్గము
5. నాడీవర్గము
6. రాశివర్గము
7. మహేంద్రవర్గము
8. గణిత గతాయుష్య వర్గము
9. ఆయవర్గము
10. వశ్యవర్గము
11. దినవర్గము
12. జాతివర్గము
13. వేదావర్గము
14. పక్షివర్గము
15. రజ్జువర్గము
16. యోగినీవర్గము
17. లింగవర్గము
18. భూతవర్గము
19. చంద్రయోగవర్గము
20. గోత్రవర్గము

1. గ్రహమైత్ర వర్గ వివరణము :

గ్రహములు	రవికి	చంద్రునకు	కుజునకు	బుధునకు	గురునకు	శుక్రునకు	శనికి
మిత్రులు	చం-కు-గు	ర-బు	ర-చం-గు	ర-శు	ర-చం-కు	బు-శ	బు-శు
సములు	బు	కు-గు-శు-శ	శు-శ	కు-గు-శ	శ	కు-గు	గు
శత్రువు	శు-శ	లేరు	బు	చం	బు-శు	ర-చం	ర-చం-కు

విశేషములు

రాశిచక్రమందు గ్రహమునకు 2-3-4-10-11-12 స్థానమందుగల గ్రహములు తాత్కాలిక మిత్రులగుచున్నారు. 1-5-6-7-8-9 స్థానములందుగల గ్రహములు తాత్కాలిక శత్రువులగుచున్నారు.

నైసర్గిక మిత్రులు తాత్కాలిక మిత్రులయిన, ఆది మిత్రులగుచున్నారు.

నైసర్గిక శత్రువులు తాత్కాలిక శత్రువులైన ఆది శత్రువులగుచున్నారు.

నైసర్గిక మిత్రులు తాత్కాలిక శత్రువులైనను, నైసర్గిక శత్రువులు తాత్కాలిక మిత్రులైన సములు అగుచున్నారు.

నైసర్గిక సములు తాత్కాలిక శత్రువులైన, శత్రువులుగానే అగుచున్నారు. తాత్కాలిక మిత్రులైన మిత్రులుగానే అగుచున్నారు అని తెలియదగియున్నది.

ఫలం : వధూవరుల యొక్క జన్మ రాశ్యాధిపతులు మిత్రులైనను, ఏకరాశ్యాధిపత్యము కలిగియున్నను శుభప్రదము. శత్రువులైన వధూవరులు పరస్పరము కలహము కలవారగుదురు.

2. గణవర్గ : పునర్వసు, పుష్యమి, స్వాతి, హస్త, శ్రవణం, రేవతి, అనూరాధ, మృగశిర, అశ్విని ఈ తొమ్మిది నక్షత్రములు మనుష్య నక్షత్రములు.

రోహిణి, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి, ఆర్ద్ర, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర ఈ తొమ్మిది నక్షత్రములు దేవగణ నక్షత్రములు.

కృత్తిక, ఆశ్లేష, మఖ, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, ధనిష్ట, శతభిషం ఈ తొమ్మిది నక్షత్రములు రాక్షసగణ నక్షత్రములు.

వధూవరుల నక్షత్రములు ఏకగణమైన ఉత్తమం, దేవమనుష్యగణములలో చేరిన మధ్యమం, దేవరాక్షస గణములలో చేరిన మరణం అని తెలియదగినది.

3. స్త్రీ దీర్ఘవర్గ :

ఫలం : వధూనక్షత్రము మొదలు వరనక్షత్రముల వరకు లెక్కింపగా ప్రథమ నవకములో చేరియున్న అశుభం. సదా కలహప్రదము అనియు, రెండవ నవకములో చేరియున్న మధ్యమఫలము అనియు, మూడవ నవకములో చేరియున్న శుభదాయకము అనియు దైవజ్ఞులలో కొందరు చెప్పుచున్నారు. మరికొందరు అట్లు లెక్కించుటలో వరనక్షత్రము నుంచి 13 నక్షత్రములకు పైన యున్న అత్యంత శుభదాయకమని చెప్పుచున్నారు. మరికొందరు వర నక్షత్రమునకు పై సంఖ్యలో నున్న శుభకరమేననియు చెప్పుచున్నారు.

4. యోనివర్గ :

అశ్విని – శతభిషం, గుఱ్ఱములు; భరణి – రేవతి, యేనుగులు; కృత్తిక – పుష్యమి, మేకలు; రోహిణి – మృగశిర, సర్పములు; ఆర్ద్ర – మూల, కుక్కలు; పున – ఆశ్లేష, పిల్లులు; మఘ – పుబ్బ, ఎలుకలు; హస్త – స్వాతి, ఎనుములు; చిత్త – విశాఖ, పులులు; అనూ – జ్యేష్ఠ, జింకలు; ఉ.ఫ. – ఉ.భా., ఆవులు; అభి – ఉ.షా, ముంగిసలు; పూ.భా – ధని, సింహములు, పూ.షా. – శ్రవ, కోతులు; ఈ నక్షత్రముల జంటలలో మొదటి నక్షత్రము పురుష నక్షత్రముగాను, రెండవ నక్షత్రము స్త్రీ నక్షత్రముగాను తెలియదగియున్నది.

ఫలం : స్త్రీ పురుషులు ఏకయోగి వర్గములో చేరియున్న సంపద కలుగును. వేరు వేరు యోనివర్గములే నున్న మధ్యమ ఫలము. శత్రుత్వము గల యోని వర్గములలో చేరిన అశుభప్రదము మరియు స్త్రీ తారలకు స్త్రీ తారల తోటి సంబంధము కలుగకూడదు. అట్లు జరిగెనేని మధ్యమ ఫలము, పురుష తారలకు పురుష తారలతోటి సంబంధం కలిగిన దాంపత్యము, సర్వకాల సర్వావస్థల యందును కలహములు కలదై అశుభమును పొందుచున్నది.

నైసర్గిక విరోధము కల జంటలు – వివరములు :

1. గో–వ్యాఘ్రములు, 2. గజ–సింహములు, 3. అశ్వ–మహిషములు, 4. శునక–హరిణములు, 5. నకుల–సర్పములు, 6. వానర–మేఘములు, 7. మార్జాల–మూషకములు.

ఇటుల యే నక్షత్రములకు పరస్పర విరోధము స్వతస్సిద్ధమో అట్టి విరుద్ధ నక్షత్రముల సంబంధము కలిగిన వధూవరులు సదా వైరములు కలవారై యుందురు అని తెలియదగియున్నది.

5. నాడీవర్గ :

(18) చతుష్పాన్నక్షత్రములు – ఈ నక్షత్రముల యందు బుట్టిన స్త్రీకి అశ్విన్యాదిగా మూడువ్రేళ్ళ యందును

(6) త్రిపాన్నక్షత్రములు – ఈ నక్షత్రముల యందు బుట్టిన స్త్రీకి కృత్తిక మొదలుగా నాలుగు వ్రేళ్ళ యందును

(3) ద్విపాన్నక్షత్రములు – ఈ నక్షత్రముల యందు బుట్టిన స్త్రీకి మృగశిర మొదలుగా అయిదువ్రేళ్ళ యందును, లెక్కించగా కన్యా జన్మనక్షత్రము వరుని జన్మనక్షత్రమున్న వ్రేలియందు కాక మరియొక వ్రేలు యందున్న శుభకరమున్నూ సౌభాగ్య ప్రదాయకమున్నూ అగుచున్నది, అని తెలియవలెను.

6. రాశివర్గ :

స్త్రీరాశికి – పురుషరాశి	12 అయిన	
పురుషరాశి – స్త్రీ రాశి	2 అయిన	దీర్ఘాయుష్యము

వ్యుత్క్రమముగా

స్త్రీ రాశికి – పురుషరాశి	2 అయిన	
పురుషరాశికి – స్త్రీ రాశి	12 అయిన	మృత్యువు

ఇటులనే పై భాగములను తెలియదగియున్నది.

అనగా స్త్రీ రాశికి పురుషరాశి 12–11–10–9–8 అయిన క్రమముగా దీర్ఘాయుష్యం, సౌఖ్యం, ధనసమృద్ధి, శుభము, పుత్రసంపదలు కలుగును. శుభకరములు అని తెలియవలయును.

స్త్రీ రాశికి పురుషరాశి 2–3–4–5–6 అయిన క్రమముగా మరణము, దుఃఖము, దారిద్ర్యము, అశుభము, పుత్రనాశనం కలుగును. అశుభకరమని తెలియదగియున్నది.

స్త్రీ రాశికి పురుషరాశి ఒక్కటియైనను సమసప్తక రాశులైనను అత్యుత్తమము. అనగా పుత్రలాభము, అన్యోన్యానురాగము, మాంగల్యము, సర్వసంపదలు లభించును. శుభదాయకము అని తెలియదగియున్నది.

7. మహేంద్రవర్గ :

వధూనక్షత్రం మొదలు వరనక్షత్రం వరకు గణనము చేయగా 4–7–10–13–16–19–22–25. ఈ ఎనిమిది వర్గములు మహేంద్రవర్గములు. ఈ సంఖ్యలు వచ్చిన దంపతులకు సుపుత్ర ప్రదములు. ఇతర వర్గములు (అనగా 1–2–3–5–6–8–9–11–12–14–15–17–18–20–21–23–24–26–27) ఈ సంఖ్యలు వచ్చిన దంపతులకు కలహప్రదములు అని తెలియవలెను.

8. గణితగతాయుష్య వర్గ :

వధూవరుల జన్మ నక్షత్రములలో వధూనక్షత్రము మొదలు వరనక్షత్రము వరకు (అభిజిత్తుతో లెక్కించవలెను) లెక్కించి ఆ సంఖ్యను 7చే గుణించి 28చే భాగించగా మిగిలిన శేషం వధూశేషం తిరిగి ఇటులనే వరనక్షత్రం మొదలు వధువు నక్షత్రం వరకు (అభిజిత్‌తో లెక్కించవలెను) లెక్కించి ఆ సంఖ్యను 7చే పెంచి 28చే భాగించగా మిగిలిన శేషము వరశేషం.

ఫలం : ఈ వరశేషము వధూశేషము కంటే తక్కువయిన యెడల దంపతులలో ముందు పురుషునకు మరణం కలుగును. పరశేషమధికమయిన ముందు స్త్రీకి మరణం కలుగును అని తెలియవలెను.

9. ఆయవర్గ :

తూర్పు	–	ధ్వజ	అశ్విని	ఆశ్రేష	అనూరాధ	పూర్వాభాద్ర
ఆగ్నేయం	–	ధూమ	భరణి	మఖ	జ్యేష్ఠ	ఉత్తరాభాద్ర
దక్షిణం	–	సింహ	కృత్తిక	పుబ్బ	మూల	రేవతి
నైఋతి	–	శునక	రోహిణి	ఉత్తర	పూర్వాషాఢ	
పడమర	–	వృషభ	మృగశిర	హస్త	ఉత్తరాషాఢ	
వాయువ్య	–	ఖర	ఆర్ద్ర	చిత్త	శ్రవణం	
ఉత్తర	–	గజ	పునర్వసు	స్వాతి	ధనిష్ఠ	
ఈశాన్య	–	కాక	పుష్యమి	విశాఖ	శతభిషం	

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములలో పురుష జన్మనక్షత్రం యే అయము గల నక్షత్రములలో ఉన్నదో తెలుసుకొని ఆ ఆయనమునకు అయిదవ అయనమునగల నక్షత్రముల యందు స్త్రీ జన్మనక్షత్రముండెనేని నిత్యము వధూవరులు కలహములు కలిగియుందురు.

10. వశ్యవర్గ :

మేషరాశికి సింహవృశ్చిక రాశులు వశ్యములు	తులారాశికి మకర కన్యారాశులు వశ్యములు
వృషభరాశికి కటక తులారాశులు వశ్యములు	వృశ్చికరాశికి కటకరాశి వశ్యములు
మిథునరాశికి కన్యారాశి వశ్యములు	ధనూరాశికి మీనరాశి వశ్యములు
కటకరాశికి వృశ్చిక ధనూరాశులు వశ్యములు	మకరరాశికి మేష కుంభరాశులు వశ్యములు
సింహరాశికి తులారాశి వశ్యములు	కుంభరాశికి మేషరాశి వశ్యములు
కన్యారాశికి మీన మిథునరాశులు వశ్యములు	మీనరాశికి మకరరాశి వశ్యములు

ఫలం : స్త్రీ రాశికి పురుషరాశికి వశ్యయోగము కలుగుట వలన శుభమని తెలియదగినది.

11. దినవర్గ :

వధూనక్షత్రం మొదలుకొని వరనక్షత్రం వరకు లెక్కించి 9చే భాగించగా శేషం 1. మృత్యువు 2. వ్రేమ 3. ఆపద 4. సుఖం 5. పీడ 6. పశులాభం 7. రోగప్రాప్తి 8. ప్రజావృద్ధి 9. శత్రువృద్ధి గాన సరిసంఖ్య శుభదాయకమనియు విషమసంఖ్య అశుభదాయకము అనియు తెలియవలెను.

12. జాతివర్గ :

కటకరాశి	మీనరాశి	వృశ్చికరాశి	బ్రాహ్మణజాతి
సింహరాశి	ధనూరాశి	మేషరాశి	క్షత్రియజాతి
తులరాశి	మిథునరాశి	కుంభరాశి	వైశ్యజాతి
వృషభరాశి	కన్యారాశి	మకరరాశి	శూద్రజాతి

వధూవరుల రాశులొకవర్గము కలవైయున్న శుభకరం, వరరాశి కంటే వధూరాశి అధికవర్గము కలవైయున్న అశుభకరం. హీనరాశియైయున్న మధ్యమ ఫలము అని తెలియదగియున్నది.

13. వేధావర్గ : అశ్విని-జ్యేష్ఠ, భరణి-అనూరాధ, కృత్తిక-విశాఖ, రోహిణి-స్వాతి, ఆర్ద్ర-శ్రవణం, పునర్వసు-ఉత్తరాషాఢ, పుష్య-పూర్వాషాఢ, ఆశ్రేష-మూల, మఖ-రేవతి, పుబ్బ-ఉత్తరాభాద్ర, ఉత్తర-పూర్వాభాద్ర, హస్త-శతభిషం.

ఫలం : ఈ జంట నక్షత్రములు పరస్పర విరోధములు కలవి. చిత్త, మృగశిర, ధనిష్ఠ ఈ ద్విపాన్నక్షత్రములు మూడు అన్యోన్య విరోధములు కలవి గాన ఈ నక్షత్రముల జంటలలో ఒక జంట దంపతుల జన్మనక్షత్ర ద్వయమై యుండెనేని దంపతులకు సదా విరోధము సిద్ధమై యుండును.

14. పక్షివర్గ : 1. గరుడపక్షి 2. పింగళపక్షి 3. కాకి 4. కోడి 5. నెమలి. ఇవి అయిదు పక్షులు.

5 అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిరకు	గరుడపక్షి	అధిపతి
5 ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్రేష, మఖ, పుబ్బకు	పింగళపక్షి	అధిపతి
6 ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధకు	కాకి	అధిపతి
5 జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం	కోడి	అధిపతి
6 ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి	నెమలి	అధిపతి

వధూవరుల జన్మ నక్షత్రములు, ఒక పక్షి ఆధిపత్యములో యున్న అన్యోన్యము, ప్రీతి కలవారై యుందురు. ఆ నక్షత్రములు వేరు వేరు పక్షుల ఆధిపత్యములో యున్న నిత్యము కలహము కలవారై యుందురు.

15. రజ్జువర్గ :

అశ్విని, ఆశ్లేష, మఖ, జ్యేష్ఠ, మూల, రేవతి – ఈ ఆరు పాదరజ్జు నక్షత్రములు
భరణి, పుష్యమి, పుబ్బ, అనూరాధ, పూ.షా., ఉ.భా., – ఈ ఆరు కటిరజ్జు నక్షత్రములు
కృత్తిక, పునర్వసు, ఉత్తర, విశాఖ, ఉ.షా., పూ.భా., – ఈ ఆరు ఉదరరజ్జు నక్షత్రములు
రోహిణి, ఆర్ద్ర, హస్త, స్వాతి, శ్రవణం, శతభిషం – ఈ ఆరు కంఠరజ్జు నక్షత్రములు
మృగశిర, చిత్త, ధనిష్ట – ఈ మూడు శిరోరజ్జు నక్షత్రములు

స్త్రీ పురుష నక్షత్రములు, శిరోరజ్జువు యందున్న భర్తను, కంఠరజ్జుయందున్న భార్యను, ఉదర రజ్జువు యందున్న కుమారులను నశింపజేయును. కటిరజ్జుయందున్న దారిద్ర్యమును, పాదరజ్జు యందున్న వ్యభిచారము కలుగచేయును.

16. యోగినీవర్గ : 1. బ్రాహ్మణీ 2. కౌమారీ 3. వారాహీ 4. సిద్ధా 5. వైష్ణవీ 6. మాహేంద్రీ 7. చాముండీ 8. మహేశ్వరీ అను యెనిమిది దిక్పక్తులు కలవు.

బ్రాహ్మణి	:	తూర్పు	– అశ్విని	ఆశ్లేష	అనూరాధ	పూర్వాభాద్ర
కౌమారీ	:	ఆగ్నేయం	– భరణి	మఖ	జ్యేష్ఠ	ఉత్తరాభాద్ర
వారాహీ	:	దక్షిణం	– కృత్తిక	పుబ్బ	మూల	రేవతి
సిద్ధా	:	నైఋతి	– రోహిణి	ఉత్తర	పూర్వాషాఢ	
వైష్ణవీ	:	పడమర	– మృగశిర	హస్త	ఉత్తరాషాఢ	
మహేంద్రీ	:	వాయువ్యం	– ఆర్ద్ర	చిత్త	శ్రవణం	
చాముండీ	:	ఉత్తరం	– పునర్వసు	స్వాతి	ధనిష్ట	
మహేశ్వరీ	:	ఈశాన్యం	– పుష్యమి	విశాఖ	శతభిషం	

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములు ఒక శక్తి నక్షత్రములలో యున్న యెడల అన్యోన్య ప్రేమ కలవారై యుందురు. భిన్న శక్తుల నక్షత్రములలో యున్న యెడల పరస్పరము కలహము కలవారై యుందురు.

17. లింగవర్గ : భరణి, ఆర్ద్ర, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, చిత్త, స్వాతి, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, ధనిష్ట, రేవతి – ఈ 14 నక్షత్రములు స్త్రీ లింగములు.

మృగశిర, మూల, శతభిషం – ఈ 3 నక్షత్రములు నపుంసక లింగములు – అశ్విని, కృత్తిక, రోహిణి, పునర్వసు, పుష్యమి, హస్త, అనూరాధ, శ్రవణం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర – ఈ పది నక్షత్రములు పుంలింగములు.

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములు ఏకలింగము కలవైయున్న పరస్పరము ప్రేమ కలవారై యుందురు. భిన్నలింగము కలవైయున్న పరస్పరము కలహము కలవారై యుందురు.

18. భూతవర్గ :

5 పృథ్వీ	–	అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర
6 జలం	–	ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ
5 వాయువు	–	జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం
5 ఆకాశం	–	ధనిష్ట, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములలో నొకటి జలవర్గములోను మరియొకటి అగ్నివర్గములలోను చేరిన వధూవరులకు మరణం సంభవించును. మిగిలిన నక్షత్రములు శుభకరములగును.

19. చంద్రయోగవర్గ :

తూర్పు–ఇంద్రుడు	పాడ్యమి–నవమి	అశ్విని	ఆశ్లేష	అనూరాధ	పూర్వాభాద్ర	సూర్య
ఆగ్నేయం–అగ్ని	విదియ–దశమి	భరణి	మఘ	జ్యేష్ఠ	ఉత్తరాభాద్ర	చంద్ర
దక్షిణం–యముడు	తదియ–ఏకాదశి	కృత్తిక	పుబ్బ	మూల	రేవతి	కుజ

నైఋతి-నిర్ఋతి	చవితి-ద్వాదశి	రోహిణి	ఉత్తర	పూర్వాషాడ	బుధ
పశ్చిమం-వరుణుడు	పంచమి-త్రయోదశి	మృగశిర	హస్త	ఉత్తరాషాఢ	గురు
వాయువ్యం-వాయువు	షష్ఠి-చతుర్దశి	ఆర్ద్ర	చిత్త	శ్రవణం	శుక్ర
ఉత్తరం-కుబేరుడు	సప్తమి-పూర్ణిమ	పునర్వసు	స్వాతి	ధనిష్ట	శని
ఈశాన్యం-ఈశానుడు	అష్టమి-అమావాస్య	పుష్యమి	విశాఖ	శతభిషం	రాహు

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములలో పురుషుని జన్మనక్షత్రము ఏ దిక్కున యున్నదో ఆ దిక్కునగల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గ్రహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వారికిని, స్త్రీ జన్మనక్షత్రమే దిక్కున యున్నదో, ఆ దిక్కునగల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గ్రహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వారికిని, మిత్రత్వమున్న దంపతులకు మిత్రత్వమును, శత్రుత్వమున్న దంపతులకు శత్రుత్వమును, సమత్వమున్న దంపతులకు సమత్వమును ఉండునని తెలియవలెను.

20. గోత్రవర్గ :

మరీచి	అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి
అత్రి	మృగశిర	ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి
సిష్ఠ	ఆశ్లేష	మఖ	పుబ్బ	ఉత్తర
అంగిరా	హస్త	చిత్త	స్వాతి	విశాఖ
పౌలస్త్య	అనూరాధ	జ్యేష్ఠ	మూల	పూర్వాషాఢ
పులహ	ఉత్తరాషాఢ	అభిజిత్	శ్రవణం	ధనిష్ట
క్రతు	శతభిషం	పూర్వాభాద్ర	ఉత్తరాభాద్ర	

అశ్వన్యాది నాలుగు నక్షత్రములు మరీచి గోత్రములకు చెందియున్నవి. మృగశీర్షాది నాలుగు నక్షత్రములు అత్రి గోత్రమునకు చెందియున్నవి. ఇటులనే నక్షత్రముల గోత్రములను కూడా తెలియవలెను.

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములు ఒక గోత్రమునకు చెందియున్న యెడల వధూవరులు నిత్యము కలహము కలవారై యుందురు. భిన్న గోత్రములకు చెందియున్న యెడల శుభప్రదము. పైన వివరింపబడిన వింశతి వర్గములు వధూవరుల పొంతములను గూర్చి ముఖ్యములైనవి. ఈ ఇరువది వర్గముల యందు అనుకూల్యమును చూని స్త్రీ పురుషులకు దాంపత్యమును సమకూర్చుట ఉత్తమోత్తమము అయి యున్నది. ఇది దుర్లభం, అదృష్టమాత్రం కూడా అయి ఉన్నది. మొదటి ఆరు వర్గములు వివాహ సమయమున ముఖ్య తరములయు, మిగిలిన 14 వర్గములు అముఖ్యులైనను అభుచ్చయములుగా కాలజ్ఞులు చెప్పియున్నారు. గాన ఆ ఆరు వర్గముల యందు అనుకూల్యమును చూచి దాంపత్యము నిర్ణయించుట ఉత్తమము.

ప్రమాణముచే బ్రాహ్మణులు గ్రహమైత్ర వర్గములు, క్షత్రియులు గణ వర్గమును, వైశ్యులు స్త్రీ దీర్ఘ వర్గమును శూద్రులు యోనివర్గమును నియతముగా విచారించి స్త్రీ, పురుషులకు దాంపత్యమును నిర్ణయించవలెను. ఇతర వర్గములు అప్రధానములు, అభ్యుచ్చయ సాధనములుగా భావించవలెను. ఇతర వర్గములు దేశభేదముచే ప్రత్యేకముగా ప్రాధాన్యమునొందుచూ సాఫల్యములుగా భావింపచవలెను. ఇతర వర్గములు దేశభేదముచే ప్రత్యేకముగా ప్రాధాన్యము నొందుచూ సాఫల్యమును గడించుచునే యున్నవి. వైఫల్యము ఏ మాత్రమును లేదు, అని సమయశాస్త్ర పారదృశ్యలు చెప్పుచున్నారు.

పంచక రహితమును చేయుట

పంచకము ప్రతిపదాది తిథులు, భానువారాది వారములు, అశ్విన్యాది, నక్షత్రములు, మేషాది లగ్నములను జేర్చి ఆ సంఖ్యను తొమ్మిదితో భాగించగా మిగిలిన సంఖ్య 1 మృత్యు 2 అగ్ని 3 రాజు 4 చోర 5 రోగ పంచకములు అనబడును. ఇవి అశుభములు. చోర రోగములు రాత్రి యందును, రోగాగ్నులు పగటి యందును, మృత్యువు దివారాత్రముల యందును పనికిరానేరావు. అవసరమై ఆచరించవలసి వచ్చినప్పుడు 1-2-4-6-8 పంచకములకు క్రమముగా రత్నములు, చందనము, నిమ్మపండ్లు, దీపము, ధాన్యము దానముచేసిన రోగ పరిహారమగును అనికొందరి మతము. శాక, గుడ, లవణ, సతిల బంగారము, దానము చేయవలెనని కొందరి మతము.

పంచక రహితములో విశేషములు

సుముహూర్త నిర్ణయమునందు తిథి, వార, నక్షత్రలగ్నములు కాక ధ్రువకమును కూడా చేర్చిన పంచక మగును. అప్పుడు పంచకరహితమును చేయవలెను అని కొందరి మతము.

తా. ధ్రువకసంఖ్య మేషమునకు 4 వృషభమునకు 5 మిథునమునకు 6 కటకమునకు 5 సింహునకు 4 కన్యకు 3 తులకు 2 వృశ్చికమునకు 1 ధనుసుసకు 0 మకరమునకు 1 కుంభమునకు 2 మీనం 3 గా తెలియవలెను. పై నాలుగు సంఖ్యలతో ధ్రువకసంఖ్యను కూడా చేర్చి పంచక రాహిత్యము చేయవలెను.

తారాబలము

జన్మనక్షత్రములు, (లేక నామనక్షత్రము) మొదలు దిననక్షత్రము వరకు ఎంచి ఆ సంఖ్యను తొమ్మిదిచే భాగించగా మిగిలిన సంఖ్య 1 జన్మతార, 2 సంపత్తార, 3 విపత్తార, 4 క్షేమతార, 5 ప్రత్యుత్తార, 6 సాధనతార, 7 నైధనతార, 8 మిత్రతార, 9 పరమ మిత్రతార.

పైన చెప్పబడిన తొమ్మిది తారలలో జన్మతార వలన దేహనాశనమును, సంపత్తార వలన సంపదయమును విపత్తార వలన నాశనమును, క్షేమతారవలన క్షేమమును, ప్రత్యుత్తార వలన కార్యహానియు, సాధనతార వలన కార్యసాధనమును, నైధనతార వలన మరణమును, మిత్ర తార వలన సుఖసంపద వృద్ధియు, పరమ మిత్రతార వలన దేహ సౌఖ్యమును కలుగును.

శుభతారలు : సంపత్ – క్షేమ – సాధన – మిత్ర – పరమ మైత్రములు

అశుభతారలకు దానములు : జన్మతారకు శాకము – విపత్తారకు గుడము – ప్రత్యుత్తారకు లవణము, నైధనతారకు తిలసహిత కాంచనము, అశుభ తార యందు మిక్కిలి క్రూరకాలము – జన్మతారయందు 3వ పాదము విపత్తారయందు 1 పాదము, ప్రత్యుత్తార యందు 4 పాదము, నైధనతార యందు 2 పాదము. పరిగణము 1–వ పర్యాయము జన్మతారయు, 2–వ పర్యాయము విపత్తారయు, 3–వ పర్యాయము ప్రత్యుత్తారయు, మూడు పర్యాయముల యందు నైధనతారయు పనికిరానేరావు.

చంద్రబలమును చూచుట

చంద్రబలము జన్మరాశి (లేక నామరాశి) మొదలు 1–3–6–7–10–11 రాశుల యందు చంద్రుడు శుభుడు. 2–4–5–8–12 రాశుల యందు అశుభుడు. శుక్లపక్షమున 2–5–9 రాశుల యందును, కృష్ణ పక్షమున 4–8–12 రాశుల యందు శుభుడు.

కుజదోషము

వధూవరుల జాతకములలో కుజుడు 1–4–7–8–12 స్థానములలో ఉండిన అది కుజదోషము. ఆ దోషము పురుషునకు భార్యా వియోగము, స్త్రీకి భర్త వియోగము కలుగును.

కుజదోష నివారము

కర్కాటక సింహరాశులలోను, మకరరాశి యందును, కుజునికి మిత్ర క్షేత్రములందును జన్మించిన వారలకు ఈ కుజదోషము లేదు.

కుజుడు రెండవ స్థానమునందుండెడి కుజదోషము మిథున కన్యలలో నుండునప్పుడు లేదు. అటులనే పండ్రెండవ స్థానము వృషభతులలైనను, నాలుగవ స్థానమున మేషవృశ్చికములైనను, ఏడవ స్థానము మకర కర్కాటకములైనను, అష్టమ స్థానము ధనుర్మీనములైనను కుజదోషము లేదు.

కుజుడు బృహస్పతితో చేరినప్పుడును, చంద్రునితో చేరినప్పుడు కుజదోషము కలదు.

వధూవరులకు పైన చెప్పినట్లు 2–4–7–8–12 ఈ స్థానములలో ఉభయులకును కుజుడుండిన యెడల దోషము లేదు. దీర్ఘకాలము దాంపత్య సుఖమనుభవించి పుత్రారామ ధన క్షేత్రాదులతో సుఖింతురు. ఒకరు జాతకమునందే యుండిన కష్టనష్టములు కల్గును. ఇట్లు దేవ కేరళమందు చెప్పబడినది.

పురుషులకు 2, 12 యందును స్త్రీలకు 4, 7 యందును ఉభయులకు అష్టమమందును కుజుడుండెనేని కుజదోషము తప్పదని పెద్దల అభిప్రాయము.

1. **వివాహమునకు తగిన వయస్సు :** పురుషునకు 21వ సంవత్సరము నుండి తదుపరి బేసి సంవత్సరములు, కన్యకు 18వ సంవత్సరము నుండి సరి సంవత్సరముల యందు వివాహమునకు యుక్తవయస్సుగా చెప్పబడినది.

2. **వధూవరులకు చూడవలసి నాడీకూటమి :** అశ్విని మొదలు మూడు వ్రేళ్ళ యందు మూడేసి చొప్పున లెక్కించగా వధూవరుల నక్షత్రములు ఒకే వ్రేలిపైకి రారాదు. వచ్చినచో అశుభమందురు.

3. **రాశికూటము :** వధువు జన్మరాశి మొదలు – వరుని జన్మరాశి వరకు గణించగా – వరుని రాశి 7 అయిన శుభము. వధూవరుల రాశులు రెండూ ఒకటే అయిన శుభము. వధువు రాశికి వరుని 3,4,5,10,11 యగుట వరుని రాశికి వధువురాశి 3,4,5,10,11 యగుట శుభము.

4. **గ్రహ మైత్రి :** వధూవరుల జన్మరాశ్యాధిపతులు ఒకరే అయినను, మిత్ర అధిమిత్రములైననూ శుభము. శత్రువులైన అశుభము.

5. **స్త్రీ దీర్ఘకూటము :** వధువు నక్షత్రము నుండి 27 నక్షత్రములను 3 నవకముల క్రింది తొమ్మిదేసి చొప్పున వేసుకొనవలెను. అందు వరుని నక్షత్రము మొదటి నవకములో పడినచో కలహము. రెండవ నవకమునందైన సామాన్యం. 3వ నవకమైన శుభము. వధువు నక్షత్రమునకు వరుని నక్షత్రములైన ఉన్నచో శుభమేనని కొందరు చెప్పియున్నారు.

6. **గణకూటము :** అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, రేవతి ఇవి దేవగణములు. భరణి, రోహిని, ఆరుద్ర, పుబ్బ, ఉత్తర, పూర్వాషాడ, ఉత్తరాషాడ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర ఇవి మనుష్య గణములు. కృత్తిక, ఆశ్లేష, మఖ, చిత్త, విశాఖ, జ్యేష్ట, మూల, ధనిష్ఠ, శతభిషం ఇవి రాక్షస గణములు. వధూవరుల నక్షత్రములు ఒకే గణమందుండినచో మంచిది. వరుని నక్షత్రము దేవగణము, వధువుతార మానవ గణమైనను మంచిదే. వధువుతార రాక్షసగణమై వరుని తార ఇతర గణములందున్నచో ఆ సంసారము కష్టతరము. (ఈ పొంతనములు మేనరికము విషయములో చూడనక్కరలేదు)

7. **త్రిజ్యేష్ట :** వివాహమున వధూవరులకు త్రిజ్యేష్ఠ శబ్దము రాకూడదు. అనగా, వధూవరులిరువురకు జ్యేష్ఠ సంతానములై జ్యేష్ఠ మాసము గాని, జ్యేష్ఠా నక్షత్రముగాని కారాదు. అట్లే ఇరువురకు జ్యేష్ఠ జన్మనక్షత్రమై – ఒకరు జ్యేష్ఠులైనచో త్రిజ్యేష్ఠ యగును. ఒకరి జన్మతార జ్యేష్ఠయై ఇరువురునూ జ్యేష్ఠ జన్ములైన అదియూ త్రిజ్యేష్ఠయే. అట్లే ఒక జన్మతార జ్యేష్ఠయై, మరొకరు జ్యేష్ఠులై జ్యేష్ఠ మాసమైననూ త్రిజ్యేష్ఠయే. ఈ విధముగా చూచుకొని – త్రిజ్యేష్ఠను తప్పనిసరిగా వదిలివేయవలెను. జ్యేష్ఠులనగా స్త్రీ పురుష సంతానములో తొలివారిగా లెక్కించవలెను. వీరికన్నా ముందరి వారు ఎవరైనను మృతులైనచో – బ్రతికినవారిలో జ్యేష్ఠులుగా లెక్కించరాదు.

8. **వధూవరులకు కుజదోషము :** వధూవరులు ఇద్దరి జాతకమందును లగ్నమునుండియు, చంద్రుని నుండియు, శుక్రుని నుండి 1-2-4-7-8-12 స్థానములలో అంగారకుడు ఉన్నచో, ఆ దంపతులు దీర్ఘకాలము సుఖించెదరు. సంతాన సంపత్తి కలిగియుందురు. కావున కుజదోషము గల వరునకు కుజదోషముగల కన్యనిచ్చి పెండ్లి చేసినచో శుభమగును. అట్లుగాక, ఒక జాతకమున కుజదోషముండి మరియొకరి జాతకము కుజదోషము లేనిదైనచో ఆ దాంపత్యము వర్ధిల్లదు. పుత్రనాశనము, మరణ భయము కలుగును.

9. **పెండ్లి ముహూర్తమునకు కుజాష్టమ దోషము :** వధూవరులిరువురకు కుజదోషమున్న శుభమే గానీ, వివాహ ముహూర్తమునకు మాత్రము కుజుడు అష్టమమందుండరాదు. ఆ ముహూర్త నిషిద్ధం.

10. **సగ్రహ చంద్రదోషము :** చంద్రుడితర గ్రహములు వేనితోనూ కలిసుండరాదు. ఏలయనగా ముహూర్త సమయమునకు చంద్రుడు రవితో కలిసినచో దారిద్ర్యము కుజుని కూడిన మృత్యుభీతి, బుధ సంబంధీకుడైన సంతానహీన కష్టములు, గురుసంయోగమున ధననష్టాదులు, శుక్ర సంపర్కం వల్ల భార్యా విరోధము, ఎడబాటు, శనితో కలయికల వలన దరిద్రము కలుగును. అందుచే చంద్రుడు ఏ గ్రహముతోటీ కలువకుండునట్లు చూడవలెను.

11. **జామిత్రస్థానం :** ముహూర్త లగ్నమునకు సప్తమస్థానము శుద్ధిగా ఉండవలెను. వివాహ ముహూర్తమునకిది అత్యంత ప్రధానం.

12. **పాపషడ్వర్గ :** లగ్న, హోర, ద్రేక్కాణ, నవాంశ, ద్వాదశాంశ, త్రింశాంశాధిపతులు – శుభగ్రహాయుతులై గానీ – శుభ స్థానములందుగానీ ఉండవలెను. పాపస్పర్శ మహాదోషము.

13. **రిఃఫచంద్ర దోషం :** వివాహ ముహూర్త లగ్నమునకు 1-6-8-12 స్థానములలో చంద్రుడున్నచో అది చెరుపు చేయును.

14. శుభతిథులు : ఉభయపక్షములందలి 2,3,7,10 తిథులును, శుక్ల 11,12,13,15 బహుళ పాడ్యమి తిథులును శ్రేష్ఠములు. ఉభయపక్షములలోని 4,6 తిథులు – శుక్ల 8,9 తిథులు రెండవ మతము.

15. శుభవారములు : బుధ, గురు, శుక్రవారములు శ్రేష్ఠము. తప్పనిసరియైనపుడు శని, ఆదివారములు కూడా అంగీకరింపబడుచున్నవి. మంగళవారము నిషిద్ధము. దూష్యము సోమవారము పునర్వివాహ ప్రదము. కావున సోమ, మంగళవారములలో పెండ్లి తలపెట్టరాదు.

16. శుభతారలు : రోహిణి, మృగ, మఖ, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి – ఈ పదకొండు తారలు శ్రేష్ఠమైనవి. వీటికి పాపగ్రహ సంబంధము లేకుండా చూచుకొని ముహూర్తమును నిర్ణయించవలెను. జన్మతారకు పదవతార "కర్మతార" అని అనబడును. ఆ తారలో పెండ్లి జరుపరాదు. పై నక్షత్రములో ఏవైనా వధూవరులకు కర్మతారలైనచో ఆ నక్షత్రము ఎంత గొప్పవైనను పనికిరానివని తెలియవలెను.

17. నిషిద్ధములు : పుట్టిన తిథికి 30వ తిథినాడును, జన్మమాసమును ఎనిమిదవ మాసమునందును, జన్మరాశికి 8వ రాశియందును, జన్మలగ్న రాశికి 8వ రాశియందును వివాహము చేయరాదు, సూర్యుడు మీనమందున్న చైత్రమాసములోను, మిథునమందున్న ఆషాడములోను, కన్యయందున్న భాద్రపదములోను, ధనుస్సునందున్న పుష్యమాసమందును పెండ్లి చేయరాదు.

18. వివాహ విషయములు : ఒక వరునకు లేక యిరువురు అన్నదమ్ములకు అక్కచెల్లెండ్రనీయకూడదని, ఒకే లగ్నమందు భిన్నోదరవరులకైనను కన్యకాద్వయము నియ్యకూడదనియు, పుత్రికా పుత్రులకు వివాహము చేయకూడదనియు, ఒకనికి ఉపనయనము ఒకనికి వివాహము ఒకే గృహములో ఒకే లగ్నమందు చేయరాదనియు, భిన్నోదరులకైనను ఒక లగ్నవేదిక యందు చేయకూడదనియు శాస్త్రములో చెప్పిరి. ఆపత్కాల విషయమై మనువు మొదలైన కొందరు మాసాంతరమందు చేయవచ్చునని, కొందరు పుత్రికా వివాహానంతరమున పుత్రవివాహము చేయవచ్చుననియు చెప్పిరి.

ఏకకాలములో పుత్రపుత్రికా వివాహము చేయవలసి వచ్చినచో ముందు పుత్రికా వివాహము చేసి అనంతరము పుత్రుని వివాహము చేయవలెను. పుత్ర వివాహానంతరము పుత్రిక వివాహమైనను పుత్రోపనయనమైనను చేయకూడదు. పుత్రునికి వివాహము చేసిన తదుపరి ఆరునెలల పర్యంతము ఏకోదరులకు ఉపనయనాదులు శుభకరము. మరియు వివాహాది కార్యములలో ఆ సంవత్సరములో ఆరునెలలు చేయకూడదనియు చెప్పబడినను సంవత్సర భేదమైనచో చెప్పబడిన పరిమితి లేకయే వివాహాదులు చేయవచ్చును అనగా ఫాల్గుణ మాసములో వివాహముచేసి చైత్రమాసమంతు మరల వివాహ శుభకార్యములు చేయవచ్చును.

బాలారిష్ట దోషములు

జననకాల లగ్నమునకు చంద్రుడు 8టను, కుజుడు 7టను, రాహువు 9టను, శని 1టను, గురుడు 3టను, సూర్యుడు 5టను, శుక్రుడు 6టను, బుధుడు 4టను ఉన్న పక్షమున బాలారిష్ట దోషములు సంభవించును.

శిశువు జన్మించిన లగ్నమునకు 1-5-6-7-8-12 రాశుల యందు పాపగ్రహములుండినను లేక పాపగ్రహములచే జూడబడినను మరియు క్షీణచంద్రుడు 11వ రాశియందుండినను బాలారిష్టదోషములు సంభవించును.

జన్మకాలమున అష్టమాధిపతి దశవచ్చిన బాలారిష్టము. లగ్నమందు శనియు, సప్తమమందు రవియు, అష్టమమందు కుజుడును ఉండి చంద్రుడు పాపగ్రహములచే చూడబడిన బాలారిష్టము.

కుజుడు లగ్నమందును శని షష్టమమందుగాని అష్టమమందుగాని ఉన్నయెడల బాలారిష్టము.

చంద్రుడు శని రాహులతో కలసి లగ్నమందుండి అంగారకుడు అష్టమందున్న యెడల బాలారిష్టము.

బాలారిష్ట దోష భంగములు

శిశు జన్మలగ్నమునకు పై రాశులందు ఆయా గ్రహములుండినను, ఆయా రాశులను బలమగు శుభగ్రహములు చూచినను, కేంద్రములందు ఒక శుభగ్రహముండినను దోషము లేదు.

లగ్నాధిపతి బలవంతుడై శుభగ్రహ వీక్షణము కలిగియున్న బాలారిష్టము లేదు.

పూర్ణచంద్రుడు శుభాంశయందుండి శుక్రునిచే చూడబడిన బాలారిష్టము లేదు.

గురుశుక్రులు కేంద్రమందున్న బాలారిష్టము లేదు.

శుక్లపక్షమున రాత్రియందైనను, కృష్ణపక్షమున పగటియందైనను జన్మించిన బాలరిష్టము లేదు.

శిశుజనన నక్షత్ర పాదదోషములు

నక్షత్రములు	1వ పాదము	2వ పాదము	3వ పాదము	4వ పాదము
అశ్విని	తండ్రికి	మంచిది	మంచిది	మంచిది
భరణి	మంచిది	మంచిది	మంచిది	శిశువుకి
కృత్తిక	మంచిది	మంచిది	మంచిది	తల్లికి
రోహిణి	తండ్రి, మేనమామ	తండ్రి, మేనమామ	తండ్రి, మేనమామ	మేనమామ, తండ్రి
మృగశిర	మంచిది	మంచిది	మంచిది	మంచిది
ఆరుద్ర	మంచిది	మంచిది	మంచిది	స్వల్పదోషం, తల్లికి
పునర్వసు	మంచిది	మంచిది	మంచిది	మంచిది
పుష్యమి	మంచిది	పితృ, మాతృ	పితృ, మాతృ	మంచిది
ఆశ్లేష	స్వల్పదోషము	ధనహాని, శిశువుకు	మాతృగండం	స్వల్పదోషం, తండ్రికి
మఖ	శిశుగండం	తండ్రికి	మంచిది	మంచిది
పుబ్బ	మంచిది	మంచిది	స్వల్పదోషం	తల్లికి
ఉత్తర	పితృ, మాతృ	మంచిది	మంచిది	మంచిది
హస్త	మంచిది	మంచిది	పితృ, మాతృ	మంచిది
చిత్త	పితృ, మాతృ	పితృ, మాతృ	స్వల్పదోషం	సా. శాంతి
స్వాతి	మంచిది	మంచిది	మంచిది	మంచిది
విశాఖ	బంధుగండం	బంధుగండం	విశేషశాంతి	తల్లి, విశేషశాంతి
అనూరాధ	మంచిది	మంచిది	మంచిది	మంచిది
జ్యేష్ఠ	సౌఖ్యహాని, తల్లికి	మేనమామకు	పితృగండం, శిశువు	సోదరగండం, తండ్రి
మూల	పితృ, మాతృ	పితృగండం	ధనహాని	మంచిది
పూర్వాషాఢ	మంచిది	మంచిది	తండ్రికి	మంచిది
ఉత్తరాషాఢ	మంచిది	మంచిది	మంచిది	మంచిది
శ్రవణం	మంచిది	మంచిది	మంచిది	మంచిది
ధనిష్ట	మంచిది	మంచిది	మంచిది	మంచిది
శతభిషం	మంచిది	మంచిది	మంచిది	మంచిది
పూర్వాభాద్ర	మంచిది	మంచిది	మంచిది	స్వల్పదోషం
ఉత్తరాభాద్ర	మంచిది	మంచిది	మంచిది	మంచిది
రేవతి	మంచిది	మంచిది	మంచిది	శిశువుగండం, తండ్రికి

శాంతివిధానము : శిశువర్జ్యం–దుర్ముహూర్తం, అమావాస్య గ్రహణ సమయములందును ఒకప్పుడు ప్రేగులు మెడకు చుట్టుకొని గాని పుట్టిన లేదా తల్లితండ్రుల – సోదర సోదరీలు జన్మనక్షత్రములందుగానీ, జన్మించినచో శాంతి తప్పక చేయవలెను. హోమశాంతి, అమ్మవారికి కుంకుమార్చన – రుద్రాభిషేకము జరుపవలెను.

లగ్న ఆరంభ సంస్కార పట్టిక (హైదరాబాదు నుండి)

ప్రాంతము	అక్షాంశము	రేఖాంశము	మేషం	వృషభం	మిథునం	కర్కాటకం	సింహం	కన్య	తుల	వృశ్చికం	ధనస్సు	మకరం	కుంభం	మీనం
శ్రీకాకుళం	18°-18'	83°-54'	-23	-24	-24	-23	-23	-21	-20	-20	-20	-21	-21	-21
విజయనగరం	18°-07'	83°-27'	-21	-21	-21	-21	-21	-21	-19	-19	-19	-19	-19	-19
విశాఖపట్నం	17°-42'	83°-20'	-20	-19	-19	-20	-20	-20	-18	-18	-19	-19	-18	-18
కాకినాడ	16°-57'	82°-15'	-15	-14	-14	-15	-15	-15	-15	-15	-16	-16	-15	-15
రాజమండ్రి	17°-00'	81°-48'	-13	-12	-12	-13	-13	-13	-13	-13	-14	-14	-13	-13
ఏలూరు	16°-43'	81°-48'	-11	-10	-09	-10	-11	-11	-11	-12	-13	-12	-11	-11
భద్రాచలం	17°-40'	80°-56'	-11	-10	-10	-11	-11	-11	-9	-9	-10	-10	-09	-09
మచిలీపట్నం	16°-09'	81°-12'	-10	-9	-8	-9	-10	-11	-12	-13	-14	-13	-12	-11
విజయవాడ	16°-31'	80°-39'	-9	-8	-7	-8	-9	-9	-9	-10	-11	-10	-9	-9
గుంటూరు	16°-18'	80°-29'	-7	-6	-6	-7	-7	-8	-9	-9	-10	-10	-9	-8
బాపట్ల	15°-54'	80°-30'	-7	-6	-5	-6	-7	-8	-9	-10	-11	-10	-9	-8
ఒంగోలు	15°-30'	80°-06'	-5	-4	-3	-3	-5	-6	-8	-9	-10	-10	-9	-7
నెల్లూరు	14°-27'	80°-02'	-4	-2	-1	-1	-3	-6	-8	-11	-12	-11	-9	-7
మద్రాసు	13°-04'	80°-17'	-4	0	+1	0	-2	-6	-10	-13	-15	-14	-12	-7
తిరుపతి	13°-40'	79°-20'	+1	+2	+4	+3	+1	-7	-6	-9	-11	-10	-7	-4
చిత్తూరు	13°-13'	79°-08'	0	+4	+5	+4	+2	-3	-6	-9	-11	-10	-7	-4
అనంతపురం	14°-41'	77°-39'	+5	+7	+8	+8	+6	-3	+1	-1	-2	-1	+1	+3
బెంగుళూరు	12°-58'	77°-36'	+7	+10	+12	+11	+8	+4	0	-3	-5	-4	-1	+3
కర్నూలు	15°-50'	78°-05'	+3	+4	+4	+4	+3	+4	0	-1	-2	-1	0	+2
కడప	14°-28'	78°-52'	+1	+3	-14	+3	+1	+2	-4	-6	-7	-7	-5	-2
నల్గొండ	17°-03'	79°-02'	-2	-2	-2	-2	-2	-1	-3	-3	-3	-3	-3	-2
వరంగల్	17°-58'	79°-40'	-5	-6	-6	-6	-6	-2	-4	-4	-4	-4	-4	-2
కరీంనగర్	18°-28'	79°-06'	-4	-4	-5	-4	-4	-7	-2	-1	-1	-1	-1	-2
ఆదిలాబాద్	19°-37'	78°-30'	-2	-3	-4	-4	-3	-3	+1	+3	+4	+4	+2	+1
ఖమ్మం	17°-15'	80°-11'	-7	-7	-7	-7	-7	-1	-7	-7	-7	-7	-7	-7
నిజామాబాద్	18°-40'	78°-10'	+1	-1	-1	-1	0	-7	+2	+3	+4	+3	+3	+1
మహబూబ్‌నగర్	16°-42'	77°-58'	+3	+3	+3	+3	+3	+1	+2	+1	+1	+1	+1	+2
మైసూరు	12°-18'	76°-42'	+11	+14	+12	+16	+12	+2	+3	-1	-3	-2	+2	+6
కలకత్తా	22°-34'	88°-24'	-44	-48	-50	-49	-45	-41	-36	-32	-30	-31	-34	-39
న్యూఢిల్లీ	28°-38'	77°-12'	-4	-13	-18	-16	-8	+3	+14	+23	+29	+26	+18	+7
బొంబాయి	18°-57'	72°-54'	+25	+20	+19	+20	+21	+22	+23	+24	+26	+25	+24	+22

వధూవర గుణమేళన చక్రము, వరుని నక్షత్రము

వధూ	మేషం			వృషభం			మిథునం			కర్కాటకం			సింహం			కన్య		
నక్షత్రం	అశ్వి	భ	కృ1	కృ3	రో	మృ2	మృ2	ఆ	పున3	పున1	పుష్య	ఆశ్లే	మ	పుబ్బ	ఉత్త1	ఉత్త3	హ	చి2
అశ్వని	28	33	28	18	21	22	26	17	18	22	31	27	21	26	17	11	9	13
భరణి	34	28	29	19	22	15	18	26	26	30	23	24	21	19	28	21	19	6
కృత్తిక 1	27	27	28	17	9	15	19	20	21	25	26	23	17	21	22	15	15	18
కృత్తిక 3	18	18	19	28	19	25	16	17	18	22	23	20	19	23	24	21	21	23
రోహిణి	23	23	10	19	28	36	27	23	23	27	26	13	12	26	28	25	26	20
మృగ 2	22	13	15	27	34	28	20	25	23	26	19	22	21	17	25	23	27	13
మృగ 2	27	18	21	18	25	20	28	33	31	19	10	15	24	20	28	30	34	21
ఆర్ద్ర	19	27	21	18	24	26	34	28	25	13	20	13	23	29	22	24	24	27
పున 3	19	26	22	19	23	24	32	24	28	16	23	16	22	27	21	23	24	25
పున 1	21	28	23	20	24	25	19	10	14	28	35	28	15	20	14	18	18	20
పుష్య	30	21	26	23	24	17	10	18	21	35	28	30	18	14	23	26	27	12
ఆశ్లేష	25	23	22	19	12	21	13	12	15	28	28	28	15	15	17	20	20	26
మఘ	21	21	17	18	11	19	22	22	21	16	18	16	28	30	26	16	16	22
పుబ్బ	27	19	21	22	25	17	20	28	27	22	16	16	30	28	34	24	22	8
ఉ.ఫ.1	18	27	22	23	27	25	28	21	21	16	25	18	26	34	28	18	16	14
ఉ.ఫ.3	13	21	16	21	25	23	20	23	23	19	28	21	17	25	19	28	25	24
హస్త	11	20	16	21	26	26	33	23	23	19	28	21	17	22	17	26	28	27
చిత్త 2	13	6	19	25	20	12	19	26	24	20	12	26	23	9	15	24	27	28
చిత్త 2	22	15	28	23	20	12	13	20	18	20	12	26	25	10	17	17	20	21
స్వాతి	27	28	17	12	16	27	27	26	26	28	28	15	13	25	25	25	27	21
విశాఖ 3	22	22	20	15	15	18	19	21	21	22	21	19	17	19	18	17	18	27
విశాఖ 1	16	16	14	19	14	22	13	14	14	19	18	15	21	23	21	18	19	28
అనూ	24	14	19	24	27	20	11	16	21	26	18	21	24	20	29	26	27	12
జ్యేష్ఠ	12	18	24	29	22	22	13	3	6	10	20	26	31	23	16	13	12	25
మూల	12	20	24	19	13	14	21	15	12	8	17	24	25	19	9	13	13	27
పూ.షా.	27	20	19	13	20	12	18	26	26	23	13	17	21	19	27	27	26	11
ఉ.షా.1	25	27	14	8	11	18	24	26	26	23	24	9	11	27	28	28	27	20
ఉ.షా.3	28	29	16	14	17	22	20	22	22	27	28	13	6	22	23	26	25	17
శ్రవణం	27	26	13	10	17	26	23	21	23	28	26	15	17	18	20	23	25	18
ధనిష్ఠ 2	20	10	26	23	20	12	8	17	17	22	13	28	18	5	12	16	18	16
ధనిష్ఠ 2	20	11	26	30	27	19	10	19	19	14	5	20	25	11	19	17	21	18
శతభిషం	15	21	28	32	25	25	18	10	10	7	15	20	26	20	13	11	8	26
పూ.భా.3	18	25	20	24	31	31	24	17	17	13	20	14	19	25	17	15	17	18
పూ.భా.1	14	21	16	19	26	26	25	18	18	18	25	18	16	22	14	16	18	19
ఉ.భా.	24	15	18	21	25	17	16	25	27	26	19	20	17	15	25	27	26	9
రేవతి	25	24	11	14	17	26	25	24	25	24	17	13	12	22	22	24	26	20

బ్రాహ్మణులకు గ్రహమైత్రియును, క్షత్రియులకు గణకూటమును, వైశ్యులకు రాశికూటము లేక స్త్రీ దీర్ఘకూటము

వధూవర వివాహ గుణమేళన చక్రము - వరకన్యా గణన గుణయోగచక్రము - వరనక్షత్రము

వధూ	తులా			వృశ్చిక			ధను			మకర			కుంభ			మీన		
నక్షత్రం	చి2	స్వా	విశా3	విశా1	అనూ	జ్యేష్ఠ	మూ	పూషా	ఉషా	ఉషా3	శ్ర	ధ2	ధ2	శ	పూభా3	పూభా1	ఉభా	రే
అశ్విని	22	26	22	19	26	15	13	27	24	26	24	21	21	15	16	14	24	26
భరణి	14	29	22	19	17	19	20	20	27	28	26	10	10	20	24	22	16	28
కృత్తిక 1	27	15	19	16	20	26	24	19	14	15	10	25	25	27	19	17	19	11
కృత్తిక 3	22	10	14	21	25	31	20	13	9	14	10	23	29	31	23	20	22	14
రోహిణి	19	15	9	16	30	24	14	20	11	17	18	20	26	24	30	27	26	19
మృగ 2	10	25	17	23	22	25	15	11	18	21	24	13	19	27	29	26	17	27
మృగ 2	14	27	19	14	11	13	23	18	24	20	25	12	13	21	23	27	17	27
ఆర్ద్ర	20	27	20	13	17	4	16	27	27	22	22	17	18	11	16	19	27	27
పున 3	18	27	21	13	20	5	13	26	27	27	23	17	18	11	17	19	27	28
పున 1	20	27	20	19	26	10	8	20	21	28	27	21	12	7	11	17	25	25
పుష్య	11	26	21	20	19	22	17	11	22	26	25	13	4	14	18	24	18	27
ఆశ్రేష	25	11	16	15	20	26	22	16	8	12	13	27	18	18	12	18	20	12
మఘ	25	11	17	24	26	34	24	21	11	5	4	18	24	25	18	17	18	12
పుబ్బ	11	25	19	26	24	24	19	19	27	21	18	4	11	19	24	23	16	24
ఉ.ఫ.1	17	26	17	24	32	19	10	27	28	22	20	11	18	12	16	15	26	24
ఉ.ఫ.3	16	25	16	18	27	13	15	28	29	26	25	16	16	10	14	18	29	27
హస్త	19	36	17	19	26	12	14	26	27	23	24	19	19	7	14	19	27	27
చిత్త 2	20	19	26	28	11	25	28	13	21	17	19	18	18	24	18	22	11	21
చిత్త 2	28	27	34	24	7	21	28	13	21	25	27	26	20	26	20	15	4	13
స్వాతి	28	28	20	10	23	18	23	26	18	22	23	27	21	20	25	19	27	27
విశాఖ 3	34	18	28	18	17	21	28	21	13	17	17	32	28	26	22	16	13	5
విశాఖ 1	23	8	17	28	17	31	23	17	9	12	12	27	27	26	22	21	18	9
అనూ	7	22	17	28	28	31	16	14	22	25	26	12	12	22	24	24	18	27
జ్యేష్ఠ	20	17	20	31	30	28	15	17	17	2	20	25	25	18	11	9	21	21
మూల	27	21	27	24	26	16	28	27	25	15	15	21	25	21	11	17	25	27
పూ.షా.	11	26	19	18	18	19	27	28	34	24	23	8	15	22	29	32	23	32
ఉ.షా.1	20	19	12	11	25	19	25	34	28	18	15	15	22	22	28	31	32	23
ఉ.షా.3	24	23	16	14	28	22	16	25	19	28	25	25	17	17	23	30	32	23
శ్రవణం	25	23	16	14	28	23	17	25	15	24	28	30	20	18	23	32	31	24
ధనిష్ఠ 2	24	26	30	28	14	28	21	9	16	25	21	28	18	23	21	26	15	22
ధనిష్ఠ 2	19	22	25	28	12	26	29	16	13	18	21	20	28	33	28	18	7	14
శతభిషం	26	19	26	26	21	19	22	23	23	18	18	25	33	28	19	9	17	16
పూ.భా.3	19	28	21	21	27	12	15	30	29	24	25	20	27	19	28	18	23	20
పూ.భా.1	12	20	14	21	27	11	15	31	30	28	30	25	17	7	16	28	33	30
ఉ.భా.	3	19	12	19	20	22	24	22	31	29	29	14	6	16	21	33	28	34
రేవతి	13	11	5	12	27	22	27	30	21	19	22	22	14	16	18	29	33	28

శూద్రులకు యోని పొంతనము శుభముగా నుండి 18 గణములకు పైన వచ్చినచో వివాహమునకు అధిక శుభం.

అమృతాది యోగములు

నక్షత్రములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
అశ్విని	సి	సి	అసి	మ	అ	అ	సి
భరణి	ప్రఅ	సి	సి	సి	సి	సి	సి
కృత్తిక	అసి	మ	సి	అ	మ	సి	అ
రోహిణి	సి	అ	అ	సి	ఉ	సి	అ
మృగశిర	సి	అసి	సి	సి	మ	సి	సి
ఆరుద్ర	సి	సి	మ	సి	మ	మ	సి
పునర్వసు	సి	సి	సి	సి	అ	సి	సి
పుష్యమి	సి	అ	సి	సి	అసి	సి	సి
ఆశ్లేష	సి	సి	సి	సి	మ	మ	
మఖ	మ	మ	సి	సి	అ	మ	అ
పుబ్బ	సి	సి	సి	అ	సి	సి	సి
ఉత్తర	అ	సి	అ	అ	మ	సి	ఉ
హస్త	అసి	సి	సి	మ	సి	అ	మ
చిత్త	సి	ప్ర	సి	సి	సి	సి	మ
స్వాతి	సి	అ	సి	సి	అ	సి	అ
విశాఖ	ఉ	మ	మ	సి	సి	సి	సి
అనూరాధ	మ	సి	అసి	అసి	సి	సి	సి
జ్యేష్ఠ	మ	సి	ఉ	సి	ప్రఅ	మ	సి
మూల	అ	సి	అ	మ	సి	అ	సి
పూర్వాషాఢ	సి	ఉ	సి	అ	సి	ప్రఅ	సి
ఉత్తరాషాఢ	సి	ఉ	సి	అస	సి	ప్రఅ	సి
శ్రవణం	అ	అ	అ	సి	సి	మ	సి
ధనిష్ట	మ	సి	సి	ప్రఅ	సి	సి	సి
శతభిషం	సి	సి	మ	అసి	మ	సి	అ
పూర్వాభాద్ర	సి	మ	మ	అ	సి	సి	మ
ఉత్తరాభాద్ర	సి	మ	మ	అ	సి	సి	మ
ఉత్తరాభాద్ర	అ	సి	అ	సి	సి	సి	మ
రేవతి	అ	సి	సి	ఉ	సి	ఉ	ప్రఅ

అ–అమృతయోగం; సి–సిద్ధియోగం; ఉ–ఉత్పాతయోగం; మ–మరణయోగం; ప్రఅ–ప్రబలారిష్టయోగం

వివిధ పద్ధతులలో మాసముల వివరణము

చాంద్ర	సౌర	ద్రావిడ	శాలి		ఇంగ్లీషు	
చైత్రము	మేషము	చిత్తి	చైత్ర	30	జనవరి	31
వైశాఖము	వృషభం	వైయ్యాశి	వైశాఖ	31	ఫిబ్రవరి	28
జ్యేష్ఠము	మిథునం	ఆని	జ్యేష్ఠ	31	మార్చి	31
ఆషాఢం	కర్కాటకం	ఆడి	ఆషాఢ	31	ఏప్రిల్	30
శ్రావణం	సింహం	ఆవని	శ్రవణం	31	మే	31
భాద్రపదం	కన్య	వెరటాసి	భాద్రపద	31	జూన్	30
ఆశ్వయుజము	తుల	అల్పిసి	అశ్వన	30	జూలై	31
కార్తీకం	వృశ్చికం	కార్తీకి	కార్తీకి	30	ఆగస్టు	31
మార్గశిర	ధనస్సు	మార్గలి	మార్గశీర్ష	30	సెప్టెంబర్	30
పుష్యము	మకరం	తై	పౌష	30	అక్టోబర్	31
మాఘము	కుంభం	మాశి	మాఖ	30	నవంబర్	30
ఫాల్గుణం	మీనం	పంగుని	ఫాల్గుణ	30	డిసెంబర్	31

ప్రయాణమునకు ఆనందాది యోగములు

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	యోగము-ఫలము
ఆ	మృ	ఆశ్రే	హ	అనూ	ఉషా	శత	ఆనంద 15 రో. కార్యసిద్ధి
భా	ఆ	మ	చి	జ్యే	అభి	పూ	కాలదండ 27 రో. మృత్యువు
కృ	పున	పు	స్వా	మూ	శ్ర	ఉ	ధూమ్ర 15 రో. కార్యభంగం
రో	పు	ఉ	వి	పూషా	ద	రే	ధాతృ 4 రో. కార్యజయము
మృ	అ	హ	అ	ఉషా	శత	అ	సౌమ్య 30 రో. సర్వసౌఖ్యము
ఆ	మ	చి	జ్యే	అభి	పూ	భ	ధ్వాంక్ష 5 రో. ధననాశనం
పున	పు	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	ధ్వజ 10 రో. విజయం
పు	ఉ	వి	పూ	ధ	రే	రో	శ్రీవత్స 3 రో. విజయం
ఆ	మ	అనూ	ఉ	శ	అ	మృ	వజ్ర 2 రో. ఫలప్రాప్తి
మ	చి	జ్యే	అభి	పూ	భ	ఆ	ముద్గర 1 రో. కలహము
పు	స్వా	మూ	శ్ర	ఉ	కృ	పున	ఛత్ర 27 రో. మిత్రలాభం
ఉ	వి	పూ	ధ	రే	రో	వు	మిత్ర 27 రో. మిత్రలాభం
హ	అ	ఉషా	శ	అ	మృ	అ	మానస 2 రో. కార్యలాభం
చి	జ్యే	అభి	పూ	భ	అ	మ	పుద్మ 15 రో. ఐశ్వర్యప్రాప్తి
సా	మూ	శ్ర	ఉభా	కృ	పున	పు	లంబ 3 రో. చికాకులు
వ	పూ	ధ	రే	రో	పు	ఉ	ఉత్పాత 4 రో. కష్టములు
అనూ	ఉషా	శ్ర	అ	మృ	అ	హ	మృత్యు 10 రో. మృత్యుభయం
జ్యే	అభి	పూ	భ	అ	మ	చి	కాల 5 రో. అవమానం
మూ	శ్ర	ఉ	కీ	పున	పు	స్వా	సిద్ధ 4 రో. కార్యసిద్ధి, ధనప్రాప్తి
పూ	ధ	రే	రో	పు	ఉ	వి	శుభ 4 రో. కార్యవిజయం
ఉ	శ	ఆ	మృ	ఆ	మ	ఆ	అమృత 2 రో. కార్యసిద్ధి
అభి	పూ	భ్ర	అ	హ	చి	జ్యే	ముసల 8 రో. చెరుపు కలుగును
ధ	రే	రో	పు	ఉ	వి	పూసా	మాతంగ 2 రో. అశ్వలాభము
శ	అ	మృ	అ	హ	అ	ఉషా	రాక్షస 9 రో. మిత్రకలహము
పూ	భ	అ	మ	చి	జ్యే	అభి	చంర 8 రో. మిత్రకలహము
పూ	భ	అ	మ	చి	జ్యే	అబి	చర 8 రో. దుర్వార్తలు వినుట
ఉభా	కృ	పున	పు	స్వా	మూ	శ్ర	స్థిర 3 రో. శుభశుభమశ్రమం
రే	రో	పు	ఉ	వి	పూసా	ధ	వర్ధమాన ప్రదర్శన 10 రో. ఉత్తమ ఫలం

గౌరీ పంచాంగము

ప		ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
గ	1	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
టి	2	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
ము	3	విషం	ఉద్యో	జ్వరం	లాభం	జ్వరం	అమృ	జ్వరం
హూ	4	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
ర్త	5	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
ము	6	అమృ	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
లు	7	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం
రా	1	శుభం	రోగం	జ్వరం	లాభం	శుభం	అమృ	విషం
త్రి	2	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
ము	3	జ్వరం	ఉద్యో	కలహం	విషం	కలహం	కలహం	శుభం
హూ	4	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
ర్త	5	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
ము	6	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
లు	7	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
	8	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

ఇందు శుభకర్మలు చేయరాదు - ఇవి మద్రాసు ప్రాంతముల వారి ఆచారము

రాహుకాలము

ఆది	మ	4.30	ల	6.00
సోమ	ఉ	7.30	ల	9.00
మంగళ	మ	3.00	ల	4.30
బుధ	మ	10.00	ల	12.00
గురు	మ	1.30	ల	12.00
శుక్ర	ఉ	10.30	ల	12.00
శని	ఉ	9.00	ల	10.30

గుళికకాలము

ఆది	మ	3.00	ల	4.30
సోమ	ఉ	3.00	ల	4.30
మంగళ	మ	12.00	ల	1.30
బుధ	మ	10.00	ల	12.00
గురు	మ	9.00	ల	10.30
శుక్ర	ఉ	7.30	ల	9.00
శని	ఉ	6.00	ల	7.30

యమగండము

ఆది	మ	12.00	ల	1.30
సోమ	ఉ	10.30	ల	12.00
మంగళ	మ	9.00	ల	10.30
బుధ	మ	7.30	ల	9.00
గురు	మ	6.00	ల	7.30
శుక్ర	ఉ	3.00	ల	4.30
శని	ఉ	1.30	ల	3.00

ప్రయాణమునకు

తూర్పు	-	సోమ, శని
దక్షిణం	-	గురువారం
పడమర	-	ఆది, శుక్ర
ఉత్తరం	-	మంగళ, బుధ

యీ దిక్కులకు
ఈ వారములందు
ప్రయాణము మంచిది కాదు.

భార్గవ సిద్ధాంత పంచాంగము

ప్రతిదినం సూర్యోదయం నుండి 24 ని.లు చొప్పున ఫలితము చూడవలెను. తిథి వార నక్షత్రములతో పని లేదు. దీనిని అనుసరించుట శ్రేయోదాయకం.

క్ర.సం.	గం.ని.	గం.ని.	ఆదివారం	సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం
1	6.00	6.24	లాభం	వివాదం	ధనలాభం	చెడ్డవార్త	ధనలాభం	కార్యజయం	కష్టము
2	6.24	6.48	ధనలాభం	లాభం	సుఖం	మనోబాధ	కలహం	మిశ్రమలాభం	సుఖం
3	6.48	7.12	కలహం	క్షేమం	భయం	ధనలాభం	భయం	ధనలాభం	విరోధం
4	7.12	7.36	అనారోగ్యం	ధనలాభం	కష్టములు	కార్యజయం	శుభం	శుభం	ధనలాభం
5	7.36	8.00	చోరభయం	భూలాభం	జయం	భయం	కార్యసిద్ధి	విరోధం	జయం
6	8.00	8.24	శతృవృద్ధి	ధననష్టం	సుఖం	సుఖం	కార్యజయం	జయం	కార్యజయం
7	8.24	8.48	కార్యసిద్ధి	కార్యసిద్ధి	సుఖం	సుఖం	ధనలాభం	హాని	కార్యలాభం
8	8.48	9.12	సుఖం	వస్తుప్రాప్తి	భయం	భీతి	లాభం	స్నేహం	సన్మానం
9	9.12	9.36	క్షేమం	ఇష్టసిద్ధి	విరోధం	ధనలాభం	కలహం	అశుభం	కార్యహాని
10	9.36	10.00	మిత్రవృద్ధి	సుఖం	మనోభయం	మిశ్రమఫలం	కార్యజయం	మిశ్రమం	అనారోగ్యం
11	10.00	10.24	కార్యభంగం	స్త్రీలాభం	సుఖం	కార్యసిద్ధి	వృత్తిలాభం	సౌఖ్యం	సౌఖ్యం
12	10.24	10.48	సుఖం	కార్యసాధన	కార్యహాని	మిశ్రమఫలం	శుభం	ధనలాభం	సంతానం
13	10.48	11.12	జయం	కార్యహాని	మిశ్రమం	శుభం	ధనలాభం	క్షేమం	భయం
14	11.12	11.36	కార్యసిద్ధి	వివాదం	భయం	లాభం	ఆరోగ్యం	కార్యసిద్ధి	మిత్రప్రాప్తి
15	11.36	12.00	కలహం	కార్యసిద్ధి	కష్టము	శుభం	నష్టం	వాహనభీతి	జయం
16	12.00	12.24	ఇష్టసిద్ధి	ఇష్టలాభం	రోగపీడ	సౌఖ్యము	పనినష్టం	సుఖం	ధనలాభం
17	12.24	12.48	కార్యహాని	ధనలాభం	లాభం	ఫలసిద్ధి	విరోధము	భయం	శుభం
18	12.48	1.12	జయం	కార్యజయం	కార్యసిద్ధి	క్షేమం	కార్యసిద్ధి	శుభం	మిశ్రమము
19	1.12	1.36	ఇష్టసిద్ధి	శుభం	కార్యహాని	కొద్దిలాభం	బంధనము	సుఖహాని	కార్యసిద్ధి
20	1.36	2.00	సంతాన	మిశ్రమఫలం	ఉద్యోగలాభం	వివాదం	హాని	ధనవ్యయం	కార్యజయం
21	2.00	2.24	ధనవ్యయం	సుఖం	వ్యర్థం	ఇష్టసిద్ధి	కలహము	కార్యజయం	జయం
22	2.24	2.48	విరోధం	మనస్తాపం	కార్యహాని	లాభం	జయం	సౌఖ్యం	మిశ్రమఫలం
23	2.48	3.12	ధనలాబం	కార్యసిద్ధి	అపజయం	ఉద్యోగలాభం	కార్యభయం	భయం	విరోధం
24	3.12	3.36	శతృవృద్ధి	ప్రయాణం	శత్రుజయం	విజయం	అశుభం	కార్యహాని	రోగపీడ
25	3.36	4.00	కలహం	ధనలాభం	ధనవ్యయం	అభివృద్ధి	స్నేహము	నష్టం	మనస్తాపం
26	4.00	4.24	రోగం	విద్యాలాభం	సుఖం	శుభం	అధికజయం	అపవాదులు	లాభం
27	4.24	4.48	ధనలాభం	కార్యనష్టం	కార్యలాభం	క్షేమం	కలహం	భయం	కార్యసిద్ధి
28	4.48	5.12	కార్యసిద్ధి	గౌరవము	క్షేమము	జయం	మనోభీతి	పనినష్టం	లాభం
29	5.12	5.36	నష్టం	శుభం	కార్యసిద్ధి	ఉద్యోగలాభం	జయం	కార్యజయం	సుఖం
30	5.36	6.00	భూలాభం	అధికారలాభం	సౌఖ్యము	అశుభం	కార్యసిద్ధి	ధనలాభం	జయం

ప్రయాణ ఉపయోగ గోరక్షక చక్రము

మాసముల తిథి ఫలితములు	1 జ్యేష్ఠ	2 జ్యేష్ఠ	3 జ్యేష్ఠ	4 జ్యేష్ఠ	శూర్పు	దక్షిణం	పశ్చిమం	ఉత్తరం
శుభం	ధనం	సుఖం	దుఃఖం	సుఖం	సుఖం	క్లేశం	భయం	ధనం
భయం, జీవహాని	భయం	క్లేశం	సుఖం	క్షేమం	శూన్యం	నాశనం	దరిద్రం	చింత
కార్యసిద్ధి, ధనలాభం	ధనం	రాజ్యం	సుఖం	నాశనం	ధనం	దుఃఖం	ప్రాప్తి	ధన
క్లేశం, వస్తులాభం	క్లేశం	శుభం	క్లేశం	హాని	క్లేశం	హాని	ధనం	సుఖం
వస్తులాభం, కార్యసిద్ధి	కష్టం	క్లేశం	మైత్రి	ధనం	భయం	లాభం	మృతి	ధనం
చింత, క్లేశం, మిత్రహాని	కష్టం	క్లేశం	భాగ్యం	సుఖం	లాభం	ధనం	ధనం	సుఖం
భాగ్యం, కార్యసిద్ధి	ఆలస్యం	ధనం	సుఖం	సుఖం	లాభం	కష్టం	లాభం	సుఖం
కీడు, కార్యనాశనం	ఆలస్యం	ధనం	సుఖం	సుఖం	లాభం	సుఖం	లాభం	సుఖం
ధనలాభం, ఇష్టసిద్ధి	ధనం	భయం	మైత్రి	సుఖం	సుఖం	లాభం	సిద్ధి	కష్టం
ఆలస్యం, కార్యసిద్ధి	లాభం	సిద్ధి	మృతి	మృతి	క్లేశం	కష్టం	ధనం	ధనం
క్లేశం, ఆలస్య కార్యసిద్ధి	మృతి	ధనం	క్షేమం	మృతి	లాభం	నాశనం	ధనం	మైత్రి
ధనలాభం, రుద్రలాభం	మృతి	ధనం	సుఖం	క్షేమం	లాభం	సుఖం	మృతి	కష్టం

సర్వకార్యానుకూల వారనక్షత్ర చక్రము : ఆయా వారములలో రాసిన నక్షత్రముల యందు సకల కార్యములకును, ప్రయాణమునకు అనుకూలమగును.

ఆది అశ్వని, పుష్యమి, ఉత్తర, హస్త, మూల, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర

సోమ రోహిణి, మృగశిర, పుష్యమి, శ్రవణం

మంగళ అశ్వని, కృత్తిక, ఆశ్లేష, ఉత్తరాభాద్ర

బుధ కృత్తిక, రోహిణి, మృగశిర, హస్త, అనూరాధ

గురు అశ్వని, పునర్వసు, పుష్యమి, అనూరాధ, రేవతి

శుక్ర అశ్వని, పునర్వసు, అనూరాధ, శ్రవణం, రేవతి

శని రోహిణి, స్వాతి, శ్రవణం

నిత్యకృత్యములకు శుభాశుభములు

జననమందు దుష్టకాల ఫలనిర్ణయము

తిథులు : కృష్ణచతుర్దశి, అమావాస్య – అశుభకరములు

వివరణము : అమావాస్య అనునది సినీవాలీ, కుహు, దర్శ అని మూడు విధములుగా ఉన్నది. ఈ అమావాస్య యొక్క 8 ఝాములు కాలములో మొదటి ఝాము సినీవాలి, చివర 7-8 ఝాములు రెండు కుహు, మధ్యగల ఝాములు దర్శ అని కొందరు అభిప్రాయపడుతున్నారు.

అమావాస్య యొక్క వృద్ధియందు మధ్య దినమందు గల 60 ఘడియల కాలము దర్శ-కృష్ణ చతుర్దశితో కూడిన అమావాస్య పూర్వకాలము సినీవాలీ – ప్రతిపత్తుతో కూడిన అమావాస్య కుహు అనియు, క్షయ సమయము అంతయు దర్శ అనియు మయూఖమునందు తెలియవచ్చుచున్నది.

శిశుజననము : దర్శయందైన తల్లిదండ్రులకు దారిద్ర్యము, సినీవాలీయందైన మహాదోషము. అనగా ఆ కాలమునందు తన ఇంటగల ఆవు, ఏనుగు, దాసి, కుక్క పక్షి మొదలగునవి యేవి ప్రసవించినను తనకు ఇంద్రైశ్వర్యమున్నను నశింపచేయును. కుహు యందైన సర్వదోషములు కలుగును. గాన, గ్రహశాంతి గోముఖ ప్రసవశాంతి వెంటనే చేయవలెను.

నక్షత్రములు : చిత్త 1-2 పాదములు, పుష్యమి 2-3, పూర్వాషాడ 3, ఉత్తర 1, రేవతి 2-3-4, అశ్విని 2-3 పాదములు అశుభప్రదములు.

ఆశ్లేష 1 పాదము శుభము, 2 ధనహాని, 3 మాతృహాని, 4 పితృహాని స్త్రీ పురుష శిశువులు ఎవరైనను అత్తగారికి హాని కలుగజేయుదురు.

జ్యేష్ఠ పురుషుడైన అన్నగారికి, స్త్రీ అయిన భర్త అన్నగారికి హానిని కలుగుజేయును.

జ్యేష్ఠ నక్షత్రకాలమును పది భాగములు చేసిన 1 భాగమున జననము మాతామహికి, 2 మాతామహునకు, 3 మేనమామకు, 4 తల్లికి, 5 తనకు, 6 గోత్రస్థులకు, 7 ఉభయులకు, 8 తన అన్నగారికి, 9 తన మామకు, 10 సర్వమునకు హానిని కలుగుజేయును.

మూల 1వ పాదమునందు తండ్రికి, 2 తల్లికి, 3 ధనమునకు, 4 కులమునకు హానిని కలుగజేయును.

స్త్రీ జననము : మూలయందు మామగారికి, ఆశ్లేష యందు అత్తగారికిని, జ్యేష్ఠయందు భర్త అన్నగారికిని, విశాఖయందు భర్త తమ్మునకు హానిని కల్గించును. ఈ నక్షత్రముల యందు యథాశాస్త్రముగా శాంతి చేయవలయును.

మూలనక్షత్ర కాలమును 15 భాగములు చేయగా 1 తండ్రికి, 2 పినతండ్రికి, 3 సోదరులకు, 4 పితామహికి, 5 తల్లికి, 6 పినతల్లికి, 7 మేనమామకు, 8 పెద్దమామకు, 9 మామకు, 10 పశువులకు, 11 దాసి జనమునకు, 12 శిశువునకు, 13 సోదరులకు, 14 తోబుట్టువులకు, 15 జననీజనకులకు సర్వదా దోషకరము గాన శాంతిని వెంటనే చేయవలెను.

గండాంత దోషములు : మూడు విధములుగా ఉన్నవి. 1. లగ్న గండాంతము 2. తిథి గండాంతము 3. నక్షత్ర గండాంతము.

1. లగ్న గండాంతము : 12-1 లగ్నముల యొక్కము, 4-5 యొక్కయు, 8-9 యొక్కయు సంధికాలముల యందు (1/2 + 1/2)

ఒక గడియ కాలము అశుభదాయకము.

2. తిథి గండాంతము : 5-6 తిథుల యొక్కయు, 10-12 యొక్కయు, 15-1 తిథిల యొక్కయు సంధికాలము (4+4) 8 ఘడియల కాలము అశుభదాయకము.

3. నక్షత్ర గండాంతము : రేవతి అశ్వనిల యొక్కయు, ఆశ్లేష మఖల యొక్కయు, సంధికాలము (2+2) 4 ఘడియల కాలము అశుభదాయకము.

ఈ జ్యేష్ఠ మూలల యొక్క సంధికాలమును అభుక్తమూలము అని శాస్త్రములు చెప్పుచున్నవి. ఈ సంధికాల పరిమాణము (1/2 + 1/2) 1 ఘడియ అని బృహస్పతి (1+1) రెండు ఘడియలు అని, వశిష్టుడు (2+2) ఘడియను అని నారదుడు (4+4) 8 ఘడియలు కాలము అని కాలామృతకారుడు చెప్పుచున్నాడు.

యోగములు : విష్కుంభము, వ్యతీపాతము, శూలం, వజ్రం, అతిగండం, వ్యాఘాతం, పరిఘా పూర్వార్ధం వైధృతి ఈ యోగములు అశుభదాయకములు

కరణము : భద్ర, (విష్టి) అశుభదాయకము.

విశేషములు : సంక్రమణము, గ్రహణము, విషఘడియలు, రాహుకాలములు, యమగండము, అపమాత్రి ద్యుష్పృక్, వై-ప్ర, వ్య-ప్ర, వేధ, క్రాన్తి మొదలగు దుష్టకాలమునందు జన్మించిన అశుభదాయకము మరియు యమల జననం, త్రిక ప్రసవం, ప్రసవ వైకృతి, సదంత జననం మొదలగు వికృత ప్రసవములు అశుభదాయకములు. ఇవి సామాన్యదోషములు.

ఏక నక్షత్ర జననదోషములు : తండ్రి, తల్లి, అన్న వీరల నక్షత్రమునందు శిశుజననం అశుభదాయకము గాన యధాశాస్త్రముగా శాంతి చేయవలెను.

"శాన్తి ర్వాపుష్కలాస్యాచేత్తత్ర్ రి ధోషో న విద్యతే" అని శాస్త్రములు చెప్పుచున్నవి. గాన శాన్తి అవసరము.

ఆశ్లేష, జ్యేష్ట, మూలాది నక్షత్రముల యందు కొన్ని పాదముల యందు దోషము లేకున్నను ఉగ్ర నక్షత్రములగుటచేత తప్పక నవగ్రహశాంతిని చేయుట యుక్తముగా భావించవలెను.

విశేషం : ఉత్తరా నక్షత్రము నందు జన్మించిన 2 మాసములును, పుష్యమి నక్షత్రమునందు జన్మించిన ఎనిమిది మాసములును, ఆశ్లేషా నక్షత్రము నందు జన్మించిన తొమ్మిది మాసములను, జ్యేష్ట నక్షత్రమునందు జన్మించిన పదునైదు మాసములును, మూల నక్షత్రమునందు జన్మించిన 8 సంవత్సరములను తండ్రి పుత్ర దర్శనము మానివేయవలయును. అవి కూడా శాస్త్రములు చెప్పుచున్నవి. అందుచే శాస్త్రోక్తముగా నవగ్రహ శాన్తి సర్వదా చేయతగి యున్నది.

1. వెండి బంగారు పాత్రలు వాడుటకు : బుధ, గురు, శుక్రవారములు అశ్వి, రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, అనూ, శ్ర, శత, రేవతి తారలుండగా - అమృతయోగ ఘడియలలో భుజించుట ఆరంభించవలెను.

2. యజ్ఞోపవీతధారణ : శ్రావణపౌర్ణమి, గ్రహణమోక్షం, జాతామృతసోదానంతరాన క్రొత్త జంధ్యం ధరించాలి.

3. ఉద్యోగంలో చేరుటకు : బుధ, గురు, శుక్రవారములు - అశ్వి, హ, పుష్య, మృగ, చి, అనూ, రేవతీ తారలు - రవి కుజులు 10, 11 స్థానాలలో ఉన్న మంచి లగ్నాలలో చేరవలెను.

4. యజమాని, సేవలకు అచ్చుబాటు : యజమాని నామనక్షత్రము మొదలు, సేవకుని నామనక్షత్రము వరకు లెక్కించి 4 చే గుణించి, దానిని 7చే భాగించగా మిగిలిన సంఖ్య ధనమగును. సేవకుని నామనక్షత్రము నుండి యజమాని నామనక్షత్రము వరకు లెక్కించి 4చే గుణించి, 7చే భాగించగా ఋణమగును. ధనము ఎక్కువైన మేలు ఋణము హెచ్చయిన లాభము.

5. క్రొత్త వాహనములు వాడుట ప్రారంభించుటకు : 2,3,5,7,10 శు - 11,13 తిథులు, సో, బుధ, గురు, శుక్రవారములు - రో, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, అనూ, జ్యే, శ్ర, రేవతీ తారలు - అష్టమ శుద్ధి గల వృష, మిథు, కట, కన్య, తులా, ధనుర్మీన లగ్నాలు మంచివి.

6. మంచములు, కుర్చీలు వగైరా ఫర్నిచర్ వాడుటకు : 1,2,3,5,7,10 తిథులు - బుధ, గురు, శుక్రవారాలు అశ్వి, రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయతం, హ, చి, అనూ, శ్ర, రేవతీ తారలు శ్రేష్టము.

7. ఋణవిషయం : హస్తాయుక్త ఆదివారము, సంక్రమణం నాడు, మంగళవారం నాడు అప్పు యివ్వకూడదు, పుచ్చుకోకూడదు. అశ్ని, పున, పుష్య, స్వా, వి, శ్ర, ధ, శతభిషా తారలు ఉండి అష్టమశుద్ధి కలిగి 5, 9 స్థానాలలో శుభులున్న చరలగ్నమైతేనే ఋణమీయవలెను. ఇవన్నీ కలిసొచ్చినా సరే, బుధవారం గానీ, బుధహోరలో గానీ అప్పు ఈయకూడదు.

8. క్షురకర్మకు : 2,3,5,7,10 శు-14 తిథులు సోమ, బుధవారాలు మేలు. శనివారం మధ్యమం. తక్కినవి అశుభం. కన్య, కటక ధను లగ్నాలు తప్ప తక్కినవి మంచిది.

9. తలంటు నేత, నూత వస్త్రధారణలకు వారఫలములు :

వారము	తలంటు	మంచంనేత	వస్త్రధారణ
ఆదివారము	సంతానము	ధనలాభం	చిరుగుట
సోమవారము	శాంతి	సౌఖ్యం	చింతన

మంగళవారము	అల్పాయువు	దుఃఖం	శుభహాని
బుధవారము	ధనలాభం	పీడ	ధనప్రాప్తి
గురువారము	ధననష్టం	సౌఖ్యం	జ్ఞానవృద్ధి
శుక్రవారము	సౌఖ్యహాని	రాజ్యలాభం	మిత్రప్రాప్తి
శనివారము	సర్వలాభం	నాశనం	మాలిన్యత

10. క్రొత్త స్టీల్ పాత్రలు, కంచములు వాడుటకు : శుబతిథులు సో, బు, గు, శుక్రవారాలు అశ్వి, రో, మృ, (ఆర్ద్ర) పున, పుష్య, ఉత్తర, హ, చి, (స్వా) అనూరాధ, (రే) తారలు – శుభలగ్నములు మంచివి.

11. క్రొత్త బట్టలు తడుపుటకు : శ్రార్ద దినములు పంచపర్వములు పనికిరావు. శుభతిథులలో సోమ, బుధ, గురు, శుక్రవారములు వర్జ్య దుర్ముహూర్తములు లేని కుజహోరలో మంచిది.

12. గ్యాస్‌స్టౌ, ఫ్రిజ్, మిక్సీ లాంటి ఆధునిక పరికరాల వాడకం మొదలుపెట్టుటకు : 2,3,5,7,10,11,13 తిథులు బుధ, గురు, శుక్రవాములు వర్జ్య, దుర్ముహూర్తములు లేని కుజహోరలో మంచిది.

13. పరామర్శకు : ద్విపాద త్రిపాద తారలు, ధనిష్ఠా పంచకం పనికిరావు. సంఘటించినాదాది సంవత్సరం లోపల ఏదో ఒక బేసి నెల మంచిది. మంగళ, శుక్రవారాలు కూడవు.

ముఖ్య నిర్వచనములు

1. మూఢము : గురు, శుక్ర గ్రహములు రవితో కలిసి ఉండే వేళను మూఢము/మౌఢ్యం అంటారు. ఈ కాలంలో వారు శుభఫలాలనియ్యరు. కావున, వివాహాది ఎట్టి శుభకార్యాలు చేయరాదు. ఆశ్లేషాగండ నక్షత్రములకు శాంతి, హోమం, జప, అభిషేకం వంటివి మాత్రమే చేయవలెను.

2. గోధూళికాముహూర్తము : సూర్యుడున్న ముహూర్తము నుండి 7వది గోధూళికమనబడును. మేతకు వెళ్ళిన గోవులు మరలివచ్చే సూర్యాస్తమయ పూర్వవేళ అన్ని ప్రయాణాలకు మంచివి.

3. వివిధ యాత్రలకు : స్త్రీ యాత్రకు వృషభ, కన్య, మిథున రాశులు, గోయాత్రకు తులా, వృషభ, మేష, సింహ, మకర లగ్నములు – ధనార్థులకు కుంభ, కటక, మీన, మకర రాశులు – యుద్ధయాత్రకు మధ్య వృషభ, సింహ, ధనుర్మేష లగ్నములు జయప్రదములు.

4. తిథి సంధి : అమావాస్యకు శుద్ధ పాడ్యమికి నడుమ, పంచమి, షష్టిల మధ్య దశమి ఏకాదశిల నడుమ 4 ఘడియల కాలము తిథిసంధి.

5. నక్షత్ర సంధి : రేవతి అశ్వకుల మధ్య, ఆశ్లేష మఖ నడుమ, జ్యేష్ట మూల తారల మధ్య 4 ఘడియల కాలము నక్షత్రసంధి.

6. లగ్నసంధి : మీనమేషములు, కటక సింహాలు, వృశ్చిక ధనస్సులు – వీటి నడుమ 1 ఘడియ లగ్న సంధి.

7. కనుమలు : మరణం, శవదహనం, సపిండీకరణం, జాతర, సంక్రమణం, గ్రహణం – ఇవి జరిగిన మరుసటి రోజును 'కనుమ' అంటారు.

8. నిషిద్ధనవమీత్రయం : ఏదైనా ఒక ప్రయానం చేసిన 9వ రోజున కానీ, ఆ తిథికి 9వ తిథిని కానీ, ప్రయాణం చేయరాదు. ప్రవేశించిననాటి 9వ నాడు గానీ, 9వ తిథిని గానీ అటునుండి బయలుదేరరాదు. వీటినే ప్రయాణం నవమి అని, ప్రవేశ నవమి అని, ప్రత్యేక్ష నవమి అని అంటారు. ఈ మూడు నవములు నిషిద్ధములు.

9. సిద్ధి యోగములు : శుక్రవారము 1,6,11 తిథులు – బుధవారము 2,7,12 తిథులు – మంగళవారము 3,8,13 తిథులు – శనివారము 4,9,14 తిథులు – గురువారము 5,10,15 తిథులు – వాటిని సిద్ధియోగములు అంటారు. కార్యానుకూలత – విశేష ఫలప్రదాయకత వీటి లక్షణము.

10. అధికమాసము : సూర్యుడు నెలకు 1 రాశి చొప్పున సంవత్సరమునకు 12 రాశులలో సంచరించును. ఆయన యొక్క రాశి ప్రవేశమునకు సంక్రమణము అని పేరు. అలా సూర్య సంక్రమణము జరుగని శుద్ధ పాడ్యమి నుండి అమావాస్య వరకు గల మాసము అధికమాసముగా చెప్పబడినది.

11. పక్షచ్ఛిద్ర తిథులు : 4,6,8,9,12,14 తిథులు.

12. క్షయమాసము : చాంద్రమాసమందలి ఏ మాసమున సూర్యుడు రెండు రాశులలో ప్రవేశించునో ఆ మాసమును క్షయమాసమందురు.

13. శూన్యమాసము : సూర్యుడు మీనంలో ఉన్న చైత్రమాసం. మిథునంలో ఉన్న ఆషాఢం. కన్యలో ఉన్న భాద్రపదం, ధనస్సులో ఉన్న పుష్యమాసం – ఇవి శూన్యమాసములనబడును.

14. త్రిస్పృష్టకం : మార్గశిర, పుష్య, మాఘ, ఫాల్గుణం నాలుగు మాసములలోను, కృష్ణపక్షాన వచ్చే 7,8,9 తిథులతో కూడిన దినములను త్రిస్పృష్టకములు అందురు. ఇవి అనాధ్యాయములు.

15. విసర్జించవలసిన వేళలు : గ్రహణాది 7 రోజులు, లగ్నాత్ 1/2 ఘడియ, నక్షత్రాంత 21/2 ఘ.లు మాసాంత 3 రోజులు, సంవత్సరాంతమున 15 రోజులు వర్జనీయాలు శుభకార్యములు చేయరాదు.

16. కర్తరులు : సూర్యుడు భరణి 3,4 పాదములలో సంచరించడం డొల్లుకర్తరి.పెద్ద దోషం లేదు. కృత్తికలో సంచరించడం అగ్నికర్తరి. కర్తరీకాలములో చెట్లు నరకడం, కృష్యారంభం, విత్తు జల్లుట, వాపీకూప తటాక గృహ నిర్మాణాదులు, క్రొత్త వాహనములు వాడకము ప్రారంభించుట చేయరాదు. ఉపనయనం, వివాహం, గృహప్రవేశం, యజ్ఞయాగాదులు మొదలగునవి చేయవచ్చు.

17. జన్మనక్షత్ర విధులు : జన్మనక్షత్రములో వ్యవసాయ, నిషేక, యజ్ఞాదులు, చెవులు కుట్టుట, అన్నప్రాసన, ఉపనయనం, భూసంపాదన, అక్షరాభ్యాసం చేయవచ్చును. గర్భాదానం, పుంసవన సీమంతాలు, ప్రయాణం, వివాహం, ఔషధసేవ, శ్రార్దం, క్షౌరం మొదలగునవి చేయరాదు.

18. పాము జోస్యము : రైతు తన మానాన తను పోతుండగా పడగ ఎత్తి ఆడుచున్న పాము కనబడితే పొలం బాగా పండును. చచ్చిన పాము కనబడితే మరణవార్త వినును. పాము పారిపోతే ఫలితం శూన్యం.

19. చుక్క ఎదురు దోషము : శుక్రమూఢంలో ప్రయాణమునే చుక్కెదురు దోషమందురు. నవవధువు, గర్భిణీ, బిడ్డతో కలిసి బాలింత వీరు ముగ్గురునూ శుక్రాభిముఖముగా అస్సలు ప్రయాణం చేయరాదు.

20. సర్వార్థసాధన చక్రము : ఈ దిగువ చక్రము ప్రకారము వార నక్షత్రములున్నచో సర్వకార్యారంభములకు శుభప్రదము.

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
అశ్విని	శ్రవణం	అశ్విని	–	అశ్విని	అశ్విని	శ్రవణం
పుష్యమి	పుష్యమి	ఆశ్లేష	–	పుష్యమి	–	–
ఉత్తర	రోహిణి	–	రోహిణి	–	–	రోహిణి
హస్త	–	–	హస్త	రేవతి	రేవతి	–
మూల	మృగశిర	–	మృగశిర	పునర్వసు	పునర్వసు	–
ఉత్తరాషాఢ	–	కృత్తిక	కృత్తిక	–	–	స్వాతి
ఉత్తరాభాద్ర	–	ఉత్తరాభాద్ర	అనూరాధ	అనూరాధ	అనూరాధ	–

శుభశకునములు

సువాసినీ, వేశ్య, ఇద్దరు బ్రాహ్మణులు, దండధరుండగు శూద్రుడు, మంగళవాద్యం, ఫలం, పుష్పములు, ఛత్రము, చామరము, అశ్వము, ఏనుగు, పూర్ణజలకుంభము, చెఱకు, అన్నం, పాలు, పెరుగు, మాసంము, పొగలేని అగ్ని, తేనె, చలువ వస్త్రములు, అక్షతలు, వీణ, మద్దెల, శంఖం, వధూవరులు, ఘంటానాదము, జయశబ్దము, మంగళ వస్తువులు, అభిముఖముగా వచ్చిన మృదుశీతలవాతము, అనుకూలమగు పశ్చాద్వాతము, కోడి, కుక్క, నక్క మొదలగువాని ఆగమనము మొదలగునవి శుభశకునములు. శుభ ఫలములను ఇచ్చును.

అశుభశకునములు

ఒంటి బ్రాహ్మణుడు, విధవ, కాషాయ వస్త్రధారి, కట్టెలమోపు, పాము, కొత్తకుండ, నూనె కుండ, బిచ్చగాడు, కుంటికుక్క, ముక్కులేనివాడు, రోగి, అంధుడు, కుంటివాడు, రజస్వల, ఒంటి తుమ్ము సకిలించుట, వర్జనుట, ప్రధాన వస్తువులు మరచుట, వెతికిన దొరకకపోవుట, ఎదురుదెబ్బ తగులుట మొదలగునవి అశుభ శకునములు. అశుభఫలములు ఇచ్చును.

సుస్వప్నములు

మేడలు, పర్వతములు, ఫల వృక్షములు, రథము, గుర్రము, ఏనుగులను చూచుట, ఎక్కుట, ప్రభువు, బంగారము, ఎద్దు, ఆవు, పండ్లు, పూలు, గోక్షీరము, గోఘృతము, కన్య, వేశ్య, రత్నములు, ముత్యములు,

శంఖము, దేవతా విగ్రహములు, చందనము, పుణ్యస్థలములను చూచుట, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, భక్ష్యములను భక్షించుట, పీతాంబరమును ధరించుట, ఆభరణములు ధరించుట, జయములను పొందుట మొదలగు స్వప్నములు శుభఫలములనిచ్చును.

దుస్వప్నములు

సర్పము, దున్నపోతు, నూనె, ఆముదము, బురదలో దిగుట, సముద్రముల యందు దిగుట, బండినుండి పడుట, మృతవార్త వినుట, ప్రలాపము చేయుట, వైద్యుని చూచుట, విధవను చూచుట, క్షౌరమును చేయించుకొనుట, ముండ్లపొదలోపడుట, తన గొంతుకు ఉరివేయుట, తన చేతిలోని ఫలములను ఇతరులు లాగుకొనుట, తనను కొట్టుట, గాడిదను ఎక్కుట, కాకిని చూచుట మొదలగు స్వప్నములు దుష్ఫలితాలనిచ్చును.

రాహు – యమ – గుళిక కాలములు

ఉదయం 6 గంటల మొదలు కాలం 1కి 14 గంట వంతున సాయంకాలం 6 గంటల వరకు 8 కాలములు ప్రతిదినము ఆ వారాధిపతి మొదలు రవి కుజ గురు బుధ శుక్ర శని చంద్ర రాహువులు క్రమంగా 8 కాలములకు అధిపతులు. పాపగ్రహాధిపత్య కాలములు, రాహుకాలము శుభకార్యములకు మిక్కిలి వరింపతగినది. ఉదయాస్తమానముల వృద్ధి క్షయములను బట్టి కాలములను నిర్ణయింపదగియున్నది.

ప్రథమ రజస్వల ఫలితములు

1. మాసములు : చైత్రము, జ్యేష్ఠము, ఆషాఢము, భాద్రపదము, కార్తీకము, పుష్యము ఈ ఆరుమాసములు స్త్రీ ప్రథమ రజస్వలయైన అశుభదాయకము.

2. తిథులు : ప్రతిపత్, చవితి, షష్టి, అష్టమి, నవమి, ద్వాదశి, చతుర్దశి, పూర్ణిమ, అమావాస్య, ఆనమాత్రిద్య స్పృక్ ఈ తిథుల అశుభప్రదములు.

3. నక్షత్రములు : భరణి, కృత్తిక, పునర్వసు, ఆశ్లేష, మఖ, పూ, ఫ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, విశాఖ, జ్యేష్ఠ ఈ నక్షత్రములు అశుభప్రదములు మరియు భర్తృనక్షత్రము తనకు నైధనతార, భర్తకు అష్టమి చంద్రుడు అశుభప్రదములు.

4. వారములు : ఆదివారము, మంగళవారము, శనివారము అశుభప్రదములు.

5. యోగములు : విష్కుంభ, గండము అతిగండము, శూలము, వ్యాఘాతము, పరిఘ పూర్వార్థము, వ్యతీపాత్, వైధృత్, ఈ యోగములు అశుభప్రదములు.

6. కరణములు : భద్ర (విష్టి) అశుభప్రదములు

7. లగ్నములు : మేషము, సింహము, వృశ్చికము, మకరము, కుంభము, ఈ లగ్నములు అశుభప్రదములు.

8. విశేషములు : సంక్రమణం, గ్రహణకాలం, సూర్యోదయం, సూర్యాస్తమయం, అపరాహ్ణము, అర్ధరాత్రి, అపరరాత్రి, వర్జ్యకాలం, రాహుకాలం, యమగండకాలం, నిద్రాసమయం, ఆర్తిసమయం, వ్య.ప్ర.వై.ప్ర. వేధలు. క్రాన్తులు మొదలగు కాలములు అశుభప్రదములు.

9. వస్త్రములు : నీల వస్త్రములు, రక్త వస్త్రము, చిత్ర వస్త్రము, జీర్ణ వస్త్రము, దిగంబరత్వము అశుభదాయకములు.

10. స్థానములు : పరగృహము, గ్రామస్తరము, మార్గమధ్యము, అపవిత్రార్ధములు అశుభప్రదములు.

11. సంనివేశము : సంమార్జనీ, కాష్టము, తృణము, అగ్ని, చేట, కత్తి హస్తములో ధరించియున్న అశుభప్రదములు.

12. బిందుఫలము : వస్త్రము నుండి ఒకటి రెండు బిందువులు శుభప్రదములు, అనేక బందువులు అశుభ ప్రదములు. కొందరు బేసి బిందువులు శుభప్రదములు, పుత్ర ప్రదములు, సరిబిందువులు రోగప్రదములు పుత్రికా ప్రదములు అనియు చెప్పుచున్నారు.

13. ప్రథమావర్తన శుభకాలపు నిర్ణయము : అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ట, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి ఈ 17 నక్షత్రముల యందును సోమ, బుధ, గురు, శుక్ర వారముల యందును, ఈ గ్రహముల యొక్క లగ్నముల యందును, ఆరవ లగ్నమునకు శుభ గ్రహములు 2,4,5,7,9,10,11 ఈ స్థానములయందుండగాను పాప గ్రహములు 3,6,11 స్థానములయందుండగాను, చంద్రహోర యందును ప్రథమావర్తనము జరిగినేని సౌఖ్యము,

సౌభాగ్యము, సంతానము, సంపద, ఆయుష్యము, అర్థలాభము, ఆరోగ్యము, ఆనందము, ప్రియవాలభ్యము యశస్సు మొదలగు శుభఫలములు లభించును.

మృత్యుసంబంధ విషయములు – అశౌచ నిరూపణమ్

ధర్మశాస్త్రములు

కూటస్థుని దగ్గరనుంచి యేడుగురు పురుషుల వరకు సపిండులు, తరువాత యేడుగురు పురుషుల వరకు (14) సమానోదకులు, తరువాత యేడుగురు పురుషుల వరకు (21) గోత్రులు అనియు చెప్పుచున్నవి. మరియు సాపిండ్యము పురుష జనన విషయములో సప్తపూరుషము – స్త్రీ జనన విషయములో త్రిపూరషమనియు చెప్పుచున్నవి. ఈ సాపిండ్యాదులననుసరించియే అశౌచము ప్రవర్తించుచున్నది. ఈ అశౌచము, 1 జాతాశౌచము, 2 మృతాశౌచము అని రెండు విధములుగా ఉన్నది.

జాతాశౌచము

జననమందు : జ్ఞాతులందరకు పది దినములు జాతాశౌచము, గర్భస్రావము 4వ మాసమున జరిగిన తండ్రికి మాత్రము స్నానము 5,6 మాసముల యందు జరిగిన తండ్రికి జ్ఞాతులకు స్నానము, 7,8,9 మాసముల యందు జరిగిన అందరకు 10 దినములు అశౌచము.

తల్లికి పురుష ప్రసవమందు 30 దినములు – స్త్రీ ప్రసవమందు 40 దినములు అశౌచము అనంతరము శుద్ధియగును. దీనిని నెలపురుడు అందురు.

10 దినముల వరకు – అనిరీక్ష్యత్వాది (చూడకుండుట) రూపమగు అశౌచము.

అనంతరము – అస్పృశ్యత (తాకకుండుట) కర్మానర్హత్వ (కర్మలకు పనికి రాకుండుట) రూపమగు అశౌచము. కుమార్తె ప్రసవించిన మొదట పుత్ర జననమైతే ఆ కుమార్తె యొక్క తల్లిదండ్రులకు 3 దినముల జాతాశౌచము.

మృతాశౌచము

జననము మొదలు 10 దినములలోగా శిశువు మరణించిన తండ్రికి జ్ఞాతులకు అందరకు జాతాశౌచ శేషముతో శుద్ధి యగును. – మృతాశౌచము లేదు.

పది దినములకు పైన 6 మాసములలోగా శిశువు మరణించిన జ్ఞాతులకు స్నానము మాత్రము 6 మాసములకు పైన, 3 సంత్సరములలోగా శిశువు మరణించిన తల్లిదండ్రులకు, జ్ఞాతులకు బాల మరణమున 1 దినమును, బాలికా మరణమున సద్యశ్శౌచము.

3 సంవత్సరములకు పైన ఉపనయనమగువరకు జ్ఞాతులకు త్రిరాత్రము అశౌచము.

ఉపనయనానంతరము వటువు మరణించిన, తల్లిదండ్రులకు, భ్రాతులకు, అందరు జ్ఞాతకులకు అశౌచము. 3 సంవత్సరములకు పైన, వివాహము లోపల బాలికా మరణమునందు తల్లిదండ్రులకు, భ్రాతలకు ధనారాత్రాశౌచము జ్ఞాతులకు ఒక దినము అశౌచము.

దశరాత్రాశౌచము

జ్ఞాతి (సపిండుని) మరణమునందు జ్ఞాతులకు దశరాత్రాశౌచము.

త్రిరాత్రాశౌచము

శిశు జననమందును, ఉపవీతుని మరణమందును సమానోదకులకు మూడు దినములు అశౌచము. సగోత్రులకు అహస్సు అశౌచము. అనుపవీతుని మరణమునందు స్నానమాత్రము.

(సపిండుడు, సమానోదకుడు, స్వగోత్రుడు మొదట విరించబడియున్నారు.) **అశౌచ విషయములో ప్రమాణము.** దశాహేన స పిండానాం శుద్ధి స్యాత్తు త్రిరాత్రతః సమానోదక జాతానాం, గోత్రాజనా మహాస్మృత్యం భగినీపుత్ర (తోబుట్టువు కుమారుని) మరణమందు తల్లితోబుట్టువులకు, తల్లి సోదరులకు త్రిరాత్రా పరోక్షమున పక్షిణి అనుపవీత మణమందు స్నానమాత్రము.

పినతల్లి అనూఢ అయిన మేనమామ అనుపవీతుడైన స్నానమాత్రము.

మాతా మహి మాతామహుల యొక్క మరణమందు దౌహిత్రునకు త్రిరాత్రము పక్షిణి.

అత్త, మామల మరణమందు – అల్లునకు తన భార్య జీవించియున్న త్రిరాత్రము.

పక్షిణ్యాశౌచము

వివాహిత యగు స్త్రీకి : 1 తల్లితండ్రి 2 తల్లి తల్లి 3 మేనమామ 4 ఆయన కొడుకు 5 కూతురు 6 తల్లి తోబుట్టువు 7 ఆమె కొడుకు 8 కూతురు 9 తన తోబుట్టువు 10 ఆమె కొడుకు 11 కూతురు 12. తన తోబుట్టినవాడు 13 ఆయన కొడుకు 14 కూతురు 15 తండ్రి తోబుట్టువు 16 ఆమె కొడుకు 17 కూతురు 18 తండ్రి తోబుట్టినవాడు 19 ఆయన కొడుకు 20 కూతురు 21 కొడుకు, కూతురు 22 కూతురి కూతురు 23 తండ్రి తండ్రి 24 తండ్రి తల్లి

పైన తెల్పిన 24 మంది యొక్క మరణములందు వివాహితయగు స్త్రీకి పక్షిణ్యాశౌచము సంభవించును.

పురుషునకు : 1. మేనమామ కొడుకు 2. కూతురు 3. తల్లి తోబుట్టువు కొడుకు 4. కూతురు 5. తండ్రి తోబుట్టువు కొడుకు 6. కూతురు 7. తన తోబుట్టువు 8. ఆమో కొడుకు 9. కూతురు 10. తన సోదరుని కూతురు 11. తండ్రి సోదరుని కూతురు 12. కుమారుని కూతురు 13. కూతురి కూతురు.

ఈ పైన తెల్పిన 13 మంది మరణమునందు పురుషునకు పక్షిణి అశౌచము. ఈ పక్షిణి అశౌచము వివాహితలగు స్త్రీల యొక్కయు, ఉపవీతులగు పురుషుల ఒయొక్కయు మరణమునందే సంభవించును. అంతకు పూర్వమైన స్నానముచేతనే శుద్ధి యగును. పక్షిణీ అనగా అశౌచము విన్న పగలు భాగము, ఆ రాత్రి భాగము మరుదినము పగలు భాగము, 3 భాగములు కలిపిన పక్షిణీ అనబడును.

రాత్రి విన్నను ఇటులనే రాత్రి పగలు రాత్రి కలసి మూడు భాగములు పక్షిణీ అనబడును.

ఏకదినాశౌచము

సవతి కూతురు యొక్క మరణమునందు సవతితల్లికి, సవతితల్లి యొక్క మరణమునందు సవతి కూతురునకు, ఏకదినము. భిన్నోదరమాతల మరణమునందు ఒక దినము రాజు యొక్క మరణమందు సన్నిధానమున ఒక దినము.

అతిక్రాంతాశౌచము

జనన విషయములో అతిక్రాన్తశౌచము లేదు అని చెప్పబడినది.

మరణ విషయములో దశహాశౌచము కలవారికి 10 దినములు అతిక్రమించిన తరువాత స్నానమాత్రము.

త్రిరాత్రాశౌచము అతిక్రమించిన యెడల ఒక దినము అశౌచము.

ఏకదినాశౌచము అతిక్రమించిన యెడల దశాహమధ్యమందైన ఏకకాలము, అనగా పగలు, నిన్న పగలు రాత్రి నిన్న రాత్రి అశౌచము, దశాహాసంతమందైన స్నానమాత్రము.

అశౌచసాంకర్యమునందు

జాతాశౌచకాలములో సమాన పరిమాణము గల మరియొక జాతాశౌచము వచ్చిన ఆదిపూర్వాశౌచము తోడనే శుద్ధియగును.

మృతాశౌచకాలములో సమాన పరిమాణము గల మృతాశౌచము కాని, జాతాశౌచముకాని వచ్చిన యెడల రెండును పూర్వాశౌచము శేషముతోడనే శుద్ధియగును.

సూతకాదుల ప్రారంభనిర్ణయము : జాతా శౌచ, మృతా శౌచ, రజస్వలాదులందు అవిరాత్రి జరిగినచో రాత్రి ఘడియలు 3 భాగము చేసి తొలి రెండు భాగములందైన పూర్వదినముగా, తుదిభాగమునందైన పరదినముగాను గణింపవలెను. తల్లిదండ్రులు మరణించినచో 1 సంవత్సరం సూతకము తానే కర్త అయిన సవతి తల్లి మృతి విషయములో 6 నెలలు చూతకము. స్వభార్యామృతికి 3 నెలలు, ఇతరులయందు సూతకప్రసక్తి లేదు.

తర్పణ క్రమం : ముందుగా తల్లిదండ్రులకు, సవతితల్లి, మాతామహి, పితామహి, ప్రపితామహాదులు, తన భార్య కుమారులు, పినతండ్రి, పెదతండ్రులు, మేనమామ, కూతురు, బావలు, మరుదులు, అత్తమామలు, ఆచార్యుడు, గురువు, ప్రభువు, స్నేహితుడు, ఈ క్రమమందే తర్పణాలీయవలెను. మాతామహ్యాదులకు, పితృపితామహ్యాదులతో కలుపకుండగా వేరుగా తర్పణమిచ్చుట, భార్యలు పోయినవారికి సభార్యానాం అనియు, బిడ్డలు పోయిన వారికి ససంతతేయనియు, భర్తలు పోయినవారికి సభర్భృణం అనియు గోత్రపూర్వకముగా తర్పణమిచ్చుట ఇందలి గొప్ప విశేషము. సవతి తల్లికి వలెనే సాపత్న్య సోదరులకు కూడా తర్పణమీయవలెను.

మృతవిషయమై గృహవర్ణన

1-2-3-6-9-12-14-30 తిథులు, ఆది-మంగళ-శుక్ర వారములు దోషములు. చిత్త, మృగశిరా నక్షత్రములందలి మృతివిషయమై 3 నెలలు; కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, విశాఖ, పునర్వసులందైనచో 4 నెలలు; రోహిణి, మఘ, ధనిష్ఠ, శతభిషము, పూర్వాభాద్ర, రేవతులందైనచో 6 నెలలు; భరణి నక్షత్రమైన 1 నెల; ఆ గృహమును విసర్జించవలెను. చెడు తిథి, చెడు వారములై, నక్షత్రము బాగున్నచో అర్ధదోషమగును. తిథివారములతో నక్షత్రము కలిసినచో పూర్ణదోషము తిథికంటే వారదోషము ఎక్కువ. శుక్రవారము కంటే మంగళారము కీడు కల్గించును. ఈ వారములతో ద్వి-త్రిపాద-ధనిష్ఠ పంచక నక్షత్రములు కల్సినచో ఒక మరణముతో మరొక మరణము సూచ్యము. కాన గృహమును విసర్జించుట మంచిది.

నక్షత్రశూలలు

జ్యేష్ఠ, ధనిష్ఠ, తూర్పుదిక్కునకును, శ్రవణాశ్వినులు దక్షిణ దిక్కునకును, పుష్యమీ, రోహిణీలు పశ్చిమ దిక్కునకును, హస్త పు|| ఉత్తరలు ఉత్తరదిక్కునకును, శూల సంజ్ఞలు కలవి. కనుక ఈ నక్షత్రశూలో ప్రయాణము చేసినవారు తిరిగిరారు. వీనికి శాంతులు :

తూర్పుదిక్కు నందు శూలలు గల నక్షత్రములకు పెరుగును. దక్షిణదిక్కునందు శూలలు గల నక్షత్రములకు తైలమును, పశ్చిమదిక్కునందు శూలలు గల నక్షత్రములకు బెల్లమును, ఉత్తర దిక్కునందు శూలలు గల నక్షత్రములకు క్షీరాన్నమును దానము చేయవలెను.

వాస్తు సంబంధ విషయములు

వాస్తు పురుషస్థితి : భాద్రపద ఆశ్వీయుజ కార్తీక మాసములందు తూర్పు శిరస్సు గలిగి ఎడమప్రక్కన శయనించును. కాన ఈ మాసములందు పశ్చిమ సింహ ద్వారము, దక్షిణ సింహ ద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. మార్గశిర, పుష్య, మాఘ మాసములందు దక్షిణ శిరస్సుగా శయనించును. ఈ మాసములందు పడమర సింహద్వారము, ఉత్తర సింహద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. ఫాల్గుణ, చైత్ర వైశాఖ మాసములందు పశ్చిమ శిరస్సుగ శయనించును. ఇందు తూర్పు సింహద్వారము, ఉత్తర సింహద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ మాసములందు ఉత్తర శిరస్సుగ శయనించును. ఇందు దక్షిణ సిహద్వారము, తూర్పు సింహద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. వాస్తు పురుషునికి గల దృష్టికి అభిముఖ సింహద్వార గృహములను పాదములకు అభిముఖ సింహద్వార గృహములకు ఆయా మాసములందు శంకుస్థాపన చేయరాదు. ఇదియే బహుదేవాచార సిద్ధమున్నూ, వశిష్ఠ, నారద సంహితాది మూలగ్రంథ ప్రమాణ సిద్ధమున్ను అయి యున్నది. ఇది త్రైమాసిక వాస్తు పురుషస్థితి పద్ధతి.

క్షణిక వాస్తు నిర్ణయము

వాస్తు పురుషుడు ప్రతి దినమునందును పగలు మొదటి జామును, రాత్రి మొదటి జామునకు ఉత్తర శిరస్సు తూర్పునకు దృష్టి కలిగి శయనించును. కావున 1 జామున కావున 1 జామున తూర్పునకు సింహద్వారము దక్షిణమునకు సింహద్వారము గల వాటికి శంకుస్థాపన చేయవలెను. 2 జామున తూర్పు శిరస్సు దక్షిణ దృష్టి కలిగియుండును. కావున 2 జామున దక్షిణ సింహద్వారము పశ్చిమ సింహద్వారము గల గృహములకు శంకుస్థాపన చేయవలెను. 3 జామున దక్షిణ శిరస్సు పడమర దృష్టి కలిగియుండును. 3 జామున పడమర సింహద్వారము, ఉత్తర సింహద్వారము గల వాటికి శంకుస్థాపన చేయవలెను. 4 జామున పడమర శిరస్సు, ఉత్తరమునకు దృష్టియు గలిగియుండును. గావున 4 జామున తూర్పు సింహద్వారము, ఉత్తర సింహద్వారము గల వాటికిని శంకుస్థాపన చేయవలెను. పైన చెప్పడిన త్రైమాసిక వాస్తు పురుష స్థితిని బట్టి గృహమునకు శంకుస్థాపన చేయుకాలము లభించని సమయమున ఈ క్షణి (యామ) వాస్తు నిర్ణయమును అనుసరించి గృహములను నిర్మించుటయు ఆచారసిద్ధము అయివున్నది. మరియు నాలుగు వైపులకు సింహద్వారములు గల (చతుశ్యాం) మండువా లోగిలికి శంకుస్థాపనను అన్ని మాసములందును చేయవచ్చును. మరియొక విశేషము సూర్యుడు స్థిరరాశులగు వృషభ, సింహ, వృశ్చిక కుంభ రాశులలో సంచరించు కాలువ ఏకశాలా (వంటి గర్భము) సర్వ ముఖ గృహములకును శంకుస్థాపన చేయవచ్చును. 1వ పద్ధతిచే శంకుస్థాపన కాలమున నిర్ణయించుటకు అవకాశము లేనప్పుడు 2,3 పద్ధతులు బట్టియు ఆచరించుట అత్యవసర పరిస్థితిని బట్టి ఆచారసిద్ధమయి ఉన్నది.

దేవాలయారంభము

ఉత్తరాయణము -- చైత్రము, వైశాఖ, జ్యేష్ఠ, ఫాల్గుణ మాసములు ఉత్తమము; శ్రావణ కార్తీక మాసములు మధ్యమము; శుక్లపక్షము ఉత్తమము, అస్తవంచకమును వదలిన కృష్ణపక్షము మంచిది. సోమ, బుధ, గురు, శుక్రవారములు ప్రశస్తము -- రోహిణి, పునర్వసు, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ, శ్రవణము, శతభిషము ఈ నక్షత్రములు ఉత్తమములు. స్థిర లగ్నము ముఖ్యము -- పావులు 3-6-11 రాశులయందును శుభులు. కేంద్ర త్రికోణముల యందు ఉండగా స్థిరలగ్నమున ప్రారంభించుట ఉత్తమోత్తమము.

దేవాలయ ప్రతిష్ఠ

ఉత్తరాయణము -- చైత్రము, వైశాఖము, జ్యేష్ఠము, ఫాల్గుణ మాసములు ఉత్తమము -- శ్రావణ, ఆశ్వయుజ కార్తీక మాసములు మధ్యమము. మార్గశిర, మాఘ మాసములు పనికిరానివి. అశ్వనీ, రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణము, ఈ పది నక్షత్రములు -- శుక్లపక్షము? సో, బుధ, గురు, శుక్రవారములు ప్రశస్తములు, స్థిరలగ్నము ఉత్తమము, చరలగ్నము పనికిరాదు -- శుభులు కేంద్ర త్రికోణముల యందును పాపులు. త్రిషడాయములయందును ఉండగా స్థిరలగ్నమున దేవాలయమునందు పరమేశ్వరర్చారూపమును ప్రతిష్ఠించుట ఉత్తమోత్తమము.

గృహారంభము

ఉత్తరాయణము -- చైత్రము, వైశాఖము, జ్యేష్ఠము, మాఘము, ఈ మాసములు శుక్లపక్షమున 2,3,5,7,10,13 తిథులు ప్రశస్తము, కృష్ణపక్షమున చివర పంచకము పనికిరాదు. మిగతా 1,2,3,5 తిథులు పనికివచ్చును. అవమా, త్రిద్యుస్పృక్ మొదలగు దుష్టతిథులు మంచివికావు. రోహిణి, మృగశిర, ఉత్తర, హస్త, చిత్త, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం ఈ నక్షత్రములు ప్రశస్తములు. అశ్వని, పుష్యమి, స్వాతి, అనూరాధ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి ఈ ఏడు నక్షత్రములు మధ్యమములు. ఇతర నక్షత్రములు మంచివి కానేరవు. బుధ, గురు, శుక్రవారములు పుర్ణేందువారము ప్రశస్తము. పరిఘ, వైధృతి, వ్యతీపాత్, గండం, అతిగండం, వ్యాఘాతం ఈ యోగములు మంచివి కావు. భద్రకరణము మంచిది కాదు. స్థిరలగ్నము, ద్విస్వభావ లగ్నములు మంచివి.

వృషభ లగ్నము ప్రశస్తమైనది. అష్టమశుద్ధి ఉండవలెను. కేంద్ర త్రికోణముల యందు పాపులు ఉండకూడదు. శుభగ్రహములు కేంద్ర త్రికోణములయందున్నను పాపులు 3,6,11 రాశులనందున్న శుభప్రదము. గురు శుక్రుల యొక్క మౌఢ్యము, బాల్యము, వార్ధక్యము, చాతుర్మాస్య కాలము, శూన్యమాసము మంచివి కావు.

గృహప్రవేశము

ఉత్తరాయణము -- మాఘ, ఫాల్గుణ, వైశాఖ, జ్యేష్ఠ మాసములు ప్రశస్తము. కుంభమాసము మంచిది కాదు. శుక్ల పక్షము 2,3,5,7,10,13 తిథులు కృష్ణపక్షమున చివర పంచకముగాక 1-2-3-5 తిథులు మంచిది. శుక్లపక్షము 2,3,5,7,10,13 తిథులు కృష్ణపక్షమున చివర పంచకముగాక 1-2-3-5 తిథులు మంచివి. అవమా త్రిదుస్పృక్ మొదలగు దుష్టతిథులు పనికిరావు. బుధ, గురు, శుక్రవారములు పూర్ణేందు వారము మంచివి. రోహిణి, మృగశిర, ఉత్తర, చిత్త, అనూరాధ, ఉత్తరాషాఢ, శతభిషం, ఉత్తరభాద్ర, రేవతి ఈ నక్షత్రములు ప్రశస్తములు. అశ్వని, పునర్వసు, హస్త, స్వాతి, శ్రవణం ఈ నక్షత్రముల యందు గృహమున ప్రవేశించిన కొలది కాలములోనే అన్యాక్రాంతమగును. శేషించిన నక్షత్రములు మంచివి కానేరవు. పరిఘాది యోగములు భద్రకరణము మంచివి కావు. జన్మరాశి యందు గృహప్రవేశము శుభప్రదము. గురు శుక్రుల యొక్క మౌఢ్యము, బాల్యము వార్ధక్యము, చాతుర్మాస్యకాలము, శూన్యమాసము మంచివి కావు. స్థిరలగ్నములు, ద్విస్వభావ లగ్నములు మంచివి. వృషభలగ్నము ప్రశస్తమైనది. ద్వాదశశుద్ధి ఉండవలెను. కేంద్ర త్రికోణముల యందు పాపులు ఉండకూడదు. శుభులు కేంద్ర కోణములయందున్నను పాపులు 3,6,11 రాశులయందున్నను ప్రశస్తమైనది. చంద్రబలము గృహప్రవేశమునకు ముఖ్యముగా చూడతగినది. కలశ వృషభ చక్రములను ఫలములను గూడా చూడము.

గృహ నిర్మాణమునకు మాసములు

చైత్రమున శుభము, వైశాఖము సంపద, జ్యేష్ఠము మృత్యుప్రదము, ఆషాఢమున సిరిసంపదలు నశించును. శ్రావణమున శుభము, భాద్రపదమున రోగభయము, ఆశ్వయుజమున కలహములు, కార్తీకమున ధనయోగము,

మార్గశిరమున ధాన్యము, పుష్యము చోర, అగ్నిప్రమాదముల భయం, మాఘం వంశాభివృద్ధి, ఫాల్గుణం ధనలాభం.

శంఖుస్థాపన

కుటుంబములో వివాహము జరిగిన సంవత్సరము లోపలను, భార్య గర్భవతిగా యున్నప్పుడు ఆరు మాసముల లోపల గృహనిర్మాణము చేయరాదు. దేవుని పూజామందిరము ఈశాన్యములో తూర్పుగోడకు చేర్చి యుంచవలెను. అనగా పూజ చేయుటకు కూర్చుండు వారి ముఖము తూర్పు దిక్కుగా ఉండవలెను.

వంట ఆగ్నేయములో తూర్పుగోడకు చేర్చి వంట చేయువారి ముఖము తూర్పును చూచునట్లుండవలయును. మరుగుదొడ్లు ఆగ్నేయ, నైరుతి వాయువ్యములో వీలునుబట్టి యేర్పరచుకొనవలెను.

ధాన్యపు గాదులు ఉత్తర దిక్కున ఉండవలయును. వాటి ప్రవేశ ద్వారములు దక్షిణమును చూచునట్లుండవలయును. ఈశాన్యములో మరుగుదొడ్లు పెట్టరాదు. ఏ స్థలముకైనను ఉత్తర, ఈశాన్య తూర్పుల నుండి నీరు బయటకు పోవునట్లు తూములు పెట్టుకొనుట మంచిది. ఆ విధముగా వీలు లేనపుడు ఆగ్నేయ, వాయువ్య మూలల నుండి నీరు బయటకు పోవునట్లు పెట్టుకొనుట మంచిది.

గృహము నిర్మించు స్థలము చతురస్రముగా గాని, దీర్ఘచతురస్రముగా గానీ యుండవలయును. చతురస్రములో నాలుగు దిక్కుల కొలతలు సమానముగా యుండును. దీర్ఘచతురస్రములో ఎదుటి భుజములు మాత్రమే సమానమైన కొలతలు కలిగియుండును.

నైరుతి మూల నుండి నీరు బయటకు పోవునట్లు తూములు పెట్టరాదు. నీటి వాటములు స్థలములకు మాత్రమే చెప్పబడినవి. ఇండ్లలో ఈ విధులు పాటించనవసరము లేదు. యింటిలో ఉండు గదులను బట్టి నీటివాటములు యేర్పరచుకొనవచ్చును.

సింహద్వారమునకు రెండువైపుల కిటికీలు ఉండవలయును. ఇంటిద్వారములు మూయునపుడు తెరుచునపుడు ధ్వని కలుగరాదు. ఎత్తు తక్కువ ఇల్లు కుబ్జ గృహమనబడును. అందు నివసించరాదు.

గృహమును కట్టదలచిన స్థలము తూర్పు, ఉత్తరములలో ఎత్తుగాయుండి పశ్చిమ, దక్షిణములు పల్లముగా యున్నచో "ఉచ్చవేధ" వచ్చును. ఇది శుభప్రదము కాదు. దక్షిణ, పశ్చిమములు అనగా ఇంటి బయట ఆవరణముల యందు మాత్రమే ఎత్తుగా యుండుట మంచిది.

కిటికీలు లేని గృహము "అంధకవేధ" కలదియగును. కొబ్బరి, అరటి, దానిమ్మ చెట్లు ఉన్న గృహము సర్వదాభివృద్ధి పొందుచుండును.

పశ్చిమ, ఉత్తర దిక్కులకు శిరస్సు పెట్టి నిద్రించరాదు. దిగంబరుడుగా శయనించరాదు. దిగంబరుడుగా స్త్రీ సంభోగము చేయరాదు. తడికాళ్ళతో శయనించరాదు.

అన్నదమ్ములు ఒక గృహమును పంచుకొని, అందు నివసించునపుడు పెద్దవాళ్ళు దక్షిణ, పశ్చిమ దిశలలోను, చిన్నవారు తూర్పు లేక ఉత్తర భాగములలోను యుండుట శుభము. భోజనము తూర్పు లేక ఉత్తర దిశలలో చూచుచు కూర్చుండి భోజనము చేయుట శుభప్రదము.

వసారాలు కట్టదలచినచో దక్షిణపు గోడ మీద ఎత్తు ఉంచి చూరు ఉత్తర దిశకు దిగునట్లు కట్టవలయును. పడమర దిశలో వసారా వేయునప్పుడు తూర్పునకు వాలుపెట్టి కట్టవలయును. తన గృహమునకు చేర్చి తూర్పు, ఉత్తర ఈశాన్యములలో యున్న స్థలములను కలుపుకొనవచ్చును. దక్షిణ దిశయందు స్థలములనుకొని, తన స్థలమునకు కలుపుకొనరాదు. తన గృహమునకు ఈశాన్యములో మట్టి దిబ్బలు, గుట్టలు, పేడకుప్పలు, మరుగుదొడ్లు ఉండరాదు. అట్లున్నచో కష్టనష్టములు కలుగుచుండును.

వాస్తుపురుషునకు సింహద్వారము ముఖము అగును. సింహద్వారమును బట్టి, ఆ ఇల్లు తూర్పు యిల్లు, దక్షిణపు యిల్లు, పడమర యిల్లు, ఉత్తరము యిల్లు అని చెప్పబడును.

1. తూర్పు యిల్లు : పడమర ద్వారముపెట్టి, ముఖము తూర్పుగపెట్టి లోనికి ప్రవేశించునది. ఇది తూర్పు యిల్లు అగును. కార్తీక, మాఘ మాసములలో కట్టుకొనవలయును శ-ఆ-క వర్గుల వారికి ఆర్వణము.

2. దక్షిణపు యిల్లు : ఉత్తరమున సింహద్వారము పెట్టి, దక్షిణముగ ముఖము పెట్టి లోనికి ప్రవేశించుచున్నచో, అది దక్షిణపు యిల్లు అనందును. చ-ట-త-ప వర్గుల వారికి అర్వణము. మాఘ, ఫాల్గుణ, వైశాఖములలో కట్టవలయును.

3. పడమర యిల్లు : తూర్పు సింహద్వారము పెట్టి, పడమర దిశగ ముఖము పెట్టి లోనికి ప్రవేశించునది పడమర ఇల్లు. ఫాల్గుణ, వైశాఖ, శ్రావణ మాసములలో నిర్మించుట శుభప్రదము. ట-త-ప వర్గుల వారికి శ్రేష్ఠము.

4. ఉత్తరపు యిల్లు : దక్షిణమున సింహద్వారము పెట్టి, ఉత్తర ముఖము లోనికి ప్రవేశించునది ఉత్తరపు యిల్లు. శ్రావణ, కార్తీక మాసములలో కట్టవలయును. స-య-శ వర్గుల వారికి అర్వణము.

గృహము కట్టువారి పేరులో మొదటి అక్షరము ఆ, క, చ, ట, త, ప, య, శ అను ఎనిమిది వర్గులలో ఏ వర్గునకు చెందినదో ఆ వర్గు స్వస్థానమగును. దానికి 5వ వర్గు శతృస్థానమగును. ఆ శతృస్థానములో గృహ నిర్మాణము చేయరాదు. అర్వణము కాని వర్గులకు సంబంధించిన స్థలములలో గృహనిర్మాణము చేసి, అందు నివసించినచో, సదా కష్టనష్టములు కలుగుచుండును.

వంటకు ప్రతి గృహమునకు ఆగ్నేయ గదిలో తూర్పుగా ఆగ్నేయము మూల వంట చేయవలెను. తూర్పు ముఖముగా మనము ఉండాలి. లేని యెడల ఆగ్నేయము కుదరనిచో నైరుతి గదిలో ఆగ్నేయ మూల మంచిది.

కలశచక్రము యొక్క ఫలము

కలశ చక్రమును లిఖించి రవియున్న నక్షత్రము మొదలు 27 నక్షత్రములు కలశము యొక్క పార్శ్వాది భాగముల యందు వ్రాసి చంద్రుడున్న సుముహూర్త కాలిక నక్షత్రము యెచ్చటనున్నదో తెలుసుకొని లెక్కించి ఫలము చెప్పబడుచున్నది.

దాని పరమార్థము ఈ క్రింద వివరింపబడుచున్నది. రవి యున్న నక్షత్రము మొదటిగా వ్రాయదగి యున్నది.

1. 1 నక్షత్రము = శిరచ్ఛేదము
2. 2,3,4,5 నక్షత్రములు = పరదేశగమనము
3. 6,7,8,9 నక్షత్రములు = నిర్భయం
4. 10,11,12,13 నక్షత్రములు = ధాన్యము
5. 14,15,16,17 నక్షత్రములు = నిర్ధనము
6. 18,19,20,21 నక్షత్రములు = గర్భస్రావము
7. 22,23,24 నక్షత్రములు = సంపద
8. 25, 26, 27 నక్షత్రములు = పూర్ణాయువు

వృషభచక్రము యొక్క ఫలము

వృషభ చక్రమును లిఖించి సూర్యుడున్న నక్షత్రము మొదలు అభిజిత్తుతో సహ3 28 నక్షత్రములుగా నిర్ణయించి వృషభావయవముల యందు వ్రాసి వృషభ చక్రము లిఖించి అప్పుడు సుముహూర్తకాలికమగు చంద్రుడున్న నక్షత్రమెచ్చట నున్నదో కనుగొని లెక్కించి ఆ అవయవములననుసరించి ఫలము చెప్పబడుచున్నది. దాని పరమార్థము ఈ క్రింద వివరింపబడియున్నది.

రవి యున్న నక్షత్రము మొదటిదిగా వ్రాయదగియున్నది. చంద్రుడున్న నక్షత్రము తెలుసుకొని ఫలమును గుర్తింపుము.

1. 1,2,3 నక్షత్రములు = మృత్యువు
2. 4,5,6,7 నక్షత్రములు = దురవస్థ
3. 8,9,10,12 నక్షత్రములు = చిరకాల స్థైర్యము
4. 12,13,14 నక్షత్రములు = దేశభ్రమణము
5. 15,16,17,18 నక్షత్రములు = ధనము
6. 19,20,21,22 నక్షత్రములు = ధాన్యము
7. 23,24,25 నక్షత్రములు = సంపద
8. 26,27,28 నక్షత్రములు = పశువృద్ధి

గృహములు కట్టరాని ప్రదేశములు

శక్తికి పార్శ్వమును, రుద్రునకు దృష్టి ప్రదేశముననను, విష్ణువునకు పృష్ఠ భాగముననను ఇండ్లు కట్టరాదు. రాజవీధి మధ్య అడ్డముగా నున్ననను కట్టవచ్చును అని కొందరి అభిమతము. గోవుల మంద మేయు స్థలము, శ్మశానభూమి, మరుభూమి, మలత్యాగము చేయు స్థలము, చెరువులు, బావులు పూడ్చిన స్థలములందును ఇండ్లు కట్టరాదు. క్రమముగా వంశమునకు లోపము తటస్థించును. దాయాదుల గృహముల గర్భ–వెనుపోటీలు కూడదని బహుశాస్త్రములందు గలదు.

గృహములో తేనెపట్టు పెట్టినందుకు ఫలము

ఇంటిలో తేనెపట్టు మధ్యభాగమున పెట్టిన యజమానునకు మరణము. తూర్పున ధనలాభము. ఆగ్నేయమున అగ్నిభయము, దక్షిణమున మరణము, నైరుతిభాగమున ధాన్యలాభము, పశ్చిమమున మనోవ్యధ, వాయువ్యమున ధననష్టము, ఉత్తరమున పుత్రలాభము, ఈశాన్యము బంధుమిత్ర దర్శనము. అశుభ స్థానముల యందు పెట్టిన యెడల శాంతిని చేయవలయును.

గృహములో పుట్ట పెట్టినందులకు ఫలితము

ఇంటిమధ్యలో పుట్ట పెట్టిన కళత్రమునకు హాని, తూర్పు యజమానునకు కీడు, ఆగ్నేయమున అగ్నిభయము, దక్షిణమున మరణము, నైరుతి భాగమున ధనహాని, పడమర రాజపూజ్యత, వాయువ్యమున మిత్రదర్శనము. ఉత్తరమున పశునాశనము. ఈశాన్యమున ధనలాభము. అశుభస్థానములయందు పెట్టిన యథావిధిగా శాతి చేయవలయును.

గృహములో మొండిచేయి మొలచినందుకు ఫలము

తూర్పున యజమానునకు హాని, ఆగ్నేయమున అగ్నిభయము, దక్షిణమున మరణము, నైరుతి భాగమున శత్రువులకు కీడు, పడమర మరణము, వాయువ్యమున పశువులకు హాని, ఉత్తరమున–ఈశాన్యమున కళత్ర హాని. ఈ మొండిచేయి రామహస్తమనియు, రావణ హస్తమనియు రెండు విధములుగా ఉండును. రామహస్తం సుగంధంతో కూడియుండును. అందులకు శాంతి అవసరము లేదు. రావణ హస్తము దుర్గంధముతోను ఎర్రని కౌసు నీళ్లతోను కుళ్ళు కలిగి ఉండును. ఇది యజమానునకు అశుభదాయకము గాన గృహమున ఆరుమాసములు వదిలి తరువాత యథాశాస్త్రముగా శాంతిచేసి ప్రవేశించవలయును. దిక్కులయందు వి దిక్కుల యందు దోషము కాన యథావిధిగా శాంతి చేయవలెను. ఆయా శాంతిని చేసినచో గృహమును వదిలి పెట్టనవసరము లేదు.

గృహములో గుడ్లగూబ ప్రవేశించినందులకు ఫలము

తూర్పున శుభము, ఆగ్నేయమున శతృవృద్ధి, దక్షిణమున బంధుమిత్ర నాశనము, నైరుతి పుత్ర సంతాన లాభము, పడమర విపత్తు, వాయువ్యమున అనారోగ్యము, ఉత్తరమున ధనలాభము, ఈశాన్యమున కీర్తిలాభము. ఇటులనే నారికేళ క్రముక ఖర్జూరాది వృక్షములకు కూడా తెలియవలెను.

గృహమునందు పిడుగు పడినందులకు ఫలము

గృహమునందు పిడుగుపడుట వలన యజమానులకు హాని. ఆవరణ యందు పడుట వలన అనుచరులకు హాని కాన యథావిధిగా శాంతి చేయవలెను. దేవాలయముల యందు పిడుగుపడిన గ్రామమునకు క్షేమము లేదు. ధర్మకర్తకు, పూజారులకు కూడా నష్టమ సంభవించును గాన యథోక్తముగా శాంతిని చేయవలెను.

ప్రశ్నా ప్రకరణము – గర్భిణి స్త్రీ పురుషాది వివేక ప్రశ్న

శ్లో॥ లగ్నద్భాగ్యకళత్ర పుత్ర సహజేష్వర్కార జీవాఃస్థితిః చేత్పుతం ధనమాతృరంధ్ర రిపుగౌచేచ్చంద్రశుక్రౌ
వధూమ్ తేష్వర్కిందుసుతౌ నపుంసకమితి ద్విర్భావలగ్నే
యది పృచ్ఛేత్తజననీ గృహే ఖగయుగం చేద్యుగ్మర్భం వదేత్

ప్రశ్న కాలీన లగ్నమునకు 9,7,5,3 స్థానములయందు రవి అంగారక గురువులున్న యెడల పురుష శిశువు కలుగుననియు, ఆ ప్రశ్న లగ్నమునకు 2,4,6,8 స్థానములయందు శుక్ర చంద్రులుండిరేని స్త్రీ శిశువు

కలుగుననియు ఈ స్థానములయందే శని, బుధులున్న యెడల నపుంసకుడనియు, ప్రశ్న లగ్నము ద్వి స్వభావ లగ్నమునకు నాల్గవ స్థానమునందు రెండు గ్రహములున్న యెడల కవల బిడ్డలు పుట్టుదురని తాత్పర్యము.

అధికమాసాది విజ్ఞానము

చాంద్రమానమునందు యే మాసములు సూర్యుని సంక్రమణము లేక యున్నవో అనగా సౌరమాసము ప్రారంభము కానేరదో, మాసము యొక్క శుక్లపాడ్యమి మొదలు అమావాస్య వరకు సూర్యుడున్న రాశికి చలనము లేదో ఆ మాసమును అధికమాసముగా తెలియనగును.

చాంద్రమాసము నందు యే మాసమునందు సూర్యుడు రెండు రాశుల యందు ప్రవేశించునో, అనగా రెండు సంక్రమణములు ఉండునో ఆ మాసము క్షయమాసముగా తెలియదగినది. దానిని రెండు మాసములుగా వ్యవహరించుచున్నారు.

సంక్రాంతి శూన్యమగు మాసము అధికమాసము.

సంక్రాంతి ద్వయముతో కూడిన మాసము క్షయమాసము.

అధికమాసము – పూర్వ అధికమాసము మొదలు ముప్పది మాసములు పైన 8వ మాసము గాని 9వ మాసమున గాని రాగలదు.

క్షయమాసము 141 సంవత్సరములకు గాని 19 సంవత్సరములకు గాని రాగలదు. అధికమాసము వలె స్వల్పకాలమున రానేరాదు మరియు క్షయమాసము కార్తీకమాసముగానీ, మార్గశిర మాసము గానీ, పుష్య మాసము గానీ కాగలదు. ఇతర మాసముల క్షయమాసములు కానేరవు.

ఏ సంవత్సరమునందు క్షయమాసము వచ్చుచున్నదో, ఆ క్షయ మాసమునకు పూర్వమునందు ఒక అధిక మాసమున్నూ పరమునందు ఒక అధికమాసమున్నూ తప్పక రాగలవు అని తెలియవలెను.

నామనక్షత్ర పరిజ్ఞానము

చూ,చే,చో,లా	– అశ్విని	మో,టా,టి,టు	– పుబ్బ	భే,భో,జా,జీ	– ఉత్తరాషాఢ
నీ,లు,లే,లొ	– భరణి	టే,టో,పా,పి	– ఉత్తర	జా,జె,జో,ఖ	– అభిజిత్
ఆ,ఈ,ఊ,ఏ	– కృత్తిక	పూ,ష,ణ,ఠ	– హస్త	ఖి,ఖు,ఖె,ఖో	– శ్రవణ
ఓ,వా,వీ,వు	– రోహిణి	వే,పో,రా,రి	– చిత్త	గా,గీ,గూ,గే	– ధనిష్ఠ
వే,వో,కా,కి	– మృగశిర	రూ,రె,రో,తా	– స్వాతి	గో,సా,సీ,సు	– శతభిషం
కూ,ఖం,జ్ఞ, చ్చ	– ఆర్ద్ర	తీ,తూ,తే,తో	– విశాఖ	నె,నో,దా,ది	– పూర్వాభాద్ర
కే,కో,హా,హి	– పునర్వసు	నా,నీ,నూ,నే	– అనూరాధ	దూ,ఇ,ఝ,థా	– ఉత్తరాభాద్ర
హూ,హే,హో,డా	– పుష్యమి	నో,యా,యూ,ము	– జ్యేష్ఠ	దే,దో,చా,చీ	– రేవతి
డి,డూ,డే,డో	– ఆశ్లేష	యే,యో,భా,భీ	– మూల		
మా,మీ,మూ,మే	– మఘ	భూ,ధ,ఫ,ఢా	– పూర్వాషాఢ		

ప్రయాణమునకు కూడని తిథి, వార, నక్షత్ర, లగ్న శూలలు

దిక్కులు	తిథులు	వారము	నక్షత్రములు	లగ్నము
తూర్పు	1-9	శని-సోమ	జ్యేష్ఠ	మిథునం, తుల, కుంభం
ఆగ్నేయం	3-11	సోమ-గురు		
దక్షిణం	5-13	గురు	పూర్వాభాద్ర	కర్కాటకం, వృశ్చికం, మీనం
నైఋతి	4-12	రవి-శుక్ర		
పడమర	6-14	ఆది-శుక్ర	రోహిణి	మేష, సింహం, ధనుస్సు
వాయువ్యం	7-15	మంగళ		
ఉత్తరం	2-10	మంగళ-బుధ	ఉత్తరఫల్గుణి	వృషభం, కన్య, మ
ఈశాన్యం	8-30	బుధ-శని		

వృషభ చక్రశుద్ధి, కలశ చక్రశుద్ధి గల నక్షత్రములు

సూర్యుడు సంచరించు నక్షత్రము నుండి చంద్రుడు సంచరించు నక్షత్రము వరకూ లెక్కించిన వృషభ, చక్రశుద్ధి, కలశ చక్రశుద్ధి అగు నక్షత్రాలను దిగువన ఇవ్వబడినవి. సకల వాస్తు సంబంధిత ముహూర్తములకు ఇవి అవసరము.

సూర్యుడు సంచరించు నక్షత్రములు	కలశ చక్రశుద్ధి, వృషభ చక్రశుద్ధి గల చంద్ర నక్షత్రములు
1. అశ్వని	పుష్యమి, ఆశ్లేష, మఘ, పుబ్బ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, పూ.భా., ఉ.భా., రేవతి
2. భరణి	అశ్వని, ఆశ్లేష, మఘ, పుబ్బ, ఉత్తర, విశాఖ, అను, జ్యేష్ఠ, మూల, పూ.షా., ఉ.షా., శ్రవణం, ధనిష్ఠ, శత, పూ.భా., ఉ.భా., రేవతి
3. కృత్తిక	అశ్వని, భరణి, మఘ, పుబ్బ, ఉత్తర, హస్త, శత, పూ.భా., ఉ.భా., రేవతి
